వాస్తు
గిరి నారసింహాచార్యులు సైన్స్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM




## వారసత్వ రాజకీయ చతురత అలవడని రాహుల్!

డైరీలో ప్రణబ్ ముఖర్జీ రాసిన విషయం తన పుస్తకంలో ప్రస్తావించిన కుమార్తె శర్మిష్ఠ

5లో

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-12-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 307, పేజీలు : 16 వెల : 6.50

### ఇసుక, ఐఆర్ఆర్ కేసులు:

## చంద్రబాబు బెయిలుపై విచారణ 12కు వాయిదా

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇసుక రవాణా వ్యవస్థలో అక్రమాలకు పాల్పడ్డారన్న అభియోగాలతో సిఐడి నమోదు చేసిన కేసులో విపక్షనేత చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. చంద్రబాబు సిఎంగా ఉన్న సమయంలో అమలు చేసిన ఇసుక విధానం నేపథ్యంలో అవినీతికి పాల్పడ్డారని సిఐడి ఆరోపిస్తుంది. ఆయనను ఈ కేసులో నిందితుడిని చేస్తూ కేసు నమోదు చేసింది. దీనిపై ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో గత నెలల్లో హైకోర్టు విచారణ నిర్వహించింది. చంద్రబాబును ఉద్దేశపూర్వకంగానే సిఐడి ఈ కేసులో ఇరికించిందని చంద్రబాబు తరపు న్యాయ వాదులు హైకోర్టులో వాదించారు. ఈ క్రమంలో చంద్రబాబుపై ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు సిఐడీని ఆదేశించింది. ఆ సందర్భంలోనే సిఐడి తరపున వాదనలు విన్పిం చేందుకు కొంత సమయం కావాలని అడ్వోకేట్ జనరల్(ఏజీ) శ్రీరామ్ కోరారు. దాంతో హై కోర్టు విచారణను నేటికివాయిదా వేసింది. ≫2



కృష్ణా జిల్లాలో నీటమునిగిన వరిపంట



శ్రీకాకుళం జిల్లాలో పంట నష్టాన్ని చూపుతున్న రైతు

# చేతికొచ్చిన పంట నీటిపాలు

- మిచౌంగ్ తుపానుతో రైతులకు భారీ నష్టం
- వాయుగుండంగా బలహీనపడినా తప్పని వర్షాలు
- వేల ఎకరాల్లో మునిగిన పంటచేలు
- చురుకుగా సాగుతున్న సహాయ కార్యక్రమాలు

**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి:** రైతాంగం పాలిటి శాపంగా మిచౌంగ్ తుఫాను విలయతాండవం చేసింది. వరి, పత్తి, పొగాకు, శనగ, మిర్చి, పసుపు, మొక్క జొన్న, అరటి తదితర పంటలకు తీరని నష్టం వాటిల్లింది. పంట నష్టం భారీగా ఉంది. ప్రాథమిక అంచనాలను అనుసరించి దాదాపు రూ.రెండువేల కోట్లకుపైగా పంటనష్టం జరిగి ఉంటుందని అధికారులు, రైతులు అంచనా వేస్తున్నారు. రోడ్లు, విద్యుత్తు స్తంభాలు ఒరగడంతో రవాణా వ్యవస్థకు తీవ్ర ఇబ్బందులతో పాటు, కరెంటు కోత పరిస్థితులు ఏర్పడ్డాయి. పలు గ్రామాల్లో గాఢ అంధకార పరిస్థితులు ఏర్పడాయి. తుఫాను నిన్న బాపట్ల- ఒంగోలుకు సమీపంలో తీరందాటి వాయుగుండంగా బలహీనపడింది. తుఫాను బుధవారం మధ్యాహ్నానికి అల్పపీడనంగా మారి అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ ప్రభావంతో మరో 24 గంటల పాటు కోస్తాంధ్ర, రాయలసీమతో పాటు మన పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడులో పలు ప్రాంతాల్లో ≫2

## గిట్టుబాటు ధరకు ధాన్యం కొంటాం

### - మంత్రి కారుమూరు

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్త ప్రతినిధి:** తుపాను కారణంగా కురిసన వర్షాలకు దెబ్బతిన్న ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు స్పష్టం చేసారు. ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధరకు తేమతో సంబంధం లేకుండా ధాన్య కొనుగోలు చేస్తామన్నారు. ఈ విషయంలో సిఎం జగన్ కచ్చితమైన స్పష్టత నిచ్చారన్నారు. మంత్రి కారుమూరి నాగేశ్వరరావు బుధవారం రాత్రి పెడన, పామర్రు. గూడూరు, మచిలీపట్టణం, బంటుమిల్లి గ్రామాల్లో మిచౌంగ్ తుఫానుతో దెబ్బతిన్న ప్రాంతాల్లో పర్యటించారు. ఎవ్వరు జరిగిన నష్టం చూసి కంగారు పడవద్దు ధాన్యం ఏ స్థితిలో ఉన్నా కొనుగోలు చేస్తామని స్పష్టం చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల ప్రారంభించామన్నారు.
అన్‌లైన్ ద్వారా 1,37లక్షల మెట్రిక్ టన్నులు ఆఫ్ లైన్‌ల్లో 1.10లక్షల మెట్రిక్ టన్నులుధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు రూ.1070 కోట్లు చెల్లింపులు చేసినట్లు తెలిపారు. రైతులకు కొనుగోలు చేసిన రెండు మూడు రోజుల్లో చెల్లింపులు చేసామన్నారు. ≫2

# పంట నష్టానికి తగిన పరిహారం

### తుఫాన్‌తాకిడికి దెబ్బతిన్న రైతులకు సిఎం జగన్ హామీ

### పరిస్థితిని సమీక్షించిన ముఖ్యమంత్రి

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలు ధైర్యంగా ఉండాలి. ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని సిఎం జగన్ పునరుద్ఘాటించారు. జరిగిన నష్టం తలుచుకుంటేనే ఆవేదన కలిగిస్తుందన్నారు. అయితే నష్టం వచ్చిందని ఎవ్వరు కంగారు పడవద్దు, మీకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఈ విషయంలో క్షేత్రస్థాయి నుంచి ఉన్నత అధికారుల వరకు బాధితులకు భరోసా ఇవ్వాలన్నారు. వారికి పూర్తి సహాయాన్ని అందించాలన్నారు. విద్యుత్తును పునరుద్దరించాలన్నారు. తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లుతో సిఎం జగన్ బుధవారం తన మజిలీ కార్యాలయం నుంచి వర్చువల్ మాట్లాడారు. ఈ సందర్భంగా తుఫాను ప్రభావిత ప్రాంతాలు, పునరావాస చర్యలు, నష్టం అంచనాలు తదితరంశాలపై అధికారులతో సిఎం జగన్ సమీక్షను నిర్వహించారు.
పంట నష్టపోయిన ప్రతిరైతుకు పరిహారం అందాలన్నారు. నిర్వాశితులకు, ఆస్తినష్ట ≫2



# నేడే రేవంత్ ప్రమాణం



**హైదరాబాద్, డిసెంబర్ 6,ప్రభాతవార్త :** తెలంగాణలో గురువారం కొత్తసర్కార్ కొలువుదీరనున్నది. మధ్యాహ్నం ఒంటి గంట నాలుగు నిమిషాలకు మూడవ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. గురువారం ఉదయం 10:28కి ప్రమాణస్వీకారం చేయాల్సి వుండగా అది మధ్యాహ్నం 1:04కు వాయిదా పడింది. ఎల్‌బి స్టేడియంలో ఆయన ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగబోతున్నది. రేవంత్‌తో పాటు పదకొండు మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని తెలపడానికి తెలంగాణ కాంగ్రెస్ నేతల బృందం గవర్నరర్ తమిళసైని బుధవారం మధ్యాహ్నం కలిసింది. సిఎల్‌పి నేతగా రేవంత్‌రెడ్డిని ఎన్నుకున్నట్లు ఉన్న లేఖను అందజేశారు. నూతన ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా గవర్నర్‌ను కాంగ్రెస్ నేతలు కోరారు. తెలంగాణ నూతన సిఎం ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు చకచక కొనసాగుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, డిజిపి రవిగుప్తా ఇతర శాఖల ఉన్నతాధికారులు స్టేడియంకు చేరుకొని ఏర్పాటు పరిశీలించారు.






Smart Hybrid Technology



SmartPlay Studio



Automatic Transmission



K15 (1.5L) Petrol Engine

NEXA Safety Shield
Standard Across All Variants

- SUZUKI-TECT BODY
- DUAL FRONT AIRBAGS
- ESP
- SEAT BELT PRE-TENSIONERS WITH FORCE LIMITERS
- ISOFIX CHILD SEAT ANCHORAGES
- PEDESTRIAN PROTECTION COMPLIANCE
- COMPLIANT WITH -
  - FULL FRONTAL IMPACT
  - FRONTAL OFFSET IMPACT
  - SIDE IMPACT

*T&C apply. Feature and accessories shown may not be part of standard fitment. Black glass shade on the vehicle is due to lighting effect. Images used are for illustration purposes only. Offers may vary across variants. Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time.

VISIT YOUR NEAREST NEXA DEALERSHIP TO GET EXCITING OFFERS.*

Contact us at
1800-200-[6392]
1800-102-[NEXA]
www.nexaexperience.com
NOW YOU CAN ALSO BOOK ONLINE

VIZAG: NEXA DASAPALLA HILLS (VARUN MOTORS PH: 04067263434), NEXA VIP ROAD (JAYABHERI AUTOMOTIVES PH: 04067263428),
SRIKAKULAM: NEXA SRIKAKULAM CENTRAL (VARUN MOTORS PH: 9885294466),
NEXA VIZIANAGARAM CENTRAL (JAYABHERI AUTOMOTIVE PH: 04067263325)
RAJAMUNDRY: NEXA RAJAHMUNDRY EAST (SB MOTOR CORP PH: 04067263416),
KAKINADA: NEXA KAKINADA JAGNADHPURAM (VARUN MOTORS PH: 04067263351).

SMART FINANCE
AN ONLINE END-TO-END CAR FINANCE SOLUTION
Scan to know more.
- Multiple financiers
- Digital Document Upload
- Live Loan status
- Complete transparency (associated fees & charges)

07-12Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:09 AM Page 1





అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీఎం జగన్

# అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు

**విజయవాడ, డిసెంబరు6, ప్రభాతవార్త ప్రతినిధి:** సర్వజనహితమైన రాజ్యాంగరచన ద్వారా భారత ప్రజాస్వామిక వ్యవస్థకు గుర్తింపు తెచ్చిన అంబేద్కర్ చిరస్మరణీయులని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి శ్లాఘించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని వర్గాలు శోభిల్లాలని లక్ష్యం ఆయనదన్నారు. రాజ్యాంగం ద్వారా భారత దేశాన్ని విశ్వవ్యాప్తంగా అత్యంత శక్తివంతంగా ఎదిగేందుకు భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చర్యలు తీసుకున్నారని అన్నారు. చదువు ప్రయోజనాన్ని తన స్వయం వ్యక్తిత్వ నిర్మాణం, ఎదుగుదల ద్వారా నిరూపించారన్నారు. రాజ్యాంగ రచనల్లో ఆయన ఆధా ప్రాధాన్యతాంశాలు అభివృద్ధికి సూచించిన మార్గ దర్శకాలు దేశం అభివృద్ధి చెందటానికి దోహదం చేసాయన్నారు. కులరహిత సమాజాన్ని తన రాజ్యాంగరచన ద్వారా దేశంలో నెలకొల్పేందుకు బాబా సాహెబ్ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. ఆయన స్ఫూర్తితోనే పేదరికం అంతిమ లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. భారతరత్న బిఆర్ అంబేద్కర్ వర్థంతి సందర్భంగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బుధవారం తన కార్యాలయంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి సీఎం జగన్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తానేటి వనిత, మెరుగ నాగార్జున. ఎంపీ నందిగం సురేష్, ప్రభుత్వ సలహాదారుడు జూపూడి ప్రభాకర్ పాల్గొన్నారు. ఇక అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా "వై"(ట్వీటరు) సామాజిక మాధ్యమంలో ఆయన ట్వీట్ చేస్తూ అంబేద్కర్ మహోన్నత వ్యక్తిత్వం అందరికి ఆదర్శమన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలన్ని ఆదర్శనీయంగా తీసుకున్నాయన్నారు. రాష్ట్రం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల కోసం ప్రత్యేకంగా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. మహిళలకు అన్ని విధాలుగా ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. విద్యావ్యవస్థను పేదలకు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. విజయవాడ నగరంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని, స్మృతి వనాన్ని, అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. జనవరి 26 నాటికి ఇవి జాతికి అంకితమిస్తామన్నారు. అంతర్జాతీయ పర్యాటక ప్రాంతంగా ఈ ప్రదేశాన్ని తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. ప్రపంచంలోనే అత్యంత ఆకర్షణీయంగా ఈ విగ్రహం రూపుదిద్దుకుంటున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగానే మహిళాభ్యున్నతికి అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. పేద విద్యార్థులకు అక్షర సాయంగా ఉండే విధంగా విద్యను అందిస్తున్నామన్నారు. పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి నుంచి ఉన్నత విద్యవరకు అత్యున్నత విద్యను పేదలకు అందుబాటులోకి తెచ్చారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధనయ్యేందుకు తీసుకున్న చర్యలను తెలిపారు. ఆరు కేటగిరిలుగా అమలు చేస్తున్న నూతన విద్యావిధానంలో పూర్వ ప్రాథమిక విద్యా స్థాయి నుంచి ఆంగ్ల మాధ్యమాన్ని తీసుకుని వచ్చామన్నారు. ఎస్సీ, ఎస్సీ, బీసీ, మైనార్టీలకు, మహిళలకు ప్రభుత్వంలోను, స్థానిక సంస్థల్లోను అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చినట్లు తెలిపారు.

# పంట నష్టానికి తగిన పరిహారం

పోయిన వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ప్రతి కుటుంబానికి నిర్దేశిత రేషన్ను తప్పని సరిగా అందించాలన్నారు. రేషన్ నాణ్యంగా ఉండాలి, మళ్లీ పంటసాగుకు రాయితీపై విత్తనాలు అందించాలన్నారు. పంట నష్టంపై పరిహారం చెల్లింపుకు వెంటనే ఎన్యూమరేట్ చేయాలన్నారు. బాధితుల పట్ల మానవత్వంతో సానుభూతితో వ్యవహరించాలన్నారు. కోసిన ధాన్యాన్ని వెంటనే సేకరించడంపై అధికారులు దృష్టిపెట్టాలి. యుద్ధప్రాతిపదికన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయడంపై అధికారులు శ్రద్ధపెట్టాలన్నారు. తేమ, రంగులాంటి అంశాలను పట్టించుకోకుండా రైతులకు అండగా నిలవాలన్నారు. తుఫాను దృష్ట్యా రైతులకు తోడుగా నిలవాల్సి ఉందన్నారు. అన్ని రకాలుగా రైతులకు తోడుగా నిలవడం అన్నది అత్యంత ప్రాధాన్యతతో కూడిన అంశంగా భావించాలన్నారు. అవసరమైన ప్రతి చోట పునరావాస శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే 5 ఎన్డీఆర్ఎఫ్ టీమ్స్, 5ఎస్డీఆర్ఎఫ్ టీమ్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. ఇతర రాష్ట్రాలకు లేని, మనకు మాత్రమేఉన్న మరో బలం ఏంటంటే గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ అన్నారు. విలేజ్ క్లినిక్స్ అర్బన్ క్లినిక్స్ కూడా మనకు ఉన్నాయన్నారు. ఇది మనకు ఉన్న పటిష్టమైన బలమన్నారు. ఇతర రాష్ట్రాలకు ఇటువంటి వ్యవస్థలేదన్నారు. అందువలన ఈ యంత్రాంగాన్ని బాగా వినియోగించుకోవాలన్నారు. ప్రజల ప్రాణాలను రక్షించడంలో, తుఫాను వల్ల భారీ వర్షాల వల్ల దెబ్బతినే అవకాశాలున్న ప్రాంతాల్లో వీరి సేవలను వినియోగించుకోవాలన్నారు. సహాయక శిబిరాల్లో ఉన్న ప్రజలకు మంచి సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. మనం ఉంటే ఎలాంటి సదుపాయాలు కోరుకుంటామో, అలాంటి సదుపాయాలుండాలన్నారు. మందులు, మంచినీరు, మంచి ఆహారం అందించాలన్నారు. కాస్త డబ్బు ఖర్చైనా పర్వాలేదు, సదుపాయాల విషయంలో ఎలాంటి లోటూ రాకూడదన్నారు. క్యాంపు నుంచి ఇంటికి వెళ్లేటప్పుడు చిరునవ్వుతో వారు ఇంటికి వెళ్లాలన్నారు. ప్రతి కుటుంబానికి గతంలో మాదిరిగా కాకుండా రూ.2500లు ఇవ్వాలన్నారు. క్యాంపులకు రాకుండా ఇళ్లలోకి నీళ్లు చేరిన కుటుంబాల వారి 25 కేజీల బియ్యం, కిలో కందిపప్పు, లీటరు నూనె, కిలో ఉల్లిపాయలు, కిలో బంగాళా దుంపలు ఇవ్వాలన్నారు. ఈ రేషన్ వారికి సక్రమంగా అందించాలన్నారు. గాలులు, వర్షాల వల్ల గుడిసెలు వంటివి దెబ్బతింటే తక్షణం రూ.10వేలు ఇవ్వాలన్నారు. తుఫాను తగ్గుముఖం పట్టిన 24 గంటల్లో వీటిని అందించాలన్నారు. గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థను వినియోగించుకుని బాధితులను గుర్తించి వెంటనే వారికి ఇవ్వాలన్నారు. ఎమర్జెన్సీ సర్వీసులు నిర్వహణపై దృష్టి పెట్టాలన్నారు. జనరేటర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గర్భిణీలను ఆస్పత్రులకు తరలించాలన్నారు. తుఫాను వల్ల వర్షాలు తగ్గుముఖం పట్టిన తరువాత వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యశిబిరాలు నిర్వహించాలన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలన్నారు. తుఫాను, వర్షాలు తగ్గాక పంటలకు జరిగిన నష్టంపై వెంటనే ఎన్యుమరేషన్ పూర్తి చేయాలన్నారు. విద్యుత్తు రవాణావ్యవస్థలకు అంతరాయం ఏర్పడితే వెంటనే యుద్ధ ప్రాతిపదికన వాటిని పునరుద్ధరించాలన్నారు. సాధారణపరిస్థితులను తీసుకురావడంపై ప్రత్యేకాధికారులు దృష్టి పెట్టాలన్నారు. తాను కూడా ప్రజల దగ్గరకు వెళ్లి, కలెక్టర్లు బాగా చేశారా? లేదా? అని అడుగుతానన్నారు. బాగానే చేసారని ప్రజలు సంతోషంగా తనకు చెప్పాలన్నారు. తుఫాను బాధిత ప్రాంతాల్లో తిరుగుతాను, ప్రభుత్వ యంత్రాంగం పనితీరు అడిగి తెలుసుకుంటాను, సహాయం అందలేదు, బాగా చూసుకోలేదన్న మాట బాధితుల నుంచి వినిపించకూడదన్నారు. సంయుక్తసమీక్షలో తుఫాను బాధిత ఉండికి సహాయం అందజేస్తున్నారు. హోంమంత్రి తానేటి వనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, విపత్తుల నిర్వాహణ సంస్థ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్, డైరెక్టర్ బీఆర్ అంబేద్కర్, ఎస్ఎస్ రావత్, బి.రాజశేఖర్, వి.విజయానంద్, ముఖ్య తిరుమల కృష్ణబాబు, గోపాలకృష్ణ ద్వివేది, ప్రద్యుమ్న, అరుణ్ కుమార్, జి.వీరపాండియన్, ఎస్.సురేష్‌కుమార్, ఎండీ బీఎండీ.దివాన్.సూర్యకుమారి, పూనం మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# విచారణ 12కు వాయిదా

నేడు మరల ఈ కేసు విచారణను 12వ తేదికి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మల్లిఖార్జునరావు వాయిదా వేసారు. ఇక ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో నేడు విచారణ జరిగింది. తదుపరి విచారణను హైకోర్టు ఈ నెల 12కు వాయిదా వేసింది.

**అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయంటూ దాఖలైన పిటిషన్‌ను డిస్పోజ్ చేసిన హైకోర్టు**

ఎపిలో అక్రమంగా తవ్వకాలు జరుగుతున్నాయంటూ దాఖలైన పిటిషన్ హైకోర్టు డిస్పోజ్ చేసింది. దండ నాగేంద్ర అనేవ్యక్తి ఈ అంశంపై హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. న్యాయవాది లక్ష్మీనారాయణ హైకోర్టులో వాదనలను విన్పించారు. నాగేంద్ర పిటిషన్‌ను అనుమతించాలని కోరారు. ఈ కేసులో ప్రభుత్వం తరపున కోర్టుకు హాజరైన అడ్వకేట్ జనరల్ శ్రీరామ్ అక్రమ తవ్వకాలకు అనుమతి ఇవ్వబోమని స్పష్టం చేసారు. పిటిషన్ అనుమతించవద్దని హైకోర్టును కోరారు. అనుమతుల ఉల్లంఘనపై ఇప్పటికే ఎన్జీటీలో విచారణ జరుగుతోందని హైకోర్టుకు తెలిపారు. దీంతో నాగేంద్ర పిటిషన్‌ను హైకోర్టు డిస్పోజ్ చేసింది

**విశాఖకు ప్రభుత్వ కార్యాలయాల తరలింపు అంశంపై హైకోర్టులో విచారణ**

విశాఖపట్టణానికి ప్రత్యేక జీవో ద్వారా ప్రభుత్వ కార్యాలయాలను తరలించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందంటూ దాఖలైన పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. విశాఖలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందంటూ అమరావతి రైతులు ఏపీ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలుచేసారు. పిటిషన్‌పై బుధవారం హైకోర్టు విచారణ చేపట్టింది. ప్రభుత్వం క్యాంపు కార్యాలయాల ముసుగులో వాటిని పూర్తిగా విశాఖకు తరలించేందుకు ప్రయత్నిస్తోందని పిటిషనర్ తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. సంబందిత ఉత్తర్వులు కొట్టివేయాలని కోరారు. ప్రజా ప్రయోజన వ్యాజ్యం కింద వేయాల్సిన పిటిషన్‌ను రిట్ పిటిషన్‌గా ఏ విధంగా వేస్తారని విచారణ సందర్భంలో అడ్వోకేట్ జనరల్ శ్రీరామ్ తన వాదనలో ప్రశ్నించారు. ఫోరమ్ షాపింగ్ కిందకు ఇది వస్తుందన్నారు. వాద. ప్రతివాదనలు విన్న తరువాత హైకోర్టు తదుపరి విచారణను ఈ నెల 8వ తేదికి వాయిదా వేసింది.



వర్షాలకు దెబ్బతిన్న ధాన్యం పరిశీలిస్తున్న మంత్రి కారుమూరు నాగేశ్వరరావు

# గిట్టుబాటు ధరకు ధాన్యం కొంటాం

రవాణా, హమాలీ చార్జీలు మాత్రం సత్వరమే చెల్లిసామన్నారు. కౌలుదారి రైతులు సొసైటీల ద్వారా ధాన్యం విక్రయించాలని మంత్రి సూచించారు. అట్టివారి సొసైటీద్వారా చెల్లింపులు చేయడం జరుగుతుందన్నారు. ఎవ్వరు ఈ విషయంలో భయపడవద్దు, రైతుకు సబ్సిడీపై విత్తనాలు, ఇతర సహాయక చర్యలు అందిస్తామన్నారు. గూడురు ఎంపిపి సంఘం మధుసూదన్‌రావు, జెడ్పీటీసీ వేముల సురేష్, రంగబాబులు మంత్రికి రైతుల సమస్యలను వివరించారు.

ఉయ్యూరి ఆర్డీఓ, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఇంచార్జ్‌రాజు, డిఎస్ఓ పార్వతి ఆయా మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది మంత్రిని అనుసరించి ఉన్నారు.

# చేతికొచ్చిన పంట నీటిపాలు

మోస్తరు వర్షాలు కురుస్తాయని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఇంకా తుఫాను ప్రభావిత జిల్లాలు అయిదింటిలో ఆరెంజ్ అలెర్ట్ ఉందన్నారు. తుఫాను కారణంగా కురిసిన వర్షాలు, ఈదురు గాలులతో పలు జిల్లాలో పంట పొలాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. తుఫాను కారణంగా రైతుకు కొలుకోలేని దెబ్బ తగిలించింది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో మాగాణికి భారీనష్టం జరిగింది. రైతుల అంచనాలను అనుసరించి 55వేల టన్నుల ధాన్యం తడిసిపోయింది. కొన్ని ప్రాంతాల్లో మొలకలు వస్తున్నాయి. కోతకు సిద్ధంగా ఉన్న లక్షన్నర ఎకరాల వరి చేలు నీట మునిగాయి. 20వేలకుపైగా పత్తిపంట వాన నీటికి తడిసి, నల్లబడింది. పత్తి దిగుబడిపై తుఫాను తీవ్ర ప్రభావం చూపించింది. ప్రకాశం జిల్లాలో పొగాకు, మిర్చి, వరి, శనగపంటలు నీట మునిగాయి. అన్ని పంటలను పరిగణనలోకి తీసుకుంటే ఈ జిల్లా రూ.100కోట్లు వరకు జరిగిందంటున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ. కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల్లో ప్రాధమిక అంచనాలను అనుసరించి సుమారు 27వేల ఎకరాల్లో పంటకు నష్టం జరిగింది. అనకాపల్లి జిల్లాలో ఎస్.రాయవరం, కోటవరపు మండలాల్లో భారీ వర్షం కురిసింది. వాగులు, గెడ్డలు, వంకలు పొంగిపోర్లాయి. మాగాణి చేలలో మొక్కలు వాన నీట మునిగాయి. కోసిన పనలు నీటిలో కొట్టుకుని పోయాయి. అందుబాటులోకి వచ్చిన సమాచారాన్ని అనుసరించి 4వేల ఎకరాల్లో వరిపైరు దెబ్బతింది. అన్నమయ్య జిల్లా రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లో అరటి బొప్పాయి తోటలన్ని నేలవాలాయి. కడప, ప్రొద్దుటూరు, పులివెందుల, బద్వేలు, కమలాపురం మండలాల్లో వరిపంట నేల వాలడంతో గింజలు మొలకెత్తాయి. అన్నమయ్య, వైఎస్ఆర్ కడప జిల్లాలో వరి 30వేల ఎకరాలు, అరటి 12వేల ఎకరాల్లో నష్టం జరిగింది. కృష్ణా. పశ్చిమ డెల్టాలో గుంటూరు. బాపట్ల జిల్లాల పరిధిలో సుమారు 3లక్షల ఎకరాల్లో వరి పంట వర్షానికి బాగా నష్టపోయింది. ఈ రెండు జిల్లాల్లోనే ఒక్క వరి పంటకు ధాన్యానికి ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరను అనుసరించి, రూ.1732కోట్ల మేర నష్టం వాటిల్లింది. గుంటూరు జిల్లా మూడు వేల ఎకరాల్లో మినుము, 10వేల ఎకరాల్లో శనగపంట, 30,295 ఎకరాల్లో మిర్చి, బాపట్ల జిల్లాలో 8820 ఎకరాల్లో మిర్చి, 8000 ఎకరాల్లో శనగ, 5000 ఎకరాల్లో పొగాకు, 2000 ఎకరాల్లో అపరాలు, 1515 ఎకరాల్లో అరటి తోటలు, 3000 ఎకరాల్లో వేరుశనగా దెబ్బతిన్నాయి. అన్నమయ్య జిల్లా రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లో అరటి, బొప్పాయి తోటలన్ని నేలవాలాయి. కడప, ప్రొద్దుటూరు, పులివెందుల, బద్వేలు, కమలాపురం మండలాల్లో వరపంట నేల వాలడంతో గింజలు మొలకెత్తాయి. తుఫాను ప్రభావం సామాన్య జీవనం మీద, రవాణా వ్యవస్థ పైన తీవ్రంగా ఉంది. ఆస్తినష్టం తీవ్ర స్థాయిలో జరిగింది. వాగులు, వంకలు, కాల్వలు పొంగి పోర్లుతున్నాయి. పలు ప్రాంతాల్లో రవాణా వ్యవస్థ దెబ్బతింది. వానలు కారణంగా రోజువారి వేతన జీవుల పరిస్థితి క్లిష్టంగా మారింది. విజయవాడ, కాకినాడ, రాజమండ్రి, ఏలూరు. మచిలీపట్టణం, గుంటూరు తదితర నగరాల్లో వాన ప్రభావం తీవ్రంగానే ఉంది. లోతట్టు ప్రాంతాలన్ని పొంగి ప్రవహిస్తున్నాయి. విజయవాడ నగరంలో కుంభవృష్టి కురవడంతో జనం ఇబ్బందులు పడ్డారు. లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారాయి. ప్రధాన రహదారులు సైతం కాల్వలు మాదిరిగా మారి, ఇటు వాహన చోదకులకు, అటు బాటసారులకు ఇబ్బంది కలిగించాయి. కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీలు పొంగి ప్రవహిస్తున్నాయి. జాతీయ రహదారులపైన వాన నీరు చేరాయి, వాహనాలు రెండున్నర, మూడు అడుగుల లోతుకు చేరాయి.

రాష్ట్ర మంతటా తుఫాను ప్రభావం తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో వరద సహాయక శిబిరా లను ఏర్పాటు చేసారు. దగ్గర, దగ్గర 240వరకు సహాయక శిబిరాల్లో రమారమీ 20వేల మందికి పైగా బాధితులకు ఆశ్రయం కల్పించి, ఆహారం, పాలు, పండ్లు ఇతరసదుపాయాలు ఏర్పాటు చేసారు. ఇంతటి తుఫానులో వర్షం తీవ్రంగా ఉన్న పరిస్థితుల్లో గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు బాధితులకు సహాయక చర్యలు అందించారు. ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు, వైద్యులు సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వరద సహాయక చర్యలను క్షేత్రస్థాయినుంచి అధికారులు, ప్రజా ప్రతినిధులు పర్యవేక్షిస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 07-12-2023, గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
దశమి తె.5.08, హస్త పూర్తి,
వ.మ.3.43-5.29, దు.ఉ.10.07-10.51,
2) మ.2.34-3.19
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఋణాలకు సంబంధించిన విషయాలు పరిష్కార దశకు చేరుకుంటాయి.

**వృషభం :** మనసుకు తోచిందే చేయడం తప్ప ఇతరుల మాటను లెక్క పెట్టరు. దైవ సందర్శనం.

**మిథునం :** చిన్నచిన్న అవసరాలకు గాను అధికంగా శ్రమించవలసి రావడం వలన వత్తిడి అధికంగా ఉంటుంది.

**కర్కాటకం :** మీ పరపతిని ఉపయోగించి అతిముఖ్యమైన వ్యవహారాలను సానుకూల పరచుకోగలుగుతారు.

**సింహం :** రచనా వ్యాసంగాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు. అదృష్టానికి దగ్గరగా రోజులు నడుస్తున్నట్లు భావిస్తారు.

**కన్య :** హోదాలను పెంచే ఒకానొక సంస్థలో సభ్యత్వాన్ని తీసుకుంటారు. ఉమ్మడి కొనుగోళ్ళను సాగిస్తారు.

**తుల :** ట్రాఫిక్ రూల్స్ పాటించడంలో మెలకువలు పాటించండి. లిఖిత పూర్వక వ్యవహారాలను సాగిస్తారు.

**వృశ్చికం :** మొహమాటాలకుపపోయి కొన్ని కార్యక్రమాలను నిర్వహించవలసి వస్తుంది.

**ధనుస్సు :** కుటుంబంలో ఇతరుల జోక్యం అప్రశాంత వాతావరణానికి కారణమవుతుంది. ధనలాభం.

**మకరం :** కాంట్రాక్టుదారులకు శ్రమ మీద ఫలితాలు సానుకూల పడతాయి. దైవదర్శనం చేసుకుంటారు.

**కుంభం :** ఉన్నత విద్యాభ్యాసానికి గాను బ్యాంక్ ఋణాలు మంజూరవుతాయి. ధన లాభం.

**మీనం :** రహస్యమైన ఆలోచనలు ప్రణాళికలు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తిరుమలలో ముగ్గురు విద్యార్థులు అదృశ్యం

## పాఠశాల నుండి మధ్యాహ్నమే బయటకు



**తిరుమల, డిసెంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు చెందిన స్థానిక ముగ్గురు విద్యార్థులు పాఠశాలకు వెళ్లి అదృశ్యమయ్యారు. పాఠశాల నుండి సాయంత్రం ఇంటికి చేరుకోకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళనతో తిరుమల 2టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెలుగుచూసింది. ముగ్గురు విద్యార్థులు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో పాఠశాల నుండి వెలుపలకు వచ్చి మధ్యాహ్నం 12.50-1.30గంటల ప్రాంతంలో తిరుమల బస్టాండ్‌లో తిరుగాడినట్లు సిసి కెమెరా పుటేజీల్లో నమోదైంది. విద్యార్థులు ముగ్గురూ కలసి పథకం ప్రకారం తిరుపతిలోగానీ, బయటిప్రాంతాలకు వెళ్లారనేది పోలీసులు అనుమానం. తిరుమలలో ఆర్‌బిసెంటర్‌లో నివాసముంటున్న ఎస్.కృష్ణ, ఎస్.లక్ష్మిల కుమారుడు ఎస్, చంద్రశేఖర్(13), పోలీసు విశ్రాంతి భవనం వెనుకవైపు ఉంటున్న యోగేశ్ కుమారుడు వైభవ్(13), శ్రీవర్ధన్(13)లు ముగ్గురూ బుధవారం ఉదయం ఇళ్లనుండి తిరుమలలోనేఉన్న ఎస్వీహైస్కూల్‌కు వెళ్లారు. ముగ్గురు విద్యార్థులు టిటిడి ఎస్వీ ఉన్నత పాఠశాలలో 7వతరగతి చదువుతున్నారు. చదువు ఇష్టంలేక పోవడంతో కొంత భయపడి ముగ్గురూ పథకం ప్రకారం మధ్యాహ్నం నుండి కనిపించ కుండా పోయారు. మధ్యాహ్నం 1.30గంటల ప్రాంతంలో తిరుమల రాంభగీచా అతిధిగృహాల బస్టాండు నుండి ఆర్టీసి బస్సులో తిరుపతికి దిగినట్లు సిసి కెమెరాల పుటేజీ కనుగొన్నారు. ముగ్గురు విద్యార్థులు అదృశ్యంతో తిరుమలలో ఒకింత సంచలనంగా మారింది.

బాధిత తల్లిదండ్రులు చిరు వ్యాపారాలు చేసుకుని జీవనం సాగించేవారు. పిల్లలు కనిపించక పోవడంతో కన్నీటిపర్యంత మవుతున్నారు. బాధితుల ఫిర్యాదుతో తిరుమల 2టౌన్ సిఐ కె.చంద్రశేఖర్, ఎస్ఐ సాయినాధచౌదరి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. విద్యార్థుల ఆచూకీకోసం ప్రత్యేక బృందాలు తిరుపతి, పరిసరాల్లో గాలింపు చేపడుతున్నారు. విద్యార్థుల ఆచూకీ తెలిసినవారు 9440796772, 9393530352, పోలీసు కంట్రోల్‌రూమ్ 100 నంబర్లకు సమాచారం అందించాలని సిఐ చంద్రశేఖర్ కోరారు.

## SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:06/12/23

DAY - SINGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 952838
2nd Prize Rs.7000/- 87726
3rd Prize Rs.3500/-
04191 48692 49180 51062 53183
56397 60838 71982 82160 91364
4th Prize Rs.200/-
1963 2746 3480 3490 4015 4207 4376
5815 6502 9955
5th Prize Rs.100/-
1396 1513 2692 5378 5885 7409 7793
7951 8679 9179
6th Prize Rs.50/-
0048 1664 2407 3533 4630 6279 9198
0079 1675 2410 3634 4943 6446 9209
0215 1686 2496 3638 5035 6487 9237
0287 1695 2501 3784 5064 6812 9355
0327 1726 2539 3949 5087 7064 9366
0556 1734 2574 4065 5238 7316 9503
0604 1738 2629 4081 5331 7452 9642
0751 1809 2750 4166 5468 7459 9669
0932 1818 3004 4197 5493 7498 9944
0936 1860 3178 4210 5527 7705 9962
0943 1867 3283 4284 5590 8102
0961 1875 3290 4414 5796 8261
0978 2165 3356 4435 5928 8443
1115 2298 3415 4465 6129 8752
1517 2375 3475 4545 6264 8789

DAY - KUIL SERIES Dr No:216
1st Prize Rs.100000/- 221337
2nd Prize Rs.7000/- 30082
3rd Prize Rs.3500/-
07036 15622 17528 21257 30197
38379 52197 57136 64313 81853
4th Prize Rs.200/-
1691 2111 2661 4129 4745 5291 6614
8419 8918 9664
5th Prize Rs.100/-
1055 1073 2676 4476 4592 7097 7983
8659 8921 9045
6th Prize Rs.50/-
0121 2167 3603 4833 6368 7751 9120
0253 2299 3650 4847 6463 7753 9121
0718 2379 3659 5050 6510 7905 9195
0763 2507 3726 5060 6514 7937 9383
0838 2512 3835 5119 6643 7967 9387
0936 2863 3865 5242 6657 8035 9456
1297 3197 3966 5329 6834 8096 9516
1449 3200 4106 5505 6916 8150 9569
1501 3201 4251 5730 6947 8523 9606
1723 3222 4334 5804 7288 8585 9815
1873 3281 4372 5829 7428 8602
1971 3367 4505 6144 7459 8757
1994 3533 4615 6146 7498 8882
2018 3557 4659 6342 7672 9001
2077 3565 4715 6345 7705 9095

## ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:06/12/23

DAY - ROSA SERIES Dr No:216
1st Prize Rs.100000/- 675340
2nd Prize Rs.7000/- 02812
3rd Prize Rs.3500/-
12353 28971 39436 40547 48476
81849 87322 93312 96954 98134
4th Prize Rs.200/-
1968 2005 4180 4628 5453 5949 6945
8453 9247 9299
5th Prize Rs.100/-
1493 2152 3184 4692 4870 5869 6066
8061 8075 8808
6th Prize Rs.50/-
0008 2096 3456 5163 6411 8196 8856
0032 2228 3511 5337 6423 8201 8893
0242 2286 3780 5588 6442 8215 9022
0318 2478 3843 5682 6551 8217 9027
0388 2497 4063 5745 6669 8224 9133
0429 2666 4112 5891 6760 8250 9347
0494 2773 4113 5902 6832 8292 9500
0685 3044 4336 5908 7441 8428 9599
0759 3128 4400 5920 7483 8471 9711
0951 3135 4489 5968 7520 8552 9814
1171 3171 4514 6028 7640 8562
1176 3201 4709 6087 7833 8672
1512 3300 4753 6121 7989 8759
1519 3372 4959 6367 8006 8801
2093 3394 5055 6396 8164 8802

DAY - DEAR SERIES Dr No:216
1st Prize Rs.100000/- 122877
2nd Prize Rs.7000/- 73413
3rd Prize Rs.3500/-
04406 06479 21221 24517 27321
44931 47513 51035 70829 97938
4th Prize Rs.200/-
1209 1670 2043 3001 3156 4580 5292
5981 8278 8355
5th Prize Rs.100/-
0299 1313 2759 3328 3479 3572 4391
5308 7192 7591
6th Prize Rs.50/-
0002 0844 2062 3857 5620 7800 8953
0030 0856 2197 3901 5714 7814 8981
0374 1038 2331 4036 5957 7820 9088
0422 1111 2468 4095 5958 7845 9314
0424 1276 2501 4157 5983 7870 9364
0478 1339 2826 4161 6020 7915 9440
0557 1375 2845 4564 6035 8081 9501
0656 1431 2998 4569 6312 8331 9650
0681 1640 3105 4582 6606 8344 9663
0697 1673 3230 4627 6629 8425 9827
0702 1728 3262 4702 7057 8430
0745 1756 3320 4876 7401 8443
0765 1815 3437 5007 7583 8499
0802 1840 3444 5060 7592 8725
0824 1897 3523 5242 7649 8764

## THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:06/12/23

DAY - THANGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 318144
2nd Prize Rs.7000/- 06507
3rd Prize Rs.3500/-
11589 17323 22547 24088 36039
37208 73064 75424 89855 96476
4th Prize Rs.200/-
0232 0983 1317 3362 4107 4396 5041
5652 6047 8058
5th Prize Rs.100/-
1007 1600 3067 3436 4807 6983 7270
8826 8955 9665
6th Prize Rs.50/-
0025 0855 2418 3824 5287 6622 9033
0051 0889 2639 3868 5355 6674 9063
0054 0909 2737 3971 5531 6860 9154
0122 1057 2818 4037 5666 6906 9329
0173 1058 2975 4122 5799 7203 9384
0212 1379 3062 4318 5843 7343 9620
0244 1469 3214 4381 5951 7730 9810
0316 1472 3227 4485 6005 7737 9816
0559 1493 3251 4704 6036 8024 9955
0570 1729 3415 4922 6071 8397 9993
0605 1861 3486 4982 6150 8654
0624 1968 3603 4996 6172 8800
0643 2059 3709 5029 6361 8848
0720 2106 3719 5035 6385 8951
0723 2177 3793 5057 6394 8986

DAY - VAIRAM SERIES Dr No:75
1st Prize Rs.50000/- 824967
2nd Prize Rs.7000/- 28547
3rd Prize Rs.3500/-
04721 22737 27205 29109 34449
38598 40171 51733 52078 95098
4th Prize Rs.200/-
2459 3201 3431 5124 6398 7073 7644
7840 8069 8495
5th Prize Rs.100/-
1011 1373 1847 4528 7191 7793 7809
7909 8585 9231
6th Prize Rs.50/-
0050 2055 3777 5336 6636 8123 9639
0373 2072 3795 5342 6652 8205 9674
0462 2123 3902 5345 6882 8208 9782
0490 2470 3948 5361 6987 8227 9805
0698 2538 3967 5423 7160 8358 9862
0743 2660 4143 5426 7314 8365 9868
0759 2690 4155 5552 7403 8614 9871
0785 2994 4384 5577 7441 8778 9873
0796 3011 4787 5613 7554 9178 9917
0916 3051 4865 5649 7583 9266 9950
0991 3081 4986 5841 7669 9319
1085 3236 5021 5865 7745 9343
1413 3310 5186 6024 7817 9357
1530 3541 5226 6405 7869 9477
1957 3767 5257 6597 8092 9604

## NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:06/12/23

DAY - NALLANERAM SERIES Dr No:216
1st Prize Rs.50000/- 435196
2nd Prize Rs.7000/- 20106
3rd Prize Rs.3500/-
26104 37656 38392 42481 60653
71255 72672 78881 79157 98318
4th Prize Rs.200/-
1722 2368 3682 4818 4935 5214 5968
6968 7616 8588
5th Prize Rs.100/-
0148 2561 2859 3099 4357 5005 5143
5585 6548 7128
6th Prize Rs.50/-
0028 1466 2655 4664 6291 7523 9080
0049 1481 2759 4770 6356 7554 9205
0155 1659 2866 4822 6447 7919 9347
0157 1834 3151 4986 6486 7957 9521
0269 1943 3230 5092 6606 7997 9581
0311 1960 3245 5306 6696 8088 9595
0420 2015 3472 5314 6762 8114 9790
0518 2218 3721 5487 6898 8305 9825
0616 2229 3751 5651 7184 8315 9858
0751 2251 3988 5775 7257 8494 9916
0954 2386 4018 5885 7262 8579
1090 2427 4040 5890 7298 8629
1117 2435 4175 6137 7322 8644
1228 2579 4188 6145 7389 8667
1231 2581 4632 6210 7482 8873

DAY - MANI SERIES Dr No:75
1st Prize Rs.50000/- 532894
2nd Prize Rs.7000/- 14055
3rd Prize Rs.3500/-
02141 03608 11183 11917 13103
23153 24827 63311 71300 88051
4th Prize Rs.200/-
0227 0379 1718 2251 2459 5437 5701
7849 9050 9420
5th Prize Rs.100/-
3091 3656 5478 5654 6960 6977 8359
8744 8863 9554
6th Prize Rs.50/-
0258 1283 2762 4337 5920 7445 8830
0265 1324 2936 4418 6179 7489 8921
0550 1550 3141 4630 6230 7537 9035
0612 1750 3249 4745 6352 7662 9236
0678 1751 3320 4758 6369 7749 9260
0690 1927 3466 4824 6450 8073 9383
0696 1950 3530 4895 6475 8076 9399
0941 1955 3732 5220 6576 8145 9704
0946 2118 3737 5262 6705 8307 9843
1012 2219 3869 5328 6796 8380 9942
1046 2365 3880 5379 6910 8489
1121 2446 3925 5457 6950 8529
1213 2465 4035 5555 7043 8567
1262 2568 4092 5744 7373 8590
1280 2587 4174 5844 7438 8614

## KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:06/12/23

DAY - KUMARAN SERIES Dr No:216
1st Prize Rs.50000/- 732628
2nd Prize Rs.7000/- 66780
3rd Prize Rs.3500/-
09215 09919 13292 22425 28757
29645 31094 58174 62403 86607
4th Prize Rs.200/-
2504 2621 2693 3900 4747 4952 6895
7183 8255 9386
5th Prize Rs.100/-
0176 0974 3080 4002 4336 4520 5348
5924 7679 9320
6th Prize Rs.50/-
0184 1432 2971 4404 6474 8286 9349
0314 1460 3062 4911 6644 8329 9357
0399 1546 3163 5200 6650 8385 9362
0444 1738 3210 5367 6676 8436 9363
0470 1932 3260 5421 6710 8458 9686
0540 2270 3302 5545 6941 8570 9744
0567 2516 3321 5546 7001 8713 9768
0586 2545 3497 5609 7061 8745 9808
0794 2657 3559 5857 7472 8877 9817
0855 2668 3609 6044 7526 8889 9832
0981 2681 3645 6157 7611 8897
1089 2696 3825 6257 7824 8972
1131 2927 3931 6297 7868 8989
1240 2958 4097 6350 8166 9233
1328 2967 4362 6386 8277 9282

DAY - VISHNU SERIES Dr No:216
1st Prize Rs.50000/- 836441
2nd Prize Rs.7000/- 56451
3rd Prize Rs.3500/-
07200 44640 44914 59192 59969
72507 73868 74152 94657 96411
4th Prize Rs.200/-
1192 2619 3407 4270 5160 5242 6843
7219 7627 8984
5th Prize Rs.100/-
0966 1729 2632 3905 4984 6096 6437
7305 7957 9130
6th Prize Rs.50/-
0011 1781 3481 4843 5997 6846 8626
0092 1830 3559 4924 6058 7000 8747
0164 1889 3568 4967 6137 7142 8844
0370 1893 3632 4978 6240 7154 8961
0441 1926 3789 4987 6266 7511 9184
0519 2006 3962 5095 6384 7557 9185
0676 2038 3978 5122 6393 7586 9198
0739 2241 4058 5134 6409 7661 9223
0755 2479 4147 5182 6426 7759 9411
0913 2494 4253 5446 6500 7870 9699
0930 2552 4418 5450 6526 7915
1215 2814 4435 5787 6599 7917
1239 2842 4496 5827 6694 7991
1273 3055 4580 5859 6725 8210
1680 3074 4767 5949 6839 8605

## SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:06/12/23

SWARNALAXMI SERIES Dr No:216
1st Prize Rs.50000/- 971385
2nd Prize Rs.7000/- 93587
3rd Prize Rs.3500/-
14173 25103 36406 47199 47890
58577 58889 69718 71898 82658
4th Prize Rs.200/-
0709 4214 4689 5467 5944 6209 7080
7718 7840 7900
5th Prize Rs.100/-
0327 0347 1582 1805 2042 4950 5204
5665 7105 7198
6th Prize Rs.50/-
0076 1437 3133 4570 5841 7242 9075
0329 1658 3195 4623 5854 7307 9107
0393 1699 3238 4630 5915 7378 9132
0558 1837 3312 4669 5991 7398 9287
0609 1949 3342 4912 6103 7610 9358
0689 2243 3439 4919 6419 7618 9392
0753 2268 3473 5035 6563 7639 9731
0829 2330 3758 5151 6568 7739 9810
0891 2430 3866 5158 6662 7771 9847
0902 2723 3908 5227 6879 7791 9949
1008 2830 4183 5323 6893 7879
1106 2909 4265 5477 6905 7935
1167 2977 4348 5522 7053 8314
1200 3021 4420 5785 7067 8738
1240 3044 4510 5802 7228 9029

DAY - LION SERIES Dr No:75
1st Prize Rs.50000/- 824761
2nd Prize Rs.7000/- 68755
3rd Prize Rs.3500/-
13382 24530 35542 46105 46909
57814 68349 79489 81910 92145
4th Prize Rs.200/-
0128 0266 0723 1966 3658 5126 6111
6184 8253 8536
5th Prize Rs.100/-
0157 0391 1635 4018 4495 5712 6260
7482 8458 9682
6th Prize Rs.50/-
0003 2309 4073 5067 6080 7724 8873
0027 2356 4108 5149 6282 7740 9193
0079 2485 4117 5272 6334 7769 9309
0086 2569 4253 5324 6583 7802 9367
0102 2711 4255 5344 6684 7944 9386
0377 2747 4324 5393 6766 8065 9597
1144 2838 4393 5439 6900 8116 9625
1189 2876 4664 5480 6902 8198 9702
1298 2892 4747 5587 6967 8206 9856
1665 2917 4754 5754 7012 8279 9868
1707 2953 4789 5826 7083 8315
1760 3017 4893 5864 7117 8322
1777 3470 4966 5898 7328 8483
2005 3565 5021 6027 7622 8528
2255 3789 5028 6048 7703 8769

07-12Pg3exHMNWJQECR:Layout 1 1/1/02 6:34 AM Page 1



# రైతన్నకు కన్నీరు మిగిల్చిన తుఫాన్

## ఆంక్షలు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయండి

## పరిహారం కోసం రైతుల వేడుకోలు


నీటిలో మునిగిన వరిని కట్టలు కడుతున్న రైతులు

పొన్నూరు (బాపట్ల జిల్లా), డిసెంబరు 6,ప్రభాతవార్త: మిచౌంగ్ తుఫాన్ కారణంగా కురిసిన అతి భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని పలువురు రైతులు కోరుతున్నారు. సంవత్సరం పాటు కష్టపడి, కంటికి రెప్పలాగా కాపాడిన వరిపైరు నీటి పాలు కావడంతో అన్నదాతలు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఇదే విధంగా ప్రకృతి ఉండేటట్లయితే వ్యవసాయం చేయడం కూడా కష్టమేనని పలువురు రైతులు చెప్తున్నారు. వ్యవసాయంలో నష్టాలు, కష్టాలు ఉన్నప్పటికీ సాగును వదిలేయకూడదనే ఉద్దేశంతోనే సాగు చేస్తున్నట్లు పలువురు రైతులు వారి భావన వ్యక్తం చేస్తున్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుత పరిస్థితిలో వ్యవసాయం చేయడం చాలా కష్టంగా మారిందన్నారు. సకాలంలో వర్షాలు పడవు, సాగునీరు అందదు, ఎరువులు, పురుగు మందులు, కూలీల ఖర్చు, కౌలు ఎక్కువగా చెల్లించాల్సి వస్తుండడంతో వ్యవసాయం మానేయాల్సిన పరిస్థితులు వచ్చే అవకాశం ఉందని పలువురు వ్యవసాయ నిపుణులు చెప్తున్నారు. రైతులను పూర్తిస్థాయిలో ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని నిపుణులు సూచిస్తున్నారు. రైతులు క్రాప్ హాలిడే ప్రకటిస్తే దేశంలోని ప్రజలకు తినడానికి తిండి దొరకని పరిస్థితి ఏర్పడుతుందంటున్నారు. పొన్నూరు మండలంలో వివిధ గ్రామాల్లో సుమారు 15వేల ఎకరాల్లో పంట నీటిపాలైందని అధికారిక లెక్కలు చెప్తున్నాయి. అదే విధంగా 244ఎకరాల్లో తమలపాకుల తోటలకు నష్టం వాటిల్లింది. 26ఎకరాల్లో వేసిన అరటి నీటి పాలైంది. 15ఎకరాల్లో వివిధ రకాల కూరగాయల తోటలకు నష్టం వాటిల్లినట్లు ఉద్యానశాఖాధికారులు చెప్తున్నారు. ఆరు ఎకరాల్లో బొప్పాయి పంటలకు నష్టం వాటిల్లినట్లు అధికారులు చెప్తున్నారు. వర్షపు నీటిలో తడిసిన వరి పనలను కట్టలు కట్టి కాపాడుకునేందుకు రైతులు చేస్తున్న ప్రయత్నాలు కూడా సత్ఫలితాలు ఇవ్వడం లేదని చెప్తున్నారు. కూలి కూడా అధిక మొత్తంలో చెల్లించాల్సి వస్తుందని చెప్తున్నారు.కొన్ని పొలాల్లో వరిపైరు నీటిలో తేలియాడుతుండడంతో, గింజలు తాలుగా మారడం, మొలకెత్తడం వంటివి జరుగుతుండడంతో ఏ కొంచెం పంట కూడా రైతులకు దక్కే అవకాశం లేదని రైతన్నలు చెప్తున్నారు. ప్రభుత్వాలు ఈ తుఫాన్‌ను ప్రత్యేకంగా పరిగణించి పెద్ద మొత్తంలో రైతులకు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వం అందించే సాయం రానున్న కాలంలో రైతులు వ్యవసాయం చేసినా నష్టమేమి ఉండదు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం జరిగినా ప్రభుత్వం ఆదుకొంటుందనే భరోసా ఇవ్వాలిసన అవసరం ఎంతైనా ఉందని పలువురు వ్యవసాయ శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, నష్టపరిహారం తక్షణమే అందించే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలని రైతులు కోరుతున్నారు.

## తిరుమల సమాచారం

### వెంకన్న సేవలో విద్యేశతీర్థశ్రీపాదురు

**తిరుమల,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం ఉడిపి బండారకేరిమఠం పీఠాధిపతి విద్యేశతీర్థశ్రీపాదురు శిష్యులతో కలసి దర్శించుకున్నారు. ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి టిటిడి డిప్యూటీ ఇఒ పి.హరీంధ్రనాథ్, ఆలయ అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి తోలుత ధ్వజస్తంభానికి మొక్కారు. సన్నిధిలోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. డిప్యూటీ ఇఒ హరీంధ్రనాథ్ ,అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### తిరుమలలో 17నుండి సుప్రభాతం రద్దు తిరుప్పావైతో గోవిందుని మేల్కొలుపు

**తిరుమల,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతిరోజూ తెల్లవారుజామున వైఖానస ఆగమోక్తంగా నిద్రనుండి మేల్కొలిపేందుకు నిర్వహించే సుప్రభాతసేవ ధనుర్మాసం ఆరంభంతో రద్దవుతుంది. సుప్రభాతం స్థానంలో పవిత్రమైన ధనుర్మాసంలో గోదాదేవి తిరుప్పావై పాశురాళ్ళ ప్రవచనంతో ఆలయ అర్చకులు ,జీయంగార్లు మేల్కొలపడం ఆనవాయితీ. ఈనెల 16వతేదీ వరకు వెంకన్న ఆలయంలో సుప్రభాతసేవ నిర్వహిస్తారు. 17వతేదీ నుండి ధనుర్మాసం ఆరంభం కానుండటంతో తిరుప్పావై ప్రవచనాలు చేయ నున్నారు. నెలరోజులపాటు రోజుకో తిరుప్పావై ప్రవచనంతో స్వామివారిని మేల్కొలపనున్నారు. 2024 జనవరి 14వరకు తిరుమలేశుని ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు పారాయణం చేస్తారు. తిరుమలలోని పెద్దజీయంగారి మఠంలో తిరుప్పావై పాశురాల పారాయణం నిర్వహించి,భక్తులందరూ పఠించేలా ఎస్వీబిసిలో ప్రత్యక్షప్రసారం చేస్తారు.



## యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

### - గృహా,తాగునీటి విద్యుత్ సర్వీసులకు ప్రాధాన్యత



**తిరుపతి,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** మిచౌంగ్ తుఫాన్‌తో అతలాకుతలమై గాలులకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన తిరుపతిజిల్లాతోబాటు నెల్లూరు జిల్లాలో విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, అధికారులు, సిబ్బంది నిర్విరామంగా కృషి చేస్తున్నారని ఎస్‌పిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు తెలిపారు. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు స్వయంగా సిఎండి సంతోషరావు గత రెండురోజులుగా నెల్లూరు జిల్లాలోనే ఉండి విద్యుత్ అధికారులు, సిబ్బందితో మమేకమై నీటి ప్రవాహాన్ని లెక్కచేయకుండా పలు వరద ప్రాంతాల్లో కలియతిరుగుతూ అధికారులు, సిబ్బందికి సూచనలిస్తున్నారు. వీలైనంత తక్కువ సమయంలో సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. వరదలు కొనసాగుతున్న ప్రాంతాల్లో కూడా స్థానిక అధికారులు, సిబ్బందితో కలసి కర్నూలు, కడప సర్కిళ్ళ నుండి విచ్చేసిన అధికారులు, సిబ్బంది రాత్రింబవళ్ళు కష్టపడిపని చేస్తున్నారని పేర్కొన్నారు. మిచౌంగ్‌తో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన ప్రాంతాల్లో సరఫరా పునరుద్ధరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ పనులకోసం అవసరమైన పరికరాలు, వస్తువులు అందుబాటులో ఉంచామన్నారు. పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా, గృహావసరాలకు విద్యుత్ సర్వీసులను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించే చర్యలు చేపట్టామన్నారు. భారీ వర్షాలకు సబ్‌స్టేషన్లు నీటమునగడం, విద్యుత్ స్తంభాలు, లైన్లు నేలకూలడం, పలుచోట్ల వంతెనలు కూలిపోవడంతో శాశ్వత ప్రాతిపకదిన మరమ్మతులు చేపడుతున్నామన్నారు. లైన్లు లాగలేని ప్రాంతాల్లో కేబుళ్ళను ఏర్పాటుచేసి తాత్కాలికంగా విద్యుత్‌ను సరఫరా చేసేందుకు చూస్తున్నామన్నారు. బుధవారం సాయంత్రానికి 11.27లక్షల విద్యుత్ సర్వీసులు, 42వేల విద్యుత్ సర్వీసులకు సరఫరాను పునరుద్ధరించడం జరిగిందని సిఎండి తెలిపారు. విద్యుత్ అంతరాయం ఏర్పడిన చిత్తూరుజిల్లాలోని ,నెల్లూరుజిల్లాలోని 7 పట్టణాలకు, 1,132 గ్రామాలకు బుధవారం సాయంత్రానికి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించామన్నారు.

వినియోగదారులు ఎక్కడైనా తుఫాన్ ప్రాంతాల్లో సమస్యలు ఉంటే 1912కుగానీ ,1800425155333 నంబర్‌కు కాల్‌చేసి సమాచారం అందించాలని ఎస్‌పిడిసిఎల్ సిఎండి సంతోషరావు కోరారు.

## ఎపిలో పంటనష్టం అపారం

### - రూ.5వేల కోట్లు తక్షణమే విడుదల చేయాలి

### - పార్లమెంట్‌లో గుంటూరు ఎంపి 'గల్లా' గళం

**అమరావతి, డిసెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** మిచౌంగ్ తుఫాన్‌లోనష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు రూ.5వేల కోట్లను తక్షణమే విడుదల చేయాలని గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ కోరారు. ఎపిలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్రబృందాన్ని పంపి మధ్యంతర ఆర్థిక సహాయాన్ని విడుదల చేయాని కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు.. బుధవారం పార్లమెంట్‌లో ప్రశ్నోత్తరాల సమయంలో కేంద్రం దృష్టికి ఆయన ఈవిషయాలను తీసుకొచ్చారు.. దక్షిణ ఎపి ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తుఫాన్ కారణంగా గత రెండు రోజులుగా చాలా భారీ వర్షాలు కురుస్తున్నాయని అన్నారు. దిగువ కోస్తా ఆంధ్రప్రదేవ్‌లోని బాపట్ల, మచిలీపట్నం మధ్య ఎక్కడో మిచౌంగ్ తీరం దాటుతుందని భారత వాతావరణశాఖ ప్రకటించిందని, భారీ వర్షాల కారణంఆ కోస్తా, ఆంధ్రాలో ఇతర జిల్లాల్లో వేలాది హెక్టార్లలో నిలిచిన పంట నాశనమైందన్నారు. ఈ తుఫాన్ రైతులకు కన్నీళ్లు తెప్పించి, కోతకు సిద్ధంగా ఉన్న పంట కళ్లముందే పోతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంకా నష్టాన్ని గుర్తించి అంచనావేసే పనిలోఉందన్నారు. పంట, ప్రాణ, ఆస్తి నష్టం గురించి కొంత నిర్ధారణకు రావటానికి కొంత సమయం పట్టవచ్చన్నారు. భారీ వర్షాల కారణంగా రోడ్లు దెబ్బతిన్నాయని, విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు. ప్రజలు ఎందుర్కొంటున్న ఇతర సమస్యలతోపాటు నిత్యావసరాలు తెచ్చుకోలేకపోతున్నారని గల్లా పేర్కొన్నారు. పై విషయాల దృష్ట్యా తాను విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. పంటలు, రోడ్లు, భవనాలు, విద్యుత్ సరఫరా , ఇతర మౌలిక సదుపాయాలకు జరిగిన నష్టాన్ని అంచనా వేయటానికి , కేంద్ర సహాయం విడుదల కోసం ప్రభుత్వానికి నివేదిక సమర్పించటానికి వర్షం తగ్గుముఖం పట్టిన వెంటనే కేంద్ర బృందాన్ని పంపటం కోసం, ప్రధానమంత్రి, హోంమంత్రిని అభ్యర్థిస్తున్నానని అన్నారు. మిచౌంగ్ తుఫాన్ కారణంగా సహాయ, పునరావాస పనులను ఎదుర్కోవటానికి తక్షణయే మధ్యంతర ఉపశమనంలా ఎపికి రూ.5వేల కోట్లు విడుదల చేయాలని పార్లమెంట్‌ద్వారా కోరుతున్నానని ఎంపి జయదేవ్ మాట్లాడారు.





## తిరుపతిలో మిచౌంగ్ తుఫాన్ అతలాకుతలం

### 29మండలాలు, 546 గ్రామాలపై ప్రభావం

**తిరుపతి,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్ మూడురోజులు తిరుపతి జిల్లాపై తీవ్ర ప్రభావం చూపి,అతలాకుతలం చేసింది. జనజీవనం అస్తవ్యస్థంగా మారి,వరదనీరు భారీగా పలు గ్రామాలు,పట్టణాల్లో ఇళ్ళలోకి చేరాయి. మిచౌంగ్ తుఫాన్ ప్రభావం తిరుపతి జిల్లావ్యాప్తంగా 29 మండలాల్లో, 546గ్రామాలపై చూపింది. తుఫాన్‌తో భారీ వర్షాలకు తోడు ప్రధానంగా బలమైన గాలులు వీచాయి. గత శనివారం ఉదయం నుండి మొదలైన వర్షాలు సోమవారం రాత్రి వరకు నదులు, చెరువులు, కుంటలు నిండుకున్నాయి.ప్రధాన జాతీయ రహదారులు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. వాహనాల రాకపోలకు తీవ్ర అంతరాయం కలిగింది. రోడ్లుభవనాలశాఖకు సంబంధించి 97కిలోమీటర్లు, పంచాయతీరాజ్ 87కిలోమీటర్లు వరకు దెబ్బతిన్నాయి.ఇరిగేషన్‌కు సంబంధించి 244 కాలువలు దెబ్బతిన్నాయి. 7,126 హెక్టార్లలో వరిపంట, హార్టికల్చర్‌కు సంబంధించి మిరప,పూలతోటలు సుమారు 246 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లింది. ఎక్కువసంఖ్యలో పశువులు, దూడలు, గొర్రెలు,మేకలు వరదనీటిలో మృతిచెందాయి. మూడురోజులపాటు తిరుపతి జిల్లావ్యాప్తంగా 6,242మిల్లీమీటర్లు వర్షపాతం రెండురోజుల్లో నమోదైంది. 9మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదవగా 24మండలాల్లో మోస్తరు వర్షం తుఫాన్‌తో కురిసింది. మూడురోజులు కురిసిన మిచౌంగ్ తుఫాన్‌తో సత్యవేడు, తిరుపతి, పుత్తూరు, శ్రీకాళహస్తి, వెంకటగిరి, గూడూరు, నాయుడుపేట,సూళ్ళూరుపేట మండలాల్లో అతలాకుతలంచేసింది. మంగళవారం ఉదయానికి పూర్తిగా తుఫాన్ ప్రభావం తొలగిపోవడంతో సూర్యుడు కనిపించాడు. మంగళ, బుధ వారాల్లో రెండురోజులు పూర్తిగా వర్షం నమోదు కాలేదు.

**-తుఫాన్ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండ:** మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో మూడురోజులు కురిసిన భారీ వర్షాలకు తిరుపతి జిల్లాలో తీవ్రంగా ఇళ్ళు కోల్పోయిన, పంట నష్టం సంభవించిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జిల్లా యంత్రాంగంతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. తిరుపతి జిల్లాకలెక్టర్ వెంకటరమణారెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి,తుఫాన్ ప్రభావిత ప్రాంతాలకు జిల్లా ప్రత్యేక అధికారిగా నియమితులైన శ్యామలరావు పాల్గొని జిల్లాలో చేపట్టిన సహాయక కార్యక్రమాలు, తుఫాన్ తీవ్రత, బాధితులను ఆదుకున్న విధానం వివరించారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ముందుజాగ్రత్తగా తిరుపతి జిల్లా అధికారయంత్రాంగం అప్రమత్తమై 84 పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేసి 6,478మందికి ఆశ్రయం కల్పించామన్నారు. వారికి సకాలంలో భోజనం ఏర్పాట్లు చేసి సురక్షితంగా ఉంచామన్నారు. తుఫాన్ పూర్తిగా తగ్గడంతో ఇళ్ళకు వెళ్ళే సమయంలో ఒక్కొక్కరికి వెయ్యిరూపాయలు, కుటుంబానికి 2,500 రూపాయలు లెక్కన అందించేలా ఆర్‌డిఒలకు నిధులు విడుదల చేశామన్నారు. తుఫాన్ ప్రభావిత 22,635మంది కుటుంబాలకు 25కిలోల బియ్యం, ఒకలీటర్ వంటనూనె, కందిపప్పు, ఉల్లి,బంగాళాదుంపలు ఒక్కోకిలో అందిస్తున్నట్లు తెలిపారు. గాలుల నేపథ్యంలో 496గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగితే 291 గ్రామాలకు విద్యుత్ పునరుద్ధరణ చేశామన్నారు.

## ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో ఉభయ తెలుగురాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.ఈ ప్రభావంతో ఉభయ రాష్ట్రాల పరిధిలో కృష్ణానదికి వరద నీరు వెల్లువలా వచ్చి చేరుతుంది.ఎగువ ప్రాంతాలనుంచి వచ్చి చేరుతున్న వరద నీటితో విజయవాడ వద్ద ప్రకాశం బ్యారేజీ జలశయం కలకలలాడుతుంది.కృష్ణకు ఉప నదులైన మున్నేరు.పాలేరు,.కట్టలేరు,వైరాలకు భారీ వర్షాలు కారణంగా వరద నీటి ఉధృతి పెరుగుతుంది.వీటికి తోడు వాగులు,వంకలనుంచి వస్తున్న వరద నీరు చేరుతుంది.ఈ నీరంతా దిగువకు తరలి రావడంతో విజయవాడ వద్ద కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుంది. ప్రకాశం బ్యారేజీ నిల్వ సామర్ధ్యం 3.09 టీఎంసీలు మించి వరద నీరు జలశయాని చేరింది.దాంతో అధికారులు బ్యారేజీ గేట్లును నాలుగు గేట్లును అడుగు మేరకు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తునా న్నరు.బుధవారం ఉదయం 10గంటల సమయంలో బ్యారేజీ వద్ద 12 అడుగుల నీటి నిల్వను ఉంచుతూ దిగువకు సుమారు 7వేల క్యూసెక్కుల నీటిపి విడుదల చేసారు.ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ ఇన్‌ఫ్లో 2903 క్యూసెక్కులుండగా.అవుట్ ఫ్లో 7వేల క్యూసెక్కులుగా ఉంది.గత కొద్ది రోజులుగా భారీ వర్షాలు ఆయకట్టు ప్రాంతంలో కురియడంతో కుడి,ఎడమ కాల్వలకు ఆనకట్టు జలశయం నుంచి నీరు విడుదల చేయడం లేదు.ప్రస్తుతం బ్యారేజీకి ఎగువ ప్రాంతాలనుంచి వరద నీరు వచ్చి చేరుతుంది.బ్యారేజీ నుంచి నీటిని కిందకు విడుదల చేసిన నేపథ్యంలో దిగువప్రాంతాల ప్రజలను ఇరిగేషన్ అధికారులు అప్రమత్తం చేసారు.



## అంబేద్కర్ స్ఫూర్తితో దళితుల అభివృద్ధి, సంక్షేమానికి మరింత కృషి:చంద్రబాబు



**అమరావతి, డిసెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత రాజ్యాంగ రచయిత, బడుగువర్గాల్లో సాంఘిక, రాజకీయ, విద్యా చైతన్యాలను రగిలించిన బహుముఖ వికాసానికి బాటలు వేసిన నవభారత నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు నివాళులర్పించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. ఆ మహనీయుని స్మృతికి నివాళి అని పేర్కొన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో దళితుల అభివృద్ధి, సంక్షేమానికి మన కృషిని మరింత దీక్షతో కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.

## రేవంత్‌రెడ్డికి అచ్చెన్నాయుడు అభినందన



**అమరావతి, డిసెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ సిఎంగా ఎంపికైన రేవంత్‌రెడ్డికి రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అభినందనలు తెలిపారు.. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ అంచెలంచెలుగాఎదిగి ప్రజల ఆశీర్వాదంతో సిఎం స్థాయికి చేరిన అనుముల రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు అని పేర్కొన్నారు. రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు, కష్టాలు, ఎదురుదెబ్బలు, గెలుపోటములు ఎదుర్కొని నేడు సిఎం పీఠాన్ని అధిష్టించనున్న తీరు అనిర్వచనీయమని పేర్కొన్నారు.. ఆయన నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని, ప్రజల జీనవ ప్రమాణాలు మెరుగయ్యేలా సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆశిస్తున్నాని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



## అంతర్జాతీయ తెలుగు మహాసభలకు త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

### కేంద్రమంత్రి పసుపతి కుమార్ పరాస్

### ఒబిసి జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్

### - పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్యరాజు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** ఆంధ్ర సారస్వత పరిషత్ సంస్థ, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రమేవ జయతే అన్న నినాదంతో తెలుగు భాషా వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసే దిశగా జనవరి 5, 6, 7 తేదీల్లో శ్రీ రాజ రాజనరేంద్రుల పట్టాభిషేక మహోత్సవ సహస్రాబ్ది సందర్భంగా సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం గైట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ తెలుగు మహా సభలకు త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి విచ్చేయనున్నారని పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, మహాసభల ముఖ్య సమన్వయ కర్త కేశిరాజు రాంప్రసాద్, సలహాదారు తాతా సాయిబాబా కలిసి హైదరాబాద్‌లో దిల్ ఖుష్ అతిథి గృహం ప్రత్యేకంగా కలిసి ఆహ్వానించినట్లు తెలిపారు.

## తుఫాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

### బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి



**విజయవాడ,డిసెంబర్6,ప్రభాతవార్తప్రతినిధి:** మిచౌంగ్ తుఫాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఏపీ భారతీయ జనతాపార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి డిమాండ్ చేసారు.బుధవారం మీడియాతో ఆమె మాట్లాడుతూ ఆహార ధాన్యాలతో పాటు ఉద్యాన, వాణిజ్య పంట లకు తుఫాను ప్రభా వంతో కురిస భారీ వర్షా లకు నష్టం వాటిల్లిం దన్నారు. పంటకు బీమా చేసిన రైతులు ఎంత మంది. లేనివారు ఎంత మంది అనే గణాంకాలను ప్రభుత్వం వెంటనే బహిరంగ పరచాలని కోరారు.వరి పంట చేతికి అందుతున్న దశలో తుఫాను వారి ఆశలను చిదిమేసిందన్నారు. ఎకరానికి సుమారు రూ.40వేల వరకు పెట్టుబడి పెట్టిన తరువాత పంట ఇంటికి కాదని తెలిసి రైతులు పడే బాధను ప్రభుత్వం అర్దం చేసు కోవాలన్నారు. వెంటనే నష్టపరిహారం విడుదల చేయాలన్నారు.

## ముందస్తు చర్యల్లో ప్రభుత్వం విఫలం

### ప్రజలు, రైతుల గోడుపట్టని వ్యవసాయ, ఇరిగేషన్ మంత్రులు

### 8 జిల్లాలో తుఫాన్ ప్రభావం, భారీగా నష్టపోయిన రైతులు

### శాసన మండలి ప్రతిపక్ష నేత 'యనమల'



**అమరావతి, డిసెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** మిచౌంగ్ తుఫాన్‌పై ముందస్తు చర్యలు చేపట్టటంలో జగన్‌రెడ్డి విఫలం అయ్యారని, తుఫాన్ ప్రభావంతో లక్షలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నా ఆయన తాడేపల్లి ప్యాలెస్‌ను వదలటం లేదని శాసన మండలి ప్రతిపక్ష నేతయనమల రామకృష్ణుడు ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో లక్షలాది ఎకరాల్లో పంట నష్టం సంభవించిందన్నారు.. రైతులు ఆందోళనలో ఉన్నా, జగన్‌రెడ్డి ప్యాలెస్ వీడి బయటకురావటం లేదన్నారు.. తుఫాన్‌పై వారం నుంచే హెచ్చరికలు ఉన్నా అధికార యంత్రాంగాన్ని , ప్రజలను అప్రమత్తం చేయటంలో జగన్‌రెడ్డి విఫలమయ్యారన్నారు.. బాధిత ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన ఆహారం, పునరావాసంతో పాటు చివరకు మంచినీరు కూడ సరఫరా చేయలేక చేతులెత్తేశారన్నారు.. తుఫాన్‌పై తూతూమంత్రంగా సమీక్ష చేసి జగన్‌రెడ్డి చేతులు దులుపుకున్నారన్నారు.. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వ్యవసాయశాఖ మంత్రిగానీ, సాగునీటి శాఖ మంత్రిగానీ, ప్రజలు, రైతుల గోడు పట్టలేదన్నారు. మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయన్నారు. ప్రాథమిక అంచనా ప్రకారం సుమారు రూ.7వేల కోట్ల విలువైన పంట ఉత్పత్తులను రైతులు కోల్పోయారన్నారు.. ముఖ్యంగా కోతదశలో ఉన్న వరి కుప్పలపైన, ఆరబోసిన వరి తీవ్రంగా దెబ్బతిందన్నారు. కోత కోసిన చోట వరిపనలు నీటిలో తేలియాడుతూ రైతులనుకన్నీటిలో ముంచాయన్నారు.. పొగాకు, పత్తి, మిర్చి, శనగ, అరటి, బొప్పాయి, మినుము, అపరాల పంటలకు తీవ్రనష్టం వాటిల్లిందన్నారు. 8 జిల్లాల్లో తుఫాన్ తీవ్ర ప్రభావం చూపిందని తెలిపారు. ముంపు ప్రాంతాల్లో ఇంటికో భోజనం పొట్లం వచ్చి సరిపెట్టుకోవటం జగన్‌రెడ్డి అసమర్ధత పాలనకు నిదర్శనమన్నారు. పలుచోట్ల బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించటంలో నిర్లక్ష్యం చూపారన్నారు. విద్యుత్‌ను పునరుద్ధరించటంలోనూ విఫలమయ్యారని అన్నారు. రైతులకు అవసరమైన టార్పాలిన్లు, గోనె సంచులు పంపిణీ చేయలేదనానరు..

రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ప్రతిఒక్కరూ అలర్ట్‌గా ఉండాల్సిన ఈ విపత్తుపట్ల జగన్‌రెడ్డి మొద్దునిద్ర పోతూ, రైతు కష్టాన్ని వదరపాలు చేశారన్నారు. ఇప్పటికైనా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవటంతోపాటు, బాధితులకు అండగా నిలవాలన్నారు.

Main-4f.qxd:Main-4.qxd 1/1/02 5:51 AM Page 1



వార్త

స్నేహితుల్ని ఎన్నుకోడానికి నెమ్మదిగా ముందు ఆలోచించు. ఎన్నుకున్న తర్వాత వారితో స్నేహం దృఢంగా కొనసాగేటట్టు చూడు.

-సోక్రటీస్

# తుఫాన్‌లతో అల్లాడుతున్న అన్నదాతలు

సాంకేతికంగా ఎంత అభివృద్ధిచెందినా మరెన్నో కొత్త విషయాలు కనుగొన్నా, కనుగొంటున్నా ప్రకృతి ముందు మానవుడు తలవంచక తప్పని పరిస్థితుల నుండి బయటపడలేకపోతున్నాడు. వాన రాకడ, ప్రాణం పోకడ తెలియదనేవారు పెద్దలు. ఈ పరిస్థితి నుంచి కొంత ముందుకు వెళ్లినా వర్షాలు, తుఫాన్‌లు వరదలకు సంబంధించిన ఒక నిర్దిష్టమైన, స్పష్టమైన సమాచారం ముందుగా అందివ్వలేకపోతున్నారు. అమెరికా లాంటి పాశ్చాత్య దేశాల్లో కొంతమేరకైనా వాన రాకడా పోకడ గూర్చి ముందస్తుగా సమాచారం అందివ్వగలుగుతున్నా మనదేశ వాతావారణ శాస్త్రజ్ఞులు ఇంకా ఆ స్థాయికి చేరుకోలేదనే విమర్శలున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా సమాచారం అటుంచి జరుగుతున్న నష్టాన్ని కట్టడి చేయలేకపోతున్నారు. తుఫాన్‌లు,వర్షాలు, వరదల కారణంగా ముఖ్యంగా నష్టపోయేది రైతులనేది నిర్వివాదం. మిగిలిన వర్గాలపై తుఫాన్‌లు, వరదల ప్రభావం చూపినా ప్రత్యక్షంగా కోలుకోలేని దెబ్బతగిలేది వ్యవసాయ రంగానికి మాత్రమే.అయితే ఆ రంగంపైపడిన ఆ ప్రకృతి విలయ ప్రభావం వల్ల పరోక్షంగా భారమంతా ప్రజలపై పడక తప్పదు.ప్రస్తుతం అటు తమిళనాడు, ఇటు తెలుగు రాష్ట్రాలను వణికిస్తున్న మిచాంగ్ తుఫాన్ భారీ నష్టాన్నే చేకూర్చిందని చెప్పొచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు జిల్లాల్లో దాదాపు జనజీవనమే స్తంభించిపోయింది. రికార్డు స్థాయిలో కురిసిన వర్షాలు 80నుంచి 100కిలోమీటర్ల వేగంతో వీచిన ఈదుర గాలులు పట్టణాలు, పల్లెలు చిగురుటాకుల్లా వణికిపోయాయి. నాలుగురోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ప్రధాన రోడ్లపై వర్షపు నీరు పొంగి పొర్లడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. నెల్లూరు జిల్లాతోపాటు పొరుగు జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ప్రకాశం, బాపట్ల, గోదావరి జిల్లాలు కాకినాడ తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి.ఇక తమిళనాడు రాజధాని చెన్నై నగరంలో ఈ తుఫాన్ భారీ బీభత్సమే సృష్టించింది. లోతట్టు ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టారు. ట్రాక్టర్లతోపాటు పడవలు, ఇతర రవాణా వాహనాల్లో దాదాపు ఐదువేల మంది సిబ్బంది పలు ప్రాంతాల్లో జరుగుతున్న సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇప్పటివరకు తుఫాన్‌వల్ల ఒక హెడ్‌కానిస్టేబుల్ తోసహా పన్నెండు మంది మృతిచెందినట్లు అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. మరో డజన్‌మంది వరకు గాయపడ్డారు. తెలంగాణలో కూడా ఈ తుఫాన్‌తో ఏర్పడ్డ వర్షాల వల్ల వ్యవసాయరంగానికి భారీ నష్టమే కలిగింది. వేలాది టన్నుల ధాన్యం తడిసిపోయింది.మరొకపక్క పత్తి, మిర్చి లాంటి పంటలకు భారీగానే నష్టం వాటిల్లింది.మొత్తం మీద ఈ తుఫాన్‌ల వల్ల జరుగుతున్న నష్టాలను కొంత మేరకు నివారించగలుగుతున్నా ప్రణాళికబద్ధంగా నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. వాతావరణంలో వచ్చే మార్పులతో తుఫాన్‌లు ఏర్పడుతున్నా వాటిని అడ్డుకోలేకపోయినా జరుగుతున్న నష్టాలకు అడ్డుకట్టవేయడంలో పాలకులు అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారేమోననిపిస్తున్నది. అయితే ముందుగా సమాచారం ఇచ్చి ప్రాణనష్టాన్ని గతంలో కంటే గణనీయంగా తగ్గించగలిగారు.తుఫాన్‌ల గూర్చి అధ్యయనం యాభైయేళ్ల కింద ఆరంభమైనా రాకడా,పోకడా గూర్చి కొంత సమాచారం అందించగలుగుతున్నా నియంత్రించి నష్టాలకు అడ్డుకట్ట వేయలేని పరిస్థితి నేటికీ కొనసాగుతున్నది. అంతేకాదు తుఫాన్ గూర్చి ముందుగా హెచ్చరిస్తున్నారే తప్ప వాటి ప్రభావం ప్రజాజీవనంపై పడకుండా వాటి దిశను మార్చే శక్తి ఇంకా మన శాస్త్రవేత్తలు కనుగొనలేదు. 1961 నుంచి కృత్రిమ ఉపగ్రహాలు, శాటిలైట్లు అందుబాటులోకి వచ్చినా వాతావరణాన్ని అవగాహన చేసుకొని రాకపోకల రహస్యాలను కొంతమేరకు కనుగొంటున్నారు. తుఫాన్‌లు ఎక్కువగా బంగాళాఖాతంలోనే ఆవిర్భవిస్తున్నట్లు వాతావరణ రికార్డులే వెల్లడిస్తున్నాయి. అరేబియా సముద్రంలో ఒక తుఫాన్ వస్తే బంగాళాఖాతంలో నాలుగుతుఫాన్‌లు వస్తున్నాయి.అయితే ఆ తుఫాన్‌లు తీరం దాటేటప్పుడు వీస్తున్న గాలులతో సృష్టిస్తున్న బీభత్సం అంతాఇంతాకాదు. అంతేకాక కొన్ని తుఫాన్‌ల కాలపరిమితి సగటు ఐదారు రోజులు మించి ఉండదు.కానీ శాస్త్రవేత్తలు ఊహించని విధంగా 31రోజులకు మించిపోయింది. 1994లో వచ్చిన టైఫూన్‌జాన్ తుఫాన్ 31రోజులుండగా 1971లో వచ్చిన తుఫాన్ హరికేన్‌జింజర్ 28రోజులు ఉంది.ఇక తుఫాన్‌లతో వీస్తున్నగాలులు పరిశీలిస్తే ఎంతటిబీభత్సం సృష్టిస్తున్నాయో తెలుస్తుంది.1977నవంబర్ 19న వచ్చినతుఫాన్ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మరిచిపోలేనిది. అది సృష్టించిన బీభత్సం నుండి దివిసీమ ఇప్పటికీ పూర్తిగా కోలుకోలేదు. అప్పుడుగంటకు 260కిలోమీటర్ల వేగంలో గాలలు వీయడంతో సముద్రం ఉప్పొంగి ఊర్లకు ఊర్లనే ముంచేసింది. ఒకరకంగా చెప్పాలంటే ఆ తుఫాన్ ఉన్నప్రాంతాల్లో జనజీవనం స్తంభించిపోతుంది.ఇక 200మీటర్లు దాటితే పరిస్థితి ఎలాఉంటుందో చెప్పక్కర్లేదు. తుఫాన్‌లు సృష్టిస్తున్న బీభత్సంతో సిరిసంపదలతో తులతూగే పల్లెసీమలు మరుభూమిగా మారిపోతున్నాయి. మానవజాతిమీద పగతో ప్రకృతి పిచ్చిబట్టిపంతంబూని దెబ్బగొడుతున్నట్టుగా ఉంటుంది.ఈ తుఫాన్‌లను కట్టడిచేయలేకపోయినా వాటివల్ల జరిగే బీభత్సాన్ని అడ్డుకునేందుకు కొన్నిదేశాలు పటిష్టమైన చర్యలు చేపడుతున్నాయి.తీరప్రాంతాల్లో దట్టమైనచెట్లను పెంచడం,ఇతర కార్యక్రమాలద్వారా ప్రాణ,ఆస్తి నష్టం తగ్గించేందుకు చర్యలుచేపట్టాల్సిన అవసరం ఉంది.

చదరంగంలో వలెనే, జీవితంలో కూడా ముందుచూపే జయిస్తుంది.



బెంజమిన్ డిజ్రాయిలి

ప్రమాదాన్ని ముందుగా ఊహిస్తే సగం అధిగమించినట్లే.



థామస్ ఫుల్లర్

# ప్రజావాక్కు



## ప్రగతి భవన్ ఇక ప్రజాభవన్

**తెలంగాణ** రాష్ట్ర ప్రగతిభవన్‌ను ప్రజాభవన్‌గా పేరు మార్చడం సంతోషం. ప్రతిరోజు రాష్ట్రవ్యాప్తంగా వివిధ సమస్యలపై రాష్ట్రముఖ్యమంత్రి ??గారిని అధికారులను, ప్రజాప్రతినిధులను కలవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణీత సమయంలో వినతి పత్రాలు స్వీకరించి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలి. ప్రతి వినతి పత్రానికి తగిన పరిష్కారం సమాధానం సామాన్య మానవులకు కూడా లభించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు,వరంగల్‌జిల్లా

## ట్రైబల్ యూనివర్సిటీ

**తెలంగాణ** రాష్ట్రంలోని మేడారంలో ఉన్నటువంటి సమ్మక్క, సారలమ్మ జాతర రెండుసంవత్సరాలకి ఒకసారి అంగరంగ వైభవంగా జరుగుతుంది. మన రాష్ట్రంలో జరిగే అతి పెద్ద జాతర ఇదే. అయితే ఇక్కడున్న గిరిజనుల ప్రాంతీయ ఆకాంక్షలను నెరవేర్చడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. సోమవారం పార్లమెంటులో జరిగిన లోక్‌సభ సమావేశాల్లో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ బిల్లును ప్రవేశపెట్టడం హర్షనీయం. సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం వల్ల ఇక్కడి ప్రజలకుమంచి ఉన్నతవిద్య అందుబాటులోకి వస్తుంది. అలాగే వారి కళలు,సంస్కృతి, సంప్రదాయాలపై పరిశోధనలుచేయడానికి, ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించడానికి బంగారు బాటలు పడనున్నాయి. కేంద్ర విశ్వవిద్యాలయం చేసే ఇతర కార్యకలాపాలు ఈ యూనివర్సిటీ నిర్వహిస్తుంది.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

## రైతులను ఆదుకోవాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల కారణంగా రైతులు ఎంతో మంది నష్టపోతున్నారు. పండించిన పంటలు చేతికి అందకుండానే నీటిపాలు కావడంతో రైతులు కృంగిపోతున్నారు.ఎన్నో ఇళ్లు కూలిపోవడంతో ప్రజల పరిస్థితి అయోమయంగా ఆందోళనగా ఉంది.ఎవరు ఆదుకుంటారాఅన్నట్లుగా ఉన్నారు. రైతుల పంటలకు నష్టపరిహారం ప్రభుత్వం వెంటనే అంచనా వేసి అందచేయాలి.

-ఎన్.రామకృష్ణ,ఖమ్మం జిల్లా

## పెరుగుతున్న సైబర్ నేరాలు

**ప్రస్తుతం** అత్యధిక సంఖ్యలో సైబర్ నేరాలు జరుగుతున్న రాష్ట్రాల్లో మన తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిస్థానంలో ఉందని జాతీయ నేరాల నమోదు సంస్థ (ఎన్.సి.ఆర్.బి) తమ నివేదికలో సోమవరాం వెల్లడించింది. దీంతో పాటు ఆర్థిక నేరాల్లోను మన రాష్ట్రం ముందుంది. మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రం కొంత మెరుగ్గానే ఉంది. కావునా ఇటువంటి సైబర్ నేరాలు జరగకుండా సంబంధిత అధికారులుకృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పుడు అందరికీ స్మార్ట్‌ఫోన్లు అందుబాటులో ఉండడం వలన కొంతమంది నకిలీ వార్తలను వ్యాప్తి చేస్తున్నారు. దీనివల్ల చాలామంది నష్టపోతున్నారు.కావునా అందరూసైబర్ నేరాలు బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి.

-గొట్టిముఖ్ఖల ప్రియాంక, ములుగు జిల్లా

## ఎన్నికల గంట మోగింది

**సింగరేణిలో** గుర్తింపు సంఘం ఎన్నికల గంట మోగింది. ఇది రిటైర్డ్ ఉద్యోగులకు ఒక సదవావకాశమని భావిస్తున్నారు. ఎందుకంటే ప్రతి రిటైర్డ్ ఉద్యోగులు స్థిర నివాసం ఏర్పరుచుకొని ఉన్నారు.వీరి సంతానం డిపెండెండ్ ఉద్యోగాలు కూడా చేస్తూ ఉంటారు. కూడా కావున పెన్షన్ పెంపుదల, ఉచిత అపరిమిత వైద్య సౌకర్యాల కోసం ఓట్ల కోసం వచ్చే కార్మిక సంఘాల విజ్ఞప్తిచేసి వారిపై ఒత్తిడి పెంచాలి.అంతేకాక పనిచేస్తున్న ఉద్యో గులు కూడా సమస్యలు అర్థం చేసుకొని సాధించుటకు బాధ్య తగా సహకరించాలి. దాదాపు అన్ని సంఘాల నాయకులు అందరూ రిటైర్డ్ అయిన వారే.

-దండంరాజు రాంచందర్‌రావు, రాంగుండం

## కాంగ్రెస్‌వైపు మళ్లిన ప్రజలు

**తెలంగాణ** రాష్ట్రంలో ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగరవేసింది. రాష్ట్ర ప్రజల గాలి ఈసారి కాంగ్రెస్ వైపు మళ్లింది. మార్పు కోరుకుంటున్నాం అని బల్లగుద్ది ఓట్లు వేశారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ పరిపాలనకు దూరం అయిన కాంగ్రెస్ పార్టీ పెద్దలు జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన నాటి నుండి కూడా ఇక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేయలేకపోయింది. కానీ ఇన్నాళ్లకు ఆ అవకాశం తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కి అందించారు.

-గిరిపట్ల, యాదాద్రి భువనగిరిజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఈ గెలుపు మరో మలుపు కావాలి..

*కాంగ్రెస్ కూడా ఎంతో బాధ్యతతో పాలన సాగించాలి. మేనిఫెస్టో సంపూర్ణంగా చిత్తశుద్ధితో అమలుపరచాలి. ఇందిరమ్మ రాజ్యం తెస్తామని బడుగు బలహీనవర్గాల్లో వారొక ఆశను రేకెత్తించారు.అదే ఇందిరమ్మ కాలంలో లాగానే నాయకులు ఒకరితో మరొకరు అంతర్గతంగా కుమ్ములాడుకోకూడదు. నిజమైన అవినీతిరహిత తెలంగాణ తెస్తామన్న రేవంత్‌రెడ్డి తనమాటకు కట్టుబడి పాలన సాగించాలి. దక్షిణాదిన దాదాపు కాంగ్రెస్ హస్తగతం చేసుకోవడం జాతీయస్థాయిలో ఆపార్టీకి చాలా శుభసూచకం.*

హోరాహోరీగా జరిగిన తెలంగాణ ఎన్నికల సమయంలో చివరికి కాంగ్రెస్ పార్టీనే విజయం సాధించింది. వాస్తవానికి ఈ పోటీ ప్రధానంగా కెసిఆర్, రేవంత్‌రెడ్డి మధ్యనే నడిచిందని చెప్పవచ్చు. బిఆర్‌యస్‌లో కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావులను ప్రధాన బ్యాట్స్‌మన్‌లుగా చెప్పవచ్చు. పోతే కాంగ్రెస్‌లో బ్యాట్స్‌మెన్ అందరూ 'సూపర్'లే అయినా క్రెడిట్ మాత్రం టీం కెప్టెన్ రేవంత్ రెడ్డికే దక్కుతుంది. ఇప్పటివరకు కెసిఆర్ నోరే ఆ పార్టీకి విజయం చేకూరుస్తూ వచ్చింది. ఈసారి ఆ గొంతుపై రేవంత్ నోరే విజయం సాధించింది. ఎందుకో ఈసారి కెసిఆర్ మాటల తూటాలు అసలు ప్రేలలేదు. ఆ మాటల్లో కరుకుదనం లేదు. రెచ్చగొట్టే పిచ్ లేదు. ప్రసంగాలన్నీ చప్పగానే సాగాయి. మరి కాంగ్రెస్‌కు ప్రధాన సారధులు రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీలే. కాంగ్రెస్ ఇంఛార్జ్ మాణిక్ ఠాగూర్ కూడా చక్కగా సమన్వయం చేశారు. పోతే ఈసారి కాంగ్రెస్ ప్రధాన అంశంగా కెసిఆర్, కెటిఆర్,హరీష్, కవితలపై అవినీతి ఆరోపణలే ఎక్కువగా సంధించారు. ఎన్ని ఆరోపణలున్నా ఎన్నికల ప్రచారంలో మాత్రం కెసిఆర్ కుటుంబం అంతా తమ శక్తి మేరకష్టపడ్డారు. అందులో ఏ మాత్రం సందేహం లేదు. కాకుంటే జనాల్ని ఎక్కువగా రేవంతే ఆకర్షించాడు. కెసిఆర్,పార్టీపై నిప్పుల్నే కురిపించారు.రేవంత్ సభలకు జనం తండోప తండాలుగారావడం, రేవంత్ ప్రసంగాన్ని చివరివరకు ఆసక్తిగా వినడం మనం దరం చూశాం. బిఆర్‌యస్ అపజయాలకు అనేక కారణాలు తోడ్పడ్డాయి. ఆ మైనస్‌లే కెసిఆర్ సంక్షేమ పథకాల్ని కూడా మైనస్‌గా మార్చేశాయి. అవినీతి ఆరోపణలే చాలా విస్తృతంగా జనంలోకి ప్రాకిపోయాయి.అందువల్ల రైతుబంధు, దళిత బంధు లాంటి ఎన్నో మంచి పథకాల్ని కూడా ఓటర్లు తిప్పికొట్టారు. బిఆర్‌యస్ పార్టీని బంగాళాఖాతంలో పడేస్తానన్న రేవంత్ శపథం నెరవేరింది. ప్రభుత్వాన్ని కాపాడుకోవాలన్న కెసిఆర్ కుటుంబ ప్రయత్నాలన్నీ బూడిదలో పోసిన పన్నీరే అయింది. కెసిఆర్ దొరతనం, ఎవర్నీ కలవకపోవడం, మంత్రులకు కూడా దర్శనం ఇవ్వకపోవడం, ఫామ్‌హౌస్‌కే పరిమితం కావడం, జాతీయ పార్టీగా టి.ఆర్.యస్‌ను మార్చాక అవినీతి డబ్బంతా అన్ని రాష్ట్రాలకు పంపిస్తున్నాడన్న విమర్శ,కవితపై మద్యం కుంభకోణం, భూ సెటిల్మెంట్స్‌లో అధికార పార్టీ నేతలు వేల కోట్లు సంపాదించారన్న ఆరోణలు, బంగారు తెలంగాణ కేవలం నానుడిగానే మిగిలిపోవడం, నిరుద్యోగ సమస్య పెరిగిపోవడం, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల స్కాం,వేల కోట్లు ఖర్చు చేసి కట్టుకున్న సెక్రెటేరియట్‌కు కెసిఆర్, రాకపోవడం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పరచిన 'ధరణి'లో కూడా లొసుగులు తలెత్తడం, కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్దఎత్తున అవినీతి జరిగిందన్న ప్రచారం మేడిగొండ రిజర్వాయర్ కుంగిపోవడం లాంటి అనేక అనేక కారణాలు బియర్ఎస్‌ను దెబ్బతీశాయి. పెద్ద ఓటమి కాకపోయినా అధికారాన్ని కోల్పోయేలా చేశాయి. కెసిఆర్‌గారు గతంలో చంద్రబాబు నాయుడు, వైయస్ ఎస్ రాజశేఖర్‌రెడ్డి గార్ల లాగా రోజూ ఓ గంట ప్రజల్ని కలుస్తూ వారి సమస్యల్ని పరిష్కరిస్తూ ప్రజాభిమానం

డా.యస్.విజయ కుమార్

ఆకాశాన్నందుకొంటున్నాయి. ఇది సామాన్యులకు చాలా ఆగ్రహాన్నే తెప్పించింది. రియల్‌ఎస్టేట్ పెరిగిందని అన్ని సభల్లో గొప్పగా చెప్పుకోవడం సామాన్యులకు, మధ్యతరగతి వారికి అసలు నచ్చలేదు. కెసిఆర్ కుటుంబంలో అంతో ఇంతో జనాలకు అందుబాటులో ఉంటూ మాస్ లీడర్‌గా పేరొందిన వ్యక్తిగా హరీష్‌రావు గారినే చెప్పవచ్చు. ప్రెస్‌మీట్స్‌లో కెసిఆర్‌ను పాత్రికేయులు ప్రశ్నిస్తే వారిని గద్దించడం కూడా పాత్రికేయుల్లో కాస్తా వ్యతిరేకత కనిపించింది. ఇక హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల్లో గెలిచిన సీట్లు బిఆర్ ఎస్‌కు కొద్దిగా ఊరట నిచ్చిందనే చెప్పవచ్చు. ఇందుకు భిన్నంగా రాష్ట్రమంతటా కాంగ్రెస్ గాలే కనిపించింది. కాంగ్రెస్‌కు తొలిగెలుపునిచ్చిన అశ్వారావుపేటలో 30వేలకు పైగా ఆధిక్యత రావడం ఆ పార్టీకి మంచి భోణీఅనే చెప్ప



వచ్చు. కొండా సురేఖ, సీతక్క, లాంటి వాళ్ల ఫలితాల అనంతరం చాలా ఘాటుగా కెసిఆర్ దొరల పాలన పోయిందంటూ విమర్శించారు. కాంగ్రెస్ విజయ కిరీట ధారణ ముమ్మాటికీ రేవంత్‌దే! కాంగ్రెస్‌లో సీనియర్ నాయకులు ఎంతోమంది ఎన్ని అడ్డంకులు సృష్టించినా, మనోవేదన కలిగించినా అన్నింటికి తట్టుకొని కొండంత నిబ్బరంతో చివరి వరకు నిలవగలిగాడు. పార్టీని విజయంవైపు నడపగలిగాడు. అసలు కాంగ్రెస్ పార్టీకి ఒకప్పుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రాణంపోయగా, నేడు రేవంత్‌రెడ్డే ప్రాణం పోశాడు. రేవంత్ ఒక్క చేత్తో అశ్వాల్ని పరిగెత్తించాడు. గెలుపే ధ్యేయంగా అభ్యర్థుల్ని తన వారైనా పక్కన పెట్టేశాడు. చిత్తశుద్ధితో అందరి గెలుపుకోసం శ్రమించాడు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు అంతర్గతంగా చేసినా ధైర్యంగా ఎదరొడ్డి నిలిచాడు. కాంగ్రెస్ అధిష్టానం పంపిన పరిశీలకులందరూ కూడా రేవంత్‌రెడ్డికి అండదండలందించారు. తన కుమార్తె పెళ్లి సమయంలో తనను కెసిఆర్ ఓటుకు నోటు కేసులో అరెస్టు చేయించాడన్నకోపం, కసి,రేవంత్‌ను బెబ్బులిగా మార్చాయి. వాస్తవంగా కెసిఆర్ భూ కుంభకోణాల, టెండర్లలో అవకతవకలు గూర్చి రేవంత్‌రెడ్డి అనేక సందర్భాల్లో జి.ఓలతో సహా ప్రెస్‌మీట్స్ పెట్టి బహిరంగ పరిచాడు. పత్రికల్లో పూర్తిగా అవి ప్రచురించకపోయినా టీవీలో వస్తున్నప్పుడు వీక్షకులు చాలా ఆసక్తిగా చూసేవారు. రేవంత్ మాటలకు బహిరంగ సభల్లో పెద్దఎత్తున విజిల్స్, చప్పట్లు జనాల్లో కనిపించేవి. బిఆర్‌యస్ బహిరంగ సభల్లో ఎందుకో ఆ ఉత్సాహం కనిపించేవి కావు. అప్పుడే జనం నాడి కొద్దిగా తెలిసిపోయింది.కెసిఆర్ తన పథకాలే తమని గెలిపిస్తాయన్న ధీమాతో కెసిఆర్ పోరాడాడు. కానీ విజయం తన నమ్మకాన్ని వెక్కిరించింది. కేవలం సంక్షేమ పథకాలే పాలకుల్ని తిరిగి గద్దె నెక్కిస్తాయన్న నమ్మకం ఈ ఎన్నికల్లో తప్పని తేలింది. రావుల చంద్రశేఖర్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, నాగం జనార్ధన్ రెడ్డి లాంటి వారు చివరిగా తెలుగుదేశాన్ని వదలి బిఆర్‌యస్‌లో చేరడం వాళ్లను నైరాశ్యంలో పడేసుంటుంది. త్వరలో జరిగే అన్ని రాష్ట్రాల్లోనూ సంక్షేమ పథకాలపై చర్చ జరిగే అవకాశం ఉంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ ఉన్నంత కాలం ఆ పార్టీ తెలంగాణలో రెండవ స్థానంలో ఉందన్న విషయం అందరూ అంగీకరించాల్సిందే. మరి దురదృష్టం ఆ బిజెపి, అధిష్టానం ఉన్న పళంగా రాష్ట్ర అధ్యక్షునిగా బండి సంజయ్ స్థానంలో కిషన్ రెడ్డిని నియమించి తమ గొయ్యి తామే తవ్వుకున్నారు.అంతేవేగంగా ఆ పార్టీ గ్రాఫ్‌పడిపోయింది. ఇదే అదునుగా రేవంత్‌పార్టీని పరుగులెత్తించాడు. అటు బిజెపిని ఇటు టిఆర్‌యస్‌ను రెండింటినీ తొక్కుకెళ్లాడు. బిజెపి పతనానికి ఇంకా చాలా కారణాలే ఉన్నాయి. లిక్కర్‌స్కాంలో కవితను అరెస్టు చేయకపోవడం వెనుక బిజెపి పై ఓటర్లలో అనుమానాలు తలెత్తాయి. ఆ రెండు పార్టీలు కుమ్మక్కు అయ్యాయని రేవంత్ కూడా చెప్తుతూ రావడం వాస్తవానికి దగ్గర అనిపించాయి. దీనికి జోడీగా ఫామ్‌హౌస్‌లో కెసిఆర్ ఆడిన స్వాముల కథకూడా అటకెక్కించిన కెసిఆర్ బిజెపిలపై తిరిగి విమర్శలు చేయకపోవడం అందర్ని ఆశ్చర్యపరిచింది.వాళ్లిద్దరి మైత్రి బహుళ ప్రాచుర్యంలోకి తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ. వీటన్నింటి కారణంగా బిజెపి పరిస్థితి అత్యంత దయనీయమైన స్థితికి చేరుకొంది. అందుకే బెంగళూరులోలాగా మోడీరోడ్‌షో చేసినా, ఊరూరూ తిరిగినా, చెడ్డా, స్మృతీ ఇరానీ, అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్ లాంటి బిజెపి హేమాహేమీలు తెలంగాణలో బలపం కట్టుకుని తిరిగినా ఆ పార్టీ చతికిలపడింది.కాంగ్రెస్ నాయకులు ముఖ్యంగా రేవంత్‌రెడ్డి, బట్టి విక్రమార్క మొదలగు వారి పాదయాత్రలు కూడా కాంగ్రెస్ విజయానికిఎంతో తోడ్పడ్డాయి.ఆరు గ్యారంటీలంటూ కాంగ్రెస్ పథకాలు కూడా జనం ఆమోదించారు.గ్యాస్ సిలిండర్ ధర రూ.500 మహిళలకు బస్సుల్లోఉచిత ప్రయాణం లాంటి పథకాలు మహిళల్ని ఎక్కువగా ఆకర్షించినట్లుఉన్నాయి. కాంగ్రెస్‌పార్టీ యాడ్ ఫిల్మ్స్ చాలా చక్కగా అందర్నీ ఆలోచించేలా ఉండి ఓటర్లను చైతన్యపరిచాయి. ఫలితాలు వెలువడ్డాయి. బిఆర్‌యస్ మరీ కృంగిపోకుండా,కాడె పడేయకుండా నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర వహించాల్సి ఉంటుంది.ఇకనైనా తమలోనిలోపాల్ని దిద్దుకొని ముందుకు నడవాలి. కాంగ్రెస్ కూడా ఎంతో బాధ్యతతో పాలన సాగించాలి. మేనిఫెస్టో సంపూర్ణంగా చిత్తశుద్ధితో అమలుపరచాలి. ఇందిర్మ రాజ్యం తెస్తామని బడుగుబలహీనవర్గాల్లో వారొక ఆశను రేకెత్తించారు.అదే ఇందిరమ్మ కాలంలో లాగానే నాయకులు ఒకరితో మరొకరు అంతర్గతంగా కుమ్ములాడుకోకూడదు.నిజమైన అవినీతిరహిత తెలంగాణ తెస్తామన్న రేవంత్‌రెడ్డి తనమాటకు కట్టుబడిపాలన సాగించాలి.దక్షిణాదిన దాదాపు కాంగ్రెస్ హస్తగతం చేసుకోవడం జాతీయస్థాయిలో ఆపార్టీకి చాలాశుభసూచకం.

# దేశభద్రతలో పౌర విమానయాన పాత్ర

ప్రతి సంవత్సరం డిసెంబరు 7న ప్రపంచదేశాలన్నీ అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవం జరుపుకుంటాయి. ఈ రోజున ప్రపంచ దేశాల్లో పౌర విమానయాన రంగం విమాన రవాణా, ప్రపంచ అభివృద్ధిలో విమాన రంగం పాత్ర వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు జరుపుతారు. అయితే చాలా మందికి ఇలాంటి రోజు ఒకటి ఉంటుందని తెలియదు. ముఖ్యంగా భారత్ లాంటి వర్ధమాన దేశాల్లో పౌరవిమానయాన దినంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అంతంత మాత్రమే. విద్యార్థులు, ప్రజలకు ఈ రోజు చరిత్రలో ఉన్న ప్రాధాన్యం ఎందుకో తెలిసే అవకాశం ఉండడం లేదు. అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవాన్ని యేటా డిసెంబరు 7న ప్రపంచ వ్యాప్తంగా సామాజిక,ఆర్థికాభివృద్ధి కొరకు పౌరవిమానయానం ప్రాముఖ్యతను హైలైట్ చేయాలనే లక్ష్యంతో జరుపుకుంటారు. వాయు రవాణా భద్రత, సమర్థతను ప్రోత్సహించడానికి వాయు రవాణాలో అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ పాత్ర గురించి అవగాహన కల్పించడానికి అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవం జరుపుకుంటారు. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ ఇంటర్నేషనల్ ఫర్ ఏవియేషన్ సేఫ్టీ ప్రమాణాలను అభివృద్ధి చేసే బాధ్యత ఐక్యరాజ్యసమితిపై ఉంది.పౌర విమారామకిష్టయ్య సంగనభట్ల సహకారం,

రామకిష్టయ్య సంగనభట్ల

విమానయాన సంస్థ 1947 ఏప్రిల్ 4న ఏర్పాటైంది. దీని ప్రధాన కార్యాలయం కెనడాలో ఏర్పాటుచేశారు. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ కన్నా ముందు ఇంటర్నేషనల్




కమిషన్ ఫర్ ఎయిర్ నావిగేషన్ ఉండేది. దీని మొదటి సదస్సు 1903లో జర్మనీ దేశ రాజధాని బెర్లిన్‌లో జరిగిన రెండవ సదస్సులో 27 దేశాలు హాజరయ్యాయి. 1912లో లండన్‌లో జరిగిన మూడవ సదస్సులో విమానాల ఉపయోగం కోసం మొదటి రేడియో కాల్‌సైన్‌లను కేటాయించింది. 1944 డిసెంబరు 7న చికాగోలో జరిగిన సదస్సులో అంతర్జాతీయ పౌర విమానయాన ఒప్పందం కుదిరి, చికాగో సదస్సు ఒప్పందంపై 52 దేశాలు సంతకం చేశాయి. 26వ దేశం 1947 మార్చి 5న సదస్సును ఆమోదించింది. దీని ఫలితంగా పిఐసిఎఓ స్థానంలో 1947 ఏప్రిల్ 4న ఐసిఎఓ శాశ్వత సంస్థగా స్థాపించబడింది. 26దేశాలు ఈ సమావేశాన్ని ఆమోదించినప్పుడు శాశ్వత సంస్థ ఏర్పడుతుందనే ఒప్పందం ప్రకారం 1945 జూన్ 6న ఐసిఎఎన్ స్థానంలో పిఐసిఓఎ పని చేయడం ప్రారంభించింది. 50వ వార్షికోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఈ దినోత్సవాన్ని ప్రారంభించారు. వైమానిక భద్రత విషయంలో ఐసిఎఓ నాయకత్వ పాత్ర పోషిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా వైమానిక భద్రతను పెంపొందించడం ఈ సంస్థ పూర్తిస్థాయి లక్ష్యం. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ ప్రపంచ వాతావరణ సంస్థ, ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్స్ యూనియన్, యూనివర్సల్ పోస్టల్ యూనియన్, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్, ఇంటర్నేషనల్ మారిటైమ్ ఆర్గనైజేషన్‌తోసహా ఇతర యుఎన్ సభ్యులతో కలిసి పనిచేస్తుంది.2020 నుండి 2023 వరకు ప్రపంచ పౌర విమానయాన రంగ అభివృద్ధికి సరికొత్త కల్పనను జోడించడం ప్రధాన థీమ్‌గా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# సమ్మిళిత ఆర్థికాభివృద్ధా? సంక్షేమ పథకాలా?

సంక్షేమపథకాలతోనే మేంమంత్రులు, ముఖ్యమంత్రులు,ప్రధాన మంత్రులు కూడా అయిపోతామంటే కుదరదని మన పాలకులు తెలుసుకుంటున్నారు. సంక్షేమ పథకాలు పేదలందరినీ కలుపుకొని పోలేవు అందరికీ అందవు అదే ఆర్థికాభివృద్ధి అయితే ఏదో ఒక రూపంలో పేదలు ఉద్యోగులు ప్రజలందరూ మమేకంకాగలరు. అప్పుడు ప్రభు త్వాలు దేశాభివృద్ధిని అభిలాషణీయ స్థాయిలో వృద్ధిని సాధిం చి పాలించవచ్చు. అలా లేని ప్రభుత్వాల బలహీనతలే వాటి పరాజయానికి కారణాలవుతున్నాయి. ఆర్థికాభివృద్ధిని సాధిం చేందుకు దానిని నడిపించేందుకు ప్రభుత్వ యంత్రాంగం ఉండాలి. వారే ప్రభుత్వ ఉద్యోగులు. ప్రభుత్వ అదుపు ఆజ్ఞలలో పనిచేసే వారు భయం, భద్రతతో కూడా ఉండేవారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలవారు. కార్యనిర్వాహక దక్షత ఉన్న వారు.వాళ్లు లేకుండా నాయకులే పాలన సాగిస్తామంటే వారి సంక్షేమపథకాలే అలా మరల వారిని గెలిపించేస్తాయంటే అలా కుదరడం లేదు. ప్రజలకు తామే దేశాభివృద్ధిలో పాలు పంచుకుంటున్నామని ఉపాధి ఆదాయాలు అభివృద్ధి అంతా మేమే చేస్తున్నామని తల ఎత్తుకొని తిరిగే వ్యవస్థ ఉండాలి. తలదించుకొని ఉచితాలు పొందేవారు దేశం లో వాళ్లకి వారు ఎక్కడున్నారో తెలియదు ఏమి చేయాలో తెలియదు. అప్పుడప్పుడు పాలకులు కూడా పరాయజయం పొందాల్సిందే. తరచుగా ప్రభుత్వాలు మారుతుంటాయి. ఇటువంటి పరిస్థితులలో సంతులిత వృద్ధి లేదు సమ్మిళిత వృద్ధి లేదు నిరంతర వృద్ధి అసలే లేదు. ఎందుకంటే దేశా భివృద్ధి వ్యూహంలో అందరిపాత్ర లేదు.తెలంగాణలో ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన 9 సంవత్సరాలపైగా లక్షల కొలదీ లబ్ధిదారులు పథకాలు అనుభవించినా ఆ ప్రభుత్వం ఓడిపోయింది. 43.70 లక్షల పెన్షన్లు, 68.9 లక్షల మందికి రైతుబంధు పథకం, నాలుగు లక్షల మందికి గొర్రెల కుటుంబాలకు సహాయం

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

38,000 మందికి దళిత బంధు పథకం 1.20 లక్షల మందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు ఇంత మంది లబ్ధి పొందినా ఇంకా ఎంతో మంది వాటిని పొందలేదని తెలుస్తుననది. వాళ్ల ఎవరికిడాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడుదుకుతెరువు ఎలా? అందుకే సంక్షేమ పథకాల ద్వారా అందరూ అభివృద్ధి పథంలో ఉండరు. అప్పుడు ప్రభుత్వాలు కూలిపోతాయి, దేశాభివృద్ధి ఒడిదుడుకులకు గురై సమాజం అస్తవ్యస్తమవుతుంది. శాంతి సౌఖ్యంతో సమాజం అభివృద్ధి జరగాలి దానికి కావాల్సిన ప్రభుత్వం యంత్రాంగం ఉండాలి. స్టేట్ సమర్థవంతంగా పని చేయాలి. అలాపని చేయాలంటే ప్రభుత్వాలు తమ యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అభివృద్ధి పరచుకుంటూ ఉండాలి. ప్రభుత్వ యంత్రాంగం అంటే ముఖ్యంగా సివిల్ సర్వెంట్స్ టెక్నోకార్డ్స ఇంజినీర్స్ ప్రణాళికా నిపుణులు మొదలైనవారు. మన దేశంలో ఒక మిలియన్ జనాభాకు 1600మంది మాత్ర మే సివిల్ సర్వెంట్స్ ఉండగా అమెరికాలో 7500 మంది ఉన్నారు. జి20 దేశాలలో తక్కువగా సివిల్ సర్వెంట్స్ ఉన్న దేశం మనది. మొత్తం ఉద్యోగులలో మన దేశంలో ప్రభుత్వ రంగంలో ఉన్న ఉద్యోగస్తులు కేవలం5.77మాత్రమే ఇండోనేషియాలో అయితే 8.7 శాతం, చైనాలో 28 శాతం, ఫ్రాన్స్‌లో 20 శాతం, ఇరాక్‌లో 15 శాతం, అమెరికాలో 19 శాతం, ఇరాన్‌లో 37 శాతం, యునైటెడ్ కింగ్డమ్‌లో 24 శాతం ఇలా ప్రభుత్వ యంత్రాంగంలో పని చేసేవారు మన దేశంలో స్వలనపంగా ఉన్నారు. అదేవిధంగా డాక్టర్లు ఉపాధ్యాయులు పోలీస్ జడ్జెస్ టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్స్ ఇతర ప్రభుత్వ ఉద్యో గులు ఒక మిలియన్ జనాభాకు తక్కువ ఉద్యోగస్తులు ఉన్నది మన దేశంలోనే. ప్రభుత్వాలు దీనివలన నిస్సహాయతతో ఉండి ప్రైవేట్ సేవలను వాడుకోవడం జరుగుతున్నది. గత ఐదు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం 500 కోట్ల రూపాయలు కన్సల్టెనఈన్సు సేవలపై ఖర్చుపెట్టింది. దీనికి కారణం ప్రభుత్వాల నిరుద్యోగులకు ఉద్యోగులకు ఇచ్చి పర్మనెంట్‌గా నియమించుకొని వారి సేవలను ఉపయోగించుకోలేనందున ఈ దుస్థితి ఏర్పడింది. ప్రభుత్వ ఉద్యోగస్తులు అంటూ ఉంటే ప్రభుత్వాలు బలంగా ఉండేవి. ఉదాహరణకు మన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ఇండియాలో 7000మంది మాత్రమే ప్రొఫెషనల్ పని చేస్తుండగా యూఎస్ ఫెడరల్ రిజర్వ్ బ్యాంకులో 22000 మంది ప్రొఫెషనల్ తమ సేవలను అందిస్తున్నారు. అలాంటప్పుడే ప్రభుత్వాలు దేశాభివృద్ధిని ఎలా చేపట్టగలవు. ప్రజలకు ఉచితాలు ఇచ్చుకుంటూపోతే ఆర్థికాభివృద్ధి విధానాలను రూపొందించుకోకుండా తాము పాలకులమని భ్రమలో ఉంటే ప్రభుత్వాలు కుప్పకూలక ఏమవుతుంది? అంతేకాకుండా మనదేశంలో జిడిపిలో పనుల శాతం కానీ జిడిపిలో ప్రభుత్వవ్యయం శాతంగానీ అతితక్కువగా ఉన్నదేశంమనది. పన్నులు వసూలుచేయడంలోనో వైఫల్యం ఫలితంగా ప్రభుత్వాలు ప్రజా శ్రేయస్సురీత్యా ఆర్థిక కార్యక్రమాలు చేపట్ట లేక ఆర్థికాభివృద్ధి కోసం పెట్టుబడులు పెట్టలేకపోతున్న దేశం మనది.దీనికికారణం దేశంలో గుడ్ గవర్నెన్స్ లేకపోవడమే. గుడ్ గవర్నెన్స్ ఉండాలంటే ప్రభుత్వ యంత్రాంగం బలంగా ఉండాలి. దాని కోసం కావలసిన మేరకు ఉద్యోగ కల్పన జరగాలి. అన్ని రంగాలలో ఉద్యోగస్తులు పని చేయడం వలన తద్వారా అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఉద్యోగాలు భర్తీ చేయకుండా కొంతమంది సలహాదారులతో పాల కులే పాలించాలంటే ఇది ఏమీరాచరిక వ్యవస్థకాదు. ప్రజాస్వామ్యం లో పాలకులు ఎంతో ఉద్యోగస్తులు అంతే. ఇరువురు కలిసి సమాజాభివృద్ధికి పనిచేయాలి వీరిద్దరూ పరస్పర పూరకాలు. ప్రత్యామ్నాయం కాదు.పనిచేసేదిఉద్యోగస్తులు దిశానిర్దేశం చేసేది పాలకులు. ఇరువురు కలిస్తేనే సమాజ శ్రేయస్సును పెంపొందించుకోవచ్చు. అలా లేదంటే ఇటు ప్రభుత్వాలకు అటు ప్రజలకు సంక్షోభాలే.

07-12Pg5exHNWMJQE:Layout 1 1/1/02 5:55 AM Page 1



# రాజకీయ చతురత అలవడని రాహుల్!

## డైరీలో ప్రణబ్ ముఖర్జీ రాసిన విషయం ప్రసావించిన కుమార్తె



**న్యూఢిల్లీ,డిసెంబరు6:** రాహుల్ గాంధీ సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండే వ్యక్తి రాజకీయాలపై ఆయన పరిణతి సాధించలేదని మాజీరాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ అభిప్రాయపడ్డారట. ఈ విషయాలను ఆయన కుమార్తె తన పుస్తకంలో ప్రస్తావించారు. గాంధీ-నెహ్రూ కుటుంబాల వారసుడిగా రాజకీయాల్లోకి అడుగు పెట్టిన రాహుల్‌గాంధీకి రాజకీయ చతురత మాత్రం అబ్బలేదని మాజీ రాష్ట్రపతి, కాంగ్రెస్ నేత ప్రణబ్ ముఖర్జీ అభిప్రాయపడ్డారని.ఇదే విషయాన్ని ఆయన కొన్నేళ్ల క్రిందట డైరీలో రాసుకున్నాడట.తన తండ్రి జీవితంపై రాసిన పుస్తకంలో ప్రణబ్ కుమార్తె శర్మిష్ఠ అంశాన్ని ప్రస్తావించారు. 'ఇన్ ప్రణబ్, మై ఫాదర్: ఏ డాటర్ రిమంబర్స్' పేరుతో శర్మిష్ఠ ఈ పుస్తకాన్ని రచించారు. బతికున్న రోజుల్లో తండ్రి చెప్పిన విషయాలు, ప్రణబ్ డైరీతో పాటు ఆయన రాజకీయ జీవితంపై అధ్యయనం చేసి ఆమె ఈ పుస్తకాన్ని రాశారు. అందులో నెహ్రూ-గాంధీ కుటుంబం పట్ల ఆయనకున్న వ్యక్తిగత ఆరాధన, రాహుల్ గాంధీ రాజకీయ భవిష్యత్తు.. ఇలా పలు ఆసక్తికరమైన అంశాలను వివరించారు. రాహుల్ గాంధీ రాజకీయ భవిష్యత్తు.. ఇలా పలు ఆసక్తికర అంశాలను వివరించారు. రాహుల్ గురించి ప్రణబ్ తన డైరీలో రాసుకున్న అభిప్రాయాలను కూడా పుస్తకంలో ప్రస్తావించారు. 'రాహుల్ చాలా మర్యాదగా ప్రవర్తిస్తారు. అనేక ప్రశ్నలు సంధిస్తారు. కానీ రాజకీయాల్లో ఆయన పరిణతి సాధించలేదు. 2013 జులైలో రాహుల్ ఓసారి మా ఇంటికి వచ్చారు. పార్టీ పునరుద్ధరణకు సంబంధించిన తన ప్రణాళికలను చెప్పారు. ఆయన సవాళ్లను ఎదర్కోగలరని అనిపించింది.

అయితే, ముందు కేబినెట్‌లో చేరి పాలనాపరమైన అంశాల్లో అనుభవం గడించాలని చెప్పా.కానీ నా సలహాను ఆయన వినిపించుకోలేదు' అని ప్రణబ్ నాటి సంగతులను తన డైరీలో రాసుకున్నారు. ఇక, 2013లో అప్పటి యూపిఎ ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్ ప్రతులను రాహుల్ మీడియా ముందు చించివేసిన ఘటనను కూడా శర్మిష్ఠ ఈ పుస్తకంలో ప్రస్తావించారు. ఈ విషయం తెలియగానే ప్రణబ్‌ముఖర్జీ తీవ్ర ఆగ్రహానికి గురయ్యారట. 'రాహుల్ అసలు ఏమనుకుంటున్నారు?ఆయన కేబినెట్ సభ్యుడు కాదు.కెబినెట్ నిర్ణయాన్ని బహిరంగంగా చించివేయడానికి ఆయనెవరు? ప్రధాని విదేశాల్లో ఉన్నారు. తన చర్యలు ప్రధానిపై, ప్రభుత్వంపై ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది ఆయనకు తెలుసా?'అని ఆరోజు ప్రణబ్ ఆగ్రహంచినట్లు శర్మిష్ఠ తన పుస్తకంలో పేర్కొన్నారు. ఈ ఘటన తర్వాత ప్రణబ్ తన డైరీలో..గాంధీ-నేహ్రూ కుటుంబాల అహంకారము రాహుల్‌కు వచ్చింది. కానీ వారి రాజకీయ చతురత ఆయనకు అబ్బలేదు అని రాసుకున్నారట. రాహుల్ అలా ఆర్డినెన్స్ పత్రాలను చించేయడంతోనే యూపీయే కూటమి మరింత పతనమైందని ప్రణబ్ అభిప్రాయపడ్డారు.'2014 ఎన్నికల్లో యూపిఎ ఓటమికి ఇది కూడా ఓ కారణమే. ప్రధానినే గౌరవించని వారికి ఎవరైనా ఎందుకు ఓటేస్తారు' అని ఆయన అప్పట్లో పార్టీకి తెలిపినట్లు శర్మిష్ఠ తన పుస్తకంలో పేర్కొన్నారు.జైలు శిక్షపై కింద తీర్పు ఇచ్చినప్పటికీ పై కోర్టులో అప్పీల్ చేయడానికి వీలుగా 'ఆటోమెటిక్ సస్పెన్షన్'నిబంధనల 3 నెలల వరకు అమల్లోకి రాకూడదని ప్రజాప్రాతినిధ్య చట్టంలో ఉండేది. ఈ నిబంధన 10న సుప్రీం కోర్టు కొట్టేసింది. అయితే ప్రజా ప్రతినిధులు కేసులు ఎగువ కోర్టులో పెండింగ్‌లో ఉండగా వారిపై అనర్హత వేటు వేయడానికి వీల్లేదంటూ కాంగ్రెస్ నేతృత్వంలోని యూపిఎ ప్రభుత్వం 2013 సెప్టెంబరు 24న ఆర్డినెన్స్ జారీ చేసింది.జైలుశిక్ష నేతలపై తక్షణం అనర్హత వేటు పడకుండా చూసేందుకు ఈచర్య చేపట్టింది. దీనిపై దేశవ్యాప్తంగా వ్యతిరేకత రావడంతో 2013 సెప్టెంబర్ 27న రాహుల్ విలేకర్ల సమావేశంలో ఆ ఆర్డినెన్స్ ప్రతులను చించేశారు.



## ఫోర్బ్స్ శక్తివంతమైన మహిళల జాబితాలో నలుగురు భారతీయులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** భారత్‌కుచెందిన అత్యంత శక్తివంతమైన మహిళల జాబితాలో ఈసారి నలుగురు ప్రముఖులు చేరారు. ఒకరు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తోపాటు మరో ముగ్గురు మహిళలను ఫోర్బ్స్ ఎంపికచేసింది. 64 ఏళ్ల సీతారామన్ బిజెపిలో సీనియర్‌నాయకురాలు. ఆర్థిక, కార్పొరేట్ వనయవహారాల మంత్రిగా ఉన్నారు. రక్షణమంత్రిగాకూడాపనిచేసారు. దేశంలో రెండో మహిళా కేంద్రమంత్రిగా ఆమె రికార్డుసాధించారు. ప్రస్తుతం ఆమె 32వర్యాంకులో ఉన్నారు. ఈమెతో పాటే మరో ముగ్గురు మహిళా పారిశ్రామికవేత్తలు, సిఇఒలు కూడా ఫోర్బ్స్‌కు ఎంపికయ్యారు. వీరిలో ఒకరు యువ పారిశ్రామికవేత్త హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ ఛైర్మన్ అయిన రోష్నీనాడార్ మల్హోత్రా. బిలియనీర్ పారిశ్రామికవేత్తగా ఉన్న రోష్నీ దేశంలో మొదటిసారి ఒక ఐటి కంపెనీని పర్యవేక్షిస్తున్న మహిళాగా వచ్చారు. ప్రపంచంలోనిశక్తివంతమైన మహిళల్లో 54వస్థాయిలో ఉన్నారు. ప్రస్తుతం ఆమె 60వ స్థానంలో ఉన్నట్లు ఫోర్బ్స్ వెల్లడించింది. స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రస్తుత ఛైర్‌పర్సన్ 60ఏళ్ల సోమా మండల్‌ను కూడా ఫోర్బ్స్ శక్తివంతమైన మహిళలజాబితాలో చేర్చింది. భువనేశ్వర్‌లో జన్మించిన ఆమె విద్యుత్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రురాలు. 35 ఏళ్లపాటు అనుభవం ఉంది. నాల్కోలో కెరీర్‌ప్రారంభించి ఆ తర్వాత సెయిల్‌కు వచ్చారు. సెయిల్‌లో ఉత్తమ డైరెక్టర్, ఛైర్మన్‌గా కూడా ఆమెకు గుర్తింపు లభించింది. అలాగే శక్తివంతమైన మహిళల జాబితాలో 70 ఏళ్ల కిరణ్‌మజుందార్‌షా కూడా నిలిచారు. బయోకాన్ లిమిటెడ్, బయోకాన్ బయోలాజిక్స్ అధినేతగా ఆమె సుపరిచితురాలు. బెంగళూరు ఐఐఎంకు ఛైర్‌పర్సన్‌గా కూడా వ్యవహరించారు. శాస్త్రీయ పరిశోధనలు, రసాయన శాస్త్రంలో ఆమె చేసిన కృషికిగాను ఆమెకు ఆత్మర్ గోల్డ్‌మెడల్ లభించింది. ప్రస్తుతం ఫోర్బ్స్ ఆమెను అత్యంత శక్తివంతమైన మహిళగా 70వ ర్యాంకులో ఉన్నారు.



## అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ పోటీ చేయకపోతే నేనూ చేయనేమో: బైడెన్

**వాషింగ్టన్,డిసెంబరు6:** 2024లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికల్లో విజయం కోసం ఇప్పటికే ప్రస్తుతం మాజీ అధ్యక్షులు బైడెన్, ట్రంప్ రంగంలోకి దిగారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ప్రస్తుత అధ్యక్షుడు జోబైడైన్ ప్రచారం కోసం నిధులు సేకరిస్తున్నారు. ఈ క్రమంలో బోస్టన్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. ట్రంప్ మరోసారి అధ్యక్షపదవి కోసం పోటీలో తాను కూడా పోటీ చేయకపోవచ్చని వ్యాఖ్యానించారు.ట్రంప్ పోటీలో లేకపోతే నేను పోటీచేస్తానో లేదో కచ్చితంగా తెలియదు. కానీ ఈ దేశం కోసం మాత్రం గెలవనివ్వం' అని బైడెన్ అన్నారు. ప్రస్తుత, మాజీ అధ్యక్షుడు అయిన బైడెన్, ట్రంప్ ..తాము ఎన్నికల బరిలో ఉన్నామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే .. ఇప్పటికే అంత్యంత వృద్ధులుగా నిలిచిన బైడెన్‌కు మరోసారి అవకాశం ఇస్తారా అన్నదానిపై భిన్నాభిప్రాయాలుఉన్నాయి. బైడెన్ వయసు అంశం ప్రధానం కానుంది. 2024 అధ్యక్ష ఎన్నికల్లో మరోసారి ట్రంప్ గెలిస్తే.. అమెరికాలో నిరంకుశ పాలనలోకి వెళ్లేప్రమాదం ఉందని ఆయన ప్రత్యర్థులు విమర్శలుచేస్తున్నారు. దీనిపై ట్రంప్ స్పందిస్తూ .. నేను మరోసారి అమెరికా అధ్యక్షుడు ఎన్నికైతే.. నియంతగా మారను. కానీ ప్రమాణ స్వీకారం చేసిన మొదటి రోజు మాత్రం నియంతగా ఉంటాను అని వ్యాఖ్యానించారు.

# దేశాన్ని ఏడిపిస్తూ..తాను కన్నీళ్లు పెట్టుకున్న కిమ్..



**ప్యాంగ్యాంగ్, డిసెంబరు 6:** ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ కర్కశత్వం గురించి ప్రపంచానికి తెలుసు. కఠినమైన ఆంక్షలతో దేశ ప్రజలను తన అదుపాజ్ఞలో ఉంచుకున్న నియంత ఆయన. అలాంటి వ్యక్తి ఇప్పుడు దేశ ప్రజల ముందు కంటతడి పెట్టుకున్నారు. దయచేసి ఎక్కువ మంది పిల్లల్ని కనాలని తల్లులకు చెబుతూ కన్నీళ్లు కార్చారు. ఉత్తరకొరియాలో గత కొంత కాలంగా జననాల రేటు క్షీణిస్తుండడంతో ఇటీవల దేశ రాజధాని ప్యాంగ్యాంగ్‌లో తల్లుల కోసం ప్రత్యేకంగా ఓ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో అధ్యక్షుడు కిమ్ మాట్లాడుతూ, 'జననాల రేటు క్షీణతను నిరోధించడం, పిల్లలకు సరైన సంరక్షణ అందించడం మన బాధ్యత. ఇందుకోసం మా ప్రభుత్వం తల్లులతో కలిసి పనిచేయాలని కోరుకుంటోంది' అని తెలిపారు. దేశంలోని తల్లులంతా మరింత ఎక్కువ మంది పిల్లల్ని కనాలని చెబుతూ కిమ్ కన్నీళ్లు పెట్టుకున్నారు. ఆయనప్రసంగం వినగానే సభలో మహిళలు కూడా భావోద్వేగానికి గురైనట్లు తెలుస్తోంది. ప్రసంగం మధ్యలో కిమ్ కన్నీళ్లు తుడుచుకుంటున్న విడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

అయితే గత కొన్నేళ్లుగా ఉత్తర కొరియా ఆర్థిక సంక్షోభంతో అల్లాడిపోతోంది. కరోనా వెలుగుచూసిన నాటి నుంచి కిమ్ తమ దేశ సరిహద్దులను మూసివేశారు. ప్రపంచంతో చాలా వరకు ఎలాంటి సంబంధాలు కొనసాగించడం లేదు. దీంతో వ్యాపార, వాణిజ్యాలు సాగక ఆర్థిక ఆర్థిక సంక్షోభం నెలకొంది. అక్కడ చాలా మంది తిండి, కనీస అవసరాలు తీరక పేదరికంలో మగ్గుతున్నట్లు గతంలో పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇలాంటి సమయంలో మరింత ఎక్కువ మంది పిల్లల్ని కనాలంటూ తల్లులకు కిమ్ సూచించడం విశేషం. ఇదిలా ఉండగా, కిమ్ పాలనతో కఠిన శిక్షల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. చిన్నచిన్న కారణాలకే అక్కడ మరణ శిక్షలు విధిస్తుంటారు. గతంలో దక్షిణ కొరియాకు చెందిన విడియోలు చూశాడని ఓ వ్యక్తిని బహిరంగంగా చంపేశారు. ఇలాంటి సంఘటలెన్నో అక్కడ చోటు చేసుకున్నాయి. ఇలాంటి కఠిన ఆంక్షలతో ఉత్తరకొరియా ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల ఓ యువకుడు తన కుటుంబంతో కలిసి రహస్యంగా ఉత్తరకొరియా నుంచి పారిపోయినట్లు కొన్ని కథనాలు వెల్లడించాయి. దీంతో ఇప్పుడా కుటుంబం కోసం కమ్ యంత్రాంగం తీవ్రంగా గాలిస్తున్నట్లు తెలుస్తోంది.

## పార్లమెంటుపై దాడిచేస్తానన్న 'పన్నూ' ప్రాంగణంవద్ద భారీ భద్రతా ఏర్పాట్లు



**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ మరోసారి హద్దుదాటి వ్యాఖ్యలు చేశాడు.ఖలిస్తానీ ఉగ్రవాది,నిషేధిత 'సిఖ్స్ ఫర్ జస్టిస్' నేత గురుపత్వంత్ సింగ్ పన్నూ మరోసారి భారత్‌పై బెదిరింపులకు పాల్పడ్డాడు. పార్లమెంట్‌పై దాడి చేస్తామంటూ అతడు విడుదల చేసిన వీడియో కలకలం సృష్టిస్తోంది. దీంతో ఢిల్లీలో అలర్ట్ ప్రకటించారు. ప్రస్తుతం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్నాయి. డిసెంబర్ నాలుగున మొదలైన ఈ సమావేశాలు డిసెంబర్22 వరకు కొనసాగుతాయి. ఈ క్రమంలో డిసెంబర్ 13 లోగా పార్లమెంట్‌పై దాడికి పాల్పడతామని పన్నూ చేసిన బెదిరింపులను.. భద్రతా సంస్థలు సీరియస్‌గా తీసుకున్నాయి. పార్లమెంట్ ప్రాంగణం భద్రతను కట్టుదిట్టం చేశాం. సమావేశాలు జరుగుతున్నప్పుడు.. మేం అత్యంత అప్రమత్తంగా ఉంటాం. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను అనుమతించం. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం' అని భద్రతాధికారి ఒకరు మీడియాకు వెల్లడించారు.

అలాగే ఢిల్లీవ్యాప్తంగా కూడా భద్రతను పెంచినట్లు తెలిపారు. సరిగ్గా డిసెంబర్ 13నే 2001లో పార్లమెంట్‌పై దాడి జరిగింది. ఆదాడికి సూత్రధారి అయిన పన్నూ ప్రస్తుతం విడుదల చేసిన వీడియో దర్శనమిచ్చింది. తనను చంపేందుకు భారతదేశ ఏజెన్సీయే కుట్రచేశాయని, దానికి ప్రతిస్పందనగా ఈ దాడి ఉంటుందని బెదిరించాడు.

## పార్ట్‌టైం జాబ్ మోసాలు.. 100కిపైగా వెబ్‌సైట్లపై కేంద్రం నిషేధం



**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** వ్యవస్థీకృత అక్రమ పెట్టుబడులు, టాస్క్-ఆధారిత పార్ట్‌టైం జాబ్ మోసాలను అరికట్టేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుంది. ఈ తరహా మోసాలకు కారణమవుతున్న వెబ్‌సైట్లపై కొరడా ఝుళిపించింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సిఫార్సుల మేరకు దాదాపు 100కు పైగా వెబ్‌సైట్లను కేంద్ర ఐటి శాఖ బ్లాక చేసింది. ఈ మేరకు బుధవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. వ్యవస్థీకృతంగా మోసపూరిత పెట్టుబడులు, పార్ట్‌టైం ఉద్యోగాల పేరుతో జరుగుతున్న ఆన్‌లైన్ నేరాలపై కేంద్ర హోం శాఖకు చెందిన ఇండియన్ సైబర్‌క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ విభాగం ఇటీవల పరిశీలన చేపట్టింది. ఇందులో భాగంగానే ఈ తరహా మోసాలు జరుగుతున్న కొన్ని వెబ్‌సైట్లను గుర్తించి వాటిని తక్షణమే బ్లాక్ చేయాలని ఐటి శాఖకు సిఫార్సు చేసింది. ఈ క్రమంలోనే కేంద్ర ఐటి శాఖ తమ ప్రత్యేక అధికారాలతో 100కిపైగా వెబ్‌సైట్లపై నిషేధం విధించింది. ఆర్థిక నేరాలను ప్రోత్సహిస్తున్న ఈ వెబ్‌సైట్‌లను విదేశీ వ్యక్తులు నిర్వహిస్తున్నట్లు ఐటిశాఖ తమ ప్రకటనలో వెల్లడించింది.

డిజిటల్ ప్రకటనలు, చాటన మెసెంజర్స్, రెంటెడ్ అకౌంట్లను వినియోగించి వీరు తమ కార్యకలాపాలను సాగిస్తున్నట్లు తెలిపింది. ఇలా ఆర్థిక మోసాల నుంచి వచ్చిన సొమ్మును క్రిప్టో కరెన్సీలు, విదేశీ ఎటిఎం కార్డులు, ఇంటర్నేషనల్ ఫిన్‌టెక్ కంపెనీల సాయంతో మనీలాండరింగ్ చేస్తున్నారని తాము గుర్తించినట్లు ఐటిశాఖ పేర్కొంది. అయితే ఈ వెబ్‌సైట్ల వివరాలను కేంద్రం వెల్లడించలేదు. ఇటీవల మహాదేశ్ బెట్టింగ్ యాప్ వివాదం నేపథ్యంలో అక్రమంగా బెట్టింగ్‌కు పాల్పడే 22 యాప్‌లు, వెబ్‌సైట్లపై కేంద్రం నిషేధం విధించిన విషయం విదితమే. వాటిలో మహదేవ్, రెడ్డీ అన్న ప్రెస్టోప్రో వంటి యాప్‌లు ఉన్నాయి.

## పాక్‌లో ఆగని ఉగ్రవాదుల హత్యలు

### హాఫీజ్ సయీద్ అనుచరుడి కాల్చివేత

**ఇస్లామాబాద్, డిసెంబరు 6:** వరుసగా జరుగుతున్న హత్యలతో పాకిస్థాన్ ఉగ్రవాదులకు కంటిమీద కునుకులేకుండా పోయింది. గత కొంత కాలంగా కీలక ఉగ్రనేతలు గుర్తుతెలియని వ్యక్తుల చేతుల్లో హతమవుతున్నారు. తాజాగా లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ అనుచరుడిని కొందరు వ్యక్తులు కాల్చిచంపారు. కరాచీలో డిసెంబరు 2వ తేదీ అర్ధరాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. సయీద్ అనుచరుడు హంజ్లా అద్నన్ తన ఇంటి బయట ఉండగా, కొందరు వ్యక్తులు కాల్పులు జరిపినట్లు పలు మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అద్నర్‌ను పాక్ ఆర్మీ రహస్యంగా ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. అక్కడ చికిత్స పొందుతూ అద్నన్ మంగళవారం చనిపోయినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. 2015లో జమ్మూకశ్మీర్‌లోని ఉదంపుర్‌లో బిఎస్ఎఫ్ సిబ్బంది కాన్వాయ్‌పై జరిగిన ఉగ్రదాడికి అద్నన్ సూత్రధారి. ఆ ఘటనలో ఇద్దరు బిఎస్ఎఫ్ జవాన్లు అమరులవ్వగా, మరో 13 మంది గాయపడ్డారు. ఇక 2016లో కశ్మీర్‌లోని పాంపోర్ ప్రాంతంలో సిఆర్పిఎఫ్ కాన్వాయ్‌పై జరిగిన ఉగ్రదాడిలోనూ ఇతడు కీలక పాత్ర పోషించాడు. ఈ ఘటనలో 8 మంది సిఆర్పిఎఫ్ జవాన్ల ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలపై భారత ఎన్ఐఎ దర్యాప్తు జరుపుతోంది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో అద్నన్ తన కార్యకలాపాలు సాగించేవాడని, భారత్‌లోకి ముష్కరులను పంపిస్తూ దాడులు చేయించాడని నిఘా వర్గాల సమాచారం. ఇదిలా ఉండగా, పాక్‌లో గత కొన్ని నెలలుగా వరుసగా కీలక ఉగ్రవాదులు హతమవుతున్నారు. ఈ వరుస హత్యలతో లష్కరే తోయిబాతో పాటు జైషే మహమ్మద్‌కు కూడా భారీ దెబ్బలు తగిలాయి. ఈ ముఠా అధినేతల దగ్గరి అనుచరులు, టాప్ కమాండర్లను గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి చంపుతున్నారు. దీంతో ఈ ఉగ్రమూకలకు భయం పట్టుకుంది. చాలా మంది రహస్య ప్రదేశాల్లో దాక్కుంటున్నట్లు తెలుస్తోంది.

## అణిచివేతకు గురైనవారికోసమే జమ్ముకాశ్మీర్ బిల్లులు

### లోక్‌సభలో హోంమంత్రి అమిత్‌షా



**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** జమ్ముకాశ్మీర్‌లో గడచిన 70 ఏళ్లుగా అణిచివేతకు గురయినవారి హక్కుల పరిరక్షణకోసమే ప్రభుత్వం నేడు కొత్త బిల్లులు తెచ్చిందని, వీటిద్వారా అణిచివేతకు గురయిన ప్రజలు, నిరాశ్రయులయిన వారికి చట్టసభల్లో తమ వాణి వినిపించుకునే అవకాశం కలుగుతున్నదన్నారు. జమ్ము కాశ్మీర్ రిజర్వేషన్ సవరణ బిల్లు, జమ్ముకాశ్మీర్ పునర్విభజన చట్టంపై చర్చను ప్రారంభించిన హోంమంత్రి అమిత్‌షా ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో కృషిజరుగుతున్నదన్నారు. వోటుబ్యాంకు రాజకీయాలతో నిమిత్తం లేకుండా ఉగ్రవాదం కట్టడికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. కాశ్మీరీ పండిట్లు ఇకపై కాశ్మీర్ లోయను విడిచివెళ్లే అవసరం రాబోదని అన్నారు. ఉగ్రవాదం కారణంగా కాశ్మీర్‌ను వీడి వెళ్లిపోతున్న ప్రజలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పిస్తామని అన్నారు. 70ఏళ్లుగా అణిచివేతకు గురయినవారి స్వేచ్ఛకోసమే ఈ బిల్లులు ప్రవేశపెట్టామని హోం మంత్రి చెప్పారు. వెనుకబడిన తరగతుల సంక్షేమం గురించి కాంగ్రెస్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవాచేసారు. దేశంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధిని విస్మరించిన పార్టీఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని విమర్శించారు. ప్రధానినరేంద్రమోడీ నిరుపేద కుటుంబంనుంచే వచ్చారని, ఇపుడు ప్రధాన మంత్రి అయానయరని, ఆయనకు నిరుపేదలు, వెనుకబడిన వర్గాల బాధలు క్షుణ్ణంగా తెలుసునని అన్నారు. సమగ్ర చర్చల అనంతరం ఈ రెండుబిల్లులను లోక్‌సభలో ఆమోదించారు. జమ్ముకాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ద్వారా ఇద్దరు కాశ్మీరీ వలసకుటుంబాలకు చెందిన వారిని, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌నుంచి ఒకరిని చట్టసభలకు నామినేట్‌చేసేందుకు వీలవుతుంది. విద్యాసంస్థల్లో ప్రవేశాలు, నియామకాలకోసం నిర్దిష్టమైన తెగలకు సంబంధించి భావసారూపనయతలను మార్చేందుకు జమ్ముకాశ్మీర్ రిజర్వేషన్ సవరణ బిల్లును ఆమోదించారు. ఆరుగంటలపాటు చర్చ జరిగిన తర్వాత ఈ బిల్లులు ఆమోదం పొందాయి. కాగా జమ్ముకాశ్మీర్‌లో మొత్తం 83 నియోజకవర్గాలుంటే ఈ బిల్లులో 90కి పెంచాలని నిర్ణయించారు. కాశ్మీర్ డివిజన్‌లో 46, జమ్ముడివిజన్‌లో 37స్థానాలు ఉండేవి. తాజా బిల్లులోకశ్మీర్ డివిజన్‌లో 47, జమ్ముడివిజన్‌లో 43కు పెంచినట్లు అమిత్‌షా వెల్లడించారు. ఆక్రమిత కాశ్మీర్ మనదేశంలోభాగమేనని అందుకే అక్కడ కూడా 24 స్థానాలను రిజర్వుచేసామన్నారు.

## దాడులకు ముందు భారీగా షార్ట్‌సెల్లింగ్..

### రూ.కోట్లు సంపాదించిన ఇన్వెస్టర్లు!



**హామాస్,డిసెంబరు6:** ఇజ్రాయెల్‌పై అక్టోబరు 7న హమాస్ ఉగ్రవాదులు చేసిన మెరుపుదాడి భీకరయుద్ధానికి దారితీసింది. ఈక్రమంలో ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది.హమాస్ దాడి సమాచారం ముందే తెలిసినా కొందరు ఇన్వెస్టర్లు ఐదు రోజుల ముందు ఇజ్రాయెల్ కంపెనీ షెర్లను భారీగా కొనుగోలుచేశారట. అనంతరం వీటిద్వారా కోట్లను సంపాదించినట్లు సమాచారం. వీరిలో మిలిటెంట్లు కూడా ఉండవచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి.'ట్రెండింగ్ ఆన్ టెర్రర్' పేరుతో అమెరికా నిపుణులు చేసిన పరిశోధన నివేదికతో ఇజ్రాయెల్ అధికారులు దర్యాప్తు మొదలు పెట్టారు.హమాస్‌దాడులకు ఇజ్రాయెల్ స్టాక్ మార్కెట్‌ల తీరుపై ట్రెండింగ్ ఆన్ టెర్రర్ పేరుతో అమెరికా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ రాబర్ట్ జాక్సన్ జూనియర్,కొలంబియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ రాబర్ట్‌జాక్సన్ జూనియర్, కొలంబియా యూనివర్సిటీకి చెందిన జోషువా మిట్‌సన అధ్యయనం చేశారు. వీటికిసంబంధించిన తాజా నివేదికను పరిశీలనకు ఉంచారు. ఇజ్రాయెల్ ఎక్స్ఛేంజ్ ట్రేడ్ ఫండ్ పరిశీలిస్తే సాధారణంగా రోజుకు ఏడువేల షెర్లు తగ్గిపోతాయని.. కానీ, అక్టోబర్ 2న మాత్రం ఈసంఖ్య ఏకంగా 2.27 లక్షలకు చేరినట్లు గుర్తించారు. ఈ తరహా షార్ట్ సెల్లింగ్ ఆర్థికంగా, గణాంకపరంగా అసాధరణమైనవిగా పేర్కొన్నారు. అమెరికా, టెల్ అవీవ్ స్టాక్ ఏక్స్ఛేంజీల్లో నిర్దిష్ట ఇజ్రాయెల్ కంపెనీలనుంచి ఈ కొనుగోళ్లు కనిపించాయని అమెరికా పరిశోధకులు వెల్లడించారు. ఇజ్రాయెల్‌పై దాడి జరిగే ముందు రోజుకూడా టెల్ అవీవ్ స్టాక్ మార్కెట్లో ఈ తరహా విక్రయాలు భారీగా పెరిగాయని అన్నారు.హమాస్ మిలిటెంట్లకు దీన్ని ఆపాదించడం ఉహానిజమైతే అయినప్పటికీ..అలా జరగడానికి విస్తృత అవకాశాలూ ఉన్నాయన్నారు. దాడి గురించి ముందుస్తుగా తెలిసినవారే ఇలా చేసిఉండవచ్చనే అనుమానం వ్యక్తం చేశారు. మరోవైపు నిధుల సమీకరణ విషయంలో హమాస్ మిలిటెంట్లతో పాటు పాలస్తీనా అనుకూల ఉగ్రవాద సంస్థల క్రిప్టోకరెన్సీ వాడకాన్ని తాజా నివేదిక ప్రస్తావించింది. ఆగస్టు 2021 నుంచి జూన్ 2023 మధ్యకాలంలో పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్,హెజ్‌బోల్లా కలిపి 134 మిలియన్ డాలర్లుకు పైగా విలువ క్రిప్టోకరెన్సీలను తీసుకున్నారని తెలిపింది.వీరిలో హమాస్ ఉగ్రవాదులే 41 మిలియన్ డాలర్లు విలువైన క్రిప్టో కరెన్సీ సొంతం చేసుకున్నట్లు వెల్లడించింది.



## చెన్నైలో మింగ్‌చౌ తుపానుకు 17 మంది మృతి

**చెన్నై, డిసెంబరు 6:** మింగ్‌చౌ తుపానుకారణంగా చెన్నై నగరంలో మొత్తం 17 మంది వరకూ చనిపోయారు. వీరిలో ఐదుగురిని ఇప్పటికీ గుర్తించాల్సి ఉంది. మరో ఆరుగురు కొట్టుకునిపోగా వారిలో ఒకరు ఐసిఎఫ్ పోలీస్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్‌గా గుర్తించారు. కిల్‌పాక్‌లో ఆతడు వరదనీటిలో కొట్టుకునిపోయాడు. రుక్మాంగధన్ పోలీస్ క్వార్టర్‌లోని తన ఇంటికి తిరిగి వస్తుండగా కిల్పాక్ వద్ద అదుపు తప్పి వరదనీటిలో పడిపోయాడు. ఆస్పిరన్ గార్డెన్ కాలనీ వద్ద పక్కనే నడుస్తుండగానే ఈసంఘటన జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని గుర్తించి స్వాధీనంచేసుకుని పోస్టుమార్టంకు పంపించారు. ఇక్కడికి ఐదు పర్లాంగులదూరంలో ఉన్న రోడ్డు జంక్షన్‌లో మరో ఇద్దరిని కూడా వెలికితీసే పనులు చేపట్టారు. ఆజంక్షన్ సమీపంలో తవ్విన రోడ్డులో వారు పడిపోయారు. అక్కడికి సమీపంలోనే కంటైనర్‌ను ఉంచారు.

నిర్మాణ రంగ కార్మికులు ఈ కంటైనర్‌లో ఉంటున్నారు. వారిలో ముగ్గురిని రక్షించారు. చెన్నై నగరంలో ఇలా కొట్టుకునిపోయినవారి ఆచూకీని గుర్తిం చేందుకు పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టారు. సినీ నటులు ఆమీర్‌ఖాన్, విష్ణువిశాల్ వంటి వారినికూడా ఈ సహాయక చర్యల్లో రక్షించారు. మరోపక్క ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది సహాయక కార్యక్రమాలో తలమునకలయి ఉన్నారు. నగరంలో కొన్ని ప్రాంతాల్లో పడవల్లో వెళ్లి పనులు చేపడుతున్నారు.

# రైతులను మానవతా దృక్పథంతో ఆదుకోవాలి



## - తక్షణ సాయంగా ఎకరాకు రూ.20వేలు ఇవ్వాలి: పవన్‌కళ్యాణ్

**అమరావతి, డిసెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** మిగ్‌జామ్ తుఫాన్ తీవ్రతతో రాష్ట్రం అతలా కుతలమై ప్రజానీకం ఇక్కట్ల పాలవుతున్నారని జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. తుఫాన్ సహాయక శిబిరాల్లో ఏర్పాట్లపై బాధితులు అసంతృప్తితో ఉన్నారన్నారు.. ఆహారం,మందులు అందించటంలో ప్రత్యేక దృష్టిపెట్టాలని అధికార యంత్రాంగానికి ఆయన విజ్ఞప్తి చేశారు.. రాష్ట్రంలో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, లక్షల ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నట్టు సమాచారం అందుతోందని తెలిపారు. ఉమ్మడి గుంటూరు,. కృష్ణా, ఉభయ గోదావరి , విజయనగరం జిల్లాల్లో వరి సాగుచేసిన రైతులు కన్నీళ్లతో ఉన్నారన్నారు.. చాలాచోట్ల కోతల దశకు చేరిందని, కోసిన పంట కావచ్చు, పొలాల్లో ఉన్న పంట కావచ్చు తడిసిపోయిందన్నారు. ఇపుడు అదనంగా ఎకరాకు రూ.10వేలు ఖర్చువస్తుందని రైతులు ఆవేదన చెందటం తమ పార్టీ దృష్టికి వచ్చిందన్నారు.. ప్రభుత్వం తక్షణ సాయంగా ఎకరాకు రూ.20వేలు అందించాలన్నారు.. అలాగే రాయలసీమ జిల్లాలో ఉద్యన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, అరటి, బొప్పాయి చెట్లు నేలకొరిగాయన్నారు. వీటితోపాటు పొగాకు, మినప, శెనగ, మిర్చి తదితర పంటలు దెబ్బతిన్నాయన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ, ఉద్యన పంటలకు రూ.7 వేలకోట్ల వరకు నష్టం వాటిల్లినట్టు ప్రాథమికంగా తెలుస్తోందన్నారు.. పంట నష్టాన్ని గణించటంలో వాస్తవికతను ప్రతిబింభించాలన్నారు. కరవు మండలాలను గుర్తించే విషయంలోరైతులకు అన్యాయం చేయటమే అవుతోందన్నారు.. ప్రభుత్వం మానవతా దృక్పధంతో రైతులను ఆదుకునే విధంగా చర్యలు ఉండాలన్నారు.. ఈ ప్రభుత్వం రైతులకు పంటల బీమా విషయంలోన నిర్లక్ష్యం వహించిందన్నారు. దీనికి బాధ్యత వహిస్తూ పూర్తి నష్టాన్ని ప్రభుత్వమే భర్తీచేయాలని పవన్‌కళ్యాణ్ డిమాండ్ చేశారు.

# తుఫానుకోసం అనంత' అన్నదాతల ఎదురు చూపులు

## - వర్షాభావంతో తీవ్ర ఇక్కట్లకు గురవుతున్న రైతులు

## - అటు ఖరీఫ్.. ఇటు రబీలోనూ భారీ నష్టం



వర్షం లేక ఎండిపోయిన పంటను తీసివేస్తున్న దృశ్యం

**అనంతపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లాలో రైతులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. తీవ్ర వర్షాభావంతో ఈ ఏడాది అటు ఖరీఫ్‌లోనూ, ఇటు రబిలోనూ భారీగా నష్టపోయారు. వర్షాలు రాక ప్రస్తుతం రబిలో కూడా వర్షం కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. గత రెండు మూడు రోజులుగా తుఫాను ప్రభావంతో కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు వచ్చి అక్కడ పంటలు భారీగా దెబ్బతిన్న పరిస్థితులు నెలకొన్నాయి. అదే తుఫాను ప్రభావం ఎక్కువైతే రాయలసీమ ముఖ్యంగా అనంతపురంజిల్లాలో వర్షాలు వస్తాయని తద్వారా దెబ్బతింటున్న వర్షాధార పంటలను కాపడుకోవచ్చుని అన్నదాతల ఆశలు. అయితే మంగళవారం కానీ, బుధవారం కానీ అనంతపురం జిల్లాలో తుఫాను ప్రభావం వల్ల వర్షాలు ఏమీ రాలేదు. బుధవారం అయితే భాగా ఎండలు కాచి వర్షాం రాని పరిస్థితి నెలకొంది. అనంతపురం జిల్లాలోని 31 మండలాల్లో దాదాపు 38 శాతం పంటలు వేయలేదు. 1.20లక్షల హెక్టార్లకుగాను 45 వేల హెక్టార్లు మాత్రమే రబిలో సాగు అయింది. పప్పుశనగ, వేరుశనగ, జొన్న, మొక్కజొన్న వరి పంటలు వేశారు. పప్పుశనగ సాధారణంగా 60వేల హెక్టార్లలో వేయాల్సి ఉండగా 25వేల నుంచి 30వేల హెక్టార్లలో మాత్రమే పంటలు వేశారు. మిగతా భూమి అంతా వర్షం రాక పంటలు వేయలేదు. రబిలో పంటలు వేసిన పప్పుశనగ, జొన్న తదితర పంటలు వేసిన రైతులు వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. అనంతపురం జిల్లాలోని 31 మండలాలకుగాను గత జూన్ ను ంచి సెప్టెంబర్ వరకు 319 మి.మీ.వర్షం పడాల్సి ఉండగా 247 మి.మీ వర్షంకురిసింది. అంటే ఖరీఫ్‌లోనే 22 శాతం తక్కువ బడింది. ఖరీఫ్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు సగటున 449 మి.మీ. వర్షం పడాల్సి ఉండగా 287 మి.మీ వర్షం పడింది. అంటే 36శాతం వర్షం తక్కువ కురిసిందని చెప్పవచ్చు. జులై, సెప్టెంబర్, నవంబర్ నెలలో ఓమోస్తారు వర్షంకురిసినా మిగతా నెలల్లో వర్షం రాకపోవడంతో ఖరీఫ్‌తోపాటు రబిలో కూడా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగేళ్లపాటు మంచి వర్షాలు పడ్డాయి. కొన్ని సందర్భాల్లో వర్షాలు ఎక్కువై పంట నష్టం ఎక్కువగా జరిగిన సందర్భాలు ఉన్నాయి. ఈ ఏడాది వర్షం రాక వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. భూ గర్భ జలం మెండుగా ఉండటం వల్ల బావులు బోర్ల కింద పంటలు, పండ్లతోటలకు ఇబ్బంది లేదని చెప్పవచ్చు. అయితే వర్షాధార పంటలకే ఎక్కువ సమస్యగా ఉంది. ఈ నేపథ్యంలో జిల్లాలోని 31 మండలాల్లో 28 మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించింది. యల్లనూరు, బొమ్మనహాళ్, బెలుగుప్ప మండలాలు మాత్రం కరువు మ ండలాల జాబితాలో లేవు. ఖరీఫ్‌లో వేరుశనగ, ఆముదం, పత్తి సాగు చేసిన రైతులు ఎక్కువగా నష్టపోయారు. కంది పంట ఓ మోస్తారు ఉన్న దిగుబడి రాని పరిస్థితి నెలకొన్నాయి. ఖరీఫ్‌లో 2,65,000 హెక్టార్లలో పంటలు వేస్తే.. దాదాపు 2 లక్షల హెక్టార్లలో పంట నష్టం జరిగింది. ఈ పరిస్థితుల్లో ఒకవైపు పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి లాంటివి ఇచ్చి న్యాయం చేయాలని రైతులు, రాజకీయ పార్టీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. అదే సమయంలో పంట నష్టాన్ని అంచనా వేసి తగిన నివేదికలు పంపే విషయంలో అధికార యంత్రాంగం కూడా కసరత్తు చేస్తోంది. ప్రభుత్వం స్పందించి తగిన రీతిలో వర్షాభావంతో నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవడానికి ఇన్‌పుట్ సబ్సిడి, పంటల భీమా పరిహారం ఇతరాత్ర చర్యల ద్వారా తగిన న్యాయం చేస్తుందని ఆశిద్దాం.

# శ్రీకాళహస్తిలో ఘనంగా గంగమ్మ జాతర

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 6 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా దక్షిణ కైలాసం శ్రీకాళహస్తిలో వేడుకగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఏడుగంగమ్మల జాతరను ఈ ఏడాది భక్తుల భాగస్వామ్యంతో నిర్వహించారు. అంతేకాక జాతర నిర్వాహణలో దేవస్థానం కీలకంగా వ్యవహారించింది. ఈ ఏడాది శ్రీకాళహస్తీశ్వరాలయానికి ధర్మకర్తల చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దార్మిక భావం కల్గిన వ్యక్తి కావటంతో జాతరలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత ముత్యాలమ్మగుడి నుంచి బయలుదేరిన ఏడు గంగమ్మలు స్థావరాలకు ఉదయం 10 గంటలకు ముందే చేరాయి. ఈ సారి సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. భక్తి శ్రద్దలతో సంప్రదాయ బద్దంగా నిర్వహించారు.జాతరలో ఎలాంటి విఘ్నాలు జరగకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. డివైయస్‌పి భీమారావు, సిఐ అంజూయాదవ్‌ల సారథ్యంలో పోలీసులు చక్కగా బందోబస్తు నిర్వహించారు. అయితే ట్రాపిక్‌కు, జనాలకు ఇబ్బంది లేకుండా కట్టడి విధించారు. ఎలాంటి వాహనాలను పట్టణంలోకి అనుమతి లేకుండా బైపాస్‌రోడ్డు మార్గంలో మళ్ళించారు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత స్థానిక ఆచార వ్యవహారాల మేరకు ఏడుగంగమ్మలు నిల్చు ఆలయం వద్ద పసుపు ముద్దలతో అమ్మవారి రూపాలను అలంకరించారు. అభిషేకం జరిపించారు. తర్వాత ఏడుగంగమ్మల అమ్మవారి సప్పరాలు వరుసలో నిలబడి దిష్టితీసి అమ్మవారి ముసుగును తొలగించడంతో జాతర సందడి చోటుచేసుకుంది. పెండ్లిమండపం, బేరివారి మండపం, పూసలవీధి, సన్నిధివీధి, గాంధీవీధి, కొత్తపేట, తేరువీధుల్లో అమ్మవార్లను ఎవరికి వారు పోటీలు పడి అలంకారాలు నిర్వహించారు.

**ఇసుకేస్తే రాలనంత భక్తుల సందడి:** మంగళవారం పట్టణంలో ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది. ఏ గంగమ్మ వద్ద చూసినా రద్దీ కనబడింది.ఉదయం నుంచి రాత్రి వరకు దక్షిణ కైలాసంని వీధుల్లో జనం తండోపతండాలు. ఎటు చూసినా భక్తుల ఆనందోత్సాహాలు. వీధుల్లో మొక్కులు తీర్చుకునే భక్తులు. ఎప్పటికప్పుడు విధి నిర్వహణలో అధికారులు. కారణం ఏడుగంగమ్మల జాతర సంబరాలు. గతంలో కన్నా ఈ ఏడాది జాతర సంబరాలు మిన్నుముట్టాయి. ప్రతి గంగమ్మ కమిటి ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు, అలంకారాలు చేపట్టారు.బాధ్యతగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకండా ముందడుగు వేశారు.ప్రతి గంగమ్మ స్థావరం వద్ద పోలీసు గస్తీ చోటు చేసుకుంది.గాంధీవీధి, పెండ్లిమండపం, తేరువీధి గంగమ్మలను తమిళనాడు రాష్ట్రం సేలం నుంచి వచ్చిన నిర్వాహకులు అలంకరణ చేపట్టారు.



**అంగరంగ వైభవం:** శ్రీకాళహస్తి ఏడుగంగమ్మల జాతర అంగరంగవైభవంగా జరిగింది. జాతర సందర్భంగా మొక్కులు తీర్చుకొనేందుకు పట్టణంలోని భక్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి తండోపతండాలుగా కదలివచ్చారు. నెల్లూరు జిల్లా వెంకటగిరి, నాయుడుపేట, సూళ్లూరుపేట, తడ నుంచి వేలాది మంది కదలివచ్చారు. జాతరసందర్భంగా కమిటీ నిర్వాహకులు సప్పరాలు, అలంకారాల్లో పోటీలు పడి జరిపారు. దీంతో భక్తులు అమ్మవారిశోభను తిలకించేందుకు వేయికళ్లు అయినా చాలదన్నట్లు ఆకట్టుకుంది. జాతర సందర్భంగా గతంలో కన్నా అధికసంఖ్యలో జరిగే జంతుబలి ఈ సారి కనబడలేదు. భక్తులకు, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం లేకుండా ముందస్తు ప్రణాళికతో డివైఎస్‌పి బీమారావు సూచనలతో, సిఐ అంజూయాదవ్ ఎస్‌ఐ లు,ట్రాపిక్ సిబ్బంది ఎఎస్‌ఐ రియాజ్, జనార్ధన్‌నాయుడు, వారి సిబ్బంది కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఈ ఏడాది జాతరకు అదనపు బందోబస్తును రప్పించటంతో ఒక్కొక్క గంగమ్మ స్థావరం వద్ద ఎస్‌ఐ స్థాయి అధికారికి బాధ్యతలు అప్పగించారు.

**పసుపుముద్దల సమర్పణ..** పట్టణంలోని ముత్యాలమ్మగుడివీధిలోని తెట్టురాయికి సమీపంలోని ఏడుగంగమ్మలు నిలిచేస్థలంలో ఏడు ప్రాంతాల్లో గంగమ్మలను ఆచారం ప్రకారం నిల్పారు. ఏడుగంగమ్మల ఆలయంలో మూల విరాట్టుకు ప్రత్యేక అలంకారాల్ని నిర్వహించారు. కుంభంచుట్టు గుమ్మడికాయల్ని ఏర్పాటుచేశారు. వాటిని ఒకే వేటులో నరికి బలిదానం చేశారు. అనంతరం అఖండ హారతులిచ్చారు. ఈసందర్భంగా కుమ్మరులు చెందిన వారు బంకమట్టిని రజకులు ముద్దలు చేసి పసుపుతో కలిపి అమ్మవారి రూపాలుగా తయారుచేశారు. ఈసందర్భంగా ఇక్కడ జాతర ఎందుకు చేయాలి? ఎలా చేయాలి? అనే అంశాలకు సంబందించి వివరించారు.తర్వాత భక్తిశ్రద్దలతో తయారుచేసిన పసుపుముద్దల చొప్పున ఇచ్చారు.

# ప్రభుత్వ నిధులు పార్టీ కార్యక్రమాలకు వినియోగించడం అనైతికం

## గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు చేసిన సిటిజన్ ఫర్ డెమోక్రసీ ఫోరం ప్రతినిధులు

**విజయవాడ,డిసెంబర్6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ నిధులు పార్టీ కార్యక్రమాలకు వినియోగించడం అనైతికమని సిటిజన్ ఫర్ డెమోక్రసీ ఫోరం ప్రతినిధులు నిమ్మగడ్డ రమేష్‌కుమార్ నేతృత్వంలో బుధవారం ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలిసి ఫిర్యాదు చేసారు.దేశంలో రెండు చోట్ల ఓట్లు ఉన్నాయన్నారు.ఒకే వ్యక్తి రెండు ఓట్లు కలిగి ఉండటం రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమేనన్నారు.అనంతరం రాజభవన్ వెలుపల నిమ్మగడ్డ రమేష్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ తమ విజ్ఞపిపై గవర్నర్ సానుకూల రీతిలో స్పందించినట్లు తెలిపారు.ప్రభుత్వం ,పార్టీ, రెండు సమాంతర వ్యవస్థలు, ప్రభుత్వంపై పార్టీ ప్రభావం పడకూదన్నారు.ప్రభుత్వ వనరులతో ప్రభుత్వ సిబ్బందితో పార్టీ కార యక్రమాలు నిర్వహించడం నైతికం కాదన్నారు.ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్దం,ఇటీవల జారీ చేసిన జీవో నెం7 ద్వారా పబ్లిక్ ఔట్ రీచ్ ప్రోగామ్ పెట్టి ప్రభుత్వం నిధులు దుర్వినయోగం చేస్తున్నారన్నారు.పారీ ట కార్యక్రమాలకు ప్రభుత్వ నిధులు ఉపయోగించుకుంటున్నారు. రాష్ట్రంలో అధికారిక కార్యక్రమాలుకు ప్రభుత్వ నిధులు ఉపయోగించకుంటున్నారు. రా ష్ట్రంలో అధికారిక కార్యక్రమాలు,పార్టీ కార్యక్రమాలు కలిప నిర్వహిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వ్యవస్థలను కాపాడాల్సిన బాధ్యత గవర్నర్‌పై ఉందన్నారు.అందుకే ఆయన్ను కలిసి రాజ్యాంగబద్ధ పాల జరిగే విధంగా చూడాలని ఫిర్యాదు చేసామన్నారు.పారదర్శకమైన పాలన జరగాలని సిటిజన్ ఫర్ డెమోక్రసీ ఆశిస్తోంది.దేశంలో చాలా మందికి రెండు చోట్ల ఓట్లు ఉన్నాయన్నారు.ఒకే వ్యక్తి రెండు ఓట్లు కలిగి ఉండటం ఎంత వరకు నైతికమో తెలిపారన్నారు.ఇది సహించరాని విషయం కాదన్నారు.ఈ వ్యవహారంలో ఓట్లు తొలిగించడేటప్పుడు సంబంధిత వ్యక్తికి నోటీసు ఇచ్చి, వివరణ తీసుకోవాలన్నారు. పౌరుడు ఎన్నిక చేసుకన్న ప్రదేశంలో ఓటు హక్కు కల్పించాలన్నారు. నివాసం లేనంత మాత్రాన ఓటు హక్కు తొలగించకూడదన్నారు.కేవలం బీఎల్వోల ఫిర్యాదు మేరకు ఓటు హక్కు తొలగిస్తున్నారన్నారు. ఈ విధానాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు.తమకు ప్రజాస్వామ్యయుతంగా వ్యవస్థలను పనచేయాలన్నదే ఆకాంక్ష అన్నారు.

# నీట మునిగిన ధాన్యంతో అన్నదాతకు కన్నీరు



ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలంలో నీట మునిగిన ధాన్యాన్ని సేకరిస్తున్న రైతులు

## - ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకోలు

## - పంట నష్టం అంచనాల్లో నిమగ్నమైన అధికారులు

**ప్రభాతవార్త ప్రతినిధి-ఏలూరు :** అకాల వర్షం రైతుల కంట కన్నీటిని మిగిల్చింది. ఎన్నో ఆశలతో మాసూళ్ళు పోసిన ధాన్యాన్ని, కళ్ళాల్లో, పనలపై వున్న ధాన్యాన్ని చూసుకుని పంట చేతికందిందనే ఆనందం తీరకుండానే తుఫాను రూపంలో ప్రకృతి కన్నెర్ర చేసి అన్నదాతకు ఆక్రంధనను మిగిల్చింది. వేలాది ఎకరాలు నీట మునిగి చేతికొచ్చిన ధాన్యం మొక్క మొలిచే స్థితికి చేరుకుంది. దీంతో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేసి తమను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. ఏలూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికే కళ్ళాల్లో వున్న ధాన్యంలో తేమ శాతం అధికంగా వుందనే కారణంతో ఆర్‌బికె కేంద్రాల్లో గిట్టుబాటు ధరకు రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయలేదనే విమర్శలను ఇంకా మర్చిపోకుండానే భానుడు తనప్రతాపాన్ని చూపించి రైతులను నిలువునా ముంచాడు. ఇప్పటికే గత రెండు రోజులుగా ధాన్యం నీటిలో నానుతూ వుండటంతో అవి మొలకలు వచ్చి పంట నష్టపోతామని రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఈ నెల 3,4,5 తేదీల్లో ఏలూరు జిల్లాలో భారీ నుండి అతిభారీ వర్షాలు కురవడంతో వేలాది ఎకరాల్లో వరి, మొక్కజొన్న, మిరప, కంది, పొగాకు పంటలు నీట మునిగాయి. అయితే మిచాంగ్ తుఫాను తీరం దాటడంతో 6వ తేదీ వర్షం తెరుపు ఇవ్వడంతో కళ్ళాలో వుండి మోకాల్లోతు నీట మునిగిన ధాన్యాన్ని, పంట పొలాల్లో మాసూళ్ళు పోసుకుని ఆరబెట్టిన ధాన్యాన్ని వర్షపు నీటి నుండి సేకరించే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. అనేక ప్రాంతాల్లో కోతల దశలో వున్న వరి పొలాలు పూర్తిగా నెలకొరగడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో పనలు మీద వున్న వరి పంట నీటి పాలైంది. ఉంగుటూరు మండలం, దెందులూరు మండలాల్లో కోతలు పూర్తయ్యి కళ్ళాలు, మాసూళ్ళు పోసిన ధాన్యం పూర్తిగా నీట మునిగడంతో జిల్లాధికారులు, ప్రజాప్రతినిధులు ఆయా ప్రాంతాల్లో కలియతిరిగి రైతులను ఓదార్చారు. పెదపాడు, పెదవేగి మండలాల్లో కోతకు సిద్దంగా వున్న వరి చేలు పూర్తిగా నేలకొరగడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చింతలపూడి మండలంలో వేలాది ఎకరాల్లో మాసూళ్ళు పోసిన ధాన్యం నాలుగు అడుగుల మేర వర్షపు నీటిలో మునిగిపోవడంతో ఆ ధాన్యాన్ని జెసిబిల సహాయంతో ట్రాక్టర్‌పై తరలించారు. అదే విధంగా నూజివీడు, జంగారెడ్డిగూడెం మండలాల్లో చేతికందుతున్న పొగాకు పంట నేలమట్టమైంది. త్వరలో పొగాకు ఆకులు కోతలు కోసేందుకు సిద్దమవుతున్న రైతుల ఆశలపై ప్రకృతి నీళ్ళు చల్లింది. తుఫాను ప్రభావంతో చాట్రాయి, పెదవేగి, లింగపాలెం, చింతలపూడి, కుక్కునూరు మండలాల్లో చేతికందిన మొక్కజొన్న, మిర్చిపంటలు ధ్వంసమయ్యాయి. నీటి మునిగిన ధాన్యం రైసు మిల్లులకు తరలించేందుకు త్వరితగతిన అవసరమైన గోనె సంచులు, టార్పాలిన్‌లను అందించడంతో పాటు వాహనాలను సమకూర్చి కూలీలను అందుబాటులో వుంచాలని రైతులు కోరుతున్నారు. అదే విధంగా ఆర్‌బికె కేంద్రాల్లో తేమశాతాన్ని సాకుగా చూసి ధాన్యం కొనుగోలులో జాప్యం చేయవద్దని రైతులు తమ గోడు వెళ్ళబోసుకుంటున్నారు. కాగా రైతుల వద్ద ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ లావణ్య వేణిలు ప్రకటించారు. మరోవైపు ఏలూరు జిల్లాలో నీట మునిగిన వరి చేలు, ధాన్యం, మొక్కజొన్న, మిరప, అరటి, కంది, పొగాకు పంటలను పరిశీలించేందుకు రైతు సంఘం నాయకులతో పాటు అధికార వైకాపా, ప్రతిపక్ష టిడిపి నేతలు క్యూ కడుతున్నారు. అధికార వైకాపా నేతలు రైతులు అధైర్య పడవద్దని, చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు చెబుతుండగా ప్రతిపక్ష టిడిపి నేతలు ప్రభుత్వ వైఫల్యం వల్లే రైతులు పంట నష్టపోవాల్సి వచ్చిందని విమర్శలు గుప్పిస్తున్నారు. ఆర్‌బికె కేంద్రాల్లో తేమ శాతం అధికంగా వుందని ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహించిన కారణంగానే మిచాంగ్ తుఫాను ప్రభావానికి గురై రైతులు తీవ్రంగా నష్టపోయారని చెబుతున్నారు. మరోవైపు కలెక్టర్ వెంకటేష్, జెసి లావణ్య బుధవారం జిల్లాలో పలు ప్రాంతాల్లో కలియ తిరిగారు. రైతుల నుండి సేకరిస్తున్న ధాన్యం రైసు మిల్లులకు సక్రమంగా తరలిస్తున్నారా లేదా అనే వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. పంట నష్టం నివేదికలను పూర్తిస్థాయిలో త్వరితగతిన సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను, ఉద్యానవన శాఖాధికారులను ఆదేశించారు. నివేదికలను ప్రభుత్వానికి నివేదిస్తామని, రైతులు అధైర్యపడవద్దని ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకుంటుందని భరోసా ఇస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ రాష్ట్రాన్ని గడగడలాడించిన మిచాంగ్ తుఫాను ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులకు నిరాశే మిగిల్చిందని చెప్పవచ్చు.

# దేవాదాయ శాఖ పరిధిలో జాయింట్, డిప్యూటి, ఎసి, గ్రేడ్-1 ఇఒ పోస్టుల్లో భారీ మార్పులు

## - శ్రీతిరుపతమ్మ ఆలయానికి ఇకపై డిసి స్థాయి కార్యనిర్వహణాధికారి

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** దేవాదాయ శాఖ పరిధిలోని జాయింట్, డిప్యూటీ, ఏసీ, గ్రేడ్-1 ఈవో పోస్టుల్లో రాష్ట్ర ప్రభుత్వం మార్పులు చేసింది.ఆ మేరకు ఉత్తర్వులను అమలులోకి తీసుకుని వచ్చింది.రాష్ట్రంలో ఆయా దేవాలయాల్లో ప్రస్తుతమున్న పోస్టులను పరిగణనలోకి తీసుకుంటే డిప్యూటీ,అసిస్టెంట్ కమీషన్ల పోస్టులను పెంచుతూ నిర్ణయం తీసుకుంది.జాయింట్ కమీషనర్, గ్రేడ్-1 ఈవో పోస్టుల సంఖ్యను తగ్గించింది.రాష్ట్రంలో 11 ప్రధాన ఆలయాలకు జేసీ స్థాయిలో కార్యనిరా వ్రాహక అధికారులున్నారు.తాజాగా ప్రభుత్వం ఎన్టీఆర్ జిల్లా పెనుగంచి ప్రోలులో వేంచేయున్న శ్రీతిరుపతమ్మ అమ్మవారి ఆలయ కార్యనిరా వ్రహణాధికారి కేడర్‌ను డిప్యూటీ కమీషనర్ స్థాయికి తగ్గించింది.ప్రస్తుతం డీసీ క్యాడరు కార్య నిర్వాహాధికారుల పోస్టుల 15 ఉన్నాయి. వాటిని 29కి పెంచారు.అందులో ఒక పోస్టును దేవాదాయ కమీషనరేట్‌కు కేటాయించారు.ఏసీ కా ్యడరు పోస్టులు 56 ఉండగా వాటిని 60కి పెంచారు.గ్రేడ్-1 ఈవో క్యాడరు పోస్టులు 168 ఉండగా 152కి తగ్గించారు. రూ.కోటిపైగా వార్షిక ఆదాయం ఉన్న ఆలయాలకు జేసీ క్యాడర్ ఈవోగా ఉన్నారు.,ఇక నుంచి రూ.12కోట్లుకుపైగా వార్షికాదాయం ఉన్న ఆలయాలకు,సంస్థలకు జేసీ క్యాడర్‌లో ఈవోలుంటారు.రూ.50లక్షల నుంచి రూ.కోటి వరకు వార్షికాదాయం ఉన్న ఆలయాలకు ఈవోలుగా డీసీ క్యాడర్ అధికారులు ఉండేవారు.అయితే ఇక నుంచి ఈ పరిమితిని పెంచారు. రూ.7కోట్లు నుంచి రూ.13కోట్లుకుపైగా వార్షికాదాయం ఉన్న ఆలయాలకు మాత్రమే డీసీలు ఈవోలుగా ఉంటారు.ఇప్పటి వరకు రూ.15-50 లక్షల వార్షికాదాయం ఉన్న ఆలయాలకు ఏసీ కేడర్ అధికారి ఈవోగా ఉన్నారు.ఇకపై రూ.2-7కోట్లు వార్షికాదాయం కలిగిన ఆలయాలకు ఏసీలు ఈవోలుగా వ్యవహరిస్తారు.

# టిడిపి జాతీయ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి

**అమరావతి, డిసెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని బుధవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ అంబేదనకర్ దేశానికి సేవలను కొనియాడారు.. రాష్ట్రంలో జగనర్రెడ్డి పాలనలో దళితులపై దమనకాండ కొనసాగుతోందని విమర్శించారు.. కేంద్ర నేరగణాంక సంస్థ విడుదల చేసిన 2022 నివేదికలో దళిత, గిరిజనులపై జరుగుతున్న దాడుల్లో రాష్ట్రం దక్షిణ భారతదేశంలోనే మొదటిస్థానంలో నిలవటం సిగ్గుచేటని విమర్శించారు.. నా ఎస్సీలు, నా ఎస్టీలు అని పలికే నైతిక అర్హత జగన్‌కు లేదన్నారు.. జగన్ కపటప్రేమను దళితులు తెలుసుకున్నారని అన్నారు.రాబోయే ఎన్నికల్లో వైకాపాను ఓడించేందుకు దళితులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో తెదేపా పొలిట్ బ్యూరోసభ్యులు ఎంఎ షరీఫ్, శాసన మండలి సభ్యులు అశోక్‌బాబు, పార్టీ నాయకులు పిల్లి మాణిక్యరావు, దేవతోటి నాగరాజు, కోడూరి అఖిల్, బుచ్చిరామప్రసాద్, ఏవి రమణ, హసన్‌బాషా, పర్చూరు కృష్ణ, దేవినేని శంకర్‌నాయుడు, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు తదితరులున్నారు.

# మిచౌంగ్‌తో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం : సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** మిచాంగ్ తుఫానుతో నష్టపోయిన ప్రతి రైతును రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని ప్రభుత్వవిప్, టిటిడి పాలకమండలి సభ్యులు, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని పెనుగంచిప్రోలు మండలం కొనకంచి గ్రామంలో నీట మునిగిన పంటలను వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపట్టిందని, రైతులు ఎవ్వరూ అధైర్యపడవద్దని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో 15 వేల ఎకరాల్లో వరిపంట వేస్తే ఐదువేల ఎకరాలు పూర్తిగా నీట మునిగాయన్నారు. కోతకు సిద్ధంగాఉన్న పంట దెబ్బతినటంతో రైతులు నష్టపోయారన్నారు. తేమశాతం ఎంత ఉన్నా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. అలాగే పంట పొలాల్లోని నీటిని బయటకు తోడేందుకు అయ్యే ఖర్చు కూడా ప్రభుత్వం భరిస్తుందని భరోసా ఇచ్చారు. ఆర్‌బికె ద్వారా ఈ క్రాప్ నమోదుచేసిన ప్రతి రైతును ఆదుకుంటామన్నారు. ఈ క్రాప్ నమోదు చేయించలేని పక్షంలో వ్యవసాయశాఖ అధికారులతో మాట్లాడి ఆ రైతులకు కూడా పరిహారం అందిస్తామన్నారు. కాగా కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీ పాలనలో దళితులపై దమనకాండ - బహిరంగ చర్చకు సిద్ధమేనా?

## - మీడియా సమావేశంలో టిడిపి ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజు సవాల్

**అమరావతి, డిసెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి పాలనలో దళితులపై జరుగుతున్న దమనకాండపై బహిరంగ చర్చకు సిద్ధమా? అని తెదేపా ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజు సవాల్ విసిరారు.. రాష్ట్రంలో వైకాపా నాలుగున్నరేళ్ల పాలనలో దళితులపై 6వేలకు పైగా దాడులు జరిగాయని అన్నారు. బుధవారం ఆయన తెదేపా జాతీయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.. దాదాపు 150 మందికిపైగా దళితులు హత్యకు గురయ్యారని అన్నారు. దళిత దీనజనోద్ధారకుడిగా ఊదరగొట్టే జగన్ పాలనలో వారానికి నలుగురు హత్యకు, ఆరుగురు హత్యాయత్నాలకు , రోజుకు ఇద్దరు దాడులకు, వారానికి ముగ్గురు దళిత మహిళ అత్యాచారాలకు గురవుతున్నారని అన్నారు. దళితులపై దాడుల్లో ఎపి దక్షిణాది రాష్ట్రాల్లో అగ్రస్థానంలోనిలిచిందన్నారు. దేశంలోనే 7వస్థానంలో ఉందన్నారు.. జాతీయ నేర గణాంక సంస్థ లెక్కల ప్రకారం దళితులపై 2020లో 1950, 2021లో 2014, 2022లో 2315 నేరాలకు పాల్పడ్డారన్నారు. గత ఏడాదితో పోలిస్తే 2022లో దళితులపై 14.5శాతం నేరాలు పెరిగాయన్నారు. దేశంలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న నేరాల్లో 4శాతం ఎపిలోనే చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. కేంద్ర నేరగణాంక సంస్థ తెలిపిన ఈ వాస్తవాలను దాచిపెట్టి జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాకే దళిత, గిరిజనులకు రక్షణ అంటూ ఆయన పత్రిక తప్పుడు కథనాలు రాస్తోందన్నారు. కేంద్ర సంస్థల రిపోర్టులను సైతం వక్రీకరించేలా తప్పుడు కథనాలుమానుకోవాలన్నారు.. వైకాపా పాలనలో దళిత-గిరిజనులపై దమనకాండ కొనసాగుతోందని తెదేపా మొదటి నుంచి దళితుల పక్షాన పోరాటం చేస్తోందన్నారు. తెదేపా చెప్పేవాస్తవాలపై అనుమానాలుంటే బహిరంగ చర్చకురావాలని ఆయన పిలుపునిచ్చారు.. దళిత, గిరిజనులపై వైకాపాకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా దీనిపై స్పందించాలని రాజు డిమాండ్ చేశారు.

PAPER PUBLICATION (SUBSTITUTED SERVICE)
FORM NO. 14 [SEE REGULATION 33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhaptnam-530020

DEMAND NOTICE
(Notice under sections 25 to 28 of the Recovery of Debts & Bankruptcy Act, 1993 and Rule 2 of Second Schedule to the Income Tax Act, 1961)
R.P.No. 1158 of 2017 in OA No. 714 of 2014
Union Bank of India, MVP Colony Branch, Visakhapatnam
versus
M/s. JMR Engineering Industries Managing Partner & Others

To
(CDR 1) M/s. JMR Engineering Industries, Managing Partner Sri K.Appala Naidu, Plot No. 63, Block No.E, Auto Nagar, Visakhapatnam-530012.
(CDR 2) Sri Konathala Appala Naidu, S/o Late Nooka Raju, Flat No.303, Waltair Heights Apartment, Opp. AU Out Gate, China Waltair, Visakhapatnam-530003.
(CDR 3) Smt. Gangula Rohini, W/o Ramesh Reddy, Flat No.303, Waltair Heights Apartment, Opp. AU Out Gate, China Waltair, Visakhapatnam-530003.
(CDR 4) M/s. Jaya Krishna Steels, Prop. Mr.Konathala Appala Naidu, D.No. 26-8-63, Raja Ram Mohan Roy Road, Velampeta, Near Municipal Stadium, Visakhapatnam-3.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM in OA/714/2014 an amount of Rs.2,44,34,808.72/- (Rupees Two Crore Forty Four Lakhs Thirty Four Thousand Eight Hundred Eight and Paise Seventy Two Only) (i.e. Rs. 30,97,141/- in Term Loan account with interest @ 13.75% & Rs.2,13,37,667.72 ps with interest @ 13%) with monthly rests from 15-12-2014 till realization and costs has become due against you (Jointly and severally/Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing
4. You are hereby ordered to appear before the undersinged on 09-01-2024 at 10.30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will be liable to pay :
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date 21-11-2023.
(B.N.S.V.S.K. BANGARRAJU)
RECOVERY OFFICER

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
గురువారం, 7 డిసెంబర్, 2023





## యువగళం పాదయాత్ర ముగింపుకు సభా ప్రాంగణ ఎంపిక

### మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



11లో

సిబిఎస్ఈ నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో

## జాతీయ స్థాయికి ఎంపికైన శ్రీప్రకాష్ విద్యార్థుల ప్రాజెక్ట్



విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

డిసెంబర్ 1, 2వ తేదీలలో సిబిఎస్ఈ నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ విజయవాడ నలందా విద్యానికేతన్‌లో జరిగింది. ఈ సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలకు మన రాష్ట్రం నుంచి దాదాపు 30పాఠశాలల నుంచి 52 ప్రాజెక్టులతో విద్యార్థులు మిగతా 11లో

మిచౌంగ్ తుఫాను ప్రభావంతో

## వర్షాలు వరదలతో జనజీవనం అస్తవ్యస్తం

రైతులు రోడ్డున పడ్డారు -అయ్యా జగన్ ఎక్కడున్నారు.... ఏమి చేస్తున్నారు... అని ప్రజలు వాపోతున్నారు -తాడేపల్లి ప్యాలెస్ నుంచి ఇకనైనా బయటకు చూడండి -ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

గతంలో రాష్ట్రంలో హుదూద్ తీత్లీ తుఫాను సమయంలో ఎట్‌దిరేట్ ఆఫ్ఎన్‌సిబిఎన్ ప్రజల మధ్యకు వచ్చి వారికి భరోసా ఇచ్చి వారి కష్టాలు తీర్చి అక్కడే పది రోజులు ఉండి మరి సహాయక చర్యలు చేపట్టేలాగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రజా జీవనం కుదుటపడే దాకా వారితోనే ఉన్న ప్రజా నాయకుడు చంద్రబాబు నాయుడు కేవలం 10 రోజుల్లోనే విశాఖ యాదా స్థితికి తీసుకొచ్చి ఆయన సత్తా ఏంటో చూపించి ప్రపంచం మొత్తం వైజాగ్ వైపు చూసేలా చేసిన లీడర్ చంద్రబాబు నాయుడు అని అన్నారు. అదే విధంగా శ్రీకాకుళం జిల్లాలో తిత్లీ మిగతా 11లో

# సహాయక చర్యల్లో నిమగ్నం అవ్వండి



11లో

### తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటన



## తుఫాను సహాయ కార్యక్రమాలు ముమ్మరం

### ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశం



11లో

## దేశానికి దార్శనికుడు డా.బి.ఆర్.అంబేద్కర్

### జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి



11లో

## పోలీసులతో సమానంగా హోంగార్డ్స్ విధులు నిర్వర్తిస్తున్నారు...

### హోం గార్డ్స్ గ్రీవెన్స్‌లో సిపి రవిశంకర్



11లో

## నేడు పవన్‌కళ్యాణ్ బహిరంగ సభ

### పార్టీలో చేరనున్న సుందరపు వెంకట సతీష్‌కుమార్



11లో

బీజేపీ ఎంపీ జీవీఎల్ సెయిల్

## సీఎండీతో సమావేశం

విశాఖ స్టీల్ ప్లాంట్ విలీనం సహకారంపై చర్చ -ఆర్ఐఎన్ఎల్ ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడేందుకు కృషి -ఎంపీ జీవీఎల్ హామీ



విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్‌గా ప్రసిద్ధి చెందిన రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ సమాయం కోసం తన నిరంతర ప్రయత్నాలను కోనసాగిస్తూన్న బిజెపీ రాజ్య సభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు స్టీల్ ఆథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్) చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అమరేందు ప్రకాష్‌తో సమావేశమయ్యారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌తో విలీనం మిగతా 11లో

# విద్యుత్ సరఫరా త్వరితగతిన పునరుద్ధరిస్తున్నాం



11లో

### ఈపిడిసిఎల్ సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి



## సిఓసిలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల జీవీఎంసీ కమిషనర్ పరిశీలన




విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

మిచౌంగ్ తుఫాన్ కారణంగా నగరంలో జరిగే ఆవాంఛనీయ సంఘటనలను తెలుసుకునేందుకు జివిఎంసీ నందు సిటీ ఆపరేషన్ సెంటర్‌ను జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత వర్మ బుధవారం ఉదయం పరిశీలించారు. జివిఎంసీ ప్రధాన కార్యాయలం సిటి ఆపరేషన్ సెంటర్ (సిఓసి) నందు నగరంలో గల రైల్వే స్టేషన్ కొబ్బరి తోట డాల్ఫిన్ జంక్షన్ ఫిషింగ్ హార్బర్ కాన్వెంట్ జంక్షన్ హనుమంతువాక, గోపాలపట్నం, తాటిచెట్ల పాలెం సత్యం జంక్షన్ తదితర ప్రదేశాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన సిఓసి సిబ్బందితో మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ కారణంగా విశాఖ నగరంలో ఏకధాటిగా వర్షాలు కురుస్తున్నందున రోడ్లపై పలు కూడళ్లలో చెట్లు విరిగపడటం వలన అడ్డంకులు కాలువలలో గెడ్డలలో వ్యర్థాలు చేరి వర్షపు నీరు నిల్వాలు వంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తే అవకాశం ఉన్నందున నిరంతరం కెమెరాల ద్వారా పరిశీలించి ఎప్పటికప్పుడు అధికారిక వాట్సాప్ గ్రూపులో అధికారులకు సమాచారాన్ని తెలియజేయాలని సిఓసి సిబ్బందిని ఆదేశించారు వర్షం కారణంగా తలెత్తుతున్న సమస్యలపై నగర ప్రజలు ముఖ్యంగా లోతట్టు ప్రాంతం కొండవాలు ప్రాంత ప్రజలు సిఓసికి అందించే ఫిర్యాదులను వెంటవెంటనే సంబందిత అధికారులకు తెలియజేయాలని వారికి సూచించారు. అనంతరం కాలువలు గెడ్డలు పొంగి పోర్లకుండా అవసరమగు పటిష్టమైన చర్చలు చేపట్టాలని వాకీటాకీ ద్వారా సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు.


## హయగ్రీవపై ఆర్థిక లావాదేవీలు జరపొద్దు!

### -ఏపీ హైకోర్టు ఆదేశాలు



11లో

## నేడు పవన్ కళ్యాణ్ రాక



విశాఖసిటీ డిసెంబర్ 6, ప్రభాతవార్త

జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ నగరానికి రానున్నారు. మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో విశాఖ విమానాశ్రయం కు చేరుకుంటారు అక్కడ నుండి ఆయన ఎంవీపీ కాలనీలో గల ఏఎస్‌రాజా గ్రౌండ్‌కు చేరుకుంటారు అక్కడ బహిరంగ సభ జరగనుంది ఈ సభలో సుందరపు వెంకట సతీష్‌కుమార్ పార్టీలో చేరనున్నారు. ప్రస్తుతం రాష్ట్ర సమస్యలు, రైతులు పడుతున్నా ఇబ్బందులు, తాజా రాజకీయాలపై పవన్ కళ్యాణ్ మాట్లాడతారని ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు తెలిపారు.

పంట పొలాల్లో నీటిని

## యుద్ధ ప్రాతిపదికన తొలగింపు చర్యలు

### -ఈ నెల 9 నుంచి తుఫాను నష్టాలపై గణన

### జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం



11లో

## హత్యాయత్నం కేసులో వ్యక్తికి 5 ఏళ్ల జైలు



11లో

# అంబేద్కర్ అడుగుజాడల్లో పయనిద్దాం

## - గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



గాజువాక, డిసెంబర్ 6, ప్రభాతవార్త:

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అడుగు జాడల్లో మనమంతా పయనిద్దాం అని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. బుధవారం గాజువాక బిసిరోడ్డు బిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో డా.బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నాగిరెడ్డి పాల్గొని అంబేద్కర్‌కు నివాళులు అర్పించినంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఒక మారుమూల గ్రామంలో జన్మించి అంచెలంచెలుగా విద్యాభ్యాసం చేసి ప్రపంచ దేశాలు గర్వించే విధంగా ఒక మహా శక్తిగా, మేధావిగా ఎదిగారన్నారు. భారత రాజ్యాంగాన్ని రెండు సం.11నెలల 18రోజులలో పూర్తిచేసి దేశానికి అందించారన్నారు. నేడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్నే మనం అమలు చేసుకుంటున్నామని గుర్తుచేశారు. బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంవలనే ఈ రోజు రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని దీని వలన అనేక వెనుకబడిన కులాలు ముఖ్యంగా ఎస్సి,ఎస్టీ బీసీ కులాలకు మేలు జరిగిందని అన్నారు. అటువంటి మహనీయుడు చూపిన బాటలో మనమంతా ముందుకు పోవాలని, వైకాపా ఆశయ సాధనకు మనమంతా కృషిచేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి, వైకాపా నాయకులు మార్తపూడి పరదేశి, గంట్యాడ గురుమూర్తి, అండిబోయిన అప్పారావు, మహిళా నేతలు పల్లా దినతల్లి, అండిబోయిన లక్ష్మి, మంజుల, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కుండపోత వర్షం...దెబ్బతిన్న రెండస్తుల భవనం



గాజువాక, డిసెంబర్ 6, ప్రభాతవార్త

మిచౌంగ్ తుఫాను కారణంగా మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి పశ్చిమ నియోజకవర్గం పారి శ్రామిక ప్రాంతం జీవీఎంసీ 59వ వార్డు కొండవాలు ప్రాంతంలో నిర్మించిన రెండుఅంతస్తుల భవనం దెబ్బ తింది. కొండకు ఆనుకొని నిర్మించడం వలన భవనం కింద ఉన్న మట్టి పూర్తిగా క్రిందకు దిగిపోయింది. దీంతో ఏ క్షణం అయినా కూలేందుకు సిద్ధంగా ఉండ డంతో స్థానికులు భయాందోళన వ్యక్తం చేసారు. ఈ విషయం తెలుసుకున్న మల్కాపురం మండల రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని హెచ్చరికలు జారీ చేసారు. సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ఆదేశించారు. ఇది ఇలా ఉండగా కుండ పోత వర్షం కారణంగా సింథియా నుంచి గాజువాక వెళ్ళే ప్రధాన రహదారి వాహనాల రాకపోకలు, శ్రీహరిపురం వద్ద నీరునిలవడంతో వాహనాలు, ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రధాన రహదారి పూర్తిగా జలమయమయ్యింది. లోతట్టు ప్రాంతాలలో నీరు నిలిచి ఉండడంతో స్థానికులు పలు ఇబ్బందులకు గురయ్యారు. మల్కాపురం మరిడి మాంబ ఆలయం వద్ద మురుగు బయటకు రావడంతో దుర్వాసనతోపాటు దోమల బెడద ఎక్కువైందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు చొరవతీసుకొని తక్షణమే పరిస్థితిని చక్కదిద్దాలని కోరుతున్నారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్‌కు ఘన నివాళి

గాజువాక, డిసెంబర్6, ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బీసీ రోడ్డు కాకతీయ కూడలిలో బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావులలో ఒకరైన డా. బి.ఆర్. అంబేద్కర్ భారతమాత ముద్దు బిడ్డ కావడం దేశానికే గర్వకారణం అని అన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచారని అన్నారు. ఆనాడు రాజ్యాంగంలో రిజర్వేషన్లు పొందుపరచడం వల్ల ఈనాడు నిమ్న జాతులు ఉన్నత స్థానాలకు చేరుకున్నారని, అటువంటి మహనీయుడు భారత దేశం ఎన్నటికీ మరువలేదని, ఆయన స్ఫూర్తితో మనమంతా ముందుకుపోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గంట్యాడ గురుమూర్తి, సిపిఐ నాయకులు సత్యానారాయణ,రాజారావు, వనజాక్షి, కె.రాము, కాకినాడ పెంటారావు, ములకలపల్లి వెంకటేష్, గంట్యాడ కుమార్ వంగలపూడి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్‌తో మత్స్యకారులకు భారీగా నష్టం

## - ఏపి మత్స్యకార జేఏసీ అధ్యక్షుడు అమ్మోరియ్య



నక్కపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:

మిచౌంగ్ తుఫాన్ వల్ల మత్స్యకారులకు భారీగా నష్టం జరిగిందని ఏపి మత్స్యకార జేసీసీ అధ్యక్షుడు కంబాల అమ్మోరియ్య తెలిపారు. తీరప్రాంత గ్రామాల విషయంపై రాష్ట్ర మత్స్యశాఖ మంత్రివర్యులు సీదిరి అప్పలరాజుకు ఇచ్చిన విన్నపం ద్వారా తెలియ చేసినట్లు చెప్పారు. మిచౌంగ్ తుఫాను వల్ల మత్స్యకా రులకు భారీగా నష్టం జరిగిందని మత్స్యకారుల ఒక్కొక్క కుటుంబానికి 5వేల రూపాయలు 100 కేజీల బియ్యం అలాగే ఇళ్లనష్టం జరిగిన ప్రభుత్వం నష్టపరిహారం, సముద్రం వద్దగాని, వేటలపోగానీ బోట్లువలలు నష్టపోయిన వారికి నష్టపరిహారం అలాగే గ్రామాల్లో చిన్న సన్నకారు రైతులకు వారిపొలాలు వారిచేలు నీటమునిగి బాగా నష్టపోయినట్లు తెలిపారు.సంబంధిత అధికారుల ద్వారా గ్రామాల్లో పర్యవేక్షణ చేయించి తమతరుపున రాజకీయాలకు గాని వర్గాలకు గాని తావు లేకుండా అనకాపల్లి జిల్లాలో ఉన్న కోస్తా గ్రామాలకు పరిస్థితి ప్రభుత్వం దృష్టికి తెలియచేసి ఆదుకోవాల్సిందిగా కోరుకుంటున్నట్లు తెలియచేసారు. మత్స్యకారుల సమస్యలపై రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ వారికి జెడి అనకాపల్లి మత్స్యశాఖకు తెలియచేసినట్లు తెలిపారు.

# గిరిజన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## - టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు





పాడేరు,డిసెంబర్6,ప్రభాతవార్త:

మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలకు కొట్టుకుపోయిన వరిపంట,రాజ్‌మా, చెరుకు,మిరప,అరటి తదితర పంటలను తీవ్రంగా నష్టపోయిన గిరిజన రైతులను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకొని భరోసా కల్పించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు విజ్ఞప్తి చేసారు.గత మూడు రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షానికి వరి పంట, చెరుకు,రాజ్‌మా తదితర పంటలు కొట్టుకుపోయి తీవ్రంగా నష్టం వాటిల్లిన కోట్లగరువు,కిండంగి, తుంపాడ,మినుములూరు తదితర గిరిజన గ్రామాలను టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగరాజు సందర్శించి నష్టపోయిన పంటలను పరిశీలించారు.అలాగే తుంపాడ,గెడ్డంపుట్టు గ్రామాల్లో వేసిన చెరుకు పంట నేల కొరిగి పూర్తిగా ధ్వంసం కవాడంతో వాటిని స్వయంగా వెళ్లి పరిశీలించారు.ఈ సందర్భంగా వరి పంట నష్టపోయిన నీలయ్యదొర,నూకరాజు,ముడవ శ్రీనువాసులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఆదుకునేలా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని అలాగే తుంపాడ గ్రామ సమీపంలో వంతాల రామకృష్ణ,వెంకటరరావు,కొండబాబు,అడపా గణేష్‌నాయుడు,శోభ శ్రీనివాసరావు, శోభా బోడిరాజులకు చెందిన ఎనిమిది ఎకరాల చెరుకు తోట నేలపాలై పూర్తిగా ధ్వంసం కావడంతో వారిని పరామర్శించి ప్రభుత్వం నష్టపోయిన గిరిజన రైతులను ఆర్థికంగా ఆదుకుని వారికి న్యాయం చేయాలని నాగరాజు డిమాండ్‌చేసారు.తుఫాన్ కారణంగా నష్టపోయినా గిరిజన రైతులందరినీ ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన ఆర్థిక సహాయం అందించి రైతుల్లో మనో ధైర్యం నింపాలని ఆన కోరారు.సంవత్సరం రాలంగా పంట దిగుబడి కోసం కష్టపడి పంట చేతికి అందుతుందనే సమయంలో తుఫాన్ కారణంగా నీటి పాలుకావడం వారికి తీరని అన్యాయం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఏజెన్సీ వ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులకు నష్టంపరిహారం చెల్లించి మానవతాదృకృధంతో ఆదుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు కోరారు.

# నీట మునిగిన ప్రొద్దుతిరుగుడు తోట

పాడేరు,డిసెంబర్6,ప్రభాతవార్త:



మిచౌంగ్ తుఫాన్‌కారణంగా గత మూడు రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాలకు మినుములూరు కాఫీ ఎస్టేట్ ఎదురుగా సుమారు రెండు ఎకరాల్లో సాగు చేస్తున్న ప్రొద్దుతిరుగుడు తోట నీట మునిగింది.దీంతో వేలాది రూపాయలు రైతుకు నష్టం వాటిల్లింది. కుండపోత వర్షంతో తోట మొత్తం నీట మునిగిందని గిరిజన రైతు బాకూరు వెంకటరమణ పేర్కొన్నారు.ఈ పంటతో పాటు వరి కూడా నష్టం వాటిల్దింని ప్రభుత్వం స్పందించి నష్టప రిహారం ఇచ్చి ఆర్థిక భరోసా కల్పించాలని రైతు కోరుతున్నారు.

# క'న్నీట' వరి..నేలకొరిగిన జీడి మామిడి!

## - మిచౌంగ్ మిగిల్చిన విషాధం..రైతులను ఆదుకోవాలి-టిడిపి నేత ఎంవివి

కొయ్యూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త



మిచౌంగ్ తుఫాన్ మండలానికి పెను విషాధాన్ని మిగిల్చింది. ముందునుండి అధికా రులు హెచ్చరిస్తున్నప్పటికీ రైతులకు సర్దుకునే సమయంలేక తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు మండలంలోని వందలాది ఎకరాల్లోని వరి నీటమునిగింది. అలాగే టమాటా, రాజ్‌మా, పెసర, మినుము తదితర పంటలుకూగా వర్షం నీటి పాలవగా, వందల ఎకరాల్లోని జీడిమామిడితోటలు తుఫాన్ ఈదురు గాలులకు నేలకొరిగాయి. మండలంలోని రాజేంద్రపాలెం, కొయ్యూరు, వంతమర్రి, కంతారం, బాలారం, శింగవరం, పిడతమామిడి, మర్రివాడ, దొడ్డవరం, శరభన్నపాలెం, డౌనూరు, తదితర ప్రాంతాల్లోని రైతులు సాగుచేస్తున్న వరి నీటమునగగా, కొన్నిచోట్ల కోసిన పనలు తడిచిముద్దయ్యాయి. పిడతమామిడి తదితర గ్రామాల్లోని జీడిమామిడితోటలు నేలకొరిగాయి. రేపోమాపో చేతికందుతుందనుకున్న వరి ఫలసాయం కళ్లముందే తుఫాన్ తాకిడికి నీటిపాలవుతుంటే రైతన్న కన్నీటిపర్యంతమవడం తప్పా చేసేదిలేక విలవిలలాడిపోయారు. నెలలపాటు తాముపడ్డ శ్రమ, పెట్టిన పెట్టుబడి 'తుఫాన్ నీటిలో పోసిన పన్నీరు'లా తయారైందని బోరును విలపిస్తున్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. కాగా బుధవారం కొయ్యూరు వరిచేల్లోనికి వెళ్లిన టిడిపినేత, జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్, సిపిఎంనేత ఎస్.సూరిబాబు తదితరులు రైతులను ఓదార్చేప్రయత్నం చేసారు. రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేసారు.

# 35 గ్రామాల్లో 202 హెక్టార్ల పంటకు నష్టం



కొయ్యూరు, డిసెంబర్6, ప్రభాతవార్త

మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో గడిచిన మూడు రోజులుగా మండలంలో కురిసిన వర్షాలకు మండలం లోని 35గ్రామాల్లోని 202హెక్టార్లలోని పంటలకు నష్టవాటిల్లినట్టు ప్రాధమికంగా అంచనా వేసినట్టు మండల వ్యవసాయాధికారిణి ఉమాదేవి బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. మండలంలో మొత్తం ఈ ఏడాది 1630 హెక్టార్లలో రైతును వరిని సాగు చేసారన్నారు. మూడురోజులపాటు కురిసిన వర్షాలకు 220మి.మీ.వర్షపాతం నమోదైందన్నారు. అయితే తడిచిన వరిపనలను గట్టమీద ఆరబెట్టాలని సూచించారు.గింజలు మొలకెత్తకుండా ఉండటంకోసం ఐదుశాతం ఉప్పుద్రావణాన్ని వర్షం తగ్గిన తరువాత పిచికారి చేయాలని ఎఒ ఉమాదేవి సూచించారు.

# కష్టంలో 'బాంధవులు'..కొయ్యూరు పోలీసులు..!

## - తుఫాన్ సహాయక చర్యల్లో సిఐ స్వామినాయుడు, ఎస్ఐ రాజారావు

కొయ్యూరు, డిసెంబర్6, ప్రభాతవార్త



మాటలు చెప్పడంతోపాటు చేతనైన సాయంచేసి చూపించాలని నిరూపించారు కొయ్యూరు పోలీసులు. తుపాన్ కష్టంలో ప్రజలకు అండగా బంధువులుగా మారారు. మిచౌంగ్ తుఫాన్‌తో గత మూడురోజులుగా మండలంలో విస్తారమైన వర్షాలు గురిసాయి.అయితే ఈ తుఫాన్‌పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ ముందుగానే ప్రజలకు సూచిం చిన కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు, ఎస్ఐ రాజారావు తమ సిబ్బందితో కలిసి బోరున వర్షంలోకూడా ప్రమాదకర వంతెనలు,కాలువలువద్ద కాపుకాసి ప్రజలకు ఎటువంటి ప్రాణనష్టం కలగకుండా తమవంతు కృషిచేసారు. మండలం లోని రామరాజుపాలెంవద్ద హైవేపనులు జరుగుతుండటంతో తాత్కాలికంగా నిర్మించిన వంతెన కొట్టుకుపోవడంతో ప్రజలు అటుగా వెళ్లకుండా వర్షంలో పహారా కాసి, రోడ్డును తాత్కాలికంగా మూసి వేసారు. అలాగే శింగవరం ఐటిడిఎకాలని రోడ్డుపైనుండి నీరుప్రవహిస్తుండటంతో వాహనాలు దిగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. చింతలపూడి,గింజర్తి గ్రామాలమధ్య రోడ్డుకు అడ్డంగా కూలిన భారీవృక్షాన్ని జెసిబిసాయంతో తొలగించారు. అలాగే తుపాన్ సమయంలో విద్యుత్‌వైర్లు,స్థంభాల క్రింద పాడుబడిన భవనాల్లోనూ, కూలేందుకు సిద్ధంగా ఉన్న చెట్లుక్రింద ఉండకూడదంటూ సూచించారు. కాగా తుఫాన్ సమయంలో పోలీసులు వ్యవహరించినతీరుపట్ల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తంచేస్తున్నారు.

# అయ్యప్ప సన్నిధికి బయలుదేరిన భక్తులు



కొయ్యూరు, డిసెంబర్6, ప్రభాతవార్త

గత 41 రోజులుగా అయ్యప్పదీక్ష చేసిన అయ్యప్పభక్తులు బుధవారం అయ్యప్ప ఆలయాలకు బయలుదేరి వెళ్లారు. మండలంలోని రాజేంద్రపాలెం, కొయ్యూరు, ఎం.మాకవరం, రేవళ్ల, కాకరపాడు తదితర గ్రామాల్లోని భక్తులు గత 41రోజుల క్రితం అయ్యపమాలను ధరించి దీక్ష చేపట్టారు. అయితే బుధవారంతో దీక్ష సమయం ముగియంతో స్థానిక దేవాలయాల వద్ద ఇరుముడ్లు కట్టుకుని ద్వారపూడి, శబరిమలై దేవాలయాలకు బయలుదేరివెళ్లారు. కాగా బుధవారం విరుముడ్ల సంధర్భంగా గ్రామాల్లోని దేవాలయాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

# కొయ్యూరులో వైసిపి జెండా 'అదృశ్యం'..!

## - పోలీసులను ఆశ్రయించిన గ్రామ వైసిపి నేతలు

కొయ్యూరు, డిసెంబర్6, ప్రభాతవార్త



కొయ్యూరులో వైసిపిజెండా అదృశ్యమవడంపై ఆ పార్టీనేతలు విస్మయం వ్యక్తంచేస్తున్నారు. గ్రామం నడిబొడ్డున ఏర్పాటుచేసిన వైసిపిజెండా బుధవారం ఉదయానికి పోల్‌తో సహా అదృశ్యమైంది. ఇది గుర్తించిన స్థానిక వైసిపినేతలు సురబోయిన సత్యారావు, లాలంశేఖర్, నర్సింహమూర్తి తదితరులు ఇది రాజకీయ పిరికిబంద చర్య అంటూ అభివర్ణించారు. గ్రామంలో వైసిపి ఎదుగుదలను చూసి ఓర్వలేని కొందరు ఉద్దేశ్యపూర్వకంగానే జెండాను మాయంచేసారంటూ ఆరోపిస్తూ, ఈ విషయమై తగువిచారణ నిర్వహించాలంటూ స్థానిక పోలీసులను ఆశ్రయించినట్టు వైసిపి నేతలు తెలిపారు.

# రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

## - వివిధ రాజకీయ పార్టీలు, రైతు సంఘాల డిమాండ్



కూనవరం, డిసెంబర్ 6, ప్రభాతవార్త :

మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాల కారణంగా విలీన మండలాల్లో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణం నష్ట పరిహారాన్ని అందించాలని వివిధ రాజకీయ పక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. భారీ వర్షాలతో కూనవరం, విఆర్‌పురం, చింతూరు, ఎటపాక మండలాల్లో అన్ని రకాల పంటలకు నష్టం వాటిల్లింది. మిర్చి, వరి, పొగాకు, మొక్కజొన్న, మినుము, పెసర తదితర పంటలు నష్ట పోవడం జరిగింది. చేతికందే తరుణంలో పండించిన పంట నీటిపాలు కావడం పట్ల రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వర్ష ప్రభావం తగ్గినా పంట పొలాల్లో ఇంకా వర్షపు నీరు నిల్వ ఉండటంతో మోటారు ఇంజన్ల సహాయంతో నీరును తోడి బయటకు పంపుతున్నారు. వర్షపు నీటితో నిండిన పంటలు ఎందుకు పనికి రావని రైతులు అంటున్నారు. వేలాది ఎకరాల్లోని మిర్చి, లంక పొగాకు, మొక్కజొన్న పంట పొలాలు వర్షపు నీటిలోనే ఉన్నాయి. భారీ వర్షాల కారణంగా వాగులు పొంగి ప్రవహించటంతో సమీప పంట పొలాలు ఇంకా నీట మునిగే ఉన్నాయి. ఎకరానికి లక్ష రూపాయలు పైబడి పెట్టుబడి పెట్టిన రైతులు కళ్ళముందే పంట నీటి పాలవ్వడం పట్ల తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ప్రభుత్వం పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేల రూపాయలు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని సిపిఎం, బిజెపి, టిడిపి, తదితర రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. అలాగే పోలవరం పరిహారం పొందిన భూములకు వ్యవసాయం చేసుకుంటూ పంట నష్టపోయిన రైతులకు కూడా నష్ట పరిహారం ఇవ్వాలని రైతులు, రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# గిరిజన గ్రామాలపై మిచౌంగ్ తుఫాన్ ప్రభావం

## - జారిపడిన బండరాళ్లు .. నీటమునిగిన పంట పొలాలు

## -పొంగి ప్రవహించిన వాగులు, గెడ్డలు - గెడ్డలో కొట్టుకుపోయిన ముగ్గురు గిరిజనులు

## -తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ఆదేశాలు

అరకులోయ, డిసెంబర్ 6, ప్రభాతవార్త:



మిచౌంగ్ తుఫాన్ అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ నియోజకవర్గం పై తీవ్ర ప్రభావం చూపించింది. గత మూడు రోజులు గా కురుస్తున్న వర్షాలకు గిరిజనులు ఇబ్బందులు పడ్డారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పంట పొలాలు నీట మునగగా, బండరాళ్ళు, మట్టి దిబ్బలు జారి రోడ్డు మీదకు వచ్చాయి. దీంతో రాకపోకలకు కొంతవరకు ఇబ్బందులు ఎదుర య్యాయి. అదే విధంగా కొత్తవలస - కిరండోల్ రైల్వే లైన్‌లో శివలింగపురం యార్డులో బండరాళ్ళు జారిపడడంతో రైళ్ళ రాకపోకలకు కూడా కొన్ని గంటలు అంతరాయం ఏర్పడింది. అలాగే వాగులు, గెడ్డలు పొంగి ప్రవహించడంతో మారుమూల గ్రామాలకు మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోయాయి. కాగా అనంతగిరి మండలం లోని భీంపోల్ పంచాయతీ సీతపాడు గ్రామానికి చెందిన ముగ్గురు గ్రామస్థులు అత్యవసర పరిస్థితుల్లో సంతకు వచ్చి తిరిగి స్వగృహంకు వెళ్తుండగా, లువ్వగెడ్డ దాటుతూ ప్రమాదవశాస్తు గెడ్డలో కొట్టుకుపోయారు. అరకులోయ మండలంలోని మారు మూల బస్కీ పంచాయతీ పరిదిలో పంట పొలాలు నీట మునగడంతో గిరి రైతులు విలపించారు. అలాగే మండలంలో పలు పంచాయతీలో ఇదే పరిస్థితి దర్శనమిచ్చింది. వర్షాలు కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విదాలుగా ఆదుకోవాలని మండల వైస్ ఎంపిపి కె రామన్న విజ్ఞప్తి చేసారు. బొర్రా గుహలు సమీపంలో వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారుల దుకాణాలపైకి రాళ్ళు జారి పడడంతో వ్యాపారులు తీవ్రంగా నష్ట పోయారు. మిచౌంగ్ తుఫాన్ ఉధృతి ఎక్కువుగా ఉండడం, బండరాళ్ళు జారిపడడంతో ముందస్తు చర్యల్లో బాగంగా బొర్రా గుహలను మూసివేసారు. ఇదిలా ఉండగా గెడ్డ దాటుతూ ముగ్గురు గిరిజనులు కొట్టుకుపోయారన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ తక్షణమే స్పందించి వివరాలు సేకరించి, సహాయక చర్యలు చేపట్టేలా అదికారులను ఆదేశించారు. అదే విదంగా మిచౌంగ్ తుఫాన్ వలన ఇబ్బందులు ఉండకుండా ఎప్పటికపు ్పడు చర్యలు చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అదికారులను ఆదేశించారు. పలు ప్రాంతాలను ఎమ్మెల్యే ఫాల్గుణ స్వయంగా సందర్శించారు.

# నేడు జిల్లాలో అన్ని విద్యా సంస్థలకు సెలవు : కలెక్టర్

పాడేరు,డిసెంబర్6,ప్రభాతవార్త:

మిచౌంగ్ తుఫాన్ ప్రభావం కారణంగా ఈనెల 7వ తేదీ గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా పరిదిలో ఉన్న అన్ని యాజమాన్యాల పాఠశాలలు,కళాశాలలు,జూనియర్,డిగ్రీ కళాశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్టు అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.విద్యా సంస్థలకు శెలవులను తప్పని సరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# అయ్యప్ప స్వామివారికి అఖండ అర్చన

పాడేరు,డిసెంబర్6,ప్రభాతవార్త:



24వ రోజు పవిత్ర కార్తీక మాసోత్సవాలలో భాగంగా భారీ తుఫాన్‌లోనూ శ్రీ అయ్యప్ప స్వామివారికి అఖండ అర్చన జరిగింది.స్వామి వారి శరణ ఘోషతో మారుమ్రోగిన శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి వారి దేవాలయం.గురుస్వాములు వెయ్యాకుల సత్యనారాయణ,ధర్మపీఠం గురుస్వామి ఈశ్వరరావు, గురుస్వామి ఏడుకొండలు పరిసర ప్రాంత అయ్యప్ప స్వాములు భక్తి శ్రద్ధలతో నియమ నిష్టలతో స్వామివారి సన్నిదిని చేరుకుని స్వామి వారికి అర్చన చేసారు.హిందూ ధర్మ ప్రచారం గిరి ప్రాంతంలో ఆధ్యాత్మిక భక్తి బావం పెంపొందించుటకు కృషి చేస్తున్న గురుస్వాములకు ఆలయ ఆధ్యాత్మిక సేవలో పాలుపంచుకుంటున్నందుకు ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు,ఆలయ ప్రధాన అర్చకులు రామం,ప్రధానకార్యదర్శి ఉప్పల వెంకటరత్నం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.అనంతరం స్వాములకు ఉప్పల వెంకటరత్నం,వైదేహి దంపతులు అల్పాహారం ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో గురుస్వామి రాజుబాబు,కొట్టగుల్లి రామా రావు,కొట్టగుల్లి పోతురాజు, సురేష్,దిలీప్,కూడి రాము నాయుడు,చీకటి మధు,సిండికేట్ రమణ, మజ్జి,విశ్వనాధ్,స్వాతికుమార్, తదితరులు హాజరయ్యారు.

# కశింకోటలో 265 హెక్టార్లలో నీటి మునిగిన వరి

కశింకోట, డిసెంబరు 6 , ప్రభాతవార్త

గత నాలుగు రోజులు నుంచి మిచాంగ్ తుఫాన్ వలన భారీగా కురిసిన వర్షాల ప్రభావం వలన మండలంలోని రైతాంగానికి తీవ్ర పంట నష్టం కలిగింది.మండలంలోని 265 హెక్టార్లలో వరి పొలాలు నీటి మునిగిపోయాయి.ఇంత వరకు వానలు లేపి కారణంగా వరి పొలాలు ఎండిపోయాయి అనుకుంటే కొద్దో గొప్పో అక్కడక్కడ పండిన వరి చేతికొచ్చిన సమయానికి మాయదారి మిచాంగ్ తుఫాన్ వలన పండిన పొలాలు నీటి మునిగిపోయియి.మండల రైతాంగగనికి తీవ్ర నిరాశ కలిగించింది.మండల వ్యవసాయాధికారిణి స్వప్న మండల పర్యటన చేసి పంట నష్టం అంచనా వేస్తున్నారు.రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు ఎదురు చూస్తున్నారు.

# హోమ్ గార్డుల సేవలు అభినందనీయం : ఎస్పీ

అనకాపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త



హోమ్ గార్డుల 61వ ఆవిర్భావ దినోత ్సవం సందర్భంగా అనకాపల్లి పట్టణం పెంటకోట కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిధిగా విచ్చేసి హోమ్ గార్డుల గౌరవ వందనాన్నీ స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా హోమ్‌గార్డులు అంతర్గత భద్రత, ప్రకృతి విపత్తులు తదితరు అత్యవసర సమయాల్లో పోలీసులకు సహకరించేందుకు హోమ్ గార్డుల వాలంటీర్ వ్యవస్థ గా ఏర్పాటు చేశారన్నారు. ఈసందర్భంగా హోమ్ గార్డుల ప్రాధాన్యత పోలీసు శాఖకు వారు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రతి ఏడాది డిసెంబర్ 6వ తేదీ హోమ్ గార్డు రైజింగ్ డే నిర్వహించడం అనావాయితీ గా వస్తోందన్నారు. హోంగార్డుల విధి నిర్వహణలో ట్రాఫిక్ లా, అండ ఆర్డర్, క్రైమ్ తదితర విధుల్లో కానిస్టేబుల్ తో సమానంగా ప్రశంసాపూర్వకంగా పనిచేస్తు పోలీసు శాఖలో ముఖ్య భూమికి నిర్వహిస్తున్నారని కొనియాడారు. గంజాయి అక్రమ రవాణా నాటుసారా లా అండ్ ఆర్డర్ కేసులు చోరీ కేసులో నిందితులు పట్టకోవడంలో ప్రతిభ కనపరిచిన 6గురు హోంగార్డులు ఆర్ రాంబాబు, బాబా షేక్ ముస్కిన్ మదీనా పి ఈశ్వరరావు, ఎన్ పైడం నాయుడు, బిత్రినాధరావు, ఎస్. సన్నిబాబులకు జా ్రపిలు ప్రశంసాపత్రాలతో సత్కరించారు. హోంగార్డు లకు ఎటువంటి సమస్యలునన నేరుగా కలవాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు, బి విజయభాస్కర్ పి సత్యనారాయణ రావు అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ వి సుబ్బరాజు ఏఆర్ డీఎస్పీ పి నాగేశ్వరావు ఆర్ ఐలు సతీష్, రామకృష్ణరావు అనకాపల్లి టౌన్ సిఐ మోహన్‌రావు ఎస్సైలు సింహాచలం సత్యనారాయణ, ఆధినారాయణ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నీట మునిగిన ప్రాంతాలను పరిశీలించిన నాగజగదీష్



అగనంపూడి, డిసెంబర్ 6, ప్రభాతవార్త

మిజౌంగ్ తుఫాన్ కారణంగా మూడు రోజుల నుంచి ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో తుఫాను రూపంలో తీవ్ర నష్టం రైతాంగానికి వాటిల్లిందని బుదవారం అనకాపల్లి మండలం మాటూరు గ్రామంలో క్షేత్ర స్థాయిలో రైతులు పడుతున్న బాధలు అడిగి తెలుసుకొని వరి పొలాలను పరిశీలించి జిల్లాలో అన్ని ప్రాంతాల్లో జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి జిల్లా కలెక్టర్ కు తెలియజేస్తామని టీడీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ ఒక నివేదికను ఇవ్వడానికి నిర్ణయించారని తెలిపారు. రోమ్ నగరం తగలపడుతుంటే నీరో చక్రవర్తి పిడేలు వాయించుకున్నట్లు చందంగా జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చొని సమీక్షల తోటే కాలక్షేపం చేస్తున్నారని రైతలు ఒక పక్క కరువు మరోపక్క తుఫానుల తోటి అల్లాడుతుంటే క్షేత్రస్థాయిలఅఒ వారు పడుతున్న బాధల్ని కూడా చూడలేని ఈ పెత్తందారి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి రైతుల పట్ల ఏమాత్రం ప్రేమ లేదని ఆవేదన వ్యక్తపరిచారు. ఈదురు గాలులతో వరి పంటతో నీటిలో తడవడం వల్ల వరి మొలకులు వస్తున్నాయని ఈ తుఫాను కారణంగా రైతులు కౌలు రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టిన కనీసం పెట్టుబడులు రాక తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఎదుర్కొంటున్నారని తక్షణం వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## దేశ అభ్యున్నతికి అంబేద్కర్ కృషి : గంటా

విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి, విశాఖ ఉత్తర శాసనసభ్యులు ఎంపిని కాలనీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా స్వర్గీయ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా, రాజ్యాంగంలో గొప్ప సంస్కరణలు తీసుకొచ్చి దేశ అభ్యున్నతికి కృషి చేశారని ఆయన భవితకు స్ఫూర్తి_దాయక నాయకుడిని కొనియాడారు. మాజీమంత్రి బండారు సత్యనారాయణ మూర్తి, విశాఖ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జి గండి బాబ్జి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఇన్చార్జి విజయ్‌బాబు 98వ వార్డు కార్పొరేటర్ పల్ల శ్రీనివాసరావు రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కుట్టా కార్తిక్ విశాఖ జిల్లా పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అక్కిరెడ్డి జగదీష్ విశాఖ జిల్లా పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బర్ల బలభద్ర విశాఖ జిల్లా పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి బొడ్డేపల్లి లలిత, సీనియర్ నాయకులు నసపల కీర్తి, విశాఖ బిసి సెల్ కార్యదర్శి అనసూరి, మధు, 24వ వార్డు గంటా శ్రీను, 51వ వార్డు మహిళా అధ్యక్షురాలు దవల విజయకుమారి, మూల అప్పారావు, షణ్ముఖరావు 55వ వార్డు ప్రెసిడెంట్ గంట్యాడ వీరబాబు, నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం : మేయర్



ఆరిలోవ, డిసెంబర్ 6, ప్రభాతవార్త

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. ఈ మేరకు బుధవారం ఆమె డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆరిలోవ పార్వతీనగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశానికి ఎంతో సేవ చేశారని, స్వాతంత్ర సమరయోధుడు, న్యాయవాది, రాజకీయనేత, సంఘసంస్కర్త, భారతదేశ రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. అలాగే స్వతంత్ర భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారని తెలిపారు. ఆరిలోవ పార్వతీనగర్ అంబేద్కర్ సేవా సంఘం సభ్యులు, పార్టీ నాయకులు అల్లంపల్లి రాజుబాబు, మోహన్‌రావు, వి.వి.యస్.ఎస్. మూర్తిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు ఆదర్శంగా తీసుకోవాలి

ఆరిలోవ, డిసెంబర్ 6, ప్రభాతవార్త



భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలు యువత ఆదర్శంగా తీసుకోవాలని తెదేపా విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుధుమూరి గోవింద్ అన్నారు. ఈ మేరకు బుధవారం అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా స్థానిక 12వ వార్డు పెదగదిలి జంక్షన్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెదేపా పార్టీ నాయకులు, కార్యకర్తలు మాట్లాడు తూ దేశానికి మానవ హక్కులను అందించిన గొప్ప రాజనీతజ్ఞుడుగా అంబేద్కర్‌ను చూడవచ్చునన్నారు. నిరంతరం బడుగు, బలహీన ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహానీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో వార్డు ఇంచార్జు ఒమ్మి అప్పలరాజు, తురకపూడి బాలస్వామి, గాడి సత్యం, ఒమ్మి పోలరావు, నల్ల ఈశ్వరరావు, రేఖా జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు వైసీపీ క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి

### - పాల్గొన్న నియోజకవర్గ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ఇన్చార్జిలు, పార్టీ శ్రేణులు



విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం విశాఖ తూర్పు నియోజకవర్గం కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు, ఇన్చార్జిలు, పార్టీ శ్రేణులు, అనుబంధ సంఘాల నాయకులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అంజలి ఘటించారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు నిరుపమానమని పాల్గొన్న కార్పొరేటర్ వార్డు అధ్యక్షులు పార్టీ శ్రేణులు అన్నారు. భారత రాజ్యాంగ ప్రధాత దేశ పాలనా మార్గదర్శకవిధాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి నేడు అని బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు నిరుపమానం అన్నారు. ఆ మహానీయుని అడుగుజాడల్లో నడుస్తూ సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఆహర్నిశలూ కృషి చేస్తోంద అని బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, తూర్పునియోజకవర్గం కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు ఇన్చార్జిలు పార్టీ శ్రేణులు వివిధ అనుబంధ సంఘాల నేతలు పాల్గొన్నారు.

## లిషియస్ డిసెంబర్‌తో ఏడాదిలోనే అత్యంత రుచికరమైన నెలను సమర్పిస్తోంది

విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త




ఏడాదిలో ఈ నెల మన చుట్టూ పండగ, సెలవుల ఉల్లాసం మనల్ని చుట్టుముట్టే సమయం ఇది నిజానికి డిసెంబర్ మరో నెల కాదు ఇది ఒక అనుభూతి కానీ ఈ ఏడాది ఇది భిన్నంగా ఉంది ఇది కేవలం డిసెంబర్ మాత్రమే కాదు. ఇది లిషియస్ డిసెంబర్ ప్రతి రోజు ఉల్లాసంగా అక్కున చేర్చుకు వాలని మాంసాహార వేడుకలలో మునిగతేలాలని మిమ్మల్ని ఆహ్వానిస్తోంది మరి వేడుక చేసుకునేందుకు వేచి ఉండడం ఎందుకు ! ఈ డిసెంబర్ ప్రారంభించేందుకు ఈ సీజన్ లభించే స్పెషల్స్ నుంచి ట్రీట్‌ల వరకు ఆహ్లాదరకమైన ఆఫర్‌లు ఉన్నాయి. ఇంతకన్నా మెరుగైన ఆఫర్లు ఉండవని అనుకుంటున్న సమయంలోనే ఈ ప్రతిపాదనను మరింత మెరుగ్గా చేసే రెడ్ హాట్‌ఫెస్టివ్ డీల్స్ ఉన్నాయి. నెల రోజుల పాటు జరుపుకునే వేడుక ప్రతి ఒక్కరికి ఏదో ఒకటి ఉంటుంది. ఇప్పుడు మీకు ఇష్టమైన వాటిని లిషి యస్ యాప్ లేదా వెబ్‌సైట్‌లో ఆర్డర్ చేయండి. రోస్టులు గ్రిల్స్ తదితరాలతో కూడాన ఎక్సోటిక్ పండుగ ఉత్పత్తుల శ్రేణితలో సీజన్‌లో స్పెషల్స్ కచ్చితంగా ప్రత్యేకమైనవి చక్కని రుచికరమైన వం టకాలను అందించేందుకు శాంపిల్ ప్యాక్‌లలో పలు రకాల రెడీ టు కుక్ ఉత్పత్తులు, అన్నింటిని రూ. 199తో అందిస్తోంది.ఇప్పుడు లీషియస్ యాప్, వెబ్‌సైట్‌లో అన్ని ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయి.

## రేవంత్ రెడ్డిని కలిసిన డబ్బీరు కుమార స్వామి

విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త:



తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంలో ముఖ్యపాత్ర పోషించిన తెలంగాణ పిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టనున్న రేవంత్‌రెడ్డిని హైదరాబాదులో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జాతీయ బీసీ సంఘం విశాఖ జిల్లా అధ్యక్షులు డబ్బీరు కుమారస్వామి ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం బీసీల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరి ఆలయంలో మార్గశిర మాసోత్సవాలు





జగదాంబ, డిసెంబర్ 6,ప్రభాతవార్త

విశాఖ వన్‌టౌన్ ప్రాంతంలో గల కన్యకావరవేశ్వరి దేవాలయంలో మార్గశిర మాసం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఈనెల 13 నుంచి జనవరి 11 వరకు ఘనంగా నిర్వహించనున్నటు దేవాలయ సంఘం అధ్యక్షుడు ఆరిశెట్టి దినకర్, కార్యదర్శి గ్రంధి రామకృష్ణారావు తెలిపారు. సందర్భంగా మార్గశిర మాస ఉత్సవాల పత్రంను పట్నాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలోఆలయ ప్రతినిధులు దుదల చేసారు. మార్గశిర మాసంలో వచ్చే నాలుగు లక్ష్మివారాలలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, మహిళలచే సామూహిక కుంకుమ పూజలు,సామూహిక జూలకు సంబంధించిన సామాగ్రి యావత్తు దేవస్థానం వారు ఉచితంగా అందచేస్తారని, మార్గశిరమాస ఉత్సవ కమిటీ చైర్మన్లు వెదుళ్ళపల్లి శ్రీనివాసరావు, డమిశెట్టి వెంకటరమణ,పూసర్ల సంజీవరావులు తెలిపారు. మార్గశిర మాసం మొదటి గురువారం అమ్మవారికి సువర్ణ వస్త్రఅలంకరణ,రెండో లక్ష్మివారం రజితవస్త్రాలంకరణ, మహిళలచే సామూహిక కుంకుమపూజలు, మూడో లక్ష్మివారం అమ్మవారికి ముత్యాల వస్త్రాలంకరణ, జనవరి 4వ తేదీ నాడు అమ్మవారికి పుష్పాలతో ప్రత్యేక వస్త్రాలంకరణ ఉంటుందని తెలిపారు.మార్గశిర మాసంలో ప్రత్యేక పూజలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాల్సిందిగా కోరారు.

## టాటామోటార్స్ నుంచి సరికొత్త ఇంట్రా,ఎస్‌హెచ్‌టు విడుదల

జగదాంబ, డిసెంబర్ 6,ప్రభాతవార్త

భారతదేశపు అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థ అయిన టాటా మోటార్స్, మొదటి , చివరి అంచె రవాణాను మరింత సమర్థవంతంగా నిర్వహించాలనే తన నిబద్ధతకు అనుగుణంగా సరికొత్త ఇంట్రా వి70, ఇంట్రావి 20 గోల్డ్, ఎస్‌హెచ్‌టులను విడుదల చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ కొత్త వాహనాలు మెరుగైన ఆదాలతో ఎక్కువ దూరాలకు ఎక్కువ పేలోడ్‌లను మోసుకెళ్ళేలా రూపొందించబడ్డాయి. అత్యుత్తమ క్లాస్‌ఫీచర్‌లను అందించడంతోపాటు, వాహనాలు వివిధ రకాల వినియోగదారుల కోసం ఉపయోగించబడతాయి. పట్టణ, గ్రామీణ దేశంలో అధిక లాభాలు, ఉత్పాదకతను అందిస్తాయి. టాటా మోటార్స్ తన ప్రసిద్ధ ఇంట్రావి 50, ఎస్‌డీజిల్ వాహనాల మెరుగైన వెర్షన్లను కూడా ఆవిష్కరించింది.

## మైనింగ్ రంగంలో విస్తరించిన స్కానియా ఇండియా

జగదాంబ, డిసెంబర్ 6, ప్రభాతవార్త

స్కానియా కమర్షియల్ వెహికల్స్ప్రైవేట్ లిమిటెడ్ నేడు పిపిఎస్ మోటార్స్‌తో తన ప్రత్యేక భాగస్వామ్యాన్ని ప్రకటించడంతో పాటుగా భారతదేశంలోని స్కానియా మైనింగ్ టిప్పర్‌లకు ఏకైక ప్రతినిధిగా వారిని నియమించింది. ఈ భాగస్వామ్య అమ్మకాలు, సేవాకార్యక్రమాలకు భారతదేశ వ్యాప్త కవరేజిని నిర్ధారిస్తుంది. స్కానియా ఇండియాల్లప్పుడూ సాంకేతికత శక్తితో కూడిన పరిష్కారాలు, ఆవిష్కరణల ద్వారా నడిపించబడే స్థిరమైన వాణా పరిష్కారాలను తీసుకురావడం పట్ల పూర్తి నమ్మకంకలిగి ఉంది.నిరంతరం వినియోగదారుడి లాభదాయకతకు దారితీసే తగిన పరిష్కారాలను అందిస్_ంది.

## తుఫాను ప్రభావిత ప్రాంతంలో తక్షణ సహాయం

### - జిల్లా అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

అగనంపూడి, డిసెంబర్ 6, ప్రభాతవార్త



జిల్లాలోని మండల ప్రత్యేక అధికారులు తాస్లిల్దర్లు ఎంపీడీవోలతో వెబ్ ఎక్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు రేపు కూడా అప్రమత్తంగా ఉండాలని సహాయ కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల వారికి పరిస్థితిని వివరించి శిబిరాలకు చేర్చాలన్నారు. శిబిరాలలో పూర్తిస్థాయి ఏర్పాట్లు నాణ్యమైన భోజనాలు అందాలన్నారు. ఎవరికైనా అనారోగ్య సమస్యలు అయితే వెంటనే వైద్య శిబిరాలకు తరలించాలన్నారు. ప్రజలకు ధైర్యం చెప్పి పూర్తిగా వరద ప్రభావం తగ్గిన తరువాతే వారి ఇంటికి పంపిచాలని ఆదేశించారు. తుఫాను ప్రభావం తగ్గిన తర్వాత అందరికీ రేషన్ అందజేయాలని కార్డు లేకపోయినట్టుపట్టికి రేషన్ అందించాలని ఆదేశించారు.

## అన్నవరంలో కొండపై వర్షాలకు కూలిన భారీ చెట్లు



అన్నవరం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

కాకినాడ జిల్లా అన్నవరం లో ఆకాల తుఫాను వల్ల పడిన భారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. అన్నవరం సత్యనారాయణ స్వామి వారి దేవస్దానంకు చెందిన రత్నగిరి సత్యగిరి కొండ ప్రాంతాల ఘూట్ రోడ్డుపై భారీ చెట్ల సైతం నేలపడి పోయాయి భారీ వృక్షాలు రోడ్లపై పడటంతో కొండ దిగువకు వెళ్ళే వాహనాలన్నీ కొద్ది సయయం ట్రాఫీక్ నిలిపివేశారు. అన్నవరం గ్రామంలో మోకాళ్ళ లోతు నీరు రోడ్లపై వహించడంతో ప్రయాణికులు భక్తులు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు అధికారులు తక్షణమే స్పందించి రోడ్లపై పడిన చెట్లు వెంటనే తొలగించారు. కరెంటు పునరుద్ధరణ పనులు అత్యవసరంగా చేపట్టారు. తుఫాను వల్ల అన్నవరంలో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

**CLASSIFIEDS** (వార్త VAARTHA CLASSIFIEDS)

**CHANGE OF NAME**

★ I, **MULAGALETI MANI KANTESWARI** W/o Kovvuru Sandeep, Fno.101, Golden arcade, Prasanthi nagar, Chinamushidivada, Vizag Changing my name from Mulagaleti Manikanteswari to Kovvuru Manikanteswari Shall Hence Forth I am being called as **KOVVURU MANIKANTESWARI** For all purposes.

(Ro.No.39039)

★ I, **KANGROO MOIZ SAIFUDDINBHAI** S/o Saifuddin Ezzi R/o Fno.402, Sai Kailash Apts.,Mubarak Colony, Vizag changing my name from Kangroo Moiz Saifuddinbhai to Moiz Saifuddin Ezzi S/o Saifuddin Ezzi henceforth being called as **MOIZ SAIFUDDIN EZZI** for all purposes.

(Ro.No.39075)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకుసూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి సమర్పించిన అంగన్‌వాడీలు

విశాఖసిటీ డిసెంబర్ 6, ప్రభాతవార్త



అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డిసెంబర్ 8 నుండి జరగబోయే నిరవధిక సమ్మె నేపథ్యంలో బుధవారం ఎల్ఐసి వద్ద నున్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వై.తులసీ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో తెలంగాణ కన్నా అదనంగా వెయ్యి రూపాయలు వేతనాలు ఇస్తామన్నా హామీని నేరవేర్చలేదన్నారు. సుప్రీంకోర్టు అంగన్‌వాడీలకు గ్రాడ్యూటీ అమలు చేయమని ఇచ్చిన తీర్పు బేఖాతరు చేయడం, లబ్దిదారులకు నాసిరకమైన సరుకులు సరఫరా చేయడం, అనవసరమైన యాప్ వర్క్‌లు రుద్దడం,నెట్ సౌకర్యం లేకపోవడం మిని సెంటర్లులను మెయిన్ సెంటర్లుగా మార్చకపోవడం , బకాయిలున్న ఇంటి అద్దెలు, టిఎడిఎలు చెల్లించకపోవడం, రిటైర్‌మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచకపోవడం, ఆయాల నియమకాల్లో రాజకీయ జోక్యం అరికట్టకపోవడం మొదలైన అంశాలపై పలుమార్లు చేసిన విజ్ఞప్తిలను ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్_ం చేసారు. తప్పనిసరి పరిస్థితుల్లో డిసెంబరు 8 నుండి సమ్మెకు వెళ్ళుతున్నామని ఇప్పటికైన 125 అడుగుల విగ్రహాన్ని కట్టిన సిఎం అంబేద్కర్ సాక్షిగా చేస్తున్న పోరాటానికి విలువ ఇవ్వాలని న్యాయమైన మా సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేసారు. యూనియన్ గౌరవ అధ్యక్షురాలు పి.మణి, నాయకులు నజ్మా, పార్వతీ, అరుణ , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## హృద్రోగులను రక్షించుకోడానికి సి.పి.ఆర్ దోహదం

విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త



హృద్రోగులలో గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు ప్రాణాలు కాపాడడానికి హృదయ శ్వాసకోశ పునరుజ్జీవన చర్య (కార్డియో పల్మనరి రరిస్యూ సైటేషన్) ఉపయోగిపడుతుందని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కు అనుబంధంగా గల గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జీమ్‌సర్) వైద్య నిపుణులు తెలిపారు. గుండె పపోటు మరణాలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సూచనల మేరకు సిపిఆర్ టెక్నిక్‌పై సాధారణ ప్రజలకు శిక్షణ కార్యక్రమాన్ని జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య కళాశాలలో బుధవారం నిర్వహించారు ముందుగా కేంద్ర మంత్రి మనశుఖ్ మాండవీయ ఆన్‌లైన్ లో ప్రసంగించారు అనంతరం జిమ్‌సర్ డీన్ డాక్టర ఎస్ పి రావు మాట్లాడుతూ వైద్య రంగంలోని వారే కాక సాధారణ ప్రజలు సహితం సిపిఆర్ పట్ల ఆవగాహనతో ప్రాణాలను కాపాడవచ్చునన్నారు. కమ్యూనిటీ మెడిసెన్ నిపుణులు డాక్టర్ రమణరావు మాటాల్డఉతూ ప్రపంచంలో ప్రతి రోజు గుండె పోటు కారణంగా 1.15లక్షల మంది మరణిస్తున్నారని అయితే గుండె కొట్టుకోవడం ఆగి పోయినప్పుడు ప్రాణాపాయ స్థితి నుంచి మనిషిని రక్షించే సిపిఆర్ పద్ధతి తెలిపిన వారి సంఖ్య భారత దేశంలో అతితక్కువగా ఉందని ఈకారణంగా మరణాలు పెరుగుతున్నాయన్నారు. జిమ్‌సర్ ఎమర్జెన్సీ విభాగం వైద్యనిపుణులు డాక్టర్ భవ్య మాట్లాడుతూ గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు వెంటనే సిపిఆర్ ప్రారంభించడం వల్ల కృత్రిమంగా ఆక్సిజన్‌తో కూడిన రక్తం మెదడుతో పాటు అన్ని అవయవాలకు ప్రసరిస్తుందని తద్వారా మొదడు పాడవకోవడం ఉంటుందన్నారు. సిపిఆర్ చేయడం వల్ల శరీరంలో రక్తం మరియు ఆక్సిజన్ ప్రవహించి తిరిగి గుండె కోట్టుకోవడం ప్రారంభిస్తుందని తిరిగి మనిషి కోలుకోగలుగుతారని వివరించారు. గీతంలో ని భోధనేతర సిబ్బందికి అసుపత్రికి వచ్చిన ప్రజలకు సిపిఆర్ పై అవగాహన కల్పించారు.

**ఇండియన్ బ్యాంక్** (इंडियन बैंक)
**విశాఖపట్నం శాఖ**
30-9-3, శారదా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం.
ఫోన్. 0891-2568910

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు)

**టు: ఋణగ్రహీత/తనఖాదారు(లు): 1. శ్రీ కనుమిల్లి రామినాయుడు,** తండ్రి: వెంకటరావు, ఎమ్.ఐ.జి.-106, సుజాతనగర్, చినముషిడివాడ దగ్గర, పెందుర్తి, విశాఖపట్నం -530051, **హామీదారు: 2. శ్రీమతి కనుమిల్లి త్రిష,** భర్త: రామినాయుడు, ఎమ్.ఐ.జి.-106, సుజాతనగర్, చినముషిడివాడ దగ్గర, పెందుర్తి, విశాఖపట్నం -530051. **హామీదారు/తనఖాదారు(లు): 3. శ్రీ కనుమిల్లి వీరవెంకట లక్ష్మి,** భర్త: వెంకటరావు, ఎమ్.ఐ.జి.-106, సుజాతనగర్, చినముషిడివాడ దగ్గర, పెందుర్తి, విశాఖపట్నం -530051.

డియర్ సర్ / మేడమ్

విషయం: మీ యొక్క SOD లోన్ అకౌంట్ నెం.6513928749 మరియు IND GECL లోన్ అకౌంట్ నెం.6887041499, మరియు IND GECL 1.0 లోన్ అకౌంట్ నెం.7197692948, ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం బ్రాంచ్ - గురించి.

| వ. నెం. | సౌకర్యం యొక్క స్వభావం | అకౌంట్ నెం. | పరిమితి (రూ. లక్షలలో) | తేది. 12-11-2023 నాటికి బకాయి |
|---|---|---|---|---|
| 1. | SOD | 6513928749 | 20.00 | రూ. 20,72,375.00/- |
| 2. | IND GECL | 6887041499 | 2.00 | రూ.1,05,669.00/- |
| 3. | IND GECL 1.0 | 7197692948 | 4.00 | రూ. 2,01,102.00/- |
| | | Total | రూ. 26.00 | రూ. 23,79,146.00/- |

మీలో చెల్లించవలసిన బకాయి తేది: 12-11-2023 నాటికి రూ. **23,79,146.00/-** **(అక్షరాల ఇరవైమూడు లక్షల డబ్బైతొమ్మిదివేల నూట నలభైఆరు రూపాయలు మాత్రమే)** మరియు సదరు సొమ్ముపై తేది: 13-11-2023 నుండి ఒప్పందం చేసుకొనిన రేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీతో సహా చెల్లించుటలో విఫలమైనారు.

ఇందుమూలంగా **తేది: 13-11-2023** నోటీసు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది: 12-11-2023** నాటికి రూ. **23,79,146.00/- (అక్షరాల ఇరవైమూడు లక్షల డబ్బైతొమ్మిదివేల నూట నలభైఆరు రూపాయలు మాత్రమే)** చెల్లించవలెనని ఈ నోటీసు తేది.**13.11.2023**న రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మీకు పంపిననూ అది మాకు తేది. 16/11/2023న తిరిగి వచ్చినది. తేది: **13.11.2023** నుండి అంగీకరించబడిన వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు తేదీ నుండి 60 రోజులలో **తేది: 13-11-2023** నోటీసు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది: 12-11-2023** నాటికి రూ. **23,79,146.00/- (అక్షరాల ఇరవైమూడు లక్షల డబ్బైతొమ్మిదివేల నూట నలభైఆరు రూపాయలు మాత్రమే)** బకాయి చెల్లించుటలో విఫలమైన యెడల బ్యాంక్ వారు ఎన్ఫోర్స్మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ప్రకారం తమ అధికారములను ఉపయోగించి క్రింద ఇవ్వబడిన షెడ్యూలులలోని వివరముల ప్రకారం స్వాధీనం చేసుకొను అధికారం కల్గియున్నారు.

సదరు చట్టంలో సెక్షన్ 13(8) ప్రకారం ఋణగ్రహీతలు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసియున్నది.

ఈ నోటీసు బ్యాంకు వారికి ప్రస్తుతము అమలులో వున్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగం వాటిల్లకుండా జారీచేయడమైనది.

**స్థిరాస్తి యొక్క వివరములు**

**ఐటమ్ నెం.1:** జాయింట్ రిజిస్టర్, రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్, తణుకు మండలంలో పశ్చిమగోదావరి జిల్లా, కె.సవరం గ్రామం, ది టీచర్స్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ వారి ప్లాట్ నెంబర్ 45 ఆర్.ఎస్.నెం. 13/10లో ఉన్నటువంటి మొత్తం భూమి 288 చ॥గ॥లకు సరిహద్దులు: **తూర్పు:** ప్లాట్ నెం.46, **పశ్చిమం:** ప్లాట్ నెం.44, **దక్షిణం:** ప్లాట్ నెం.56, **ఉత్తరం:** 18 అ॥ల సొసైటీ రోడ్డు. ఈ ఆస్థి శ్రీమతి కె. వీరవెంకట సుబ్బలక్ష్మి గార్కి చెందినది.

**ఐటమ్ నెం.2:** విశాఖపట్నం, పెందుర్తి సబ్ రిజిస్టర్ ఆఫీస్ పరిధిలో జీవీఎంసీలో చేరినటువంటి పెందుర్తి గ్రామం, సాధుమఠం, లోయల స్కూల్ దగ్గర వుడా అప్రూవల్ కలిగిన ఎల్పీ నెం. 17/2006 లోని ప్లాట్ నెంబర్ 45, ఆర్.ఎస్.నెం. 77/1బి, 2బి & 3బిలో కలిగిన మొత్తం భూమి 206 చ॥గ॥లకు **సరిహద్దులు: తూర్పు:** లేఅవుట్ కాంపౌండ్‌వాల్, **పశ్చిమం:** ప్లాట్ నెం.46, **దక్షిణం:** ప్లాట్ నెం.44, **ఉత్తరం:** 40 అ॥ల వెడల్పుగల రోడ్డు. ఈ ఆస్థి శ్రీ కన్నుమిల్లి రామినాయుడు గార్కి చెందినది.

తేది. 06-12-2023 — సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం — ఇండియన్ బ్యాంక్

**రిపోర్టర్లు కావలెను** (ప్రభాత వార్త)

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**అనకాపల్లి స్టాఫ్ రిపోర్టర్, గాజువాక రూరల్ రిపోర్టర్**

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 12-12-2023 మంగళవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ నెం. 98483 06312, 90521 42215, 85002 97996

## 11న నటుడు ఎల్‌బి శ్రీరామ్‌తో ముఖాముఖి

జగదాంబ, డిసెంబర్ 6, ప్రభాతవార్త

వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 11 వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు డాబాగార్డెన్స్‌లో గల అల్లూరి విజ్ఞాన కేంద్రం సెమినార్ హాల్లో ప్రముఖ సీనియర్ సినీ నటుడు, రచయిత, లఘుచిత్రాల దర్శకుడు ఎల్‌బి శ్రీరామ్‌తో ముఖాముఖి కార్యక్రమాన్ని వైజాగ్ ఫిల్మ్‌సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్నామని సొసైటీ వ్యవస్థాపక కార్యదర్శి నరవప్రకాశరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎల్‌బి శ్రీరామ్ లఘుచిత్రాల నిర్మాణం, పోక డలు, తదితర అంశాలపై అవగాహన ప్రసంగం చేస్తారన్నారు. నగర నివాసి, సీనియర్ నటులు ఎస్.కె.మిశ్రో పాల్గొని శ్రీరామ్‌ను ఫిల్మ్ సొసైటీ తరుపున సత్కరిస్తారు. కార్యక్రమంలో లఘుచిత్రాల దర్శకులు, ఉత్సాహవంతులు పాల్గొనాలని విజ్ఞప్తి సారు. ఇతర వివరాలకు కార్యదర్శి నరవప్రకాశరావు సెల్ నెం.9032477463ను సంప్రదించాలని సూచించారు.

## కెఎఫ్‌సి భారతదేశంలో 1000వ రెస్టారెంట్ ప్రారంభం

విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

భారతదేశంలో మొట్టమొదటి కెఎఫ్‌సి రెస్టారెంట్‌ను ప్రారంభించనప్పటి నుంచి బ్రాండ్ దేశంలో లోతుగా చొప్పించబడింది. కలుపుకొని సమానమైన, స్థిరమైన వ్యాపార పద్ధతుల ద్వారా స్కేల్‌లో వేలితో కూడిన మంచి ఆహారాన్ని అందించడానికి కట్టుబడి ఉంది ఉద్ధేశపూర్వకంగా ఎదగాలనే నమ్మకానికి నిదర్శనంగా కెఎఫ్‌సి దేశంలో తన 1000వ రెస్టారెంట్ ప్రారంభించింది. భారతదేశం అంతటా వేయి నిరుపేద కుటుంబాలకు ఆహార రేషన్‌లతో ఆదుకోవాలని ప్రతిజ్ఞ చేసింది. కెఎఫ్‌సి ఫ్రాంచైజీ భాగస్వాములు దేవయాని ఇంటర్నేషనల్ లిమిటెడ్ సఫైర్ ఫుడ్స్ ఇండియా లిమిటెడ్ బ్రాండ్ వృద్ధికి ఆజ్యం పోయడంలో అంతర్భాగంగా ఉన్నాయి. భారతదేశం ప్రయాణం తదుపరి దశలో దేశవ్యాప్తంగా ఒక లక్ష ఉద్యోగాలకు మరింత ఆజ్యం పోయడం పట్ల ఆశాజనకంగా ఉంది. దేవయాని ఇంటర్నేషనల్‌లో బ్రాండ్ 1995లో భారతదేశంలోకి ప్రవేశించినప్పటి నుంచి దాని ప్రయాణంలో భాగమైంది. సఫైర్ ఫుడ్స్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ సిఈఓ సంజయ్ పురోహిత్ మాట్లాడుతూ 100 రెస్టారెంట్లు కెఎఫ్‌సి బ్రాండ్‌కు చాలా పెద్ద మైలురాయి ఆ ప్రయాణంలో భాగమైనందకు గర్వంగా ఉందన్నారు అసాధారణమైన కస్టమర్ సేవ , కులుపుకొని ఉద్దేశపూర్వక వృద్ధిపై దృష్టి సారించడం వల్ల దేశంలో అత్యంత ఇష్టపడే రెస్టారెంట్ బ్రాండ్‌లలో ఒకటిగా నిలిచింది.

## వర్షాలకు నష్టపోయిన గిరిజను లను ప్రభుత్వం ఆదుకుంటుంది : ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



అరకులోయ, డిసెంబరు 6, ప్రభాతవార్త

మిచాంగ్ తుఫాను ప్రభావంతో అరకులోయ మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని, ఈ వర్షాలకు నష్ట పోయిన గిరి రైతులను, గిరిజనులను ప్రభుత్వం ఆదుకుం టుందని అరకు శాసన సభ్యులు చెట్టి పాల్గుణ తెలిపారు. బుధవారం మండలంలోని లోతేరు పంచాయతీలో పర్యటిం చిన ఎమ్మెల్యే పంట పోలాలను, కాజ్‌వేను పరిశీలించారు. ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులు ఎటువంటి దిగులు చెందవద్దని, ఇప్పటికే వ్యవసాయ, రెవెన్యూ అధికారులు నష్టపోయిన వివరాలను నివేదికల ద్వారా నష్ట వివరాలను సేకరిస్తున్నారని తెలిపారు. నివేదికల ఆధారంగా పంట నష్టాలకు నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికల రూపొందించి పరిహారం చెల్లింపు ప్రక్రియ జరుగుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు. అలాగే వర్షాలు కారణంగా నష్టపోయిన గిరిజనులను కూడా ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయని వాగులు, గెడ్డలు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు వాహన చోదకులు తమ ప్రయాణాలను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శెట్టి అప్పాలు, ఎల్ లక్ష్మణ్ కుమార్, ఎల్‌బి కిరణ్ కుమార్, మొస్య రంజిత్ కుమార్, స్వాభి రామ్మూర్తి, ముఖి చిన్న సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు 30 మంది రైతులకు భూపట్టాలు పంపిణీ

రాజవొమ్మంగి, డిసెంబర్ 6, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, రాజవొమ్మంగి తహశీల్దారు కార్యాలయం వద్ద గురువారం మధ్యాహ్నం మండలంలో గల 11 గ్రామాలకు చెందిన 30 మంది గిరిజన రైతులకు యం.పి.పి, జెడ్‌పిటిసి., సొసైటీ చైర్మన్ ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా 58.28 హెక్టారుల ఏసైన్డ్ భూమికి భూహక్కు పత్రాలు ఇవ్వ డం జరుగుతుందని తహశీల్దార్ వై.వి.సుబ్రమణ్యాచారి అన్నారు. మారేడుబాక-1, గడుఓకుర్తి-2, ముం జవరపాడు-1, కిర్రాబు-1,ముర్లవానిపాలెం-8 మందికి ఎర్రంపాడు-3, సుబ్బంపాడు-1కి తంటి కొండ-2, ఎస్.వనకరాయి-1, శరభవరం-1, అని డిప్యూటీ తహశీల్దార్ అల్లి సత్యనారాయణ వెల్లడించారు.

## తుఫాన్‌తో కూలిన కల్వర్టు.. పొంగిన వాగులు రాకపోకలకు అంతరాయం



రాజవొమ్మంగి, డిసెంబర్ 6, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, రాజవొమ్మంగి మండలంలో మిచౌంగ్ తుఫాన్ వల్ల రైతులకు తీవ్రనష్టం జరిగింది. తంటికొండ పంచాయతీ డి.మల్లవరం వద్ద కల్వర్టు పూర్తిగా పడిపోయింది. ప్రధాన రహదారికి రావాలంటే ఇదే దారి కావడంతో 60 గిరిజన కుటుంబాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. తంటికొండ సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో రహదారి మధ్యలో తాటి దుంగలను ఏర్పాటు చేశార రూ.1 కోటి వ్యయంతో బిటి, సిసి రహదారుల పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. మండలంలోని ఎర్రంపాడు, నెల్లిమెట్ల కాలనీ, కిమ్మలగడ్డ, పెదగర్రంగి, జి.కొత్తపల్లి వద్ద వాగుల పొంగడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జడ్డంగి మడేరు, వట్టిగెడ్డ రిజర్వాయర్లు పొంగి ప్రవహించాయి. జాతీయ రహదారి పనుల్లో నీరు వెళ్లే మార్గం లేక తంటికొండ గ్రామం జలమయం అయ్యింది. తహశీల్దార్ ఆదేశాలతో విఆర్వో భారతి, హైవే కాంట్రాక్టర్లు నీరు వెళ్లే ఏర్పాట్లు చేశారు. మండలంలో తంటికొండ, దూసరపాము ప్రాంతాల్లో గల వరి పొలాలను మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, జనసేన మండల అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు పరిశీలించారు. తక్షణం రైతులను ఆదుకోవాలని కోరారు. తుఫాన్ వలన జరిగిన పంటనష్టంపై ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత ఉదయ్ భాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి దృష్టికి తెలిపామని మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, కొంగర మురళికృష్ణ తెలిపారు. వరి పంటనష్టంపై రైతులు అధైర్యపడవద్దని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారని ఏవో రమేష్ నాయుడు అన్నారు.

## నక్కపల్లిని ముంచేసిన తుఫాన్..


### వరద నీటిలో వీవర్స్ కాలనీ, రాజీవ్ నగర్ కాలనీ... పైకి దూసుకొచ్చిన వర్షపు నీరు... బిక్కుబిక్కుమన్న కాలనీవాసులు... సహాయక చర్యల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు...



నక్కపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలోని మెరక దిగు ప్రాంతాల్లో మిచౌంగ్ తుఫాను ముంచి వేసింది మంగళవారం రాత్రి మొదలుకొని తెల్లవారుజాము వరకు కురిసిన భారీ వర్షాలకు ఒక్కసారిగా మండలమంతా ఎక్కడకక్కడ వరి పొలాలతోపాటు ఉద్యానవన పంటలు పూర్తిస్థాయిలో నీటితో నిండాయి. ఇది ఇలా ఉండగా నక్కపల్లి పట్నంలోని ప్రమాద స్థాయికి చేరుకున్న రాగులు చెరువు గట్టు ఎక్కడ కొట్టుకుపోతాయని ఉద్దేశంతో విషయం తెలుసుకున్న రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ అధ్యక్షులు వీసం నానాజీ, మాజీ వార్డు సభ్యులు మేడేటి శంకర్‌లు తహశీల్దార్ అంబేద్కర్ ఎండిఓ శ్రీనివాసరావు, ప్రత్యేక అధికారి ప్రభాకర్‌లతో చర్చించారు. పోర్లు మధుము దగ్గర గట్టును తీసివేయాలని కిందికి నీరు విడిచిపెట్టారు ఆ సమయంలో అప్పటికే రాజీవ్ నగర్ కాలనీ, వీవర్స్ కాలనీలు నీటితో నిండి ఉండడంతో ఒక్కసారిగా వరద ఉధృతికి నీరు ప్రవేశించి ఇళ్లల్లో ఉన్న సామాన్లు బియ్యం వస్తువులు డబ్బులు తడిసి ముద్దయ్యాయి. ఇది ఒక భాగం అయితే ఇటు రాగులు చెరువు నుంచి అటు కొండలపై నుంచి నక్కపల్లిలో అనుకున్న ఎస్.రాయవరానికి చెందిన ఒక చెరువు గండి కొట్టడంతో మూమ్మడిగా ఒక్కసారి వీవర్స్ కాలనీపై పడడంతో పూర్తి స్థాయిలో నీటితో మునిగిపోయిందని ఎవరు ఇంట్లో నుంచి బయటికి రాని పరిస్థితి ఇది గమనించిన వీసం రామకృష్ణ, నానాజీ, ఉపసర్పంచ్ రాజు తహశీల్దార్ అంబేద్కర్, పంచాయతీ కార్యదర్శి పివిపి రాజశేఖర్, వీఆర్‌ఓ కామరాజు, ఈఓపీఆర్డీ సత్యనారాయణ తదితరులు ప్రత్యేక జెసిబి తో కాలువను సరి చేయడంతో నీరు దిగువ ప్రాంతానికి వేగవంతం వెళ్లడం వలన నాలుగు గంటల అనంతరం కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. 17 సంవత్సరాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతుందని కాలనీవాసులు కన్నీరు మున్నీరై వినిపించారు. ఈ తుఫాను బీభత్సం వలన ఉద్యానవన పంటలు కోసిన వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కాగిత, చీడిక నక్కపల్లి ప్రాంతాల్లో కోసిన వరి పంట నీటిలో కొట్టుకుపోయింది. ఉద్దండపురం యాదవ్ పేట, రాజయ్యపేట ప్రాంతాల్లో ఇళ్లల్లోకి నీరు రావడం వలన పూర్తిస్థాయిలో నష్టం వాటిల్లింది. ఎప్పటికప్పుడు పరిస్థితులను తాసిల్దార్ అంబేద్కర్ పరిశీలిస్తూ వచ్చారు. చిన్న దొడ్డిగల్లు వద్ద రోడ్డుపై నీరు పెద్ద ఎత్తున రావడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయి విషయం గమనించిన టోల్ ప్లాజా సిబ్బంది ఎన్ హెచ్ సిబ్బంది సీఐ అప్పన్న, ఎస్సై విభూషణరావు సహాయక చర్యలు చేపట్టి నీరు పోయేటట్లు చర్యలు తీసుకున్నారు. మండలానికి చెందిన ఒక చెరువుతోపాటు మండలం అంతా అతలాకుతలంగా ఉంది వీవర్స్ కు సంబంధించిన మెటీరియల్స్ మునిగిపోయి బట్టలు, పాత్రలు నీటిలో కొట్టుకుపోయే పరిస్థితి మండలమంతా అన్ని గ్రామాల్లో పరిస్థితిని సర్వేచెయ్యం ఆర్డీఓ జయరాం డిఎల్‌పిఓ మూర్తి, ప్రత్యేక అధికారి ప్రభాకర్ సంబంధిత మండల స్థాయి గ్రామస్థాయి అధికారులు అప్రమత్తమై సహాయ చర్యలు చేపట్టారు ఆర్డీఓ. మునిగిన మగ్గాలను పరిశీలించారు. వారితోపాటు చేనేత సొసైటీ అధికారులు మురళి కృష్ణ తోపాటు రవణమ్మ చేనేత కాలనీ ముంపు పరిస్థితులను పరిశీలించారు. సుమారు 18 వరకు నీటి మునిగాయని తెలిపారు. వీవర్స్ కాలనీ లో నీట మునిగిన కుటుంబాలకు రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు గొడుగులు బంగారు రాజు, నేషనల్ హైవే నిర్మాహకులు ప్రణవ్ కలిసి టిఫిన్లు భోజనాలు నిర్మాహకులు ఏర్పాటు చేశారు. తహశీల్దార్ అంబేద్కర్ ఆధ్వర్యంలో కాలనీ వాసులకి బుధవారం రాత్రి భోజనాలు ఏర్పాటు చేశారు. వృద్ధులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. రాజయ్యపేట, పెద్ద తీనార్లతోపాటు నక్కపల్లి వంటి ఏడు జగనన్న కాలనీ లు నీటితో నిండాయి. ఎవరు కూడా ఇళ్లల్లో నుంచి బయటికి రాని పరిస్థితి జగనన్న కాలనీ ప్రధానంగా "హెటో"తో పరిస్థితి నీటితో నిండ డంతో అపార నష్టం సంభవించే పరిస్థితి వర్షం నీరు మొత్తం కంపెనీ ముట్టు చేరి రిజర్వాయర్ విధంగా తలపిస్తుంది..! ఉద్యోగులు కంపెనీలోకి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు. ఇప్పటికే అధికారులు అన్నిచోట్ల అప్రమత్తమయ్యారు. జెడ్పిటిసి గోసల కాసులమ్మ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. స్థానిక శాసనసభ్యులు గొల్ల బాబురావు అధికారులు ఎప్పటికప్పుడు తుఫాను పరిస్థితులను అడిగి తెలుసుకుంటూ సహాయక చర్యలో నిమగ్నమవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. వరద ప్రాంతాల్లో ఆయన పర్యటించి పలు సూచనలు చేశారు. ఆయనతోపాటు మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, సింహాచల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితులు జనపరెడ్డి శేషారత్నం కూడా ఉన్నారు. ఇది ఇలా ఉండగా నక్కపల్లి ఎస్సై విభూషణరావు మండలంలోని సారిపల్లివాణిపాలెంలో నీటిలో ఒక పాకలో ఉన్న మనుసమ్మ పరిస్థితిని గమనించి హుటాహుటిన చేరుకొని ఆమెను సురక్షిత ప్రాంతానికి తీసుకొచ్చారు.

## చేనేత కార్మికులకు పులిహోర పంపిణీ..



నక్కపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త

నీటితో మునిగిన నక్కపల్లి చేనేత కాలనీ నిర్వాసితులకు జనసేన పార్టీ నాయకులు బుధవారం సాయంత్రం పులిహోర పంపిణీ చేశారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే వి.శివకుమార్ ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం నక్కపల్లి వీవర్స్ కాలనీ, రాజానగర్ కాలనీ తుఫాన్ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నష్టపరిహారం అందేలా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఆయనతోపాటు జనసేన నాయకులు వెలగా సుధాకర్, యగదాసు, నానాజి, నల్లల రత్నాజీ, కోసూరి నాని, పేకేటి వినోద్ రాయల్స్, కర్రి దుర్గ, భాస్కర్, దుర్గ, తూమ్ గణేష్ తదితరులు ఉన్నారు.

## అంచనా వేసాము ఏవో ఉమా ప్రసాద్

నక్కపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త

మిచాంగ్ తుఫాన్ కారణంగా గత మూడు రోజులుగా 215మిల్లీ వర్ష పాతం పడిందని. కురిసిన వర్షానికి సుమారు 425 ఎకరాలలో వరి పంట పొలాలలో నీటిలో మునిగి వరి పొలం పూర్తిగా దెబ్బతిన్నాయని ఏవో ఉమా ప్రసాద్ చెప్పారు. బుధవారం వ్యవసాయ శాఖ సిబ్బందితో కలిసి మండలంలోని గొడిచెర్ల, దొంకాడ, జకె పురం, రమణయ్యపేట, ముకుందరాజు పేట, దోసలపాడు, గుళ్లిపాడు, కాగిత తదితర గ్రామాలలో అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రము సీనియర్ శాస్త్రవేత్త సిహెచ్ రామలక్ష్మి, సీనియర్ శాస్త్రవేత్త చంద్ర శేఖర్ క్షేత్ర పర్యటన పర్యటన చేసి రైతులకు నీట మునిగిన వరిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించడం జరిగింది. ఏఈఓ సత్యనారాయణ, ఆర్‌బికే సిబ్బంది రజిత, రుఫియా, జగన్నాథపురం సర్పంచ్, రైతులు పాల్గొన్నారు.

## సహాయ చర్యల్లో ఎస్ఐ విభూషణరావు..



నక్కపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త

మండలంలోని మంగళవారం రాత్రి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు ముంపు గురైన ప్రాంతాల్లో అధికారులతో పర్యటించిన ఎస్సై ఏ.విభూషణరావు ఉపమాక శివారు సారిపల్లి వాణిపాలెంలో ఒక వృద్ధురాలు నీటితో నిండిపోయిన పాకలో ఉండిపోవడంతో పరిస్థితి గమనించిన ఆయన పాక లోపలికి వెళ్లి వృద్ధురాలని ఎత్తుకొని తీసుకొచ్చి సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఆమెకు అవసరమైన భోజన ఏర్పాట్లను చేశారు.

## మిచాంగ్ తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి : డిప్యూటీ సీఎం



మాడుగుల,డిసెంబరు6, ప్రభాతవార్త

మిచాంగ్ తుఫానును ఎదుర్కొనడానికి జిల్లా, మండల యంత్రాంగాలు సిద్ధంగా ఉన్నాయని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. బుధ వారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారులను ఇప్పటికే అప్రమత్తం చేసి, అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలను తీసుకున్నారన్నారు. సిఎం నిరంతరం అధికారులతో, ప్రజాప్రతినిధులతో మాట్లాడుతూ తుఫాను ప్రభావాన్ని పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. తీరప్రాంతంలో హెచ్చరికలు జారీ చేయడమే కాకుండా, ఎటువంటి పరిస్థితి తలెత్తినా ఎదుర్కొనేందుకు ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ దళాలను సిద్ధంగా ఉంచారని తెలిపారు. మాడుగుల నియోజకవర్గం నాలుగు మండలాల అధికారులు, ప్రజా ప్రతినిధులతో ఫోన్ ద్వారా ప్రస్తుత పరిస్థితిని మంత్రి అడిగి తెలుసుకున్నారు. వాతావరణ శాఖ సూచనలను బట్టి అయితే భారీ వర్షాలు పడవచ్చున్న సూచనలు మాత్రం ఉన్నాయని, కోతకొచ్చిన వరిపంట నష్టపోయే అవకాశం ఉన్నందున రైతులు తగిన జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. తడిచిపోయిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ధాన్యాన్ని ఆఫ్‌లైన్లో అయినా కొనుగోలు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసిందని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు జరుగుతోందని, రైతులు ఆందోళన చెందవద్దని కోరారు.

## మాడుగుల మండలంలో వర్ష బీభత్సం

### వందల ఎకరాల పంట నష్టం.. కూలిన పూరీల్లు.. పశువులు మృత్యువాత



మాడుగుల, డిసెంబర్ 6, ప్రభాతవార్త

గత మూడు రోజులుగా నెలకొన్న మిచౌంగ్ తుఫాన్ మాడుగుల మండలంలో బీభత్సం సృష్టించింది. వందలాది ఎకరాల్లో పంట నష్టానికి గురవుగా, పలుచోట్ల పూరిపాకలు కూలగా, ఒకటి రెండు చోట్ల వసూలు మృత్యువాతకు గురయ్యాయి. మాడుగుల గ్రామంలో పాలగెడ్డ జలాశయం పాకలదగ్గర పాము అప్పారావు చెందిన పశువుల పాక కూలిపోగా, జంపెన గ్రామానికి చెందిన పెచ్చెట్టి అర్జునకు చెందిన 1.5 సంవత్సరాల ఆవుదూడ పొంగిపొర్లుతున్న కాలువలో పడి మునిగి మృతి చెందింది. ఎమ్‌కోడూరు వెటర్నరీ డిస్పెన్సరీ పశువైద్య సిబ్బంది హాజరుకావడంతో నీట మునిగి మృతి చెందినట్లు నిర్ధారించి తదుపరి చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు సమాచారం అందించారనీ మాడుగుల పశు వైద్య శాఖ సహాయ సంచాలకులు డా.వీ.చిట్టి నాయుడు తెలిపారు. సుమారు భయ్యా ఎకరాలలో వరి పంట ఇతర పంటలు నీటి మునిగి నష్టానికి గురయ్యాయని రైతులు చెబుతున్నారు. మరో పక్క మండలంలో గల వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. గిరిజన ప్రాంతాల్లో రాకపోకలు స్తంభించిపోయాయి. అధికారులు పర్యవేక్షణ జరుపుతున్నారు. వరదనీరు పలు ఇళ్లల్లో చొరబడి ఆందోళన కలిగించింది. ఈ నేపథ్యంలో పంట పశు ఇల్లు నష్టానికి గురైన వారిని ఆదుకోవాలని కోరుతున్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు అంతా కృషి చేయాలి

### దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్



పాయకరావుపేట,డిసెంబర్ 6, ప్రభాతవార్త

బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు అంతా కృషి చేయాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు, సుప్రీం కోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ ఉద్ఘాటించారు. డా.బి.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన ఆ పార్టీ శ్రేణులతో కలిసి మండల కేంద్రం పాయకరావుపేట అంబేద్కర్ నగర్‌లోని పరివర్తన నిలయం వద్ద గల పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి జ్యోతి వెలిగించి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిబిపి జాతీయ అధ్యక్షులు కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ దేశాభివృద్ధి, నవ భారతావని కోసం రాజ్యాంగ నిర్మాణం ద్వారా మానవ హక్కులను కల్పించిన ఆ మహనీయుని ఆశయ సాధన కోసం అంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. డా.బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేయకుండా దోపిడీకారులు రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్నారన్న ఆవేదనను ఆయన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ రక్షణ ద్వారా దేశాన్ని కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని డిబిపి జాతీయ అధ్యక్షులు కృష్ణ స్వరూప్ పిలుపునిచ్చారు. దళిత బహుజనుల స్వతంత్ర రాజకీయ శక్తి సాధనతోనే విముక్తి వస్తుందన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. అప్పుడే డా.అంబేద్కర్‌కు నిజమైన నివాళులర్పించినట్లు అవుతుందన్నారు. దేశంలో ప్రజలందరికి సామాజిక న్యాయం కోసం డాక్టర్ అంబేద్కర్ చేసిన త్యాగం, పోరాట స్ఫూర్తినీ ఆదర్శంగా తీసుకోవాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు కృష్ణ స్వరూప్ పిలుపునిచ్చారు. దళిత బహుజన పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దాసరి అన్నపూర్ణ, అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు దువ్వాడ దావీదు, పట్టణ కన్వీనర్ చిరుకూరి రమణ,పట్టణ శాఖ అధ్యక్షులు జెక్కల సూరిబాబు,ఆపార్టీ కార్యదర్శి చిరుకూరి అర్జున రావు,పండాడ కొండబాబు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయులు

### మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు



పాయకరావుపేట,డిసెంబర్ 6, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారతరత్న డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయులని మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు అన్నారు. డా.బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా అనకా పల్లి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పల్లా విలియం కేరి ఆధ్వర్యంలో పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన టిడిపి శ్రేణులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు పెద్దిరెడ్డి శ్రీను, ఎంపీటీసీలు గుల్ల నాగరాజు, వేములపూడి అప్పా రావు, అపార్టీ నాయకులు బోడపాటి శ్రీను, మంజూలూరి దుర్గ ప్రసాద్, చిరుకూరి పేరాజు, బంగారి లక్ష్మణ్, కుంచె ప్రసాద్, మనిద్ర మహేష్ సహా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## నీటితో మునిగిన మగ్గాలను పరిశీలిస్తున్న ఆర్డీవో..



నక్కపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త

తుఫాను కారణంగా ముంచెత్తిన వరద ఉధృతికి నీటితో మునిగిన వీవర్స్ కాలనీని ఆర్డీవో జయరాం బుధవారం పరిశీలించారు. నీటితో మునిగిన కాలనీ తడిసి ముద్దైన మగ్గాలను చూసి చేనేత కార్మికులకు ధైర్యం చెప్పారు. ఈ ముంపుకు గురైన పరిస్థితులను మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వార్డు సభ్యులు గొడుగులు బంగార్రాజు, మామిడి వరహాలు బాబు సొసైటీ అధ్యక్షులు గిడుతూరి నాగబాబులు తెలియజేశారు. పాడైన మగ్గాలను తడిసి ముద్దైన కాలనీ పరిస్థితిలను తక్షణమే తెలియజేయాలని తహశీల్దార్ అంబేద్కర్‌కు ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి పివిపి రాజశేఖర్, రెవెన్యూ కార్యదర్శి కామరాజులు ఉన్నారు.

## గురువారం అనకాపల్లి జిల్లాలో పర్యటన పర్యటించనున్న ఎలక్టోల్ రోల్ పరిశీలకులు డా.ఎన్.యువరాజ్, (ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ సెక్రటరీ)

అనకాపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త

జిల్లా ఎలక్ట్రోల్ రోల్ పరిశీలకులు డా.ఎన్.యువరాజ్ 7న గురువారం జిల్లాలో పర్యటించనున్నారు. ఆయన ఉదయం గం.10-30 నుండి గమ్ 11 వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీలతో సమావేశమౌతారు. గం.11 నుండి గం.12 వరకు ఈఆర్‌ఓలతో సమావేశమవుతారు. అనంతరం గం.12 నుండి గం.1-30 వరకు క్షేత్రస్థాయిలో పోలింగ్ స్టేషన్లను పరిశీలిస్తారు.

## ముంపు గురైన ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే గొల్ల బాబురావు- కార్మికులను ఆదుకుంటాం



నక్కపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త

తుఫాను బీభత్సంతో నీటి మునిగిన ప్రాంతాలను పాయకరావుపేట శాసన సభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబు రావు బుధవారం పర్యటించారు. ప్రత్యేక అధికారి ప్రభాకర్. ఎండిఓ శ్రీనివాసరావు. తహశీల్దార్ అంబేద్కర్, నీటిపారుదల శాఖ అధికారి నాగభూషణంలు జరిగిన పరిస్థి తులను పంట నష్టాన్ని తెలియజేస్తూ ప్రధానంగా వీవర్స్ కాలనీ ముంపు గురై నష్టం వాటిల్లందని తెలియజేశారు. స్పందించిన ఆయన ముంపు గురైన వీవర్స్ కాలనీ పరిశీలించారు. అక్కడున్న చేనేత కార్మికులతో జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. తడిచిన మగ్గాల వివరాలు తెలుసుకున్నాయన చేనేత అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని భవిష్యత్తులో ఎటువంటి ముంపుకు గురికాకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహ మూర్తి, సింహాచల దేవస్థానం ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, పిఎసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు అల్లాడ రమణబాబు తదితరులు ఉన్నారు.

## భోజన ఏర్పాట్లు చేసిన స్థానిక ప్రజా ప్రతినిధులు



నక్కపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త

తుఫాను భీభత్సంతో నీటితో మునిగిన వీవర్స్ కాలనీలో ఉన్న చేనేత కార్మికులకు పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ చూసిన మేరకు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఉప సర్పంచ్ వీసం రాజు, వార్డు సభ్యులు గొడుగులు బంగార్రాజు, మామిడి వరహాలు బాబు, మహేష్, నేషనల్ హైవే కాంట్రాక్టర్ ప్రణవ్ రామ్‌లు కలిసి భోజన ఏర్పాట్లు చేశారు. హుటా హుటిన స్పందించిన ప్రజాప్రతినిధులను ఆర్డీవో జయరాం, ప్రత్యేక అధికారి ప్రభాకర్, తహశీల్దార్ అంబేద్కర్, ఎండిఓ శ్రీనివాసరావు, పిఆర్‌డి సత్యనారాయణ, ఏవో దెందుకూరు సీతారామరాజులు అభినందించారు.

## నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటాం

### పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి గిరి రైతులకు హామీ

### నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



పాడేరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త

మిచౌంగ్ తుఫాను కారణంగా నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటామని ప్రభుత్వం అందరికీ అండగా నిలుస్తుందని గిరిజన రైతులకు పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నదాతలకు భరోసా ఇచ్చారు. బుధ వారం పాడేరు మండలం వంతాడపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న పొలాలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రజాప్రతినిధులతో కలిసి నీట నిండిన పంట పొలాల్లో దిగి పరిశీలించారు. మునిగిన మిరప, రాగులు, రాజ్‌మా, వరి పంటలను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం రైతులతో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వర్షాల కారణంగా తడిసి నష్టపోయిన పంటలకు సంబంధించిన వివరాలన్నీ సేకరించడం జరుగుతుం దని చెప్పారు. ఒక వరి మాత్రమే కాకుండా సబ్సిడీ రూపంలో ఇచ్చిన రాజ్ మా, మిరప, రాగులు వాటి పంటలు, కోత కోసిన వరి చేలు పూర్తిగా తడిసిపోవడం జరిగిందని చెప్పారు. ప్రాణనష్టం జరగకుండా ఎప్పటికప్పుడు ప్రభుత్వం అన్ని చర్యలను తీసుకుందని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం అధికారులను అప్రమత్తం చేస్తూ ఎక్కడా ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నారని ఆమె పేర్కొన్నారు. అయితే ఈ వర్షాల వల్ల నీట మునిగి నష్టపోయిన పంటల వివరాలను ప్రభుత్వం సేకరిస్తుందని దీనిపై కలెక్టర్ సుమిత్ కుమార్, డిప్యూటీ సిఎం రాజన్న దొరతో చర్చించడం జరిగిందని ఈ క్రాపింగ్ చేసుకున్న ప్రతి రైతుకి పరిహారం వస్తుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్ పర్సన్ జే.సుభద్ర, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సరస్వతి, డైరెక్టర్ మినుములు కన్నాపాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.అర్.అంబేద్కర్‌కు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ప్రజాప్రతినిధులు ఘన నివాళి



పాడేరు, డిసెంబర్6, ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి రాజ్యాంగ నిర్మాతకు పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఘనంగా నివాళులర్పించారు. పాడేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు తెలిపారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ బడుగు బలహీనుల ఆశాజ్యోతి డా.బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. సామాజిక, ఆర్థిక ప్రగతి సాధించిన ప్పుడే అందరిలో సమన్యాయం ఏర్పడుతుందనే సదుద్దేశంతో ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాల వారికి సంక్షేమ పథకాలు రూపంలో ఆర్థిక పురోభివృద్ధికి కృషి చేస్తున్నారని భాగ్యలక్ష్మి చెప్పారు. ప్రభుత్వ వ్యవస్థలో భాగస్వామ్యం చేయడంలోనే బడుగు బలహీనులకు అగ్ర తాంబూలం ఇచ్చినటువంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అడుగుజాడల్లో నడవాలని యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర, సోషల్ మీడియా ఇన్ఛార్జ్ అల్లాడ నగేష్, లకే శ్రీను, సాయి, కృష్ణమూర్తి, పితంబారం తదితరులు పాల్గొన్నారు

## అల్లూరి జిల్లాలో కుండపోత వర్షం

### అన్ని మండలాల్లో రికార్డ్ స్థాయిలో నమోదు అయిన వర్షపాతం

### -అనంతగిరిలో 305.2 అత్యధిక వర్షపాతం నమోదు

పాడేరు, డిసెంబర్6, ప్రభాతవార్త

మిచౌంగి తుఫాన్ ప్రభావంతో అల్లూరి జిల్లాలో రికార్డ్ స్థాయిలో వర్షపాతం నమోదు అయింది. జిల్లాలో నమోదు అయినా వర్షపాతం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అనంతగిరి 305.2 మిల్లీ మీటర్లు, దేవీపట్నం 217.4మిల్లీ మీటర్లు, రాజవొమ్మంగి 188.4మిల్లీ మీటర్లు, అడ్డతీగల 177.6మిల్లీ మీటర్లు, పాడేరు 134.0 మిల్లీ మీటర్లు,అరకు వ్యాలీ 121, రంపచోడవరం 185, జి.మాడుగుల 135.8 మిల్లీ మీటర్లు, హుకుంపేట 147.8మిల్లీ మీటర్లు,గంగవరం 174.4మిల్లీ మీటర్లు, కొయ్యూరు 170 చింతపల్లి 130.6మిల్లీ మీటర్లు, జి కే వీధి 152.6మిల్లీ మీటర్లు, డుంబ్రిగుడ 162,వై రామవరం 159, మారేడి మిల్లి198.4మిల్లీ మీటర్లు,పెదబయలు 95.8ముంచంగి పుట్టు 64.8మిల్లీ మీటర్లు, చింతూరు 151.6మిల్లీ మీటర్లు, కూనవరం 201, వర రామచంద్రాపురం 114.6మిల్లీ మీటర్లు, ఎటపాక 205.2మిల్లీ మీటర్లు నమోదు కాగా అల్లూరి జిల్లాలో మొత్తం3292. 2వర్షపాతం నమోదు కాగా జిల్లాలో 163.28వర్షం పాతం నమోదు అయిందని జిల్లా అధికారులు పేర్కొన్నారు.

## రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది: ముఖ్యమంత్రి వైఎస్ జగన్



పాడేరు,డిసెంబర్6, ప్రభాతవార్త

రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదని ప్రజలకు, రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. తుఫాను ప్రభావిత జిల్లాలోని కలెక్టర్లతో ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను ప్రభావానికి జరిగిన నష్టం, పునరావాస చర్యలు తదితర అంశాలపై చర్చించారు. తుఫాను బాధితులను అన్ని విధాల ఆదుకుంటామన్నారు. దెబ్బతిన్న రహదారులు, విద్యుత్తు పునరుద్ధరణ పనులు వేగంగా పూర్తి చేసి సాదారణ పరిస్థితులను తీసుకుని రావాలని ఆదేశించారు. వ్యాదులు ప్రబలకుండా పారిశుధ్యంపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టాలని చెప్పారు. రైతులకు రాయితీపై విత్తనాలు సరఫరా చేస్తామన్నారు. తుఫాను నష్టాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశ మయ్యారు. జిల్లాలో తుఫాను ప్రభావానికి దెబ్బతిన్న ఇళ్లు, వ్యసాయ పంటలు, ఉద్యాన పంటలు, పశు సంపద నష్టం, నీటి పారుదల వ్యవస్థలపై అధికారులతో చర్చించారు. వివిద శాఖల వారీగా జరిగిన నష్టాల పై నివేధికలు సమర్పించాలని ఆదేశించారు. రోడ్డు పునరుద్ధరణ పనులు వెంటనే చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఎఎస్పీ ధీరజ్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్. నంద్, డి.ఆర్.ఓ పి.అంబేద్కర్, సిపిఓ ఎస్ఎస్ఆర్ కె. పట్నాయక్, జిల్లా ఉద్యాన వన అధికారి ఎ.రమేష్ కుమార్‌రావు, రహదారులు భవనాల శాలక ఇఇ బాలసుందర బాబు, గృహ నిర్మాణశాఖ ఇఇ బి.బాబు, పంచాయతీ రాజ్ ఇ ఇ కొండయ్య పడాల్ తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల్లో పర్యటించిన టిడిపి రాష్ట్ర మహిళా నేత వంగలపూడి అనిత

### సహాయ చర్యల్లో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం : అనిత



నక్కపల్లి, డిసెంబర్6, ప్రభాతవార్త

ఎడతెరిపి లేకుండా మంగళవారం రాత్రి నుంచి బుధవారం మధ్యాహ్నం వరకు కురిసిన భారీ వర్షాలకు నీటితో మునిగిన ప్రాంతాల్లో రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత పర్యటించారు. ప్రధానంగా నక్కపల్లి వీవర్స్ కాలనీ పూర్తి స్థాయిలో నీటితో నిండిపోవడం చూసి చెల్లించిపోయిన ఆమె నీటిలో దిగి ప్రతి ఇంటికి వెళ్లి పరిశీలించారు. ఆమెను చూసిన చేనేత కార్మికులు నీటితో మునిగిన మగ్గాలను చూపించి పాడైన ఆహార పదార్థాలను తడిచిన డబ్బులను చూపించి కన్నీరు మున్నీరై వినిపించారు ముందుగా జరిగిన నష్టాన్ని మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆమెకు వివరించారు. అనంతరం మాట్లాడుతూ తుపాను హెచ్చరికలు మూడు రోజుల నుంచి ప్రకటిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సహాయ చర్యల్లో పూర్తిస్థాయిలో విఫలమైందని అన్నారు. తక్షణమే జరిగిన నష్టాన్ని అంచనా వేసి చేనేత కార్మికుల ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. నక్కపల్లి మండలంలో జరిగిన పంట నష్టాన్ని వివిధ ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని అంచనా వేసి బాధితులకు న్యాయం చేయాలని ఈ విషయంపై జిల్లా అధికారులు కలుస్తానని ఆమె చెప్పారు. ఆమెతోపాటు పార్టీ నాయకులు అల్లాడ తాతారావు, సన్యాసిరావు, సకురు సత్తిబాబు, గిడుతూరి బాబ్జి, అడ్డూరి లోవ రాజు, బండారు అనంత, రేబాక రమేష్, రమణ తదితరులు ఉన్నారు. ముందుగా ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన బద్ధ ప్రకాష్ కుమార్తెను పరామర్శించారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్‌కి బీజేపీ నాయకులు పాలాభిషేకం

పాడేరు, డిసెంబర్6, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు కోసం ప్రతీ కృషి చేయాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం పాడేరులో అంబేద్కర్ సెంటర్‌లో డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బీజేపీ నేతలు అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రం చేసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక, బీజేపీ మండల అధ్యక్షుడు రవి చంద్ర, బీజేపీ నాయకులు డా.హేమా నాయక్, పాపిటి రాజు కాకర చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర ముగింపుకు సభా ప్రాంగణ ఎంపిక

విశాఖపట్నం డిసెంబర్ 6, ప్రభాతవార్త



నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు సభ నిర్వహించడం జరిగింది. పాదయాత్ర విశాఖ నుంచి విజయనగరం శ్రీకాకుళం మీదుగా నిర్వహించి ముగింపు సభ విజయనగరం శ్రీకాకుళం దగ్గరలో ఏర్పాటు చేయుటకు పార్టీ ప్రాథమికంగా నిర్ణయించింది అందులో భాగంగా 5, 6 స్థలాలు పరిశీలిచడం జరిగింది. సుమారు 5లక్షల మంది జనాభాతో సభ నిర్వహించుటకు కావాలస్సిన స్థలం పార్కింగ్ కి కావాల్సిన స్థలం సరిపడిగా ఉందని ఈ లేఅవుట్ ని నిర్ణయచడం జరిగింది. ఎల్లుండి ఈనెల 8 న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఇన్చార్జి దామచర్ల సత్య మరియు ఇతర పెద్దలు రాబోతున్నారు. వారితో చర్చించి మిగతా వివరాల్నీ వెల్లడించడం జరుగుతుంది. లోకేష్ ఎంతో ప్రతిష్టా త్మకంగా పూర్తి చేసిన యువగళం పాదయాత్ర పూర్తి చేసుకుంటున్నా తరుణంలో ముగింపు సభ అత్యం త భారీ గా నిర్వహించాలని నిర్ణయించారు ఈసభకు లోకేష్‌తో పాటు చంద్రబాబు నాయుడు అలాగే జనసేన అధిపతి పవన్ కళ్యాణ్ సీనియర్ నాయకులు, సినీ దిగ్గజం నందమూరి నందమూరి బాలకృష్ణ ఈ నులుగురే కాక రాష్ట్రంలో ఇతర అతిరధ మహారథులు అందరూ పాల్గొంటున్న ఈసభ విజయ వంతం చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం ఈసభ రాబోయే ఎన్నికలకు సమర శంఖా రావం ఈసభ నుండే పూరి ంచబోతున్నాం ఈసభకు ఈనెల 22వ తారీఖు లోగా వైకుంఠ ఏకాదశికి ముందే నిర్వహించాలని ప్రయత్నం చేస్తున్నాం త్వరలోనే సభకు సంబంధించిన పూర్తి వివరాలు సభ తేదీ స్థలం ఎవరెవరు వచ్చేది ఎంతమంది అనే మిగిలిని వివరాల్నీ కూడా త్వరలో తెలుపుతామని అన్నారు. తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర విశాఖ జిల్లాలో ముగింపు జరుగుతున్న నేపథ్యంలో సభా ప్రాంగణం ఎంపిక చేయడానికి బుధవారం మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, మాజీ మంరతి బండారు సత్య నారాయణమూర్తి శాసన సభ మాజీ సభ్యులు జిల్లా టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడా రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవీ రావు, దువ్వా రపు రామారావు, శాసనసభ మాజీ సభ్యులు ఇన్చార్జి గండి బాబ్జి, ఓజోన్ వ్యాలీ నెల్లిమర్ల నియోజక వర్గం రాజపులోవ పోలిపిల్లి ప్రాంతాలను పరిశీలించారు. వారితోపాటు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ భీమిలి నియోజకవర్గం ఇన్చార్జి కోరాడ రాజబాబు, ఉత్తర నియోజకవర్గం ఇన్చార్జి చిక్కాల విజయబాబు, నెల్లిమర్ల తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కర్రోతో బంగారు రాజు పాల్గొన్నారు.

## సిబిఎస్-ఈ నిర్వహించిన సైన్స్‌ఎగ్జిబిషన్‌లో...

7వ పేజీ తరువాయి..

పోటీ పడగా విశాఖపట్నం శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో 9వ తరగతి విద్యార్ధి అంగటి హారిచరణ్ రూపొందించిన ఫోటో వాల్‌టిక్ ఎగ్రిబోట్ అనే ఈ ప్రాజెక్ట్‌ను ప్రదర్శిస్తారు. తను రూపొందించిన ఈ ప్రాజెక్ట్ రైతలకు తమ వ్యవసాయ పనులలో అనగా పొలమును దున్నటం విత్తనాలు జల్లటం విత్తనాలకు నీటిని అందివ్వడం వంటి ప్రయోజనాలను అందిస్తుంది. ఇది సౌరశక్తిని ఆధారం చేసుకుని పని చేస్తుంది ఇది రైతులకు తమ వ్యవసాయానికి అయ్యే ఖర్చులను సమయాన్ని ఆదా చేస్తుందిఈ ప్రాజెక్ట్ జాతీయ స్థాయికి ఎంపిక అవ్వడం విశేషం ఈ ప్రాజెక్ట్ రూపొందించిన విద్యార్థిని శ్రీప్రకాష్ విద్యా సంస్థల డైరెక్టర్ చిట్టూరి వాసుప్రకాష్ అభినందించారు.

## మిచౌంగ్ తుఫాను ప్రభావంతో ...

7వ పేజీ తరువాయి..

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లోని గ్రామాలను సందర్శించి సాధారణ పరిస్థితులు నెలకొనేందుకు అధికారులను అప్రమత్తంగా చేసి నష్టపోయిన రైతులకు తక్షణ సాయం ప్రకటించి ఆదుకున్నా నాయకులు చంద్రబాబు నాయుడు అని కానీ ఇప్పుడు మిజౌంగ్ భీభత్సమైన తుఫాను ప్రభావంతో ప్రజలు చిగురుటాకులా వణికిపోయారు జనజీవనం అతలాకుతలం అయ్యింది రహదారులపై పెద్దపెద్ద వృక్షాలు కూలిపోవడంతో రవాణా ఆగిపోయింది. పంట నష్టపోయిన రైతుల రోడ్డున పడితే రైతునున పలకరించే దిక్కులేకుండా పోయింది. మిజౌంగ్ తుఫాను బాధిత ప్రజలకు తక్షణ అవసరం అయిన ఆహారం నీళ్ళు షెల్డర్ ఇవ్వడంలో కూడా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది. ఇవేవీ పట్టని జగన్మోహన్‌రెడ్డి ఇంటికి పరిమితమై సమీక్షలతో కాలం గడిపేస్తున్నారు. ప్రకృతి విపతుత్లకు పరిహారం చంద్రబాబు చేసిన సాయం నేడు జగన్ సాయంకు మధ్య వ్యత్యాసం మీరే గమనించండి. రాష్ట్ర ప్రజలారా ఆలోచించండి ఈరోజు ఏం జరుగుతుందో..? ఉత్తరాంధ్ర ప్రజలారా గమనించడండి..? ఆపదలో ఆదుకునే ఆపన్నహస్తం లాంటి చంద్రబాబునాయుడు ని దూరం చేసుకున్నాం... జగన్మోహన్‌రెడ్డి అనే ఈ ముఖ్యమంత్రి ఈరోజు తన ప్యాలెస్ దాటి వస్తున్నాడా..? 2024లో మళ్ళీ ఇదే తప్పు చేయ్యకుండా చంద్రబాబుని ముఖ్యమంత్రి చేసుకుని మన రాష్ట్ర భవిష్యత్తుకి బంగారు బాటలు వేసకుందాం..?

## నేడు పవన్‌కళ్యాణ్ బహిరంగ సభ

విశాఖసిటీ డిసెంబర్ 6, ప్రభాతవార్త

జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ బహిరంగ సభ ఎంవిపీ కాలనీ లోగల ఏఎస్ రాజా కళ్యాశాల మైదానంలో నిర్వహిస్తూన్నాట్లు ఆ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు తెలిపారు. బుధవారం ఏఎస్‌రాజా కాలేజీ గ్రౌండ్‌లో జనసేన వేదిక వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 10 సంత్సరాలుగా పార్టీకి సుందరపు విజయ్‌కుమార్ ఎంతో సేవ చేసారని అయన సోదరుడు సుందరపు వెంకట సతీష్‌కుమార్ పార్టీలో చేరుతున్నారని ఆయన చెప్పారు. పెద్ద ఎత్తున ఆయన అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. పార్టీ పట్ల ఆయనకున్నా నిబద్దత చూసి సుందరపు కుటుంబం అంటే పవన్‌కళ్యాణ్‌కు ఎంతో అభిమానం అని తెలిపారు. ఆయన చేరిక అనంతరం పవన్‌కళ్యాణ్ బహిరంగ సభలో పాల్గొంటారని గత రెండు రోజులుగా పడుతున్నా భారీ వర్షాలు, అధికార పార్టీ గత నాలుగున్నర సంవత్సరాలలో వైఫల్యాలు గురించి మాట్లాడతారని ఆయన తెలిపారు. కోన తాతారావు, సుందరపు విజయ్‌కుమార్, ఉషాకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎంపీ జీవీఎల్ సెయిల్ ...

7వ పేజీ తరువాయి..

చేసే అవకాశంపై ఇంకా ఆర్ఐఎన్ఎల్ యొక్క ఆర్థిక పనితీరును మెరుగుపరిచేందుకు ఉత్పత్తిని పెంచడానికి మూడవ బ్లాస్ట్ ఫర్నేస్‌ను ఆపరేట్ చేయడానికి సెయిల్ నుంచి సహాయం కోరారు. రెండు వారాల క్రితం రెబెల్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల సంఘాలు బిజెపి ఎంపీ జీవీఎల్ ను కలుసుకుని రెబెల్ యొక్క మూడవ బ్లాస్ట్ ఫర్నేస్‌ను ఆపరేట్ చేయడానికి సెయిల్ నుంచి సహాయం అందే విధంగా ఆయన ప్రయత్నించాలని అభ్యర్థించడం అందరికి తెలిసిందే ఈనేపథ్యంలో సెయిల్ సీఎండితో ఎంపీ జీవీఎల్ సమావేశం జరిగింది. ఈసమావేశంలో ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఈ సమస్యలను కేంద్ర ఉక్కు బొగ్గు ఆర్థిక శాఖల మంత్రులు ఉన్నతాధికారులతో నేషనల్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్‌డి ఎంసి) కోల్ ఇండియా మొదలైన పీఎస్‌యు ల ద్వారా ముడిసరుకు సరఫరా, వర్కింగ్ క్యాపిటల్ అంద జేయడం వంటి విషయాలపై చర్చల ద్వారా గత రెండేళ్లుగా స్టీల్‌ప్లాంట్‌కు సహకరిస్తున్నట్లు తెలిపారు. సైల్‌తో విశాఖ స్టీల్‌ప్లాంట్ విలీనం రెండు సంస్థలకీ గొప్ప విజయం వంటిదని జీవీఎల్ వ్యాఖ్యానించారు. 19,650ఎకరాల ల్యాండ్ బ్యాంకు కలిగి, రెండు పోర్టులు కలిగి ఉండటం రెబెల్ గొప్ప సౌలభ్యం అని జీవీఎల్ సెయిల్ సిఎండికి తెలియజేశారు. ప్రస్తుతం సెయిల్ ల్యాండ్‌లాక్ పోర్టుల నుంచి చాలా దూరంలో ఉన్న తన ప్లాంట్‌లకు ముడి పదార్థాలను రవాణా చేస్తుందని మరియు దక్షిణ, పశ్చిమ రాష్ట్రాలలోని మార్కెట్‌లకు సుదూరం ప్లాంట్ల నుంచి తుది ఉత్పత్తులను రవాణా చేస్తుందని సైల్ తోరెబెల్‌ విలీనం చేయడం ద్వారా అదనపు లాజిస్టిక్ ధరను నివారించవచ్చని జీవీఎల్ వివరించారు ఈ విలీనం రెబెల్‌కి బాగా సహాయం చేస్తుందని సైల్ క్యాప్టివ్ ఇనుప ఖనిజం, బొగ్గు, గనుల నుంచి దాని ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడంలో సమాయపడుతుందని అన్నారు. సైల్ సీఎండి ని కలిసిన అనంతరం ఎంపీ జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ ఆర్ఐఎన్ఎల్ ఉద్యోగులు, కార్మికులు, ఆందోళనలు చేసినా తాను తప్ప వైసీపీ టీడీపీ ఎంపీలు ఎవరూ పట్టించుకోలేదని పార్లమెంట్ లోపలగాని బయటగాని అన్ని అంశాలను తానే ప్రశ్నిస్తున్నానని విశాఖ ఉక్కు ప్రయోజనాలను కాపాడేందుకు నిరంతరం తాను కృషి చేస్తానని కార్మికులకు , ఎగ్జిక్యూటివ్‌లకు హామీ నూ ఇచ్చారు.

## విద్యుత్ సరఫరా త్వరితగతిన పునరుద్ధరిస్తున్నాం

జగదాంబ, డిసెంబర్ 6, ప్రభాతవార్త

తుఫాను ప్రభావంతో భారీ వర్షాలకు దెబ్బతిన్న విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా వ్యవస్థ పునర్నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేస్తున్నామని ఏపీఈపీడీసీఎల్ సిఎండి ఫృథ్వీతేజ్ ఇమ్మడి తెలిపారు. ఇంధన శాఖ కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోనే ఎక్కువ నష్టం సంభవించిన నెల్లూరు జిల్లాకు ఏపీఎస్పీడిసిఎల్ కు సహకరించేందుకు మంగళవారం తరలివెళ్లిన ఆయన దూదూరు తదితర ప్రాంతాల్లోని సిబ్బందితో సమీక్షలు నిర్వహించి తిప్పగుంటపాలెం, చెంబేడు, కోట, వెంకటాచలం, మామిడిపాలువ తదితర ప్రాంతాల్లో బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టాన్ని పరిశీలించి విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అవసరమైన సూచనలిస్తున్నారు. అదేవిధంగా ఈపిడిసిఎల్ పరిధిలోని రాజమండ్రి, ఏలూరు, విజయనగరం సర్కిల్స్ అధికారులతో ఎప్పటికప్పుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తూ విద్యుత్ సరఫరాను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించేందుకు అవసరమైన ఆదేశిస్తున్నారు. వర్షాలకారణంగా ఏపిఈపిడిసిఎల్ పరిధిలోని 5 సర్కిళ్ళలో ప్రధానంగా నష్టం ఏర్పడిన రాజమండ్రి, ఏలూరు, విజయనగరం సర్కిళ్ళలో 5 ఫుట్టాలకుగాను ఐదింటిని, 82 మండలాలకు గాను ఐదింటిని, 82 మండలాలకు గాను 77,2001 గ్రామాలకు గాను 1,110,33/11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్లు 154దెబ్బతినగా 150 పునరుద్ధరించామని, 33కెవి ఫీడర్స్ 139కి 134, 11కెవి ఫీడర్స్ 761కి 752, 33కెవి పోల్స్ 24కి 16, 11 కెవి పోల్స్ 717కి 514, ఎల్టీపోల్స్ 652కి 385, డి ట్రిబ్యూషన్ (ట్రాన్స్‌ఫార్మర్స్ 397కి 173. 33 కెవి లైన్స్ 0.65కి 0.45. 11 కెవి లైన్స్ 54.63 కిలోమీటర్స్‌కి 46.7, ఎల్టీలైన్స్ 35.3 కిలోమీటర్స్ 24.01, సర్వీస్ కనెక్షన్స్ 14ల,81,568కి 14,37,455, వ్యవసాయ కనెక్షన్లు 36,648కి 35.724 సర్వీసులకు విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించి మిగిలిన వాటిని త్వరితగతిన పూర్తిచేసేందుకు 395 ప్రత్యేక బృందాలతో సంస్థ సిబ్బంది రేయింబవళ్ళు కష్టపడి పనిచేస్తున్నారని వెల్లడించారు. ఏలూరు సర్కిల్ నుంచి 60 మంది నెల్లూరు సర్కిల్లో విద్యుత్ పునరుద్ధరణ చర్యల్లో అవసరమైన సామాగ్రితో సహకరిస్తున్నారని తెలిపారు. వర్షాల ప్రభావంతో తెగిపడిన విద్యుత్ వైర్లు, పడిపోయిన విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్‌ఫార్మర్లను తాకవద్దని ప్రజలను సూచించారు.

## పోలీసులతో సమానంగా హొమ్ గార్డ్స్ విధులు నిర్వహిస్తున్నారు

### హొమ్ గార్డ్స్ గ్రీవెన్స్‌లో సీపీ రవిశంకర్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

హొమ్ గార్డ్స్ సమస్యల పరిష్కారం కోసం నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యాన్నర్ గ్రీవెన్స్ నిర్వహించారు. 61వ హొమ్ గార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని బుధవారం ఆయన పోలీసు ఉన్నతాధికారులతో కలిసి ఆర్మడ్ రిజర్వ్ అవరణలో కొత్తగా నిర్మిస్తున్న సమావేశమందిరంలో దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖ ఎంత కష్టపడి 24/7 పనిచేస్తున్నారో రెగ్యులర్ పోలీస్ చేసే డ్యూటీస్‌కి సమానంగా హొంగార్డ్స్ కూడా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. అన్ని రకాల డ్యూటీలను హొంగార్డ్స్ చేస్తున్నారన్నారు.. పండగ బందోబస్త్, ట్రాఫిక్, క్రైమ్ అన్ని చేస్తున్నారనీ, ఎక్కడ చుసినా హొమ్ గార్డ్ లేకుండా ఏ బందోబస్తు జరగడం లేదన్నారు.పోలీస్ హెడ్ క్వాటర్స్‌లో అడిషనల్ డి.జి.పి(ఎల్ అండ్ ఓ) చాలా మీటింగ్స్ లో దాదాపు నాలుగున్నర సంవత్సరాలు ఉన్నాను అనీ, అప్పుడు డి.జి.పిగా ఉన్న అందరి సమక్షములో చాల ప్రభుత్వ సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. హొంగార్డ్స్ అసోసియేషన్ అందరు కూడా వచ్చి చాల రిప్రెజెంటేషన్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. హొమ్ గార్డ్ సంస్థకి వచ్చేటప్పటికి పుష్ ఫాక్టర్ లేదనీ, తాను పోలీస్ హెడ్ క్వాటర్స్‌లో పనిచేసినప్పుడు కొన్ని ప్రపోజల్స్ మూవ్ చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో ఇటువంటి విషయాలు అన్ని కూడా అన్ని యూనిట్స్ నుండి తీసుకుని సమగ్రంగా పరిశీలించి, ప్రభుత్వానికి నివేదించి సానుకూల నిర్ణయాలు తీసుకొనేలా కృషి చేస్తామన్నారు. హొమ్ గార్డ్స్ అవసరాలను, మెడికల్ సంబంధించిన వాటిని దృష్టిలో పెట్టుకొని వారి నియామకాలలో మార్పులు తీసుకొచ్చి సమగ్రంగా ప్రపోజల్‌ను గవర్నమెంట్‌కి చేరవేస్తామన్నారు. హొమ్ గార్డ్స్ ఫామిలీ, పిల్లలను వదిలి విధులను నిర్వర్తిస్తున్నారు. తాను ఈ మధ్య కాలంలో ఆకస్మికంగా సందర్శించినప్పుడు పోలీస్ స్టేషన్స్, ట్రాఫిక్ పాయింట్స్‌లలో చాల మంది హొంగార్డ్స్ విధి నిర్వహణలలో చూడటం జరిగిందన్నారు. విశాఖ పట్నంలో మంచి విద్యార్హత కలిగిన హొంగార్డ్స్ ఉన్నారని, వారి పని తీరుని ప్రత్యేకంగా అభినదిం స్తున్నానని అన్నారు. స్వీయ క్రమశిక్షణతో ఉండాలని, ఉన్న ఆదాయంలోనే కుటుంబసభ్యులను మంచిగా చూసుకోవాలనీ, రానున్న కాలంలో పోలీస్ నియామకాలు ఉన్నాయన్నారు. హొమ్ గార్డ్స్ కొంత సమయం చదువు, ఆరోగ్యం కొరకు కేటాయించుకోవాలని, ఆరోగ్యం విషయంలో ప్రత్యేక ద్రుష్టి పెట్టాలన్నారు. హొంగార్డు విభాగంలో పనిచేస్తున్న పురుషులు, మహిళలు ఎప్పటికప్పుడు తమ ఆరోగ్యం పైన ప్రత్యేక శ్రద్ధ పెడుతూ, ఊబకాయం, షుగర్, బి.పి బారిన పడకుండా తగిన వ్యాయామాలు, ఆహారపు అలవాట్లను మార్చుకోవాలని సూచించారు. అదేవిదంగా షుగర్, బి.పి ఉన్నవాళ్లు వాటిని నియంత్రణలో ఉండేలా చూసుకోవాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కుటుంబంతో కలిసి వారితో సమయం గడిపితే ఆరోగ్యంగా ఉండటంతో పాటు, పిల్లలకు మంచి నడవడిక కలిగి ఉంటారని వివరించారు. అలాగే ప్రతి ఒక్కరికీ లా ఎన్ఫోర్స్మెంట్ పైన అవగాహన కలిగి ఉండాలని, క్రైమ్ ప్రివెన్షన్, డిటెక్షన్, ప్రాసిక్యూషన్ కు ఎంతో సహాయపడుతుందని, అందరూ ప్రతి రోజు తప్పనిసరిగా న్యూస్ పేపర్ చదవడం వలన మీ చుట్టూ జరిగే అన్నీ విషయాలు తెలియడంతో పాటు, మీకు మంచి జ్ఞానం వస్తుంది అది మీ విధి నిర్వహణలో ఎంతో దోహదపడుతుందని తెలిపారు. పోలీసు వృత్తిలో అత్యంత ముఖ్యమైనవి క్రమశిక్షణ, సమయపాలన అవి రెండు ఉంటే మీ సర్వీస్ మొత్తం ఎటువంటి రిమార్క్స్ లేకుండా పూర్తి చేయవచ్చని, ప్రస్తుత రోజుల్లో ఒక ఉద్యోగం పొందటం ఎంతో కష్టం కాబట్టి చెడు వ్యసనాలకు, అధికార దుర్వినియోగాలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి ఉద్యోగాలను పోగొట్టుకోవద్దని సూచించారు. ప్రస్తుతం మీకు ఉన్నటువంటి హొంగార్డ్ కమాండెంట్ అన్ని విభాగాలలో అనుభవం ఉన్న వ్యక్తి అనీ అటువంటి వ్యక్తి మీకు ఇప్పుడు కమాండెంట్‌గా ఉండటం ఎంతో గొప్ప విషయం అని, అదేవిధంగా మీకు ఉన్నటువంటి సమస్యలన్నింటినీ కూడా తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. త్వరలోనే తాను కూడా వాటిని రాష్ట్ర డీజీపీ దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా అందరికీ ఆరోగ్యశ్రీ కార్డులు రావడంలో కొంత జాప్యం జరిగిందని, మరోమారు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామన్నారు. అనంతరం దర్బార్ కార్యక్రమంలో కొందరు హొమ్ గార్డ్స్ తమ వినతులను సీపీకి విన్నవించారు. నగర పరిధిలో విధుల యందు ఆర్.టీ.సి బస్‌లకు పాస్‌లు మంజూరు చేయాలనీ, నగర పోలీసు లోగోను యూనిఫాం నందు ధరించుట అనుమతిని ఇవ్వమని, ఇప్పటి వరకూ నెలలో రెండు రోజులు ఆఫ్‌గా ఇస్తున్నారని వాటి సంఖ్య నాలుగుకి పెంచి వీక్లీ ఆఫ్‌గా ఇవ్వాలని, విధులలో ఆక్సిడెంట్‌కు గురైతే రికవరి అయినంత వరకూ విధులలో ఉన్నట్లు పరిగణించాలని, మెడికల్ ఖర్చులు ప్రభుత్వం భరించాలని, కొత్త పోలీసు నియామకాలలో మరింత రిజర్వేషన్ కల్పించాలని, మెటర్నటీ లీవ్‌ను 3 నెలల నుండి 6 నెలలకు పెంచాలని తెలియజేశారు. సీపీ అన్ని వినతులకూ సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

## హత్యాయత్నం కేసులో వ్యక్తికి 5 ఏళ్ల జైలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

హత్యాయత్నం కేసులో ఓ వ్యక్తికి 5 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ సెకండ్ ఎడిజే కోర్టు తీర్పు నిచ్చింది. ఎల్.రాజేష్ అనే వ్యక్తి దొండపర్తి వద్ద కోణార్క్ లాడ్జ్ పక్కన ఉండే మణికంఠ పాన్ షాప్ వద్ద కూల్ డ్రింక్ తీసుకొని త్రాగే సమయంలో నాగమల్లి ఎల్లాజీ అనే వ్యక్తి అతన్ని ప్రక్కకు తోయగా సదరు వ్యక్తి ఎందుకు తనను తోసావని అడిగాడు.దీంతో డ్రింక్ బాటిల్‌తో అతని తలపైన రక్తం వచ్చేలా గాయపరిచాడు. అంతేకాకుండా మొహంపైన, ముక్కు పైన ఉద్దేశపూర్వకంగా గాయాపరచి, హత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో ఫోర్త్ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు బుధవారం విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో కోర్టు ముద్దాయి నాగమల్లి యాళ్ళజికు 5సంవత్సరాల జైలు శిక్ష రూ.2వేల జరిమానా విధిస్తూ జడ్జి ఎం.వెంకటరావు తీర్పు నిచ్చారు.

## తుఫాను సహాయ కార్యక్రమాలు ముమ్మరం

అనకాపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త

తుఫాను ప్రభావిత ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కలెక్టర్లు పోలీసు సూపరింటెండెంట్లను ఆదేశించారు. బుధవారం ఆయన తాడేపల్లి నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు ఎస్పీలతో మాట్లాడారు. ఆయా పరిస్థితిని గూర్చి తెలుసుకొని ఉన్నతాధికారులకు దిశా నిర్దేశం చేశారు. వరద ప్రభావిత ప్రాంతాలలో నదులు వాగులు వద్దకు ఎవరూ వెళ్లకుండా చూడాలన్నారు. బాధితుల ఇబ్బందులను తమ ఇబ్బందులుగా భావించాలన్నారు. కలెక్టర్లు ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజలలో మంచి దృక్పథం కలిగేలా పనిచేయాలన్నారు. వీలైనంతవరకూ ఏ రైతుకు ఎటువంటి నష్టం కలగకుండా చూడాలని నష్టపరిహారాన్ని వీలైనంత తొందరగా అందించాలని ఆదేశించారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి అక్కడ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనకాపల్లి నుండి జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, ఎస్పీ కేవీ మురళీకృష్ణ, ఏఎస్పి.విజయ భాస్కర్, సిపిఓ జి.రామారావు, వ్యవసాయ శాఖ జెడి మోహన్ రావు డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ హేమంత్, డిపిఓ శిరీష రాణి ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సహాయక చర్యల్లో నిమగ్నం అవ్వండి

నక్కపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త

బుధవారం జిల్లాలోని తుఫాను ప్రభావిత ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పర్యటించారు. నక్కపల్లి, యలమంచిలిలో ఆయన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. నక్కపల్లిలో రాగుల చెరువు గండిపడి కాలువ పక్కన ఉన్న వీవర్స్ కాలనీ ముంపుకు గురైన పరిస్థితులను చేనేత కార్మికులకు జరిగిన నష్టాన్ని తెలుసుకునేందుకు బుధవారం సాయంత్రం నక్కపల్లి వచ్చారు. ఆ సమయంలో కాలనీ మీదికి వస్తున్న నీటిని పరిశీలించి అక్కడ ఉన్న మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ముంపుకు గురైన పరిస్థితిని కలెక్టర్ వివరించారు. వర్షం తగ్గిన వెంటనే భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితి రాకుండా రాజీవ్ నగర్ కాలనీ వద్ద ఉన్న రాగులు చెరువు దగ్గర నుంచి ఇరిగేషన్ అధికారులు వర్షపు నీరు పోయే విధంగా కింది వరకు కాలువలు సరిచేయాలని రాగుల చెరువుకు పొర్లు మదులు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ముంపు గురైన కాలనీవాసులకు సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించగా ఉదయం మధ్యాహ్నం టిఫిన్లు భోజనాలు ఏర్పాటు చేయడంతో స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులకు సహకరించి సహాయక చర్యలో పాల్గొన్న జరిగిందని తహశీల్దార్ అంబేద్కర్ చెప్పడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. తక్షణమే శానిటేషన్ చేయించాలని మెడికల్ క్యాంప్ మీరు కాలనీలో తోపాటు జగనన్న కాలనీలో ఏర్పాటు చేయాలని డి ఎల్ పి ఓ మూర్తికి ప్రత్యేక అధికారి ప్రభాకర్, ఎండిఓ శ్రీనివాసరావు, యువోపిఆర్డి సత్యనారాయణ, నీటిపారుదలశాఖ ఏఈ నాగభూషణం, పంచాయతీ కార్యదర్శి పివిపి రాజశేఖర్, ఉప సర్పంచ్ వీసం రాజు లకు కలెక్టర్ ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన శానిటేషన్ పనులు ప్రారంభించడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. తడిచిన మగ్గాలు పరిశీలించిన పరిస్థితులను ఆర్డివో జయరాం కలెక్టర్ వివరించగా జరిగిన నష్టాన్ని పంట నష్టాన్ని వేగవంతంగా అంచనా వేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఎవరికీ ఎటువంటి నష్టం వాటిల్న ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. తహశీల్దార్ అంబేద్కర్‌కు కలెక్టర్ పూర్తిస్థాయి నివేదిక అంద చేయాలని సూచించారు. దూరంగా ఉన్న చెరువుకు పడిన గండిని జెసిబితో పూడ్పించారు. జిల్లా కలెక్టర్ అక్కడ పరిస్థితిని పరిశీలించారు. ఎటువంటి విపత్కర పరిస్థితి అయినా తక్షణం తెలుసుకొని తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వార్డు సభ్యులు గొడుగులు బంగార్రాజు ప్రతిసారి వరదలు వచ్చేటప్పుడు వీవర్స్ కాలనీకి ఈ పరిస్థితి తప్పడం లేదని రాజీవ్ నగర్ కాలనీ రాగులు చెరువు వల్ల ముంపు గురవుతుందని శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు. మండల స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్‌రావు, నర్సీపట్నం ఆర్డిఓ జయరాం తహశీల్దార్ అంబేద్కర్ ఎంపీడీవో వి.శ్రీనివాసరావు ఎస్సై ఏ.విభూషణరావు ఉన్నారు. యల మంచిలి పట్టణంలో శేషు కట్టు వాగు రామారెడ్డిపాలెం వద్ద వంతెన పైనుండి పొర్లి పారడం, వంతెనలో పక్కనే కొంత భాగం పడిపోయి పాదచారులకు ఇబ్బందిగా మారింది. విషయం తెలుసుకున్న మునిసిపల్ కమిషనర్ ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడి వాగును కట్టడి చేశారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్‌కు మున్సిపల్ కమిషనర్ కొండలరావు, అప్పలనాయుడు వివరించారు.

## దేశానికే దార్శనికుడు బి.ఆర్.అంబేద్కర్

అనకాపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతీయ సమాజానికి దార్శనికుడని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి కొనియాడారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యావేత్తగా రాజ్యాంగ నిర్మాతగా, న్యాయవాదిగా, సామాజిక సంస్కర్తగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఆయన పేరుగాంచారన్నారు. రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్రలో పదిలంగా ఉంటుందన్నారు. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అన్నారు. సమస్యలను ఎదిరించాలంటే చదువొక్కటే మార్గమని భావించారన్నారు. స్వాతంత్ర భారతావనికి తొలి న్యాయశాఖ మంత్రి గా అమూల్యమైన సేవలు అందించారని అంబేద్కర్ కలలు కన్న సమ సమాజ నిర్మాణానికి మన వంతుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో డిఆర్ఓ బి. దయానిధి, సిపిఓ జి రామారావు, సోషల్ వెల్ఫేర్ డిడి అజయ్ బాబు, డివిఎంసి మెంబర్ బి. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పంట పోలాల్లో నీటిని యుద్ధ ప్రాతి పదికన తొలగింపు చర్యలు

పాడేరు డిసెంబర్6, ప్రభాతవార్త

పంట పొలాలల్లో ఉన్న నీటిని యుద్ద ప్రాతి పదికన తొలగింపు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. ఈనెల 9వ తేదీ నుండి తుఫాను నష్టాలపై ఎన్యూమరేషన్ చేపట్టాలన్నారు. జిల్లాలో పంట నష్టాలపై రైతులు ఆందోళన చెందవద్దని పంట నష్టాలపై ప్రభుత్వానికి నివేధించి నష్ట పరిహారం అందించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు. బుధవారం ఆయన చాంబరు నుండి వ్యవసాయాధికారులు, ఉద్యాన వన అధికారులు, ఎంపిడిఓలు, తహశీల్దారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో జరిగిన తుఫాను నష్టాలపై ఖచ్చితమైన నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కల్వర్టులు, రోడ్డులు దెబ్బతింటే వెంటనే పునరుద్దరణ పనులు చేయాలని సూచించారు. పునరుద్దరణ పనులు చేయకపోతే ప్రమాదాలు, నష్టాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. రవాణాకు ఎటువంటి అంతరాయం ఏర్పడకుండా ట్రాఫిక్ క్రమబద్దీకరించాలని చెప్పారు. ఎంపిడి ఓలు, తహశీల్దారులు సచివాలయం సిబ్బంది సమన్వయంతో పనులు చేయాలన్నారు. ఇళ్లు, వ్యవసాయ, ఉద్యాన పంటలు, పశువుల నష్టంపై నివేధికలు సమర్పించాలని సూచించారు. మోటరు పంపులను అద్దెకు తీసుకుని నీటినిల్వలు తొలగింపు చర్యలు చేపట్టాలని, అవసరమైన నిధులు విడుదల చేస్తామన్నారు. జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.నంద్ మాట్లాడుతూ జిల్లాలో వరి పంటలు సుమారు 600 హెక్టార్ల వరకు నష్టం జరిగి ఉంటుందని అంచనా వేశామన్నారు. పత్తి 250 హెక్టార్ల వరకు నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. రాజ్మా పంటలను నష్ట అంచనాలు వేస్తున్నామని అన్నారు. జిల్లా ఉద్యాన వన అధికారి ఎ.రమేష్ కుమార్ రావు మాట్లాడుతూ దుంబ్రిగుడ, అరకు, అనంతగిరి మండలాల్లో కూరగాయలు సాగు చేస్తున్నారని వర్షాలు తగ్గిన తరువాత అంచనాలు తయారు చేస్తామని చెప్పారు. చింతూరు డివిజన్లో 50 ఎకరాల వరకు మిర్చి పంట దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడిఏ పిఓలు వి.అభిషేక్, సూరజ్ గనోరే, చైతన్య, వ్యవసాయాధికారులు, ఉద్యాన వన అధికారులు, తహశీల్దారులు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## హాయగ్రీవపై ఆర్థిక లావాదేవీలు జరపొద్దు!

విశాఖపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

విశాఖ శివార్లలోని ఎండాడలో అనాధలు వృద్ధుల కోసం కేటాయించిన 12.51ఎకరాల హాయగ్రీవ భూములకు సంబంధించి ఏపీ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఆ భూముల లావాదేవీలపై పలు ఆరోపణలు గుప్పిస్తూ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ టీడీపీ మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే ఆ భూ కేటాయింపు రద్దుకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఇచ్చిన నివేదికపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో రెండు నెలల్లో తెలియజేయాలని హైకోర్టు సూచించింది అప్పటి వరకు హయాగ్రీవ భూములు విషయంలో ఎలాంటి ఆర్థిక లావాదేవీలూ జరపొద్దని ఈ సందర్భంగా హైకోర్టు ఆదేశించింది.

## అల్లూరి జిల్లాలో తుఫాన్ బీభత్సం

### -కొట్టుకుపోయిన వరి పంట పొలాలు- వేలాది ఎకరాల్లో పంటకు నష్టం

### -గిరిజన గ్రామాలకు తెగిపోయిన రవాణా వ్యవస్థ



పాడేరు,డిసెంబర్6,ప్రభాతవార్త:

మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో అల్లూరిసీతారామరాజు జిల్లాలో 22 మండలాల్లో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుసు ్తన్న భారీ వరా ్షలతో జనసీవనం స్తంభించుకుపోగా ఏజెన్సీలో చేతికి అందివస్తున్న వరి పంట నీటమునిగి రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది.ఏజెన్సీ ప్రాంతంలో ఏ మండలం చూసినా. ఏ గిరిజన గ్రామం చూసినా ఏ పంట పొలాలు చూసినా ఏ వాగులు, వంకలు,ప్రధాన గెడ్డలను చూసినా ఎటు చూసినా వర్షం నీరు విలయతాండవం ఆడుతూ వర్షపు నీరు పరవళ్లు తొక్కుతూ సాగుతుంది.వరి పంట చేతికి వచ్చి కోతలు కోయడానికి సిద్దంఅవుతున్న గిరిజన రైతులకు ఈ తుఫాన్ చేదు అనుభవం మిగిల్చింది.కోతకు సిద్దంగా ఉన్న వరిపంట కోయడానికి సన్నాహాలు అవుతున్న గిరిజన రైతులకు వర్షాలతో కళ్లముందే పొలాల్లో వర్షపు నీరు పొంగి ప్రవహిస్తూ వరి పంట కొట్టుకుపోతుండటంతో రైతు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాడు.అలాగే పంటను కోసి నూర్పు కోసం



కలాల్లో ఉంచిన వరి కంకెలు ఈ వర్షాలకు పూర్తిగా తడిచి ముద్దయి ఉన్నారు.అలాగే నూర్చిన దాన్యాన్ని బస్తాల్లో నింపడానికి సిద్దంగా ఉన్న సమయంలో తుఫాన్ ప్రభావం కారణంగా భారీ వర్షాలు కురవడంతో గత్యంతరం లేక టార్పాలను మూసిన కలాల్లో కుండపోతగా వర్షం కురవడంతో దాన్యం తడిచి వాటిపై నుంచి వర్షపు నీరు ప్రవహిస్తూ ఉండటంతో రైతులు ఏడాది పాటు కష్టపడి పండించిన వరి చూతికి అందకుండా నీటి పాలు కావడంతో రైతులు తమకు దిక్కెవరంటూ లబోధిబో మంటూ కన్నీటిపర్వం అవుతున్నారు.వరిపంట పొలాల్లో వర్షపు నీరు గెడ్డలా ప్రవహిస్తూ పంటను కొట్టుకు పోవడం మన్యంలో కనిపిస్తున్నాయి.అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీ వ్యాప్తంగా నే కాకుండా జిల్లా వ్యాప్తంగా వరి పంట వర్షాలకు కొట్టుకుపోయి వేఉలా ఏకరాల్లో పంట నష్టం వాటిల్లి ఉంటుందని పలువురు అంచనా వేస్తున్నారు.ఏజెన్సీలో మూడు రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షానికి వరి.రాగి,మిరప,అకటి పంటలతో పాటు వివిద పంటలు కూడా రైతులు తీవ్రంగా నష్టపోయారు.వరితో పాటు పాడేరు మండలం తుంపాడ,రాములపుట్టు తదితర ప్రాంతాల్లో చెరుకుపంట పూర్తిగా నష్టం వాటిల్లింది.మన్యంలో మిచౌంగ్ తుఫాన్ ప్రబావంతో రైతులకు ఎనలేని నష్టం మిగిల్చింది.అంతేకాకుండా రహదారులు.కల్వర్లు,ర్యాంప్‌లు దెబ్బతినగా కొన్ని చోట్ల విద్యుత్ స్థంబాలు,చెట్లు నేలకొరిగాయి.అలాగే కొన్ని గ్రామాల్లో ఇళ్లే కూలిపోయి గిరిజనులు నష్టపోయారు.ఈ తుఫాన్ ప్రభావం మరో రెండు రోజులు పాటు ఇదేవిదంగా వర్షాలు పడటం కొనసాగితే మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆందోళనలు చెందుతున్నారు,నీటమునిగిన వరి కంకెలను చూస్తూ కన్నీటి పర్వంతమవుతున్న రైతులు.. అలాగే బస్తాలకు ఎత్తడానికి సిద్దంగా ఉన్న ధాన్యం వర్షం కారణంగా వీలుపడకపోవడంతో తడిచి ముద్దఐన దాన్యాన్ని చూసి బోరున విలపిస్తున్న గిరిజన రైతుల దృశ్యాలు మన్యంలో దర్శనం ఇస్తున్నాయి.



**40 గిరిజన గ్రామాలకు తెగిన రాకపోకలు**

మిచౌంగ్ తుఫాన్ ప్రభావం కారణంగా గత మూడు రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షానికి పాడేరు మండలం ఈరడాపల్లి పంచాయితీ బొక్కెళ్లు,గొందెలి,కొత్తూరు గ్రామాలకు మధ్యలో ఉన్నకల్వర్టు పై నుంచి ప్రమాదకరంగా ఉదృక్తంగా మత్స్య గెడ్డ ప్రవహిస్తూ ఉంది.దీంతో సుమారు 40 గిరిజన గ్రామాలకు రావకపోకలు నిలిచిపోయాయి.అంతేకాకుండా అధిక వర్షాలు,వరదలు,తుఫాన్ వచ్చినా ఈ మత ్స్యగెడ్డ పొంగి ప్రవహిస్తూ తరుచూ గ్రామాలకు రాకపోకలు తెగిపోయి నానా ఇబ్బందులు పడుతుంటామని అయితే ఈ తుఫాన్‌కారణంగా వంతెన పూర్తిగా ద్వంసం అయిపోయి ఉంటుందని తక్షణమే ఈ వంతెనపై రాకపోకలు జరిగేలా పెద్ద వంతెనను నిరి ్మంచి ప్రభుత్వం ఈ ప్రాంత గిరిజనులకు న్యాయం చేయాలఅని ఎప్పుడు వర్షం వచ్చినా వంతెన పొంగి ప్రవహించడంతో సుమారు 40 గ్రామాలకురాకపోకలు స్తంభించుకుపోతాయని వరద ఉదృతి తగ్గిన తర్వాత గ్రామాలకు రాకపోకలు జరుగుతాయని కొత్తూరు గ్రామ పంచాయితీ వార్డు మెంబర్ రామలింగం పేర్కొన్నారు.

## రాజ్యాంగ విలువలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తూట్లు

### సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణమూర్తి

విశాఖసిటీ, డిసెంబర్ 6, ప్రభాతవార్త




రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించిన రాజ్యాంగ విలువలకు తూట్లు పొడుస్తూ కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు పరిపాలన సాగిస్తున్నారని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి. సత్యనారాయణ మూర్తి ఆరోపించరు. అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక ఎల్ఐసి కూడలిలో అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జె.వి. సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగంలో అనేక సూత్రాలను ప్రతిపాదించారని వాటిని అమలు చేయాల్సిన పాలకులు వాటికి తూట్లు పొడుస్తూ పరిపాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి ఎం. పైడిరాజు,కార్యవర్గ సభ్యులు ఎ. విమల, జిఎస్‌జె అత్యుతరావు, ఎస్‌కె రహమాన్, సీఎన్ క్షేత్రపాల్ , ఎం.మన్మథరావు, జె.రామకృష్ణ, ఎన్.అప్పన్న, జి.కాసులరెడ్డి, విజ్ఞానంద్, రాంప్రభు, ఎం.శ్రీనివాసరావు, బి.అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## డా.బి.ఆర్.అంబేద్కర్‌కు ఘన నివాళి

పెదబయలు, డిసెంబర్ 6, ప్రభాతవార్త

డా.బి.ఆర్ అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తున్న సంఘ నాయకులు, మండల కేంద్రంలో బుధవారం డా.అంబేద్కర్ 77వ వర్ధంతి సంఘం అధ్యక్షులు సిహెచ్ భీమసుందర్ రావు బంశెప్ జాతీయ ఉపాధ్యక్షుడు ఆధ్వర్యంలో భీమ్‌రావు అంబేద్కర్‌కు ఘనమైన నివాళులు అర్పించారు. ముందుగా గిరిజన ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు మర్రిచెట్టు అప్పారావు జ్యోతి ప్రజవలన చేశారు. అనంతరం బాబాసాహెబ్‌కు పూలమాల వేసి ఘనమైనా నివాళులు అర్పించారు. ఆయన భారత దేశానికీ చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు జె.రవిబాబు, పంచాయితీ కార్యదర్శి పలసి తిరుపతిరావు టీచర్ ఎస్.మత్స్యలింగం పలసి కొండబాబు కూడా జానకిరాం గణపతి మాస్టారు ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబా సాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి

మాధవధార, డిసెంబర్ 6, ప్రభాతవార్త



నేడు బాబా సాహిల్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఉప రవాణా కమీషనర్ విశాఖపట్నం వారి కార్యాలయంలో ఆయన చిత్రపటమునకు పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డి.టి.సి రాజ రత్నం మాట్లాడుతూ నేడు బాబా సాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఆయనని స్మరించుకోవడం ఎంతో అవసరమని గొప్ప సంఘ సంస్కర్తగా, భారత రాజ్యాంగం నిర్మాతగా, బలహీన, వెనకబడిన వర్గాలకే కాకుండా, ప్రతి ఒక్క కుల మత జాతికి మేలు చేకూరేలా భారత రాజ్యాంగాన్ని రచించారని, దేశానికి న్యాయ శాఖ మంత్రిగా బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించారని వారిస్ఫూర్తి మనకు ఎంతో అవసరమని తెలిపారు. అనంతరం చిత్ర పటమునకు పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రములో ఆర్.టి.ఓ ఆర్.సి.ఎచ్, శ్రీనివాస్, ఇందార్జి ఆర్.టి.ఓ ఐ.వేణుగోపాలరావు, ఎఓలు ఐ.రఘుబాబు, జి.విమల, జి.కోటేశ్వర రావు, డి.కరుణాకర్, కార్యాలయ సబ్బంది పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావంతో కూలుతున్న ఇళ్ళు

ఎస్.రాయవరం, డిసెంబరు 6, ప్రభాతవార్త



మిచౌంగ్ తుఫాను ప్రభావంతో గడచిన రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాలలో శిధిలావస్థకు చేరిన ఇళ్ళు కూలుతున్నాయి. బుధవారం ఉదయం అందిన సమాచారం మేరకు కొరుప్రోలు గ్రామం బిసి కాలనీలో గుంద్రోజు సత్యన్నారాయణ నివాసం ఉంటున్న పెంకుటిల్లు ఓ భాగం కూలిపోయిందనే సమాచారం మేరకు స్థానిక వీఆర్వో వి శ్రీధర్ వెళ్ళి సురక్షిత ప్రాంతానికి లేదా పునరావాస కేంద్రానికి వెళ్ళాలని సూచించారు. పెదగుమ్ములూరు గ్రామానికి చెందిన గుత్తుర్తి రమణకు చెందిన పెంకుటిల్లు కూలిపోగా వీఆర్వో శ్రీధర్ వెళ్ళి పరిశీలించి ఉన్నతాధికారులకు తెలియపరిచారు.

## వరద ముంపులో పంటపొలాలు, గ్రామాలు

ఎస్.రాయవరం, డిశంబర్ 6, ప్రభాతవార్త



గడచిన రెండురోజులుగా కురుస్తున్న కుండపోత వర్షానికి మండలంలోని పలు గ్రామాలలో పంట పొలాలు గ్రామాలు వరద ముంపుకు గురయ్యాయి. బుధవారం ఉదయానికి మిచౌంగ్ తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాలకు చినగుమ్ములూరు, తిమ్మాపురం, కొరుప్రోలు, పెదఉప్పలం, ఎస్ రాయవరం తదితర రెవెన్యూ గ్రామాల పరిధిలోని వరి పంట వరదనీటిలో చిక్కుకుని ముంపునకు గురైంది. ఎక్కడ నీరు అక్కడ నిలిచిపోవడంతో చేతికొచ్చిన పంట వరద ముంపునకు గురి కావడంతో రైతాంగానికి తీరని నష్టం వాటిల్లడంతో లబోదిబోమంటున్నారు.

### పల్లపు గ్రామాలకు రహదారి బంద్...

మండలంలోని పల్లపు గ్రామాలైన లింగరాజుపాలెం, వెంకటాపురం, పిట్లపాలెం, కర్రివానిపాలెం గ్రామాలకు రహదారి బంద్ అయింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఎగువ నుండి వస్తున్న వరదనీటితో మండల కేంద్రమైన ఎస్ రాయవరం గ్రామం నుండి లింగరాజుపాలెం మధ్యనున్న బ్రిడ్జి పైకి భారీగా వరద నీరు పారుతుండడంతో రహదారి బంద్ అయింది. ముంపు గ్రామాలలో సహాయక చర్యలు తక్షణం చేపట్టే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దాం

### గాజువాక బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు

గాజువాక, డిసెంబర్6, ప్రభాతవార్త



నియోజకవర్గంలోని పాతకర్నవానిపాలెం భాజపా కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగ బుధవారం నియోజక వర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ భారత తొలి న్యాయశాఖ మంత్రి, బహుముఖ ప్రజ్ఞాశాలి డా.బీఆర్ అంబేడ్కర్ అడుగు జాడల్లో ప్రధాని మోదీ నడుస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతి భారతీయుడికి ఓటు హక్కు, మహిళలకు సమానత్వ హక్కు కల్పించిన గొప్ప మేధావి డా.బి.ఆర్ అంబేడ్కర్ అని ఆయన ఆశయాలకు అనుగుణంగా అందరూ పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో మహిళామోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి.రోహిణి, ఉత్తరాంధ్రా ఇంచార్జ్ కట్ట పద్మ, సీనియర్ నాయకులు బాబా శ్రీను, జిల్లా కార్యదర్శి బొండా ఉప్పలరాజు, మండల అధ్యక్షులు గుణాపు శంకరరావు, కోసూరు తాతారావు, వార్డు అధ్యక్షులు శ్రీధర్ ఈశ్వరరావు, వెంకట్రావు, రంజిత్, రామస్వామి, రామునాయుడు, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్

గాజువాక,డిసెంబర్ 6,ప్రభాతవార్త



భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా జీవీఎంసీ 62వ వార్డులో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి నీలాపు జోగి ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్ ఏడు గుళ్లు సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నీలాపు జోగి మాట్లాడుతూ అతి పెద్ద ప్రజాస్వామ్యం గల మన భారతదేశంకు రాజ్యాంగాన్ని రచించి అట్టడుగు కులాలకు ప్రాధాన్యత కల్పించిన మహోన్నత వ్యక్తి డా.బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 62వ వార్డు తెదేపా అధ్యక్షులు మజ్జి మాణిక్యాలరావు, దొప్ప సన్యాసిరావు, చంద్రశేఖర్ దిలీప్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ దృష్టికి 65వ వార్డు ప్రధాన సమస్యలు

గాజువాక, డిసెంబర్ 6,ప్రభాతవార్త



జీవీఎంసీ 65 వ వార్డులోని ప్రధాన సమస్యలపై నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారికి వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు బుధవారం వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా శివాజీ రావు నగర్ మీదుగా 12 గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించే దారిలో ప్రధాన గెడ్డపై ఉన్న కల్వర్టును ఆధునీకరించాలని అందుకు గాను అంచనాలు రూపొందించి నిధులు మంజూరు చేయాలని కోరారు. వార్డులోని అన్ని కోలనీల వాడుక నీరు, వర్షం నీరు ఈ గెడ్డనుంచి పారుతుందని, ఇటీవల కల్వర్టు పూర్తిగా దెబ్బతినడం వలన రాకపోకలు సాగించే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతంలోనూ ఈ సమస్యను కౌన్సిల్ దృష్టికి తీసుకు వచ్చినట్లు గుర్తు చేశారు. సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారని కార్పొరేటర్ తెలిపారు.

## సరగడం పత్నిరావు చేతుల మీదుగా బాలింతలకు పౌష్టికాహారం అందజేత

గాజువాక డిసెంబర్ 6,ప్రభాతవార్త



పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 60 వ వార్డు పరిధి అశోక్ నగర్ అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం నగర వైకాపా ప్రధాన కార్యదర్శి సరగడం పత్ని రావు సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ముందుగా అంగన్వాడీ విద్యార్థిని విద్యార్థుల తో పాటు బాలింతలకు కూడా పౌష్టికాహారాన్ని ఆయన చేతుల మీదుగా అందజేసి విద్యార్థిని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాలలో మారిపోయిన ఏపీ ప్రభుత్వం చేయదలిన సంక్షేమ పథకాలను జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రాల లో విద్యార్థులతో పాటు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారంలో భాగంగా (గుడ్డు, రాగి సంకటి, చెక్కి, బెల్లం, రాగి పిండి అటుకులు, ఖర్జూరం, పాలు తదితర సామాగ్రి అందజేయడం ఎంతో ఆనంద కరమైన విషయమని అన్నారు. ఈ సంక్షేమ పథకంలో ఎక్కడ రాజీ పడకుండా ప్రతినెల క్రమం తప్ప కుండా అందించడంతో రాష్ట్ర ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పద్మ, సచివాలయ కన్వీనర్లు కె కామాక్షి, సుబ్బలక్ష్మి, పి అప్పా, ఆర్ రాజేశ్వరి, పీ కనకమాలక్ష్మి, కన్వీనర్ రైట్స్ ఉత్తరాంధ్ర జిల్లాల యూత్ కోఆర్డినేటర్ డిజి మనోహర్ పాల్గొన్నారు.

## సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి



రంపచోడవరం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

ఏజెన్సీలోని గిరిజన యువతీయువకులు సివిల్ సర్వీసెస్, గ్రూప్-1, గ్రూప్ 2 ఉద్యోగాల శిక్షణ కొరకు రెండవ లెవెల్ పరీక్షలో ఉత్తీర్ణత అయినటువంటి 120 మందిలో మొదటి రోజు 38 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని రంప చోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వారిఛాంబర్లో సివిల్ సర్వీసెస్, గ్రూప్ 1, గ్రూప్ 2, ఉద్యోగాల శిక్షణ కొరకు రెండవ లెవెల్ పరీక్షలో ఉత్తీర్ణత పొందినటువంటి రంపచోడవరం, మారేడుమిల్లి, దేవీపట్నం మండలాలకు సంబంధించిన మొదటిరోజు 38 మంది యువతి యువకులకు కమిటీ ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రంప చోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే మాట్లాడుతూ ఏజెన్సీలోని గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన గిరిజన యువతి యువకులు సివిల్ సర్వీసెస్, గ్రూప్1, గ్రూప్2, ఈ ప్రాంతం నుండి ఉద్యోగాలు సాధించే విధంగా రెండుసార్లు అర్హత పరీక్షలు నిర్వహించి ఈ పరీక్షలలో ఎక్కువ మార్కులు వచ్చిన వారిని ఇంటర్వ్యూలకు పిలిచి అదేవిధంగా ఇంటర్వ్యూలో కూడా ఎక్కువ మార్కులు వచ్చిన వారిని తొమ్మిది నెలలపాటు అర్హత సాధించిన యువతీ యువకులందరినీ నిబంధనల ప్రకారం శిక్షణ ఈనెల 15వ తారీకు నుండి రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్లో అనుభవజ్ఞులతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు అదేవిధంగా ఈ ఇంటర్వ్యూలు మొత్తం మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా మొదటి లెవెల్,రెండో లెవెల్, ఇంటర్వ్యూలో ఉత్తీర్ణత అయినటువంటి యువతి యువకులు ఈ శిక్షణ సద్వినియోగం తీసుకోవాలని ఆయన అన్నారు. ఇంటర్వ్యూ కమిటీ ఏపీవో జనరల్ సిహెచ్.శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాన్ రాజ్, ట్రైనింగ్ డిటి డబ్ల్యూ ఓ తేజస్విని. తదితరులు పాల్గొన్నారు.

## మిచాంగ్ తుఫాన్ కారణంగా నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

### పంపిణీ చేస్తున్న నాగవరం ఎంపీటీసీ శ్రీనివాసరావు



మునగపాక, డిసెంబర్ 6, ప్రభాతవార్త

రాష్ట్రంలో మిచాంగ్ తుఫాన్ వల్ల ఎడతెరిపిలేని వర్షాలు పడుతున్నాయి. యలమంచిలి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ సుందరపు విజయ్ కుమార్ సూచనల మేరకు మండలంలో తోటాడ గ్రామంలో తుఫాన్ కారణంగా ఇల్లు పైకప్పు నుండి నీరు రావడం, కొన్ని కమ్మల పాకలు ధ్వంసం అవ్వడం జరిగిందని విషయం తెలుసుకున్న నాగవరం ఎంపీటీసీ పాలిపిని శ్రీనివాసరావు బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పేదలకు జనసేన పార్టీ ఎల్లపుడు అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తోటడా జనసేన గ్రామశాఖ అధ్యక్షులు కుమార్, ఆదారి ప్రసాద్, టీడీపీ నాయకులు దొడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 104 వైద్య సేవలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోండి

### గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు



మునగపాక, డిసెంబర్ 6, ప్రభాతవార్త

గ్రామాల్లో 104 వాహనాలు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందించే వైద్య సేవలను గ్రామస్తులు అందరూ సద్విని యోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూక రాజు కోరారు. మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో బుధ వారం 104 వాహనం ద్వారా వైద్య సేవలను మునగపాక పీహెచ్సీ ఆధ్వర్యంలో నిర్వహించారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిచాంగ్ తుఫాన్‌తో రైతన్న కుదేలు...

### తుఫాను తాకిడికి కూలిన చెట్లు.. పొంగిన గెడ్డలు.. నిండిన చెరువులు.. నీట మునిగిన వరి పంట

గొలుగొండ, డిసెంబర్ 6, ప్రభాతవార్త



మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రైతన్న అతలాకుతలమయ్యాడు. చేతికొచ్చిన పంట నేలకొరికి నీట మునిగి రైతుకు కన్నీరు తెప్పిస్తుంది. భారీ వర్షాలతో ఇంటి నుంచే బయటికి రాలేని స్థితిలో ఉన్న ప్రజలు తమ వ్యవసాయాలు కళ్ళముందే నాశనం అవుతుంటే ఏమి చేయాలో తెలియక ఆకాశం వైపు దిగాలుగా చూస్తున్నారు. ఇంతటి విపత్కర పరిస్థితుల నుండి రైతన్న కోల్పోవడం అసాధ్యమని పలువు రైతులు వాపోతున్నారు. వందల ఎకరాల్లో పంట నేలకొరిగి నీట మునిగి దర్శనం ఇస్తుంది. ఇక మూడు రోజులుగా కురుస్తున్న వర్షా భావంతో మండలంలో ఉన్న అన్ని గెడ్డలు, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. చెరువులు పూర్తిస్థాయిలో నుండి గట్లను తాకుతున్నాయి. వర్షాలకు గాలి కూడా తోడు అవడంతో అక్కడక్కడ చెట్లు నేలకురుగాయి. నర్సీపట్నం నుంచి కృష్ణదేవిపేట వచ్చే రోడ్లో ఆరిలోవ అటవీ ప్రాంతంలో భారీ టేకు చెట్టు రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో బుధవారం ఉదయం నుండి తొమ్మిది గంటల వరకు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. స్పందించిన పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులు తక్షణ చర్యలుగా జెసిబిని రప్పించి రోడ్డు కట్టంగా పడిపోయిన చెట్టు తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా ఏర్పాటు చేశారు. ఇక రైతన్న కష్టాలను ప్రభుత్వమే తీర్చాలని జరిగిన నష్టాన్ని ఎంత త్వరగా అంచనా వేసి అంత త్వరగా ఊరట కలిగిస్తే రైతన్న కోలుకునే అవకాశం ఉందని పలువురు రైతులు కోరుతున్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో పంటలు ఓమోస్తారు నుండి భారీ స్థాయిలో దెబ్బతిన్నాయి. తుఫాన్ ప్రభావంపై రెవెన్యూ పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సిబ్బందిని అప్రమత్తం చేస్తూ మూడు రోజులు పాటు కార్యాలయానికి పరిమితమయ్యారు. తహశీల్దార్ ఆనంద్‌రావు తమ సిబ్బందిని అన్ని గ్రామాల్లో సిద్ధంగా ఉంచి ప్రతి సమాచారాన్ని సేకరించారు. వరిచేలు మొత్తం నేలకొరకడంతో వాటి పైనుండి వర్షం నీరు ప్రవహించింది. కొన్ని ప్రాంతాల్లో కోసి పనులపై ఉన్న చేను తడిచి ముద్దగా మారింది. ఇక సహాయక చర్యలే ముమ్మరం చేసి ఆదుకోవాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

## వర్షాలకు ప్రజల అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై ఉపేంద్ర

గొలుగొండ, డిసెంబర్ 6, ప్రభాతవార్త



తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కృష్ణాదేవిపేట ఎస్ఐ ఉపేంద్ర సూచించారు. ఈ మేరకు స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల వెంట ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి సూచనలను పాటించాలని కోరారు. వర్షాలకు నీటి ప్రవాహాలు పెరిగి ప్రవహిస్తున్నాయని వాటి సమీపంలో ఎవరు అని ఆదమరిస్తే విలువైన ప్రాణంతో పాటు కుటుంబం కూడా ఆసరా కోల్పోతుందని అన్నారు. మీ చుట్టుపక్కల ప్రాంతాల్లో గెడ్డలు, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయని వాడి దరికి వెళ్ళవద్దని వెళ్లి ప్రమాదానికి గురి కావద్దన్నారు. వీటితోపాటు విద్యుత్ శాఖ అధికారులు కూడా విని యోగదారులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. ప్రజలు వర్షాలు కురుస్తున్న సమయంలో గ్రామాల్లో ఉన్న విద్యుత్ స్తంభాలను తాకడం గానీ, వాటిని ముట్టుకోవడం గానీ చేయవద్దని, ఇళ్ల వద్ద స్విచ్చులను తాకేముందు చేతులకు తడి లేకుండా చూసుకోవాలన్నారు. మీ సమీప ప్రాంతాల్లో ఎక్కడైనా వైర్లు గాని, విద్యుత్‌కి సంబంధించిన మరే ఇతర పరికరాలను తాకేముందు ఒక్కసారి పరిశీలించుకొని జాగ్రత్త వహించాలన్నారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు డిమాండ్



చోడవరం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

మిచౌంగ్ తుఫాన్‌తో ఆంధ్రప్రదేశ్‌లో రైతులు పంట నష్టం జరిగి బాధపడుతున్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతంలో వరి పంట అంతా తుఫాన్‌కి వరి పంట మొత్తం మునిగిపోయి ఎంతో నష్టపోయారు. రైతులు అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం చోడవరం గండి కాలనీ దగ్గర ఉన్నటువంటి వరి పంటలను అలాగే సింహాద్రిపురం రోడ్లో ఉన్నటువంటి పంట పొలాలను రేవళ్ల గ్రామంలో మునిగినటువంటి పంట పొలాలను పరిశీలించారు. రైతులు పండించిన పంట అంత నేల పాలు ఆయింది. దీనికి ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతుకు ఎకరానికి రూ.25వేలు చొప్పున ప్రతీ రైతు కుటుంబాన్ని ఆదుకొని నష్టపరిహారం ఇప్పించాలని ప్రభుత్వాన్ని తెలుగుదేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని కె.ఎస్ఎన్ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లునాయుడు, ఎక్స్ ఎంపీపీ గూనూరు పెదబాబు తెలిపారు. రైతులు తెలుగుదేశం పార్టీ వార్డ్ మెంబర్లు ఎక్స్ వార్డ్ నెంబర్లు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముసురు తెచ్చిన ముప్పు....

పీఎం పాలెం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన మిఛాంగ్ తుఫాన్ వలన జీవీఎంసీ జోన్-2 మధురవాడ 5వ వార్డ్ పరిధిలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో కార్పొరేటర్ మొల్లిహేమలత ఆదేశాలతో ఆమె తండ్రి టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లిలక్ష్మణరావు పర్యటించారు. మారికవలస జంక్షన్ శారదనగర్‌లో పల్లా గోపాలం చిన్నమ్మలు, సాకేటి కృష్ణ పుష్ప, వారికి చెందిన నివాస గృహాలు కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాల కారణంగా క్రింద మట్టి తొలచుకుని పోయి కూలడానికి సిద్ధంగా ఉంది. పై వరుసలో ఉండే గృహాలు క్రింది వరుసలో ఉండే నివాసాలపై పడే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా అక్కడ నివాసాలు ఉంటున్న ప్రాంతం కొండవాలు ప్రదేశం అవ్వడం కారణంగా పడుతున్న భారీ వర్షానికి మట్టి క్రిందికి జారిపోవడం జరిగింది.ఈ విషయాన్ని కార్పొరేటర్ మొల్లి హేమలత జీవీఎంసీ అధికారులకు తెలియపరచగా జి.వి.ఎమ్.సి పబ్లిక్ వర్క్స్ ఈ.ఈ.శాంతి రాజు, వర్క్ ఇన్‌స్పెక్టర్ అప్పలరెడ్డి, వి.ఆర్.ఓ.పూర్ణ, సచివాలయ సెక్రటరీలు బుధవారం ఆప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని చూశారు. సత్వరచర్యలు చేపట్టడంలో భాగంగా ముందుగా కొండచర్యలు జారిన చోట రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపడతామని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అధికారులు తెలిపారు. వర్షాలు విపరీతంగా కురుస్తున్న కారణంగా ఏ సమయంలోనైనా ప్రమాదం జరగవచ్చునని తెలిపారు. ప్రస్తుతం అక్కడ నివాసం ఉంటున్న వారు సురక్షిత స్థలాలకు వెళ్లాలని కోరారు. ఈపర్యవేక్షణలో మొల్లి లక్ష్మణరావు, ఆనందరావు, దేవర శివ,భారతి సచివాలయ ఎమ్యూనిటీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్‌కు ఘన నివాళి

పీఎం పాలెం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

డా.బాబా సాహెబ్ అంబేద్కర్, భారత రాజ్యాంగ కర్త వారి వర్ధంతి సందర్భంగా స్థానిక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ జోన్-3 మధుర వాడ కార్యాలయమునందు పోలాకి శ్రీనివాసరావు ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ వారి ఆధ్వర్యంలో ఇతర విద్యుత్ అధికారులు విద్యుత్ సిబ్బంది హాజరై ఘనంగా నివాళులు అర్పించారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా టీవీ పేషెంట్లకు పోషకాహార ప్యాకెట్లను నేషనల్ హెల్త్ మిషన్ సెంట్రల్ అసిస్టెంట్ డైరెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. సెంట్రల్ ఎన్‌హెచ్ఎం అసిస్టెంట్ డైరెక్టర్ డా.అనురాధ పౌష్టిక ఆహారం ప్యాకెట్స్‌ను ఇవ్వడం జరిగింది. డాక్టర్స్ సూపర్‌వైజర్లు అలాగే టీవీ ల్యాబ్ సూపర్‌వైజర్ వి.బ్రహ్మం, రమణ, సురేసు హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా.గంగునాయుడు హాజరయ్యారు.

## భారీగా జాతీయ రహదారిపై వర్షపు నీరు.. తాత్కాలికంగా రహదారి మూసివేత

యలమంచిలి, డిసెంబర్ 6, ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో మండలాల్లో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలు బుధవారం తెల్లవారుజాము నుంచి భారీ వర్షాలతో శేషుగెడ్డ పాత జాతీయ రహదారిపై నుంచి వరద నీళ్లు ప్రవహించడంతో యలమంచిలి పట్టణంలోకి పట్టణం నుంచి అనకాపల్లి వైపు వెళ్లే రహదారిని అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. శేషుగెడ్డ వరద ఉధృతి తగ్గిన తర్వాత రాకపోకలు అనుమతి ఇస్తామని అధికారులు గెడ్డ పక్కనున్న ఫైర్ ఆఫీస్ కాలనీకి వరద నీరు చేరడంతో నివాసముంటున్న గృహాల్లోకి వరద నీరు లోపలికి వెళ్లడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. యలమంచిలి పట్టణంలో కొత్తపేట కాలనీలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రధమ చికిత్స అందిస్తున్నారు. యలమంచిలి పట్టణంలో గాంధీనగర్ జలాల్ వీధి తులసి నగర్ కొత్తపేట ధర్మవరం కాలనీలోకి వర్షపు నీరు భారీగా చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితి నెలకొంది వాటి అధికారులు ఎప్పటికప్పుడు కాలువల వద్ద ఉన్న చెత్తను తొలగించే ఏర్పాట్లు చేస్తున్నారు ఎప్పటికప్పుడు తహశీల్దార్ రాణి అమ్మాజీ మున్సిపల్ కమిషనర్ కొండలరావు శేషు గెడ్డ రోడ్డుపై నుంచి వరద నీరు ప్రవహించడంతో స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రామకుమారి ఎంపీపీ గోవింద్ స్వయంగా అక్కడ పరిస్థితిని పర్యవేక్షించారు. తగ్గిన తర్వాతే వాహనాలు రాకపోకలకు అనుమతించాలని అధికారులు కోరారు. యలమంచిలి నుండి రామరాయుడుపాలెం వెళ్లే గడ్డ కొద్ది భాగం కొట్టుకపోవడంతో అటుగా రాకపోకల నిలిపివేశారు. పట్టణంలో జూనియర్ కాలేజీ గ్రౌండ్ వాట్సాప్ నీటితో నిండిపోవడం పట్టణంలో పలు కాలనీలో భారీ వర్షం నీటితో నిండిపోయాయి.

## ఏటికొప్పాకలో నీట మునిగిన పంటలు



యలమంచిలి, డిసెంబర్ 6, ప్రభాతవార్త

యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో తుఫాను వలన పంటలు నీటి మునిగిన ప్రాంతాలలో బుధవారం ఎంపీపీ గోవింద్ స్పెషల్ ఆఫీసర్ చాముండేశ్వరి నాథ్ ఎమ్మార్వో రాణి అమ్మాజీ పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి రాము అధికారులకు ఎంపీపీ గోవింద్‌కు తుఫాను వల్ల పంట నష్టపోయిన ప్రాంతాలను చూపించారు. వీరితోపాటు ఎంపీటీసీ అచ్చినాయుడు చలపతి తదితరులు పాల్గొన్నారు.

## తుపాన్ కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర

నర్సీపట్నం(నాతవరం), డిసెంబర్ 6, ప్రభాతవార్త



మిచౌంగ్ తుపాన్ కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర డిమాండ్ చేశారు. బుధవారం నాతవరం మండలంలోని నాతవరం, గుమ్మిడుగొండ, గునుపూడి, మన్యపురట్ల, చెర్లోపాలెం తదితర ప్రాంతాల్లో తుపాన్ కారణంగా నీట మునిగిని వరి పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ తుపాన్ కారణంగా నర్సీపట్నం నియోజకవర్గంలో వరి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి ఉందన్నారు. ముఖ్యంగా తాండవ జలాశయంపై ఆధారపడ్డ పంటలు ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా నీరు అందక తీవ్ర నష్టపోయారని, ఇప్పుడు తుపాన్ కారణంగా పండిన కొద్ది పాటి పంట కూడా నష్టపోయింన్నారు. స్థాని ఎమ్మెల్యే, అధికారులకు ముందస్తు ఆలోచన లేకపోవడంతోనే ఈ నష్టం జరిగిందన్నారు. తక్షణమే రైతులకు ఎకరానికి 20వేల నష్టపరిహారం చెల్లించాలి ఆదుకోవాలన్నారు. అదే విధంగా వర్షాలకు నియోజకవర్గంలో పలు మండలాల్లో వర్షాలకు ఇళ్లు దెబ్బతిన్నాయని, వారిని కూడా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, సీనియర్ నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు.

## దొంగ ఓట్ల కోసం మాట్లాడే అర్హత అయ్యన్నకు లేదు



### నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త

దొంగ ఓట్ల కోసం మాట్లాడే అర్హత అయ్యన్నకు లేదని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆరోపించారు. విశాఖ, రోలుగుంట మండలం బుచ్చింపేటలోను, తూర్పు గోదావరి జిల్లా అల్లిపూడి, రౌతులపూడి ప్రాంతాల్లో ఉన్న తన కుటుంబ సభ్యులందరిని నర్సీపట్నం నియోజకవర్గంలో దొంగ ఓట్లుగా నమోదు చేయించారని, వీటిపై దర్యాప్తు చేసి తొలగించాలని బుధవారం నర్సీపట్నం ఆర్డీవో జయరాంకు ఎమ్మెల్యే ఫిర్యాదు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దొంగ ఓట్ల గురుంచి నాపై ఆరోపణలు చేయడానికి అయ్యన్న అర్హుడు కాదన్నారు. ఇతర ప్రాంతాలలో స్థిర నివాసం ఉంటున్న అయ్యన్నపాత్రుడు తన కుటుంబ సభ్యులనే దొంగ ఓటర్లుగా నమోదు చేయించుకొని దొంగ ఓట్లతో రాజకీయం చేస్తున్నారన్నారు. అయ్యన్నపాత్రుడు ఎన్ని జిమ్మిక్కులు చేసినా రాబోయే ఎన్నికల్లో నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గంలో వైసిపి 30వేల మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## తుపాన్ కారణంగా నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలి

### మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, డిసెంబర్ 6, ప్రభాతవార్త



తుపాన్ కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని మాజీ మంత్రి, తెలుగదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మీడియాకు ఒక వీడియోను విడుదల చేశారు. ఇప్పటి వరకు కరువుతో ఇబ్బం దులు పడ్డ రైతాంగం ఈ తుపాన్ కారణంగా కురిసిన వర్షాలకు తీవ్రంగా నష్టపోయారన్నారు. ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎరియల్ సర్వే కాకుండా స్వయంగా ఆ ప్రాంతాలను సందర్శించి నష్టపరి హారంపై సమీక్షించి రైతులను ఆదుకోవాలన్నారు. తుపాన్ వస్తుందని ముందస్తుగా హెచ్చరికలు ఉన్నప్ప టికీ ప్రభుత్వ యంత్రాంగం కనీసం స్పందించలేదన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటే రైతులు ఇంత నష్టపోయేవారు కాదన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు నష్టపోతున్నారన్నారు. రైతులను అదుకోవాలని డిమాండ్ చేశారు.

## తుఫాను ప్రభావిత ప్రాంతాలలో పిఓ, ఎమ్మెల్యే పర్యటన



అరకులోయ, డిసెంబరు 6, ప్రభాతవార్త

మిచాంగ్ తుఫాను ప్రభావంతో అరకులోయ మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, అరకు శాసన సభ్యులు చెట్టి పాల్గుణ మండలంలోని లోతేరు పంచాయతీలో పర్యటించి పంట పోలాలను, కాజ్‌వేను పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటోందని రైతులకు వివరించారు. పంచాయతీలోని పెదగెడ్డ వలస గ్రామంలో ఉన్న ఆరు కుటుంబాలను ధనసాని వలస గ్రామంలో ఉన్న పాఠశాలకు తరలించి పునరాసం ఏర్పాటు చేసారు. పునరావాస కేంద్రంలో ఉన్న గిరిజనులకు తాగునీరు, భోజన సదుపాయాలు సమకూర్చారు. పెదగెడ్డ వలస గ్రామం సమీపంలో ఉన్న కొండ ఉందని ముందు జాగ్రత్త చర్యగా ఆ గ్రామంలో ఉన్న గిరిజనులను తరలించారు. పూర్తిగా తుఫాను అదుపులోకి వచ్చిన తరువాత ఇళ్లకు పంపిస్తామని పిఓ చెప్పారు. ఇళ్లుకు వెళ్లేటప్పుడు ప్రతీ కుటుంబానికి 25 కేజీల బియ్యం అందిస్తామన్నారు. లోతేరు గిరిజన సంక్షేమ బాలురు ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. పది విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరిశీలిం చారు. సోషల్ పాఠ్యాంశాలు బోధించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజన సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులకు రాగిజావను పంపిణీ చేశారు. నాణ్యమైన భోజన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ డిడి ఐ.కొండలరావు, అరకు తహశీల్దార్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## లువ్వాగెడ్డలో ముగ్గురు గల్లంతు..



అనంతగిరి, డిసెంబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని బీంపోలు పంచాయతీ కేంద్రం సమీపంలోని లువ్వా గెడ్డ దాటే క్రమంలో ముగ్గురు గిరిజనులు వరద ఉధృతికి గల్లంతయ్యారు. సితపాడు గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్ గెమ్మెల లక్ష్మీ (52), మిరియాల కమల(40), గెమ్మెల కుమార్(25), కాశీపట్నం వారపు సంతకు వెళ్లి నిత్యవసర సరుకులు కొనుగోలు చేసుకుని, తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా లువ్వా కాజ్‌వేపై గెడ్డ ఉధృతంగా ప్రవహిస్తుండగా అదే సమయంలోని ఈ ముగ్గురు గెడ్డను దాటుంతుండగా గల్లంతైయ్యారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ రాంబాయి, ఎంపిడిఓ హర్షిత్, ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదంపై వివరాలు తెలుసుకున్నారు. గల్లంతైన వారికోసం కుటుంబ సభ్యులు అధికారులు గాలింపు చర్యలు చేపడుతున్నప్పటికీ వరద ఉధృతి కారణంగా ఆటంకం నెలకొంది.

# బొత్స ఇలాకాలో విద్యా శాఖ నిర్లక్ష్యం..!




విజయనగరం,డిసెంబర్ 6 ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ స్వంత జిల్లాలోనే విద్యా శాఖ అధికారులు మొద్దు నిద్రలో జోగుతున్నారు. బాధ్యతను విస్మరించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇందుకు గత రెండు మూడు రోజులుగా జరుగుతున్న సంఘటనలు, పరిణామాలే నిలువెత్తు నిదర్శనం. మిచాంగ్ తుఫాన్ ప్రభావం జిల్లాలో పెద్దగా లేదు. కానీ తుఫాన్ తీరం దాటిన అనంతరం భారీ వర్షాలు వస్తాయని, వస్తున్నాయని, వచ్చాయని కూడా తెలుసు. ఈ పరిస్థితుల్లో కూడా ఏం చెయ్యాలో విద్యా శాఖ అధికారులు తెలుసుకోలేకపోయారు. కనీసం పక్క జిల్లాల్లో తమ శాఖ అధికారులు ఏం చేస్తున్నారో తెలుసుకుని ఆ ప్రకారం కూడా వ్యవహరించలేకపోయారు. తుఫాన్ నేపథ్యంలో ఎందుకైనా మంచిదని, రిస్క్ తీసుకోవడం దేనికని కొన్ని జిల్లాల్లో విద్యా శాఖ అధికారులు ముందుగానే స్కూళ్ళకు సెలవు ప్రకటించారు. తల్లిదండ్రులు కూడా హాయిగా ఊపిరి పీలుచ్చుకున్నారు. కానీ విజయనగరం జిల్లా విద్యా శాఖ అధికారులు ఇలా ముందస్తుగా పాఠశాలలకు సెలవు ప్రకటించలేకపోయారు. మొన్నటికి మొన్న ఓ పక్క వర్షం పడుతూనే ఉంది. అధికారుల నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడకపోవడంతో తల్లిదండ్రులు భయపడుతూనే పిల్లల్ని ఆటోల్లో, రిక్షాల్లో, ద్విచక్ర వాహనాల మీద స్కూళ్ళకు దిగబెట్టారు. తుఫాన్ అంటూ, భారీ వర్షాలంటూ, ఈదురు గాలులంటూ ఓ పక్క ప్రసార మాధ్యమాల్లో వార్తలు వెలువడుతుంటే తల్లిదండ్రులు భయంతో వణికిపోయారు. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లల్ని ఇలా వర్షంలో ఇబ్బంది పెట్టడమేంటని వార్తలు వెలువడడంతో విద్యా శాఖ అధికారులు అప్పుడు కళ్ళు తెరిచారు. ఆరోజు మధ్యాహ్నం నుంచి సెలవు అంటూ అధికారికంగా ప్రకటించారు. మళ్ళీ బుధవారం కూడా అదే తంతు రిపీట్ అయింది. పక్కనే ఉన్న పార్వతీపురం మన్యం జిల్లాలో స్కూళ్ళకు నిన్ననే సెలవు ప్రకటించారు. కానీ విజయనగరం జిల్లా అధికారుల నుంచి ఎలాంటి ప్రకటనా వెలువడకపోవడంతో తల్లిదండ్రులు పొద్దున్నే పిల్లల్ని స్కూళ్ళకు పంపారు. కొంత మంది జోరు వానని, దూరాభారాన్ని కూడా లెక్కచేయలేదు. తీరా స్కూళ్ళకు చేరిన తర్వాత కొద్ది సేపటికి ఇవేళ కూడా సెలవంటూ అధికారులు తాపీగా ప్రకటించారు. ఈ నిర్ణయమేదే కాస్త ముందుగా తీసుకుని ఉంటే పిల్లలకీ తమకీ ఈ శోష తప్పేది కదా అంటూ పిల్లలు, వారి తల్లిదండ్రులు వెనుదిరిగారు. కొంత మంది తల్లిదండ్రులు తమని, పిల్లల్ని ఇలా ఇబ్బంది పెట్టడమేంటని ఆ యా స్కూళ్ళ యాజమాన్యాలతో గొడవ పడి ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని జిల్లాల్లో విద్యా శాఖ అధికారులు ముందుగానే నిర్ణయం తీసుకుని అధికారికంగా ప్రకటన వెలువరిస్తుంటే సాక్షాత్తూ విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ స్వంత జిల్లాలో ఇంత నిర్లక్ష్యం ఏంటని సర్వత్రా చర్చ జరుగుతోంది. అధికారుల మధ్య సమన్వయ లోపమా లేక ప్రభుత్వానికీ, ప్రజా ప్రతినిధులకీ మచ్చ వచ్చేలా కావాలనే ఇలా చేస్తున్నారా అనే అనుమానాన్ని కూడా వ్యక్తం చేస్తున్నారు. ఓ పక్క ఇబ్బంది పడొద్దని చెబుతూనే మరో పక్క పిల్లల్ని, వారి తల్లిదండ్రుల్ని ఇబ్బంది పెట్టడం గమనార్హని విద్యా శాఖ అధికారుల తీరుపై ఆక్షేపణ వ్యక్తం చేస్తూ కనీసం ఇక ముందైనా విపత్తుల సందర్భంలో ఇలాంటి చేష్టలు మానుకోవాలని సూచిస్తున్నారు.

## తాటిపూడి జలాశయంలో జలకళ రెండు అడుగులు పెరిగిన నీటిమట్టం



శృంగవరపుకోట, డిసెంబర్ 6 ప్రభాతవార్త

మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో మండలంలో తాటిపూడి జలాశయం జలకళలాడుతుంది. గత మూడు రోజులుగా వర్షం కురవడంతో జలాశయంలో భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. దీంతో రెండు అడుగులు మేర జలాశయంలో నీటిమట్టం పెరిగిందని తాటిపూడి ఇరిగేషన్ ఏఈ తమ్మునాయుడు తెలిపార. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 297 అడుగులు కాగా ప్రస్తుతం 287 అడుగులు నీటి మట్టం ఉందని తెలిపారు. అయితే తుఫాన్ ప్రభావంతో జలాశయం పరిధిలో ఉన్న అల్లూరిసీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం ఏజెన్సీ ప్రాంతంలో ఇంకా వర్షపాతం పెరిగితే జలాశయంలోకి బారీగా వరద నీరు వచ్చి చేరితే నీటి మట్టం పెరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అలాగే ఒక వేళ 295 అడుగులకు నీటిమట్టం చేరితే ఉన్నతాదికారులు నిర్ణయం మేరకు జలాశయం గేట్లు ఎత్తే అవకాశం ఉందని ఏఈ తమ్మునాయుడు తెలిపారు.

## అంటువ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కొత్తవలస, డిసెంబర్ 6 ప్రభాతవార్త

వియ్యం పేట పిహెచ్‌సి పరిధిలో గల 8 సచివాలయాల ప్రజలు మిచౌంగ్ తుఫాన్ కారణంగా నీటి వనరులు బోర్లు, నూతులు, ఓవర్‌హెడ్ ట్యాంకు నీరు కలుషితం అయ్యే అవకాశం ఉంది. కాబట్టి ప్రజలందరూ చాకి చల్లార్చిన నీరు తాగాలని వైద్యాధికారి సూచనలు చేశారు. సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసే ఎఎన్‌ఎం, ఆశవర్కర్స్ ఇంటింటికి తిరిగి జ్వరాలు, జలుబు, దగ్గులు విరోచనాలు వంటి వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ సెక్రటరీలు, సర్పంచ్‌లను సమన్వయం చేసుకుని నీటి వనరుల్లో క్లోరినేషన్ చేయించాలని తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ పోగ్రాం షెడ్యూల్ ప్రకారం అన్ని సచివాలయాలలో జరుగుతుందని తెలిపారు.

## భారతరత్న అంబేడ్కర్ ఆదర్శం



రామభద్రపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త

బారతరత్న, రాజ్యాంగ రచనా శిల్పి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ఉన్నత విద్యావంతులు కావాలని రోటరీ క్లబ్ అధ్యఓఉడు, కారుణ్య పౌండేషన్ చైర్మన్ జె.సి రాజు విద్యార్థులకు సూచించార. నాయుడువలస పాఠశాల బుధవారం డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 67వ వర్థంతిని నిర్వహించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాదని చదవాలని ఆకాంక్ష ఉంటే ఎన్ని కష్టాలపైన ఎదుర్కొని చదివి ఉన్నత శిఖరాలకు ఆందుకోవచ్చని నిరూపించిన మహోన్నత వ్యక్త అంబేడ్కర్ అన్నారు. అంటరానితనం, పేదరికంతో ఆనాడు ఎన్నో అవమనాలను, చీత్కారాలను ఎదుర్కొన్నారని వాటిని జయించటానికి విద్యే ఏకైక ఆయుధమని నమ్మి ఉన్నతమైన విద్యాభ్యాసం చేశారన్నారు. ప్రపంచ మేదావుల్లో మొదటి వాడిగా, ఆయన జయంతిని ప్రపంచ విజ్ఞాన దినోత్సవంగా జరుకోవడం ఆయన పొందిన విద్య ద్వారా సాధ్యమైందన్నారు. ప్రతీ ఒక్కరూ అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకుని విద్యనభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ ఆశయాలు ప్రతీఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి



గుర్ల, డిసెంబర్ 6 ప్రభాతవార్త

అంబేడ్కర్ ఆశయాలతో ప్రతీ ఒక్కరూ నడుచుకోవాలని జిల్లా వైఎస్సార్ పార్టీ ప్రదాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణ రాజు అన్నారు. అంబేడ్కర్ 67వ వర్థంతి సందర్భంగా మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, జిల్లా వైఎస్సార్ కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేడ్కర్ రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శం అయ్యిందని కొనియాడారు. ఆయన ఆదర్శం ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తి కావాలని అన్నారు. సిహెచ్‌సి మండల కన్వీనర్ బోళ్ళ సుబ్రహ్మణ్యం, వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు, మండల వ్యవసాయ సలహ మండలి చైర్‌పర్సన్ కేశవరావు, కెల్ల బీమారావు, మండల అధికారులు ఎంపిడిఒ కల్యాణి, తహశీల్దార్ పద్మావతి, ఇఒపిఆర్‌డి గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతను ఆదుకోవాలి



మెంటాడ, డిసెంబర్ 6 ప్రభాతవార్త

మండలంలో కుంటినవలసలో మిచౌంగ్ తుఫాన్ దాటికి నష్టపోయి నీటి మునిగిన పంట పొలాలను పరిశీలించడం జరిగింది. తుఫాన్ వల్ల చాలా ప్రాంతాల్లో వర్సం కురవడంతో రైఉల తమ పంటను కాపాడుకోవడానికి చాలా అవస్థలు పడుతున్నారు. వరి పంటను కోసి అమ్మకానికి సిద్ధంగా ఉన్న పంటను వాహనాలు లేకపోవడంతో కొంతమంది రైతులు కిరాయి వాహనాలను ఏర్పాటు చేసుకుని ధాన్యాన్ని తరలిస్తున్నారు. మరి కొంతమంది రైతులు కలాల్లోనే కుప్పలుగా వేసి తార్పన్లు కప్పుకుంటున్నారు. ఈ సంవత్సరం సాగునీరు అందక చాలా మంది రైతులు పంటలు వేయలేదు. వేసిన కొన్ని పంటలు పాడైపోయాయి. కొంతమంది వ్యయ ప్రయాసలు పడి మోటార్ల సాయంతో సాగునీరు పొలాలకు అందించి, పంటను పండించుకున్నారు. చేతికందనిన పంటను ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా పంటను కొనడం ప్రారంభించకపోవడం, ఈలోగ తుఫాన్ ప్రభావంతో రైతులు కళ్లాల్లోనే ధాన్యాన్ని భద్రపరుచుకుని చాలా ఇబ్బంది పడుతున్నారు. తుఫాన్ కారణంగా పంటను కోల్పోయిన రైతులను అధికారులు పరిశీలించి కొనుగోలు, కేంద్రాల ద్వారా తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి. తడిసిన దాన్యాన్ని నిబందనల పేరుతో ఆపకుండా గిట్టుబాటు ధరకే కొనుగోలు చేయాని, రవాణాకు అవసరమైన మేరకు వాహనాలను ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలకు తరలించానలి, కొన్న పంటకి పూర్వంలా సంవత్సరాల తరబడి రైతులకు తప్పకుండా వెంటనే డబ్బులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేస్తున్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడి నాలుగున్న ఏళ్లలో పంట నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం అందించడంలో విఫలమైంది. చాలా మంది రైతు కుటుంబాలు వ్యవసాయమే జీవనాధారంగా చేసుకుని అప్పులు చేసి మరి వ్యవసాయం చేస్తున్నారు. ఈ ప్రభుత్వం రైతులను ఆదుకోకపోవడంతో చాలా మంఇ రైతు కుటుంబాలు ఆత్మ హత్యలకు పాల్పడ్డారు. ఈ చివరి నాలుగు నెలల్లో నైనా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని లేణి పక్షంలో రైతులతో కలిసి పెద్దఎత్తున నిరసన తెలియజేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారన్నారు. మండల అద్యక్షుడు చలుమూరు వెంకటరావు, రెడ్డి ఆదినారాయణ, రెడ్డి ముసలినాయుడు, రమేష్ పాల్గొన్నారు.

## అవసరమైన వైద్య సేవలు అందించాలి



భోగాపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని పాడి పశువులకు అవసరమైన వైద్య సేవలు, వ్యాక్సినేషన్లు చేయాలని జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి ఎ.విశ్వేరరావు, జిల్లా ఉప సంచాలకులు వై.వెంకటరమణ, మండల పశువైద్యాధి కారులకు సూచించారు. బుధవారం మంలంలోని ముంజేరు, కొంగవానిపాలెం, బైరెడ్డిపాలెం గ్రామాలకు సందర్శించి పాడి పశువులపై తుఫాన్ ప్రభావం గురించి రైతులకు అడిగి తెలుసుకున్నారు. జిల్లా పశుసంవర్ధకశాఖ సంచాలకులు వేణుమాధవ్, పశువైద్యాశాల ఏరియా సంచాలకులు ఉమాశంకర్, మహాపాత్రో పశువైద్యాధికారులు యు,రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



విజయనగరం అర్బన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త

అంబేద్కర్ వర్ధంతి స్థానిక కోట జంక్షన్ వద్ద ఉన్న విజయబ్లడ్‌బ్యాంకు వద్ద విజయనగరం యూత్ పౌండేషన్, అమ్మ సేవా సమితి సంయుక్తంగా అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అత్యవసర రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అత్యవసర, స్వచ్ఛంద రక్తదాన శిబిరానికి విశేష స్పందన లబించిందన్నారు. జిల్లాలో రక్తదాన కొరత కారణంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు విజయనగరం యూత్ అధ్యక్షుడు షేక్ ఇల్తామస్ తెలియజేశారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని 18 సంత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయవచ్చన్నారు. ఈ రక్తదాన శిబిరంలో 25 మంది స్వచ్ఛంగా రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. సేకరించిన రక్తం నిల్వలు విజయబ్లడ్‌బ్యాంకుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం యూత్ పౌండేషన్ సభ్యులు అశోక , సాయి, రాయత్‌శరత్, రాము, రఘు, విజయ్, కల్యాణ్, అమ్మసేవా సమితి అధ్యక్షుడు నాని తదితరులు పాల్గొన్నారు.

## సంస్కరణలకు ఆద్యుడు అంబేడ్కర్ : జనసేననేత అయ్యలు




విజయనగరం అర్బన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త

బాబాసాహెబ్ అంబేడ్కర్ సంస్కరణలకు ఆద్యుడని జనసేన నేత గురాన అయ్యలు కొనియాడారు. అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం తన కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనసేననేత గురాన అయ్యలు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆశయ సాధనల కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. వారి ఆశయాలను సాధించడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. అంబేడ్కర్ చేసిన కృషి వల్లే దేశానికి గొప్ప రాజ్యాంగం సమకూరిందన్నారు. అంబేడ్కర్ బడుగు, బలహీన, దళితుల సంక్షేమానికి పోరాడే యోధుడని తెలిపారు. ఆయనలో నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, పృధ్వీ బార్గవ్, గవర శంకరరావు, కంది సురేష్‌కుమార్, కంకిపాడు రాజు, గొల్లపల్లి మహేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో అంబేడ్కర్ వర్ధంతి



విజయనగరం అర్బన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త

భారతదేశ ప్రజల స్వేచ్చ వాయువులు పీల్చుతున్నారంటే అది అంబేడ్కర్ దయవల్లేనని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరగడ రమేష్ కుమార్ అన్నారు. బుధవారం తోటపాలెంలో గల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. అనంతరం రమేష్ కుమార్ మాట్లాడుతూ అంబేడ్కర్ అందరివాడని తన శక్తివంచన లేకుండా అతి పెద్ద ప్రజాస్వామ్యనటువంటి భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. ఆయన రాసిన రాజ్యాంగం మూడు పువ్వులు, ఆరు కాయలుగా వెలిసిల్లుతోందని అన్నారు. రాజ్యాంగం విషయంలో అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత ఇస్తూ రచించడం సామాన్యమైనటువంటి పని కాదని ఆయన అన్నారు ఆయన రచించిన నటువంటి రాజ్యాంగాన్ని తుచా తప్పకుండా పాటించాలని ఆ విధంగా చేసినచో ఆయనకు మనం అందజేసిన నిజమైన నివాళులు అని పేర్కొన్నారు. నేటి యువతంతా ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ నాయకులు షరీఫ్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకరి సతీష్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శనమనేటి శ్రీనివాస్, కోట్ల మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ వర్ధంతి



విజయనగరం అర్బన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త

విజయనగరం పట్టణంలో గల దర్మపురి ప్రాంతంలో ఉన్న జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జిశ్రీనివాసరావు (చిన్నశ్రీను) వారి గృహంలో సిరిసహస్ర రేజింగ్ ప్యాలెస్‌లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ 67వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నశ్రీను సోల్జర్స్ సభ్యులు అందరూ పాల్గొన్నారు. ముందుగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కొద్ది సేపు మౌనం పాటించారు. యువతలో అంబేడ్కర్ చైతన్యస్ఫూర్తి రావాలని కోరారు. అంబేడ్కర్ ఈ దేశానికి దశ, దిశ చూపించారని పలువురు కొనియాడారు. నేటి యువత అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఆయన రచించిన రాజ్యాంగం నేటికీ అమలు జరుగుతుందని అన్నారు. ఇదే విధానాన్ని కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్నశ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోటవాసు, కార్యదర్శి జాకేరు హుస్సేన్, రామకృష్ణ, అప్పలరాం, దక్షిణమూర్తి, అభిరామ్, జగదీష్, శివ, జగన్, సురేష్, సంతోష్, పాల్గొన్నారు.

## తుఫాన్ కారణంగా కూలిన గోడలను వెంటనే నిర్మించాలి



విజయనగరం అర్బన్, డిసెంబర్ 6 ప్రభాతవార్త

మిచౌంగ్ తుఫాన్ కారణంగా మూడు రోజులుగా ఏకధాటిగా కురుస్తున్న వర్షానికి విజయనగరం అబాద్‌వీధిలో గల ఉర్దూ మున్సిపల్ స్కూల్ ప్రహరీగోడ కూలింది. గతంలో నాడు-నేడు పథకంలో కేవలం రంగులు వేసి వదిలేయడం వల్లే ఈ అఘాయిత్యం జరిగిందని సిపిఎం పార్టీ నగర కార్యదర్శి రెడ్డి శంకరరావు ఆరోపించారు. కానీ నేడు వర్షాలకు ప్రహరీగోడ కూలిపోయింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేరు కాబట్టి ప్రాణపాయం తప్పింది. అది స్కూల్ ఉన్న సమయంలో కూలితే పిల్లలు ప్రాణాలు పోయేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రహరీగోడను తొలగించి కొత్తగా ప్రహరీని నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ తుఫాన్ కారణంగా నగరంలో రహదారులన్నీ నీటమునిగి కాలువలు చాలావరకు పూడికలు తీయకపోవడం వల్ల రోడ్డుపైకి వర్షం నీరు ప్రహహిస్తుందన్నారు. చాలా కాలంగా పట్టణంలో ఈ సమస్యలు ప్రజలను తలెత్తుతున్నాయని పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరాఉ.

## డివిజిన్‌లో 172ఎకరాలు పంట నష్టం

బొబ్బిలి, డిసెంబర్ 6ప్రభాతవార్త

మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలో ఆరుగాలం పండించిన పంట ఒక్క సారి ఇలా నేలకొరిగిన పంట చూసి రైతులు గుబుతో బాదపడుచున్నారు. డివి.నల్‌లో ఇంతవరకు ఏడి మజ్జిశ్యామ్ సుందర్ , తమ సిబ్బంది విస్తృతంగా పశీలిం 40 గ్రామాలలో 172 ఎకరాలు పంటనష్టం వాటిల్లినట్లు ఆయన తెలియజేసారు. బొబ్బిలి మండలం పది గ్రామాలలో 63 ఎకరాలు, బాడంగి 7గ్రామాలో 12 ఎకరాలు, రామబంద్రపురం లో18 గ్రామాలో 90 ఎకరాలు, తెర్లాం 5గ్రామాలలో12 ఎకరాలు పంటనష్టం జరిగిందని అన్నారు. వీటిపై ప్రభుత్వానికి నివేదిస్తామని తెలియజేసారు. రైతులు తీసు కొవలసిన జాగ్రత్తలు రైతుభరోషా కేంద్రాలద్వారా తెలియ జేసారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి ఘనంగా



బొబ్బిలి, డిసెంబర్ 6ప్రభాతవార్త

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణారావు ఆధర్యంలో నిర్వహించారు .బుదవారం స్థానిక అంబేద్కర్ కూడలిలో ఉన్న శిలా విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం ముఖ్యఅథిదిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రముఖ భారతీయ న్యాయవ్యాదిఆర్థిక శాస్త్రవ్యాత్త రాజకీయ నేత సంఘ సంఘ సంస్కర్త రాజ్యాం రూపకర్త బీంరావ్ రాంజీ అంబేద్కర్ 67వ వర్దంతి సందర్బంగా అన్నారు.చైర్మన్ చేతులు మీదుగా ఆసుపత్రిలో పండ్లు ,రోట్టెలు పంపిణీ చేసారు .ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చోడిగంజి రమేష్‌నాయుడు బొబ్బిలి పట్టణ ఎస్సై చదులవాడ సత్యనారాయణ పాల్గొన్నారు. తెలుగుదేశంపార్టీఆద్యర్యంలో అంబేద్కర్ వర్దంతి నిర్వహించారు. ఈసందర్బంగా తెలుగుదేశంపార్టీ సీనియర్ లీడర్ రౌతు రామమూర్తినాయుడు అంబేద్కర్‌కు పూలమాల వేసి అంజిలి ఘంటించారు. అనంతరం పార్టీ వార్డు కౌన్సిలర్ ఫ్లోర్‌లీడర్ శంబలి శ్రీనువాసరావులు మాట్లాడుతూ భారతి జాతి తరతరాలకు మరిచిపోలేని భారత రాజ్యంగాన్ని నిర్మించిన మహాను బావుడని అన్నారు.బారత దేశ స్వాతంత్ర్య ప్రచారం , చర్చలలో పాల్గొన్న వ్యక్తిఅన్నారు. స్వాతంత్ర్యం తరువాత భారత రాజ్యాంగా ముసాయిదా కమీటి లో చైర్మన్ అయ్యారని అన్నారు. చట్టం న్యాయ మంత్రి గా నియమింపబడ్డారని అన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ సీనియర్‌లీడర్లు కాకల వెంకటరావు, తదితరలు పాల్గొన్నారు.

## మిచౌంగ్ తుఫాన్ దాటికి కొట్టుకుపోయిన రహదారి



మెంటాడ, డిసెంబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని జగన్నాథపురం పంచాయతీ ఆనుకుని ఉనన చంపావతి నదిపై ఉన్న కాజ్‌వాను మిచౌంగ్ తుఫాన్ ధాటికి కొట్టుకుపోయింఇ. ట్రైనింగ్ కలెక్టర్ సహరత్ వెంకట్ త్రివినాగ్, తహశీల్దార్ రామకృష్ణ సంఘటన స్థలానికి వచ్చి పరిశీలన చేసి ఉన్నతాఇకారులకు తెలియజేస్తామని చెప్పారు. తద్వారా పొర్లైగెడ్డ చినుకు పడితే ఎటు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడుతుందని గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు ఆసుపత్రికైనా, స్కూల్‌కైనా, కళాశాలకైనా ఎటువంటి వెళ్ళలేని పరిస్థితి ఏర్పడుతుందని కష్టసుఖాలకైన ఈ చంపావతి ని పొర్లిగడ్డ దాటి వెళ్ళాలి. అయితే పంచాయతీ ప్రజలు ఈ నది ప్రమాదకర స్థాయిలో అప్పుడప్పుడు ప్రవహిస్తుంది. ఇక్కడ ఒక గ్రామం ఉందని పట్టించుకోరా అని చినుకు పడితే ఏటు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడుతుంది కనీసం ఆర్.అండ్ బి నుంచి జగన్నాథపురం ఊర్లో వరకు కనీసం గ్రావెల్ రోడ్డ అయినా వేస్తారని ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మెంటాడ తహశీల్దార్ రామకృష్ణ, గ్రామ సర్పంచ్ బంకపల్లి ప్రసాద్, కన్వీనర్ పి.అచ్చంనాయుడు, రామకృష్ణ సెక్రటరీ దాలయ్య దితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ జీవితం స్ఫూర్తిదాయకం : ఎమ్మెల్యే



గజపతినగరం, డిసెంబర్ 6 ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత డాక్టర బి.ఆర్.అంబేడ్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. డాక్టర్ అంబేడ్కర్ 67వర్థంతి సందర్భంగా బుధవారం పార్టీ కార్యాలయంలో ఆయన అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో సమానత్వం కోసం ఆయన ఎంతగానో పాటుపడ్డారన్నారు. బాలయ్యం నుంచి ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొని, స్వయం కృషితో ఉన్నతస్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి, మేధావి అంబేడ్కర్ అన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరూ నడవాలని, అప్పుడే ఆయనకు ఘన నివాళి అర్పించినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బూడి వెంకట్రావు, ఉప సర్పంచ్ మండల సురరేష్, కర్రి రామునాయుడు, కరణం ఆదినారాయణ, కర్రి నానాజీ, రేగ సురేష్, మండల లక్ష్మునాయుడు, గేదెల సన్యాసిరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.


## అధికారులు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య



దత్తిరాజేరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త

దత్తిరాజేరు మిచౌంగ్ తుఫాన్ ప్రభావిత గ్రామాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా ప్రతినిదులు, వివిధశాఖాధికారులతో తుఫాన్ ప్రబావంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరో రెండు రోజులు తుఫాన్ ప్రభావం ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో అధికారులు గ్రామాల్లో అందుబాటులో ఉండాలన్నారు. గ్రామాల్లో జరిగిన పంట నష్టాలు నమోదు చేయాలని అలాగే వర్షాలు తాకిడికి స్వల్పంగా పూర్తిగా దెబ్బతిన్న గృహాలు గాని, ఏ నష్టం జరిగిన వాటిని నమోదు చేయాలన్నారు. ఇప్పటివరకు ఎటువంటి నష్టం జరగలేదని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు. రైతులకు ముంచే తుఫాన్ ప్రభావం ఉంటుందని అప్రమత్తం చేశామన్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కె.కృష్ణాపురంలో మూడు ఎకరాలు వరి పంట నేలమట్టం జరిగిందని వ్యవసాయ శాఖాధికారి అనురాధ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు. అలాగే అక్కడక్కడ వరి దిబ్బలు చుట్టూ నీరు ఉందని ఆ నీటిని బయటకు దదిలేయాలని రైతులకు తెలియజేశారు. గొభ్యాం గ్రామానికి చెందిన వంగపండు మహేష్, తాలూకా పెంకుటిల్లు పడిపోయిందని స్థానిక ప్రజలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సింహాద్రి అప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, ఎంపిపి బమ్మిడి అప్పలనాయుడు, జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, పిఎసిఎస్ చైర్మన్ సుమల శ్రీనివాసరావు సచివాలయ కన్వీనర్ మహదేవ్ ఫనేంద్ర, టెలికం బోర్డు డైరెక్టర్ దత్తి చిరంజీవి, తహశీల్దార్ రమేష్, ఎంపిడివో సుబ్రహ్మణ్యం పంచాయతీ అధికారి వాణిశ్రీ సర్వేరు తిరుపతిరావు, వివిధశాఖాధికారులు పాల్గొన్నారు.

## నీటి పాలైన వరి పంట -రైతు కంట కన్నీరు



గరివిడి, డిసెంబర్ 6 ప్రభాతవార్త

చేతికందే పంట నీటిపాలవడంతో రైతు కంట కన్నీరు ఒలుకుతుంది. ఇంటిల్లిపాది రెక్కలు ముక్కలు చేసుకుని చెమటోడ్చి శ్రమించి పండించిన పంట కళ్ళెదుటే నీట మునగడంతో రైతు మోములో దిగాలు చోటు చేసుకుంది. ఆకలి పెనవేసుకున్న బతుకు లీడ్చే రైతులు ఇంటికి చేరాల్సిన పంట నీటి పాలవడంతో వారు తీవ్ర నష్టానికి గురై ఆందోళన చెందాల్సిన దుస్థితి ఏర్పడింది. అప్పులు చేసి పంట పండించే రైతు బతుకు నష్టాల బారిన పడటంతో వరి, మొక్కజొన్న పంట రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. మండలంలో వరి సాధారణ విస్తీర్ణం 7072 ఎకరాలు ఉండగా ఈ ఏడాది ఏడు వేలుకు పై చిలుకు ఎకరాల్లో వరి సాగుకు రైతులు ఉపక్రమించారు. అయితే ప్రకృతిపై ఆధారపడి పంటలు పండించుకునే రైతు ఈ ఏడాది ఆశించిన వర్షాలతో వరి దిగుబడి ఆశాజనకంగా ఉంది. ఈ దశలో కోతకోసి, ఇంటికి తెచ్చుకునే సమయంలో తుఫాన్ రైతుల పాలిట శాపంగా మారింది. రైతులు కోతలు కోసి పంట పొలాల్లో నిల్వ ఉంచగా వర్షంతో కోసిన వరి పంట నీటి పాలవ్వగా కోత కోయని వ రి పెనుగాలులకు నేలకొరిగింది. మండలంలో పది ఎకరాలు కోత కోయకుండా ఉన్న వరి నేలపాలై నష్టం వాటిల్లగా, కోత కోసి పంట పొలాల్లో కుప్పలు పెట్టిన వారి 15 ఎకరాలు నీటి మునిగింది. 25 ఎకరాల్లో రైతులు పంట నష్టం వాటిల్లినట్లు అధికారులు పేర్కొన్నప్పటికీ అదనంగా మరో పదెకరాలు నష్టం వాటిల్లినట్లు రైతులు చెబుతున్నారు. కాగా మొక్కజొన్న పంట పెనుగాలలకు నేల పాలవ్వడంతో మొక్కజొన్న రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని రైతాంగం ముక్తకంఠంతో కోరుతుంది.

# బర్త్‌డే బేబీ నేహాశెట్టి


అందంతో పాటు తన నటనతో ప్రేక్షకుల్ని మెప్పిస్తోంది యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ నేహాశెట్టి. డీజే టిల్లు సినిమాతో టాలీవుడ్‌లో సూపర్‌హిట్ అందుకుంది.. ఈ సినిమాలో రాధికగా నేహాశెట్టి పెర్ఫామెన్స్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది.. డీజే టిల్లు సక్సెస్‌ను తన తర్వాత సినిమాలు



బెదురులంక 2012, రూల్స్ రంజన్ తో కొనసాగించింది ఈ భామ.. రూల్స్ రంజన్ సినిమాలో సమ్మోహనుడా..సాంగ్ చాట్ బస్టర్ అయ్యింది.. నేహాశెట్టి డ్యాన్సింగ్ టాలెంట్ చూపించిందీపా... తెలుగులో చేసిన మూడు సినిమాలు వరుసగా హిట్ కావటంతో నేహాశెట్టి హ్యాపెనింగ్ హీరోయిన్‌గా ఎదిగింది... అందుకే గ్లామర్ ప్లస్ పెర్ఫామెన్స్‌కు స్కోప్ ఉన్న హీరోయిన్ కావాలనుకునే హీరోస్, డైరెక్టర్స్ నేహాశెట్టినే ప్రిఫర్ చేస్తున్నారు.. హీరో విశ్వక్‌సేన్ తో కలిసి నేహాశెట్టి నటించిన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమా త్వరలో విడుదల కానుంది.. సితార ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మిస్తుననంన ఈసినిమాకు కృష్ణచైతన్య దర్శకత్వం వహించారు. ఆడియెన్స్ నుంచి దక్కుతున్న ఆదరణ, టాలీవుడ్ తనపై పెట్టుకున్న నమ్మకంతో క్రేజీ లైనప్ చేసుకుంటోందీ భామ.

# రవితేజ 'ఈగల్' మాస్ ఆంథమ్

మాస్ మహారాజా రవితేజ తాజా యాక్షన్ ఎంటర్‌టైనర్ ఈగల్... కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై తెరకెక్కింది.



ఈచిత్రం వచ్చే ఏడాదిలో విడుదల కానున్న సినిమాల్లో ఒకటి... టీజర్ విడుదలైన తర్వాత క్రేజ్ నెక్స్ లెవల్‌కు చేరుకుంది. ఇపుడు మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్‌ను స్టార్ట్ చేశారు.. గ్రామీణ పండుగ వేడుకలు జరుపుకుంటున్న గ్రామస్థులత కూడిన రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో ఆడు మచ్చా పాటను ఊరమాస్ ఆంథమ్‌గా కంపోజ్ చేశారు దావ్‌జాంద్.. రవితేజ తన గెటప్, డ్రెస్సింగ్ స్టైల్ పరంగా విభిన్నంగా మాస్‌గా కన్పించారు.. నల్లచొక్కా, ధోతి ధరించి మెడలో రుద్రాక్ష మాలతో పూర్తిగా కొత్త అవతార్‌లో ఆకట్టుకున్నారు. ఆయన మల్టిపుల్ షేడ్స్ ఉన్న పాత్రలో నటిస్తున్నారు... అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిసోతనంది. కావ్య థాపర్ మరో హీరోయిన్. నవదీప్, మధుబాల ఇతర ముఖ్య పాత్రల్లోకన్పించనున్నారు..కార్తీక్ ఘట్టమనేని ఎడిటింగ్, దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి మణిబాబు కరణంతో పాటు దర్శకుడు స్వయంగా స్క్రీన్‌ప్లే అందించారు. టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.సంక్రాంతి కానుకగా జనవరి 13న థియేటర్లలో విడుదల కానుంది.




# రష్మిక 'ది గర్ల్‌ఫ్రెండ్'

నేషనల్ క్రష్ రష్మిక మందన్న లీడ్‌రోల్‌లో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్ ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాణంలో రాహుల్‌రవీంద్ర డైరెక్టు చేస్తున్న ది గర్ల్‌ఫ్రెండ్ మూవీ రెగ్యులర్ షూటింగ్‌ను ప్రారంభించారు.. తాజాగా హైదరాబాద్‌లో షూటింగ్ ప్రారంభమైంది.. ఈసినిమాను ప్రముఖన నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్



మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు.. విద్య కొప్పినీడి , ధీరజ్ మొగలినేని నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ తాజాగా హైదరాబాద్‌లో ప్రారంభమైంది.. సెట్‌లో అడుగుపెట్టిన హీరోయిన్ రష్మికకు దర్శకుడు రాహుల్ నిర్మాతలు ఎస్‌కెఎన్, ధీరజ్ మొగలినేని, వెల్‌కమ్ చెప్పారు.. 20 రోజులపాటు సాగే ఈ షెడ్యూల్‌లో రష్మికతోపాటు కీలక నటీనటులు పాల్గొంటారు.. వైవిధ్యమైన ప్రేమకథా చిత్రంగా రూపొందుతోంది..

# వెరీ హ్యాపీ ఫిల్మ్: నాని

**నాచురల్ స్టార్ నాని తాజా చిత్రం హాయ్ నాన్న.. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది. శ్రుతిహాసన్ ప్రత్యేక పాత్రలో అలరించనున్నారు ఈచిత్రం ఈనెల 7న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈనేపథ్యంలో నాని మీడియాతో మాట్లాడారు.**

**ప్రమోషన్స్‌లో కన్నడ హీరో శివరాజ్‌కుమార్‌ను కలిశారు కదా.. ఏం మాట్లాడారు?**



సరదాగా జనరల్ టాపిక్స్ ..సినిమాల గురించి మాట్లాడుకున్నాం.. ఆయన ఒకసారి మనం ఇద్దరం కలిసి ఒక పాటకు డ్యాన్స్‌చేస్తే బావుంటుందని ఫోన్‌చేశారు.. కానీ అది కుదరలేదు.. అలాంటిది కుదిరితే.. చేద్దామని అనుకున్నాం.. ఆయన ఇప్పటి వరకు దాదాపు 136 సినిమాలు చేశారట... మా జనరేషన్‌లో అలాంటి నెంబర్‌ను టచ్ చేయలేమని చెప్పాను (నవ్వుతూ)

**హాయ్ నాన్న విషయంలో చాలా ఎమోషనల్‌గా కన్పిస్తున్నారు.. ఇందులో ఎమోషనల్ ఘాడత ఉంటుందా?**

హాయ్ నాన్న చాలా హ్యాపీ ఫిల్మ్.. జెర్సీ చూసి బయటకు వచ్చినపుడు ప్రేక్షకుల్లో ఒక రకమైన ఎమోషన్ ఉంటుంది.. కానీ హాయ్‌నాన్నకిమాత్రం ప్రేక్షకులునవ్వులతో బయటకు వస్తారు. ఈ ఆనందంలోనే మనసుని హత్తుకునే ఎమోషన్ హై ఉంటుంది..

**హాయ్ నాన్న కథ విన్నపుడు మిమ్మల్ని ఆకట్టుకున్న అంశం ఏంటి?**

దర్శకుడు శౌరుయవ్ ఈ కథచెప్పినపుడు చాలా హై ఇచ్చింది.. యాక్షన్ సినిమాల్లో ఒకరకమైన ఎనర్జీ ఉంటుంది.. యానిమల్‌తో సహా ఈ ఏడాది వచ్చిన చాలా యాక్షన్ చిత్రాలు కావాల్సిన దానికంటే ఎక్కువగానే స్పైసీ పంచాయి.. అయితే స్పైసీ తర్వాత స్వీట్ క్రేవింగ్ ఉంటుంది.. ఆ స్వీట్‌ను ఇచ్చే సినిమాలే లేవు. హాయ్ నాన్న ఆ లోటుని తీరుస్తుంది.. ఈ ఏడాదిఅన్ని ఐటమ్స్ పెట్టారు కానీ, ముగించే ఐటెంగా నేనుపెడతా.. (నవ్వుతూ)

**ఈచిత్రంపై కచ్చితంగా కాన్ఫిడెంట్‌గాకన్పిస్తున్నారు.?**

అది హాయ్‌నాన్న కంటెంట్ ఇచ్చిన నమ్మకం. ఏదైనా సినిమానుచూసినపుడు అది నచ్చితే మొదట సోషల్‌మీడియాలో సినిమాను అభినందిస్తూపోస్ట్ పెడతాను.. తాజాగా వచ్చిన యానిమల్‌కు కూడా అలా చేశాను. అది ఒక ప్రేక్షకుడిగా నా అనుభూతి.. హాయ్ నాన్నను ఒక ప్రేక్షకుడిగా చూసినపుడు అదే గొప్ప అనుభూతి కల్గించింది. అదే ఈ నమ్మకాన్ని ఇచ్చింది.

# కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం

**నితిన్ , శ్రీలీల జంటగా నటించిన చిత్రం ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్.. ఈసినిమాకు వక్కంతం వంశీ దర్శకుడు.. శ్రేష్ఠ మూవీస్, రుచిర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఆదిత్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై ఎన్.సుధాకర్‌రెడ్డి , నిఖితారెడ్డి నిర్మించారు. రాజ్‌కుమార్ ఆకేళ్ల సమర్పకులుగా ఉన్నారు. ఈమూవీ డిసెంబర్ 8న ప్రేక్షకులముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలో హీరో నితిన్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

రెండున్నరేళ్ల క్రితం వక్కంతం వంశీ, ఈ కథ లైన్ చెప్పారు...ఆ తర్వాత స్క్రిప్టుగా మారటానికి టైంపట్టింది.. గత ఏడాది ఈ మూవీ షూటింగ్ ప్రారంభమైంది.. నా గత సినిమా సరిగ్గా ఆడకపోవటంతో ఈ ప్రాజెక్టు మీద నేను ఎకునకవగా ఫోకస్ పెట్టాను.. ఈమూవీలోని ప్రతి సీన్, డైలాగ్ వక్కంతం వంశీ గారే రాశారు.. ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్.. చిత్రం పూర్తిగా వినోదాత్మకంగా ఉంటుంది.. జూనియర్ ఆర్టిస్టు క్యారెక్టర్ పోషించాను.. అలా అనివారికి ఉండే కష్టాలను చూపించ లేదు.. ఇపుడు ఆ కష్టాలనుచూపించినా జనాలను చూడరు.. ఎవరి కష్టాలు వారికే ఉన్నాయి... ఈ మూవీ పూర్తిగా ఎంటర్‌టైన్‌మెంట్ మోడ్‌లోనే ఉంటుంది.. ఈమూవీలో స్క్రీన్‌ప్లే కొత్తగా ఉంటుంది..



హీరో క్యారెక్టరైజేషన్ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది.. ఇప్పటి వరకు వంశీ రాసిన క్యారెక్టర్లలో ఈ క్యారెక్టర్ ది బెస్ట్ అనిచెప్పొచ్చు.. ఇందులో ఫాదర్ అండ్ సన్ సెంటిమెంట్ కాకుండా ఫాదర్ అండ్ సన్ ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది. కథ కొత్తది కాకపోయినా పాయింట్ కొత్తగా ఉంటుంది.. మేకింగత్, స్క్రీన్‌ప్లే కొత్తగా ఉంటుంది.. ఇలాంటి ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైన్‌మెంట్ సినిమా ఈసినిమా ఈ మధ్యకాలంలో రాలేదని మా అభిప్రాయం.. ఆ భర్తీని ఇపుడు ఈసినిమా ఫిల్ చేస్తుంది.. కుటుంబమంతా చూడదగ్గ వినోదాత్మక చిత్రంఆ ఉంటుంది. ఓ కమర్షియల్ సినిమా లో హీరోయిన్ పాత్ర ఎలా ఉంటుందో.. శ్రీలీల పాత్ర ఉంటుంది. రాజశేఖర్ గారి పాత్ర సెకండాఫ్‌లో ఉంటుంది.. అయన వచ్చాకేసినిమా నెక్స్ లెవల్‌కు వెళుతుంది.. నాగవంశీగారితో నాకు మంచి సాన్నిహిత్యం ఉంది.. అందుకే ట్విట్టర్‌లో అలా సంభాషించుకుంటాం... నెక్స్ వారి బ్యానర్‌లో ఓసినిమా చేస్తున్నాను.

# 'ఉపేంద్ర గాడి అడ్డా' సక్సెస్ మీట్

కంచర్ల ఉపేంద్ర హీరోగా, సావిత్రి కృష్ణ హీరోయిన్‌గా, ఆర్యన్ సుభాన్ ఎస్‌కె దర్శకత్వంలో ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మించిన చిత్రం ఉపేంద్ర గాడి అడ్డా.. ఈచిత్రం సక్సెస్‌మీట్‌ను హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించారు.. నిర్మాత కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ, మా బ్యానర్‌పై నిర్మించిన ఉపేంద్రగాడి అడ్డా చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు.. ఈ బ్యానర్‌పై భవిష్యత్‌లో రాబోయే చిత్రాలుకూడ కచ్చితంగా కంటెంట్ ప్రధానంగానే ఉంటాయన్నారు. కంటెంట్ లేకుండా మేం ప్రేక్షకుల ముందుకు రామని అన్నారు. మా బ్యానర్‌పై వచ్చే ప్రతి సినిమా మెసేజ్ ఓరియెంటెడ్‌గానే ఉంటాయన్నారు. త్వరలోనే ఈసినిమా ద్వారా వచ్చిన లాభాలను సేవా కార్యక్రమాలకు వినియోగిస్తామన్నారు.. ఉపేంద్ర గాడి అడ్డాను తమిళ, మలయాళ భాషల్లో విడుదల చేయబోతున్నామని తెలిపారు. తుఫాన్ పోగానే చెన్నైలో భారీఎత్తున మీడియా సమావేశం పెట్టి ప్రమోషన్ చేస్తామన్నారు.. అలాగే




హిందీలో కూడ విడుదల చేయటానికి హక్కులు అడిగారని అన్నారు.. కార్యక్రమంలో హీరో ఉపేంద్ర మాట్లాడుతూ, నేను హీరోగా కెరీర్ స్టార్ట్ చేసినపుడు మా నాన్నగారు , ఆయన బృందం అండగా నిలిచారన్నారు.. నేను హీరోగా ప్రేక్షకులకు , డైరెక్టుగా కనెక్ట్ కావటంతో అందరూ నన్ను గుర్తుపట్టి అభినందించటం చాల సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు అర్యన్ సుభాన్, హీరోయిన్ సావిత్రి కృష్ణ తదితరులు మాట్లాడారు.

# చేగువేరా బయోపిక్.. 'చే' రిలీజ్ డేట్

క్యూబా పోరాటయోధుడు చేగువేరా.. జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన చిత్రం చే... ప్రపంచంలోనే తొలిసారి భారతీయ చలనచిత్ర పరిశ్రమలో రూపొందిన చేగువేరా బయోపిక్ ఇది.. నవ ఉదయం సమర్పణలో నేచర్ ఆర్ట్స్ బ్యానర్‌పై బిఆర్ సభావత్ నాయక్ టైటిల్ రోల్ పోషిస్తూ దర్శకత్వం వహించారు.. సూర్య, బాబు, దేవేంద్ర సంయుక్తంగా నిర్మించారు.. ఈమూవీలో లావణ్య సమీరా, పూల సిద్దేశ్వర్, కార్తీక్ నూనె, వినోద్ ,పసల ఉమామహేశ్వర్ కీలకపాత్రల్లో నటించారు.. రవిశంకర్ సంగీతం అందించారు.. సెన్సార్ పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. వీరాంజనేయ పిక్చర్స్ ద్వారా 100కు పైగా థియేటర్లలో విడుదలకు సిద్ధమైంది.. చే మూవీ ఫస్ట్‌లుక్ రిలీజ్ చేసిన చేగువీరా కూతురు డాక్టర్ అలైదా గువేరా.. ఈమూవీ ట్రైలర్, టీజర్‌ను చూసి యూనిట్‌ను అభినందించారు. హీరో, దర్శకుడు బిఆర్ సభావత్ నాయక్ మాట్లాడారు.. పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ ఆరాధించే విప్లవ వీరుడు, యువత స్పూర్తి దాయుడు చేగువేరా జీవిత



చరిత్రను సినిమాగా తెరకెక్కించటం గర్వంగా ఫీలవుతున్నానని అన్నారు. ఆయన చేసిన పోరాటాలను, త్యాగాలను ఈచిత్రంలో చూపించామని తెలిపారు.. అప్పటి పరిస్థితులకు అద్దంపట్టే విధంగా చాలా జాగ్రత్తలు తీసుకుని, ఎక్కువ కాంప్రమైజ్ కాకుండా ఈసినిమాను రూపొందించినట్టు తెలిపారు. ఈమూవీ పోస్టర్‌ను స్వయంగా చేగువేరా కూతురు డాక్టర్ అలైదా గువేరా విడుదల చేయటం గర్వంగా ఉందన్నారు. అంతేకాదుసంతోషంగా ఉందన్నారు.. ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్‌కు విశేష స్పందన వస్తుండటం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రమోషన్‌లో భాగంగా కాలేజీలకు వెళ్లినపుడు యువత నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు.. సినిమాపై మరింత నమ్మకం కల్గిందనాననరు. వీరాంజనేయ పిక్చర్స్ సంస్థ ద్వారా 100కు పైగా థియేటర్లలో డిసెంబర్ 15న విడుదల చేస్తున్నట్టు తెలిపారు.

# మనసుకు హాయినిచ్చే మ్యూజిక్

**నాచురల్ స్టార్ నాని హెల్సమ్ ఫీల్‌గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ హాయ్ నాన్న.. వైర ఎంటర్‌టైన్‌మెంట్ తొలి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొందిన ఈచిత్రంతో శౌర్యువ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఇందులో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది.. శ్రుతిహాసన్ కీలకపాత్రలో కన్పించనున్నారు.. బేబీ కియారా ఖన్నా మరో కీలకపాత్రలో నటించింది.. ఈచిత్రాన్ని మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల నిర్మించారు.. ఈచిత్రం ఈనెల 7వతేదీన విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో సంగీత దర్శకుడు అబ్దుల్ వహాబ్ మీడియాతో మాట్లాడారు.**

**తెలుగులో చేసిన తొలి చిత్రంతోనే ఇక్కడ చాలా మంచి పేరు తెచ్చుకున్నారు. ఈ ఆదరణ ఎలా అన్పిస్తోంది?**



చాలా ఆనందంగా ఉంది.. అయితే ఇంకా చాలా నేర్చుకోవాలి... ప్రతి సినిమా ఒక పరీక్షే.. ప్రతి సినిమా ఒక లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్.. ఇంకా కొత్తగా ఎక్స్‌ప్లోర్ చేయాలి.. హాయ్ నాన్న చిత్రం నన్ను నేను ఎక్స్‌ప్లోర్ చేసుకోవటానికి తోడ్పడింది.

**దర్శన, సమయమా...ఈరెండు పాటలకు చాలా మంది పోలికలు తీసుకొస్తునాననరు..దీని గురించి;?**

ఈ పోలిక తీసుకురావటం సహజము.. ఎందుకంటే దర్శన, సమయమా... .ఈ రెండు పాటల మొదటి నోట్ ఒకేలా ఉంటుంది.. కానీ దర్శన.. కంటే క్లాసిక్ కంపోజిషన్ సమయంలో విన్పిస్తుంది.. అయితే ఆడియెన్స్ చాలా తెలివిగా, అప్‌డేట్‌గా ఉంటారు.. దర్శన..తో పోలిక పెట్టటం ఆనందమే.. రెండు పాటలు వైరల్ అయ్యాయి..

**నిరంతరం కొత్త ట్యూన్స్ ఇవ్వటం కోసం ఏమైనా జాగ్రతలు తీసుకున్నారా?**

నా వరకూ.. దర్శకుడు విజన్‌ను ఫాలో అవుతాను.. హాయ్ నాన్న విషయానికొస్తే.. నేను మా మ్యూజిక్ టీం దర్శకుడు శౌర్యున్‌కి ఏం కావాలో అది ఇవ్వటానికే ప్రయత్నించాం... హాయ్ నాన్న వెరీ సాఫ్ట్ రొమాంటిక్ మూవీ.. సంగీతం కూడా అంతే సాఫ్ట్‌గా ఉంటుంది.. మీరు బాగా పరిశీలిస్తే.. హాయ్ నాన్నలో లైటింగ్ విజువల్స్ మ్యూజిక్ ఇవన్నీ.. చాలా ఆహ్లాదకరంగా మనసుకి ప్రశాంత ఇచ్చేలా ఉంటాయి.

**ఈ మధ్యకాలంలో పాటల్లో చరణాలు ఉండటం లేదు కదా.. దీనిపై మీ అభిప్రాయం?**

ఇది పూర్తిగా దర్శకుడు చేతిలో ఉంటుంది.. హాయ్ నాన్న సినిమా గురించి చెప్పాలంటే.. లాస్ట్ వీక్ వర్క్ పూర్తిచేసినప్పటికీ ఇంకా ఈసినిమా హ్యాంగోవర్ లోనే ఉన్నాను.. దర్శకుడు పాటల్ని అద్భుతంగా ప్రజెంట్ చేశారు.. సినిమా చూసినపుడు నేనే సర్‌ప్రైజ్ అయ్యాను.. పల్లవి ఒక చోట, చరణం మనకు సర్‌ప్రైజ్ ఇచ్చేలా మరో చోట చాలా అద్భుతంగా కుదిర్చారు.. సమయమా.. పాట శైలి చాలా భిన్నంగా ఉంటుంది...

**హాయ్ నాన్న చూసినపుడు ఎలా అన్పించింది?**

వంది వందశాతం నమ్మకంతో చెబుతున్నా.. ప్రేక్షకులకు చాలా కొత్తఅనుభూతిని ఇచ్చే చిత్రమిది.. తెలుగు ప్రేక్షకులు విభిన్నమైన చిత్రాలనుచూస్తారు... ఇక్కడ చాలా గొప్ప కథలు వచ్చాయి. అందులో హాయ్ నాన్న కూడ తనకంటూ ఒక ముద్ర వేసుకుంటుంది... నానిగారి నటన అద్భుతంగా ఉంటుంది.. నాని గారిని నాచురల్‌స్టార్ అని ఎందుకు పిలుస్తారో ఈసినిమా చూసిన తర్వాత అర్థమైంది..

**కొత్తగా చేస్తున్న చిత్రాలు?**

శర్వానంద్‌గారు, శ్రీరాం ఆదిత్య సినిమాకు చేస్తున్నాను.. అలాగే రష్మిక మందన్న గారి గర్ల్ ఫ్రెండ్ చిత్రానికి పనిచేస్తున్నాను.

## పొన్నాడలో విజయవంతంగా హరేరామ కీర్తనతో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ

ఎచ్చెర్ల, డిసెంబర్ 6 ప్రభాతవార్త



మండలంలో ఉన్న పొన్నాడ గ్రామంలో 49 రోజుల పాటు హరేరామ సప్త సప్తహ సంకీర్తన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీరామ ఆలయ కమిటీ హరే రామ భక్త బృందం వారు తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం నాటికి 25వ రోజుకి చేరుకుంది. ఈ నెల 16 నుంచి 2024 జనవరి 4 వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ అఖండ హరినామ సంకీర్తనలో పాల్గొనేవారు సాధు వెంకటరమణ 8297686825, మైలపల్లి నాగరాజు 9989088966 సెల్ నెంబర్లుకు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. పొన్నాడ గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో విజయవంతంగా జరుగుతుంది. 4వ సప్తసప్తహ సంకీర్తన జరుగుతుంది. ఎవరైనా దాతలు ఉంటే సహకరించగలరు.

## పంట నష్టం నమోదు చేయాలి

### జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

శ్రీకాకుళం, డిసెంబర్ 6 ప్రభాతవార్త



మిచౌంగ్ తుపాన్ కారణంగా జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలలో ఎక్కడైనా పంట నష్టం సంభవిస్తే రైతులు వారివారి స్థానిక రైతు భరోసా కేంద్రాలను సంప్రదించి సమస్యను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తెలిపారు. తుపాన్ అనంతరం పరిస్థితులపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర ముఖ్య అధికారులతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమరావతి నుంచి బుధవారం మధ్యాహ్నం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌నకు ఆయన హాజరయ్యారు. అనంతరం ఆయన జిల్లా అధికారులతో మాట్లాడుతూ వర్షాల కారణంగా పొలాల్లో నీరు నిల్వ ఉండి పంటలు నష్టపోయిన ప్రాంతాల్లో వ్యవసాయశాఖ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టాలు ఉన్నట్లయితే నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వ ఆస్తులకు సంబంధించి ఇతర ఏ నష్టాలైనా ఉన్నట్లయితే రెండు రోజుల్లో నివేదించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్‌పి జి.ఆర్.రాధిక, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి కె.శ్రీధర్, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ నాగిరెడ్డి, కృష్ణమూర్తి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.

## భూయాజమాన్య హక్కుల చట్టం 27/2023ను రద్దు చేయాలి

### టెక్కలి బార్ అసోసియేషన్ డిమాండ్

టెక్కలి, డిసెంబర్ 6 ప్రభాతవార్త



ఏపీ ల్యాండ్ టైటిల్ చట్టం సామాన్యుడికి న్యాయాన్ని దూరం చేస్తుందని, అధికారుల చేతుల్లోకి న్యాయం వెళ్లడం ద్వారా రాజకీయ ఒత్తిళ్లకు లొంగే ప్రమాదం వుందని ఈ చట్టాన్ని రద్దు చేయాలనే డిమాండ్‌తో టెక్కలి బార్ అసోసియేషన్‌కి చెందిన న్యాయవాదులు నేడు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా టెక్కలి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దివ్వల వివేకానంద మాట్లాడుతూ ఈ చీకటి చట్టం కారణంగా సామాన్యులు రైతులు నష్టపోతారని అభిప్రాయపడ్డారు. సివిల్ కోర్టుల పరిధిని తగ్గించడం ద్వారా ప్రజలకు విశ్వసనీయమైన న్యాయం లభించే అవకాశం లేదన్నారు. భూమి తగదాల్లో అప్పీలు కోసం హైకోర్టుకు వెళ్లాలంటే సామాన్యులకు సాధ్యమయ్యే పరిస్థితి లేదన్నారు. ఏపీ భూహక్కుల చట్టం ప్రకారం స్థిరాస్తి హక్కుల రిజిష్టర్లు ఏర్పాటు చేస్తారని చెప్పారు. ఆయన గుర్తించిన వ్యక్తి మాత్రమే భూమికి హక్కుదారుడు అవుతాడన్నారు. దీనిపై ఎవరైనా అభ్యంతరం వ్యక్తం చేస్తే రెవెన్యూ ట్రిబ్యునల్‌ను మాత్రమే ఆశ్రయించగలమన్నారు. అక్కడా అనా య్యం అనిపిస్తే ఏకంగా హైకోర్టులో మాత్రమే వాజ్యం వేయాల్సి వుంటుందన్నారు. ఈ చట్టం వలన పేద ప్రజలు తమకు న్యాయం కావాలని స్థానికంగా అందుబాటులో ఉన్న సివిల్ న్యాయస్థానాలను ఆశ్రయించే హక్కును కోల్పోతున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బి.గౌరీపతి, పి.బాబూరావు, బి.కృష్ణమూర్తి, పి.సాయిరాజు, ఎం.గోవింద, పి.ఆనంద్, డి.ధర్మారావు, రమణారావు, మధుబాబు, ధర్మరాజు, మల్లేష్, బి.శ్రీనివాసరావు, గణపతిరావు, పి.అప్పన్న, పి.చంద్రుడు, కె.ఈశ్వరరావు, రాజన్‌నాయుడు, అంపోలు వైకుంఠరావు, ప్రభుచందు, ఆజాద్ పాల్గొన్నారు.

## కమ్యూనిటీ కాంట్రాక్టింగ్ గ్రామ జల సంఘాలు ఏర్పాటు : ఏపీఎం

ఆముదాలవలస, డిసెంబర్ 6 ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతంలో ప్రతి కుటుంబానికి సురక్షిత మంచినీరు అందించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం జలజీవన్ మిషన్ ప్రాజెక్టులో కొళాయి ట్యాప్‌లు ఏర్పాటు చేయడంలో జరిగే పనులను నాణ్యవంతంగా నిర్వహించడం కొరకు అదే గ్రామంలో మహిళా సంఘాలు ముందుకు వచ్చి బాధ్యత వహించాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు కమ్యూనిటీ కాంట్రాక్టింగ్ గ్రామ జల సంఘాలను ఏర్పాటు చేస్తున్నట్లు వైఎస్సార్ క్రాంతిపదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. ఈ కమిటీలో స్థానిక పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌తో పాటు అదే గ్రామానికి చెందిన 9 మంది స్వయంశక్తి సంఘాల మహిళలు ఈ కమిటీలో భాగస్వాములుగా ఉండి గ్రామాల్లో ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా సురక్షితమైన మంచినీరు అందించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేస్తున్న కొళాయి పనులను ప్రభుత్వ సూచనల మేరకు నాణ్యవంతంగా జరగడానికి బాధ్యత వహించవల్సి ఉంటుందని తెలిపారు. బుధవారం అక్కివరం పంచాయతీ మాసయ్యపేట గ్రామంలో స్వయంశక్తి సంఘాల ప్రతినిధులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ రమణ, విఓఏ రాజేశ్వరి, గ్రామ సంఘం అధ్యక్షురాలు రేణుకతో పాటు గ్రామ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## పది ఎకరాల్లో వరి పంట నష్టం

సంతకవిటి, డిసెంబర్ 6 ప్రభాతవార్త



మండలంలో మూడు రోజుల పాటు పడుతున్న వర్షాలకు మొదలుపేట గ్రామంలో పది ఎకరాల వరి పంట నష్టానికి గురైంది. అలాగే సోమన్నపేట గ్రామంలో వర్షానికి ముందు రోజు జొన్నపిక్కలు వేయడం జరిగింది. జొన్నపిక్కలు వేసిన గుంతలో నీరు చేరిపోయి జొన్నపిక్క కుళ్లిపోవడం జరిగింది. మండలంలో మందరాడ మొదలుపేట మిత్తువలస కొన్ని గ్రామాల్లో వరి పంట ముంపునకు గురైంది. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకుంటు న్నారు. ఈ వర్షం ఇలా రెండు రోజులు పడితే ఎక్కువ శాతం పంట ముంపు గురవుతుందని రైతులు ఆందోలన చెందుతున్నారు. సంవత్సరమంతా పండిన పంట వర్షానికి గురవ్వడం వల్ల రైతులు గగ్గోలు పెడుతున్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో సమన్వయ శిక్షణా తరగతులు

పాతపట్నం, డిసెంబర్ 6 ప్రభాతవార్త




పాతపట్నం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రామ సచివాలయ ఉద్యోగులు మరియు వాలంటీర్లు సమన్వయ శిక్షణా తరగతులు కార్యక్రమానికి శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యాసాగర్ మరియు పాతపట్నం నియోజకవర్గ పరిధిలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.



విజయవాడలో ఎంఎల్‌సి తలశిల రఘురాం కుమార్తె వివాహ వేడుకలో రాష్ట్రష ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి.
ప్రభాతవార్త-టెక్కలి



విజయవాడలో తలశిల రఘురాం కుమార్తె వివాహానికి హాజరైన నా దైవం జగనన్నను కలుసుకున్న సందర్భంగా....
ప్రభాతవార్త-టెక్కలి

## డివైడర్‌ను ఢీకొట్టిన లారీ - తప్పిన పెను ప్రమాదం

వీరఘట్టం, డిసెంబర్ 6 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని రహదారికి మధ్యలో ఇటీవల నిర్మించిన డివైడర్‌ను లారీ బలంగా ఢీకొట్టింది. బుధవారం వేకువజామున పార్వతీపురం నుంచి పాలకొండ వైపు వెళ్తున్న లారీ వేగంగా ఢీకొట్టడంతో ఆరు డివైడర్లు పూర్తిగా పాడయ్యాయి. అయితే ఆ రాత్రి సమయంలో ఎవరు రోడ్డుపై లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పినట్లయ్యింది. ఒట్టిగెడ్డ వంతెన ముందు డివైడర్లకు ముందు భాగంలో హెచ్చరికగా డ్రమ్ము, ఎర్రజెండాను ఉంచినప్పటికీ లారీ వీటిని గుర్తించకుండా ఢీకొట్టింది. అయితే లారీ ముందు భాగం కూడా కొంత వరకు డామేజ్ అయ్యింది. వీరఘట్టం మీదుగా భారీ వాహనాలు రావడంతో ఇటీవల కాలంలో చాలా ఎక్కువగానే ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. రహదారి మీదకి రావాలంటేనే ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని రావాల్సి వస్తుంది. ఎప్పుడు ఏం జరుగుతుందోనని అనునిత్యం రద్దీగా ఉన్న ఈ ప్రధాన రహదారి మీదుగా లారీ వాహనాలను నియంత్రించి ప్రజల ప్రాణాలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగింపు

కోటబొమ్మాళి, డిసెంబర్ 6 ప్రభాతవార్త



అధికార పార్టీ నాయకులు వారి అనుచరులతో టెక్కలి నియోజకవర్గంలోని చాలా బూత్‌లలో బూత్‌లకు సంబంధం లేని కొంత మంది ప్రైవేట్ వ్యక్తులతో ఆన్‌లైన్ ద్వారా తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగింపునకు ఫారం నెంబర్ 7లు అధికంగా ధరఖాస్తులు చేశారని టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఇలా ధరఖాస్తులు చేసిన వారి యొక్క పూర్తి వివరాలతో టెక్కలి సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన ప్రత్యక్ష విచారణ జరిపి భోగస్ ఫారం 7లుగా తేల్చడం జరిగిందని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. ఇలా ప్రతి బూత్‌లోను ఎక్కువ సంఖ్యలో ప్రైవేటు వ్యక్తులతో అధికార పార్టీ నాయకులు ఫారం 7లు ధరఖాస్తులు చేసి టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగించి రాబోవు ఎన్నికల్లో గెలిచే సత్తా లేక ఓట్లు తొలగించి అక్రమార్గంలో గెలవాలని చూస్తున్నారని ఆ ప్రకటన ద్వారా తెలిపారు. అనధికారికంగా ధరఖాస్తులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టెక్కలి సబ్ కలెక్టర్‌కు నందిగాం పోలీసులకు టీడీపీ తరపున ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అధికార పార్టీ ఓట్లు తొలగించి గెలవాలని చూసిన ప్రజలు అక్రమాలు, అన్యాయాలు గమనిస్తున్నారని సరైన సమయంలో బుద్ధి చెబుతారని ఆయన పేర్కొన్నారు.

## బారువ సమీపంలో రోడ్డు ప్రమాదం

సోంపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త



సోంపేట మండలం బారువ పెట్రోల్ బంక్ సమీపంలో కారు అదుపు తప్పి వరద కాలువలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఇదే మండలం గొల్లవూరు గ్రామానికి చెందిన మృత్యుంజయ (38) అక్కడికక్కడే మృతి చెందాడు. మందస మండలం సిద్ధిగాం గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ సాయికుమార్‌కి తీవ్ర గాయాలు తగిలాయని బారువ ఎస్సై చిరంజీవి తెలిపారు.

## బాధితురాలుకి స్పందన ఫౌండేషన్ సాయం

సంతబొమ్మాళి, డిసెంబర్ 6 ప్రభాతవార్త



కాలు ఇన్ఫెక్షన్‌తో మంచానికే పరిమితమైన బొడ్డు ఈశ్వరమ్మకు స్పందన ఫౌండేషన్ బుధవారం వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం అందించారు. వైజాగ్‌లో నివాసం ఉంటున్న ఈశ్వరమ్మ గత నెల ప్రమాదానికి గురై గాయపడింది. తర్వాత ఆ గాయం తీవ్ర ఇన్ఫెక్షన్ అయి రెండు తొడలు ఎముక కనిపించేంతగా మజిల్ డేమేజ్ అయి చికిత్స పొందుతుంది. ఈమె భర్తకు పక్షవాతం వచ్చి కాలు చేయి పూర్తిగా పని చేయట్లేదు. అమ్మాయిలు ఇద్దరికీ పెళ్లి అయ్యింది. ప్రస్తుతం ఈవిడ బాధ చూడలేక చెల్లి కూతురు నర్సాపురంలో వారి ఇంటికి తెచ్చి బాగోగులు చూస్తుంది. ఇలాంటి దయనీయ పరిస్థితుల్లో స్పందన ఫౌండేషన్ వీరి విజ్ఞాపన మేరు బాధితురాలను పరామర్శించి వైద్య ఖర్చులకు 10వేలు అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు షన్ముఖరావు, సర్పంచ్ భూషణ్‌రెడ్డి, ఫల్గుణరెడ్డి, భువనరెడ్డి, సిమ్మన్న పాల్గొన్నారు.

## కోసిన వరి పనలపై ఉప్పు ద్రావణం పిచికారి చేయాలి

మెళియాపుట్టి, డిసెంబర్ 6 ప్రభాతవార్త



రైతులు తాము కోసిన వరి పంటను కుప్పలు పెట్టకుండా పొలంలోనే వదిలిపెట్టి ఉన్న వరి పనలపై ఉప్పుద్రావణం 50 గ్రాములు ఒక లీటర్‌కి చొప్పున 200 లీటర్ల ద్రావణాన్ని ఒక ఎకరానికి పిచికారి చేసుకోవాలి. ఇలా చేసినట్లయితే ధాన్యం మొలకెత్తకుండా నివారించవచ్చు. వసుంధరలో వరి పంట కోసి పొలంలో ఉన్న వరి పనాలపై ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయించారు. ఇలా వరి కోసేసిన పనలపై రైతులు ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేసుకుని ధాన్యం మొలకెత్తకుండా నివారించుకోవచ్చని తెలిపారు.

## కలిగాంలో జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్షపై గ్రామసభ

కొత్తూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త



కొత్తూరు మండలం కలిగాం రెవెన్యూ గ్రామంలో కొత్తూరు తహశీల్దార్ ఎం.చక్రవర్తి అధ్యక్షతన బుధవారం డాక్టర్ వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్షణపై గ్రామ సభ జరిగినట్లు సచివాలయ గ్రామ సర్వేయర్ అల్లు తిరుపతిరావు స్థానిక విలేకర్లకు ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు తహశీల్దార్ ఎం.చక్రవర్తి మాట్లాడుతూ రీసర్వే మ్యాప్ వచ్చిందన్నారు. సర్వేకి ప్రతి ఒక్క రైతు భాగస్వాములై వారి భూములను సర్వే చేయించుకుని డేటాను నమోదు చేయించుకోవాలన్నారు. ఈ సర్వేకి అందరూ సహకరించాలని గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో కలిగాం సర్పంచ్ సనపల కోటేశ్వరరావు రీసర్వే డిప్యూటీ తహశీల్దార్, మండల సర్వేయర్, విఆర్ఓ, విలేజ్ సర్వేయర్, వాలంటీర్లు, రైతులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ముగిసిన నీలమణి దీక్ష

పాతపట్నం, డిసెంబర్ 6 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీనీలమణి దుర్గమ్మ తల్లి మండల దీక్ష బుధవారంతో ముగిసింది. దసరా అనంతరం పాతపట్నం అమ్మతల్లి శ్రీనీలమణి దుర్గమ్మ దీక్షలు మండల కాలం అమ్మవారి ప్రశాంత మందిరంలో గురుమాత నిరంజన్ నేతృత్వంలో 35 మంది మాతలు అమ్మవారి దీక్షలు చేపట్టారు. ప్రశాంత మందిరంలో హోమాది కార్యక్రమం చేపట్టి యజ్ఞం జరిపిన తర్వాత ఇరుముడిలు కుట్టుకుని పాతపట్నం ప్రధాన రహదారిలో తిరునాళ్ల చేపట్టి అనంతరం శ్రీనీలమణి దుర్గ అమ్మవారి గుడిలో ఇరుముడులు చెల్లించి దీక్ష అమ్మవారి పాదాలు చెంతకు చేర్చారు. అనంతరం పాతపట్నం అమ్మవారి ప్రశాంత మందిరంలో మాలలు విసర్జన చేసి కేశఖండన కార్యక్రమాలు జరిపారు. పాతపట్నం మహేంద్రనది దీక్షా వస్త్రాలను మాలలను గంగమ్మకు చేర్చారు. ఓంకార శక్తి స్వరూపిని, ఆది పరాశక్తి, త్రినేత్ర దారిణి, అమ్మతల్లి మాలలు పది సంవత్సరాలు పూర్తయ్యిందని 41 రోజుల దీక్ష కాలంలో నరసన్నపేట, పర్లాఖిమిడి, వడ్డితాండ్ర, మెళియాపుట్టి, పాతపట్నం పలు ప్రాంతాల్లో అమ్మతల్లి మాలదారులు పూజలు, అష్టాదశ శక్తి పీఠాలు, నవదుర్గ మాతల భజన కార్యక్రమాలు చేపట్టినట్లు గురుమాత నిరంజన్ తెలిపారు.

## నియోజకవర్గ ఐక్య క్రిస్మస్ మహోత్సవాలు విజయవంతం చేయండి

ఇచ్ఛాపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త



ఈ నెల 7 గురువారం గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డులో నిర్వహించనున్న నియోజకవర్గ ఐక్య క్రిస్మస్ మహోత్సవాలు విజయవంతం చేయాలని ఫాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు కోరారు. రాజమండ్రి ఫాస్టర్ జాన్‌వెస్లీ సందేశం అందిస్తారని చెప్పారు. టెక్కలి నియోజకవర్గం నందిగాం తురకలకోట కృపానిలయం చర్చిలో క్రిస్మస్ వేడుకలు జరిగాయి. స్థానిక వైఎస్సార్ సీపీ జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్‌ను సన్మానించారు. అనంతరం కేలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, విశాఖపట్నం ప్రేమ్‌కుమార్, వై.ఏలియా, కె.రత్నరాజు, డేవిడ్ మోహన్, రాబర్ట్ పాల్, సుధాకర్, కాలేబు, కణితి అబ్రహం తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం వార్త
25 Glorious years

## అగ్ని బాధితుడిని ఆదుకోవాలి

బూర్జ, డిసెంబర్ 6 ప్రభాతవార్త



అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితుడికి అధికారులు న్యాయం చేయాలని జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు కూన రవికుమార్ కోరారు. బుధవారం మండలంలోని పెద్దపేట పంచాయతీ కొండపేట గ్రామంలోని పాలక శంకరయ్య అనే గిరిజన రైతుకు చెందిన ఐదు ఎకరాల వరి కుప్ప అగ్నికి ఆహుతి కావడంతో ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఇంటిల్లిపాది ఆరుగాలం శ్రమించి అప్పులు చేసి పంట పండించి చేతికి వచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోతుంటే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. ప్రస్తుత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో రైతులే కాదు అన్ని వర్గాల వారికి కూడా తీవ్ర నష్టం వాటిల్లుతుందని, పట్టించుకునే నాధుడు కరువయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పాలనలో రైతులు మరింత దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారన్నారు. రైతే రాజు అని సభలు, సమావేశాల్లో గొప్పలు చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం రైతుని పూర్తిగా కూలీలుగా మార్చే దుస్థితికి తీసుకు వస్తుందని ఆయన విమర్శించారు. అధికారులు స్పందించి ఇటువంటా బాధాకరమైన పరిస్థితుల్లో రాజకీయం చేయకుండా రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఆయనతో పాటు సర్పంచ్ ప్రతినిధి అంపిలి గణపతిరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు వావిలపల్లి నారాయణరావు, మామిడి వెంకటప్పలనాయుడు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## అంటరానితనంపై అలుపెరగని సమరం అంబేద్కర్

### ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

ఆముదాలవలస, డిసెంబర్ 6 ప్రభాతవార్త



నాటి సమాజంలో ఉన్న వివక్షను రూపు మాపేం దుకు అంబేద్కర్ తన జీవిత కాలం చేసిన పోరాటం మరువలేనిదని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆముదాలవలసలో నిర్వహించిన కార్యక్రమంలో సభాపతి పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా నిలిచిందన్నారు. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా భారతీయ సమాజంలో పేరుగాంచారన్నారు. అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుందన్నారు. అంటరానితనంపై ఆయన పూరించిన సమర శంఖారావం చరిత్ర ఉన్నంత వరకు మరువదన్నారు. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడుగా అంబేద్కర్‌ను అభివర్ణించారు. కుల,మతరహిత ఆధునిక భారతదేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారన్నారు. చిన్ననాటి నుంచే తాను ఎదుర్కొన్న అంటరానితనాన్ని ఎవరూ ఎదుర్కోకూడదని అణగారిన వర్గాలకు అండగా నిలబడ్డారన్నారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలు ఇప్పటికీ చారిత్రకమైనవిగా అభివర్ణించారు. పారిశ్రామికరణ, వ్యవసాయాభివృద్ధి దేశానికి ఊతమిస్తాయని బలంగా నమ్మిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ కలలు కన్న సమసమాజ నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో పాటు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ ఫ్లోర్‌లీడర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, మామిడి రమేష్‌కుమార్, దుంపల శ్యామలరావు, బొడ్డేపల్లి రవి, సాధు కామేశ్వరరావు, కుప్పిలి సత్యన్నారాయణ, పొన్నాడ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళులు

టెక్కలి, డిసెంబర్ 6 ప్రభాతవార్త



టెక్కలిలోని ఆది ఆంధ్రవీధిలో బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి సభ యర్ర వెంకటరావు అధ్యక్షతన జరిగింది. మొదట అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగం అందించిన హక్కులను, సదుపాయాలను అమలు జరిగే క్రమంలో నేటికి అణగారిన వర్గాలకు అందించడంలో పాలకవర్గాలు వివక్ష చూపుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు కొల్లి యల్లయ్య, నంబూరు షన్ముఖరావు, పినిమింటి రామారావు, వై.శివరావు, వి.తిరుమల, యు.శంకర్, జోగి లక్ష్మణరావు, ఎర్ర కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## డీజీపురంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

సంతబొమ్మాళి, డిసెంబర్ 6 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం డీజీపురంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ ఆశయసాధన సమితి ఆధ్వర్యంలో సమితి కన్వీనర్ జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కె.కామేశ్వరరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రపంచ మేధావిగా అవతరించిన మహా మనిషి అంబేద్కర్ అని కామేశ్వరరావు కొనియాడారు. అలాగే జెడ్పీ హైస్కూల్‌లో ఉపాధ్యాయులు అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అంబేద్కర్‌పై విద్యార్థులు ఆలపించిన గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

టెక్కలి, డిసెంబర్ 6 ప్రభాతవార్త



అంటరానితనం, కుల నిర్మూల కోసం కృషి చేసిన వ్యక్తి, రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం టెక్కలి పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. అంబేద్కర్ జంక్షన్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు, హనుమంతు రామకృష్ణ, మామిడి రాము, మట్టా పురుషోత్తం, కోళ్ల లవకుమార్, బసవల అప్పలస్వామి, పోలాకి షన్ముఖరావు, ఇప్పిలి జగదీష్, రెయ్యి ప్రీతిష్, సంపతిరావు భాస్కర్, సత్తారు మనోజ్‌కుమార్, నేరా సాయి, ప్రభాకర్, పొట్నూరు చిరంజీవి, గేదెల జగదీష్, చిన్నయ్య, ఉమా, మహేష్, యోగి, ముఖ్య నాయకులు, కార్యకర్_తలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

కొత్తూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త



మండల ప్రధాన వాణిజ్య కేంద్రమైన కొత్తూరు నాలుగురోడ్ల కూడలిలో మండల దళిత మహాసభ ఆధ్వర్యంలో దళిత మహాసభ అధ్యక్షులు టి.తిరుపతిరావు, గౌరవ అధ్యక్షులు దుర్గాశి జమ్మయ్య, బొమ్మాళి గుమ్మయ్యల నేతృత్వంలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పలువురు దళిత నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గొప్పతనాన్ని ప్రస్తుత సమాజం ఆదర్శంగా తీసుకోవాలని గుర్తు చేశారు. సమాజంలోని ప్రతి పౌరుడు అంబేద్కర్ భావజాలాన్ని మార్గాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు నడవాలని సూచించారు. ప్రధానంగా యువత అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకోవాలని కోరారు. అంతకు ముందు రెండు చోట్ల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ శిలా విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల దళిత నేతలు వడమ శ్రీనివాసరావు బిఎస్పీ నాయకులు బొడ్డేపల్లి కృష్ణారావు, గుడబండి సింహాచలం, వైకెపి ఏపిఎం తర్లి త్రినాధమమ, డి.ఎండునాయుడు, ఎం.మహేంద్రకుమార్, టి.టి.రామకృష్ణ, వి.వసంతరావు, టి.రాంబాబు, బమ్మిడి మాజీ సర్పంచ్ బొడ్డేపల్లి రామకృష్ణలతో సహా నివగాం దళిత యువత టి.సరోజిని, పి.సాల్మన్ రాజు, బి.సంజీవి, ఆర్.ప్రవీణ్, కార్తీక్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పరశురాంపురంలో అంబేద్కర్ వర్ధంతి

టెక్కలి, డిసెంబర్ 6 ప్రభాతవార్త



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా టెక్కలి మండలం పరశురాంపురం గ్రామంలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సర్పంచ్ కోరాడ కామేష్, వైస్ సర్పంచ్ జర్జాన సాయికుమారి, పెద్దలు కర్ణిక రవికుమార్ గాంధీ, ఫీల్డ్ అసిస్టెంట్ బి.బాబూరావు, స్కూల్ టీచర్స్, పిల్లలు, సచివాలయం కన్వీనర్లు, దళిత నాయకులు, దళిత మేధావులు, గృహసారధులు, పాల్గొన్నారు.

07-12Pg10exHMNWJQEC:Layout 1 1/1/02 6:01 AM Page 1






# ప్రొటీస్ గడ్డపై గెలవడం అంత సులువేమీ కాదు!

## టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా గడ్డమీద టెస్టు సిరీస్ గెలవడం అంత సులువేమీ కాదని టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్ అన్నాడు. సఫారీ పిచ్‌లపై బ్యాటింగ్‌చేయడం భారత బ్యాటర్లకు సవాలుతో కూడుకున్నదని అన్నాడు. ఐసిసిర్యాంకింగ్స్‌లో టెస్టు, వన్డే, టి20 ఇలా మూడు ఫారానమట్లలో నంబర్‌వన్‌గా కొనసాగుతున్న టీమిండియా ఇప్పటివరకూ దక్షిణాఫ్రికాతో ఒక్క టెస్టు సిరీస్‌కూడా గెలవలేదు. పటిష్టమైన జట్టుగా పేరొందిన భారత్ ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్‌లో రెండుసార్లువరుసగా ఫైనల్ చేరినప్పటికీ ప్రొటీస్ గడ్డమీద జెండా పాతలేకపోతోంది. అయితే తాజా పర్యటననేపథ్యంలో ఆ అపవాదు తొలగించాలని రోహిత్‌సేన పట్టుదలగా ఉంది. దక్షిణాఫ్రికా టూర్‌లోతాము ప్రతి ఒక్క ఆటగాడు ఒకే రీతిలో ఆడాలని తాము కోరుకోవడంలేదన్న ద్రవిడ్ ప్రతి ఒకనకరికోసం ప్రత్యేకప్రణాళికలు సిద్ధంచేస్తున్నట్లు తెలిపాడు. ముఖనయంగా యువ ఆటగాళ్ల ఒత్తిడికి లోనుకాకుండా స్వేచ్ఛగా ఆడేలా చూడటమే లక్ష్యమని అన్నాడు. అలాంటపుడే వారినుంచి మానయచ్ విన్నింగ్స్ రావాలని ఆకాంక్షిసానతమన్నాడు. కాగా ఈనెల 10ఉంచి ప్రారంభం అవుతున్న దక్షిణాఫ్రికా టైర్‌లో టీమిండియా తొలుత టి20, వనేనడ సిరీస్‌లు ఆడుతుంది. ఆ తర్వాత 26వ తేదీనుంచిచసెంచూరియన్, కేప్‌టౌన్ వేదికగా రెండు మ్యాచ్‌ల టెస్టుసిరీస్‌లో పాల్గొంటుంది.


## ఐసిసి ర్యాంకింగ్స్‌లో దుమ్మురేపిన బిష్ణోయ్




**దుబాయి:** అంతర్జాతీయ క్రికెట్‌మండలి ఐసిసి విడుదలచేసిన టి20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా యువబౌలర్ రవిబిష్ణోయ్ సతానత చాటాడు. ఆస్ట్రేలియాతోజరిగిన ఐదు మానయచ్‌ల సిరీస్‌ను 4-1తో సొంతంచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ సిరీస్‌లో తొమ్మిది వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్‌దిసిరీస్‌గా బిష్ణోయ్‌నిలిచి ఏకంగా టి20 బౌలర్ల ర్యాంకింగ్‌లో అగ్రస్థానానికి చేరాడు. గతవారం 664 పాయింట్లతో ఐదోస్థానంలో ఉన్న బిష్ణోయ్ ఐదు మ్యాచ్‌ల్లో సత్తాచాటి ఏకంగా టాప్‌లోకి దూసుకొచ్చాడు. ప్రస్తుతం బిష్ణోయ్‌ఖాతాలో 699 పాయింట్లు ఉన్నాయి. ఆ తర్వాతరషీద్‌ఖాన్ 6982 పాయింట్లతో రెండోస్థానంలో ఉన్నాడు. 679 పాయింట్లతో వనిందు హసరంగ ఆదిల్‌రషీద్ సంయుక్తంగా మూడో ప్లేస్‌లో ఉన్నారు. ఇక టి20 బౌలర్ల రానయంకింగ్స్‌లో భారత్‌నుంచి టాప్ పదిలో ఉన్న ఏకైక బౌలర్ బిష్ణోయ్ కావడం గమనార్హం. అక్షర్‌పటేల్ 11వ స్థానంలో ఉన్నాడు. ఇక టి20 బ్యాటర్ల పరంగాచూస్తే టీమిండియా టి20 కెప్టెన్ సూర్యకుమార్‌యాదవ్ అగ్రస్థానంలో ఉన్నాడు. ప్రస్తుతం 855 పాయింట్లతో టాప్‌వన్ ప్లేస్‌లో ఉన్నాడు. తర్వాత స్థానంలో మహ్మద్‌రిజ్వాన్ ఉన్నాడు. ఆతడి ఖాతాలో 787 పాయింట్లు ఉన్నాయి. తర్వాత ఎయిడెన్ మార్‌క్రమ్(756), బాబర్ ఆజమ్ 734లు ఉన్నారు. ఇక భారత్‌ఋంచి టాప్ పదిలో రుతురాజ్ గైక్వాడ్ 688 పాయింట్లతో ఏడోస్థానంలో నిలిచాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో షకీబ్ అల్ హసన్ అగ్రస్థానంలో ఉంటే టీమిండియా ప్లేయర్ హార్దిక్ పాండ్యా మూడోస్థానంలో ఉన్నాడు. ఇక జట్ల ర్యాంకింగ్ విషయానికి వస్తే 265 రేటింగ్ పాయింట్లతో టీమిండియా అంతర్జాతీయ టి20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉంది. రెండోస్థానంలో ఇంగ్లండ్ 259 పాయింట్లతో ఉంది.

## బంగ్లాబ్యాటర్ ముష్ఫికర్ చెత్తరికార్డు!

**మీర్పూర్:** బంగ్లాదేశ్ వికెట్‌కీపర్ బ్యాటర్ ముష్ఫికర్ రహీమ్ చెత్తరికార్డు సాధించాడు. కివీస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో అనూహ్యరీతిలో ఔట్ అయిన రహీమ్ బానయటింగ్‌చేస్తున్న సమయంలో డిఫెన్స్ ఆడిన బంతి వికెట్లమీదకు రావడంతో చేతితో ముష్ఫికర్ వెంటనే అడ్డుకున్నాడు. దీనితో అంపైర్లు అబ్‌స్ట్రక్టింగ్‌ద ఫీల్డ్‌ప్రకారం ఔట్‌గాప్రకటించారు. దీనితో ఆతడు నిరాశతో పెవిలియన్ చేరాడు. తొలిటెస్టులో విజయం సాధించిన బంగ్లజట్టు మీర్పూర్ వేదికగా కివీస్‌తో రెండో టెస్టులో తలపడుతోంది. బంగ్లా తొలి ఇన్నింగ్స్ సందర్భంగా 41వ ఓవర్‌లో ఈ ఘటన జరిగింది. కైల్ జేమిసన్ బౌలింగ్‌లోముష్ఫికర్ రహీమ్ డిఫెన్స్ ఆడిన బంతి బౌన్స్ అయి వికెట్లమీదకు దూసుకొచ్చింది. దీనితో వికెట్లను తాకుతుందనే భయంతో ముష్ఫికర్ ఆబాల్‌ను చేత్తో పక్కకు నెట్టేసాడు. బంతిని అడ్డుకున్నాడనే కారణంతో న్యూజిలాండ్‌ప్లేయర్లు ఔట్‌కోసం అప్పీలుచేసారు. కివీస్ అప్పీలుపై సంప్రదింపులు జరిపిన ఆన్‌ఫీల్డ్ అంపైర్లు థర్డ్ అంపైర్‌కు నివేదించారు. రీప్లేలో బంతినిముష్ఫికర్ రహీమ్ ఉద్దేశ్యపూర్వకంగా అడ్డుకున్నట్లు తేలడంతో అబ్‌స్ట్రక్టింగ్‌ద ఫీల్డ్ నిబంధన కింద రహీమ్‌ను ఔట్ అయినట్లుప్రకటించారు. దీనితో 35పరుగులు చేసిన రహీమ్ నిరాశతో పెవిలియన్‌కు చేరాడు. 18 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉంది క్రికెట్‌రూల్స్ పూర్తిగా తెలిసిన ఆటగాడు ఇలా ఔట్‌కావడంపై నెటిజన్లు చెడుగుడు ఆడేస్తున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటివరకూ పదిమంది ఆటగాళ్లు ఈ రకంగా ఔట్ కాగా 11వ ప్లేయర్‌గా రహీమ్‌చేరాడు. ఈజాబితాలో భారత మాజీఆటగాడు మొహిందర్ అమర్‌నాథ్‌కూడా ఉన్నాడు. ముష్ఫికర్ బంగ్లాతరపున ఇప్పటివరకూ 37 టెస్టుమ్యాచ్‌లు ఆడాడు. 265 వన్డేలు, 102 టి20లు ఆడిన అనుభవం ఆతడి సొంతం.




## పాండ్యా బాటలోనే మహ్మద్‌షమీ

### టైటాన్స్ మరో షాక్

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2024సీజన్ సమీపిస్తుండటంతో గుజరాత్ టైటాన్స్‌కు మరో షాక్ తగిలింది. జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్యా జట్టును వీడి తన పాత ఫ్రాంచైజీ ముంబయి ఇండియన్స్‌లోకి వెళ్లిన సంగతి తెలిసిందే. క్యాష్‌డీల్‌ట్రేడింగ్ ద్వారా పాండ్యాను ముంబయి ఇండియన్స్ తమ జట్టులోకి తెచ్చుకుంది. హార్దిక్ పాండ్యా కాంట్రాక్టు ధర రూ.15 కోట్లతోపాటు భారీ మొత్తంలో బదలీఫీజును కూడా గుజరాత్ టైటాన్స్‌కు చెల్లించి ట్రేడ్‌చేసింది. అయితే స్టార్‌పేసర్ మహ్మద్‌షమీ కూడా హార్దిక్ బాటలోనే వెళుతుండటంతో టైటాన్స్‌కు మళ్లీ షాక్ తగిలింది. షమీని ట్రేడింగ్ చేసానతమని ఒకఫ్రాంచైజీ కోరిందని టైటాన్స్ సిఇఒ కల్నల్ అర్విందర్‌సింగ్ తెలిపారు. అయితే టైటాన్స్ మేనేజ్‌మెంట్‌ను కాకుండా సపోర్టింగ్ స్టాఫ్‌ను కలిసారన్నాడు. బిసిసిఐ,ఐపిఎల్ గవర్నింగ్ కౌన్సిల్ నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని అన్నాడు. అయితే మహ్మద్ షమీ ఆసక్తితోనే ఆ ఫ్రాంచైజీ సంప్రదించిందని ప్రచారం. ఆ ఫ్రాంచైజీ ఆర్సీబీ అయి ఉంటుందని ఫానయన్స్ చెపుతున్నారు. రిటెన్షన్‌ప్రక్రియ ముగిసిని ట్రేడింగ్‌కు 12వరకూ ఛాన్స్ ఇచ్చారు. దీనితో పక్కజట్లలోని ఆటగాళ్లకు ఫ్రాంచైజీలు గ్యాలం వేస్తున్నాయి. ఈనెల 19న ఐపిఎల్ మినీ వేలం జరుగనున్నది.

## లియోనల్ మెస్సీకి టైమ్స్ అవార్డు!




**బుడాపెస్ట్:** అర్జెంటీనా ఫుట్‌బాల్ స్టార్ లియోనల్ మెస్సీ మరో అరుదైన గౌరవం సాధించాడు. టైమ్ మ్యాగజైన్ అథ్లెట్ ఆఫ్‌ది ఇయర్‌గా ఎంపికయ్యాడు. మెస్సీ ఈ ఏడాది జులైలో మియామి క్లబ్‌లో చేరాడు. మొఇత్తం 14 గేమ్స్ ఆడి 11 గోల్స్‌కొట్టి జట్టును తొలిసారి లీగ్ విజేతగా నిలిపాడు. గతంలో అసాధ్యంగా కనిపించినవాటిని ఈఏడాది మెస్సీ సుసాధ్యం చేసాడు. ఆతడు ఇంట్ మియామి జట్టుకు సంతకంచేసి అమెరికాను ఏకంగా సాకర్‌దేశంగా మార్చేశాడని టైమ్స్ పత్రిక ప్రశంసించింది.మెస్సీరాకతో ఎంఎల్‌ఎస్ టోర్నీ వీక్షకుల సంఖ్య భారీగాపెరిగిందని టైమ్ వెల్లడించింది. టికెట్‌ధరలు, విక్రయాలు కూడా బాగాపెరిగాయని వివరించింది. టైమ్‌నుంచి గతంలో ఈ అవార్డు అందుకున్న మైకెల్ ఫెల్స్ (స్విమ్మింగ్), సిమోన్ బైల్స్(జిమ్నాస్టిక్స్) వంటి వారి సరసన మెస్సీచేరాడు. ప్యారిస్ సెయింట్ జర్మన్ క్లబ్‌కు ప్రాతినిధ్యం వహించిన మెస్సీ కాంట్రాక్టు ముగియగానే తన పుట్టిల్లు వంటి బార్సిలోనా క్లబ్‌లో తిరిగి చేరాలనుకున్నాడు. కానీ మియామీ లేదా సౌదీ లీగ్‌లో ఆడాలనిభావించాడు. ఈనేపథ్యంలోనే 20 మిలియన్ డాలర్లకు మియామి ఒప్పందం చేసుకుంది. ఎనిమిదోసారి బాలన్ డి ఓర్ అవార్డును మెస్సీ సాధించాడు. ఈ అవార్డుపొందినవారిలో క్రిస్టియానో రొనాల్డో ఐదుసార్లు పొందిన రికార్డు ఆతనిపేరిట ఉంది.

## దక్షిణాఫ్రికా టూర్‌కు దీపక్‌చాహర్ దూరం!

**ముంబయి:** గాయంతో చాలారోజులు గ్రౌండ్‌కు దూరం అయిన టీమిండియా బౌలర్ దీపక్ చాహర్ ఆస్ట్రేలియాతో జరిగిన టి20 సిరీస్‌తో రీ ఎంట్రీ ఇచ్చాడు. ఈనరకమంలోనే పదినుంచి దక్షిణాఫ్రికాతోజరిగే వన్డే, టి20 సిరీస్‌లకు కూడా ఎంపికయ్యాడు. నాలుగో టి20 ఆడిన చాహర్ ఆసీస్‌తో ఐదో టి20కి మెడికల్ ఎమర్జన్సీ కారణంగా ఇంటికి వెళ్లిపోయాడు. దీపక్ చాహర్ తండ్రి ఆరోగ్యం క్షీణించడంతో ఆసుపత్రికి వెళ్లాల్సి వచినచంది. అయితే ప్రొటీస్‌తో టి20, వన్డేసిరీస్‌లు ఆడేందుకు మొదటి విడతలో భారత ఆటగాళ్లు దక్షిణాఫ్రికాకువెళ్లారు.

కానీ దీపక్ చాహర్ మాత్రం విమానం ఎకనకలేదు. దీనితో ఆతడు ఈపర్యటనకు అందుబాటులో ఉండకపోవచ్చన్న ప్రచారం పెరిగింది. చాహర్ తండ్రి లోకేంద్రసింగ్ బ్రెయిన్‌స్ట్రోక్‌కు గురికాగా ప్రస్తుతం యుపిలోని ఆలీఘర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తన తండ్రి ఆరోగ్యం విషమించడంతోనే తాను జట్టును వదిలి ఆసుపత్రికి వెళ్లినట్లు దీపక్ చాహర్ వెల్లడించాడు. సరైన సమయానికి ఆసుపత్రిలో చేర్చామని, పరిస్థితి ప్రమాదకరంగా మారేదన్నారు. నాన్న ఆరోగ్యం లేనందువల్ల మనసుపెట్టి ఆడలేనని అందుకే జట్టును వదిలి వచ్చేసానని అన్నాడు. నాన్న ఆసుపత్రినుంచి బయటపడ్డాకనే దక్షిణాఫ్రికాకువెళతానని, ఇప్పటికే హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్, సెలక్టర్లతో మాట్లాడానని చెప్పాడు.

## వాణిజ్యం


## ఫోర్బ్స్ జాబితాలో నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ మహిళలకు సముచిత స్థానం అందిస్తుందని నిర్మలా సీతారామన్ ప్రయాణం నిరూపిస్తోంది. ఈ క్రమంలో ఆమె డిఫెన్స్, ఫైనాన్స్ శాఖలను నడిపి రికార్డు సృష్టించారు. ఈ క్రమంలోనే తాజాగా ఫోర్బ్స్ విడుదల చేసిన శక్తివంతమైన మహిళల జాబితా 2023లో ప్రపంచ వ్యాప్తంగా 100 మందిలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చోటు దక్కించుకున్నారు. ఈ యేడాది ఆమె 32వ స్థానంలో నిలిచారు. ఈ జాబితాలో రాజకీయాలు, వ్యాపారం, ఆర్థికం, మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ సహా వివిధ రంగాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మహిళలు ఉన్నారు. రాజకీయాలు, విధానాల్లో చేసిన కృషికి 64యేళ్ల నిర్మలా సీతారామన్ ఫోర్బ్స్ జాబితాలో నిలిచారు. ఫోర్బ్స్‌లో తమదైన ముద్రవేసిన ఇతర ప్రముఖ భారతీయ మహిళల్లో టెక్‌కి చెందిన రోష్నీ నాదర్ 60వ స్థానంలో, సోమ మండల్ 70వ స్థానంలో, కిరణ్ మజుందార్ షా 70వ స్థానంలో ఉన్నారు. ఈ సంవత్సరం ఫోర్బ్స్ జాబితా ప్రధానంగా ఉక్రెయిన్, గాజా వంటి సంఘర్షణ ప్రాంతాల్లో బాలికలకు విద్య, వారి హక్కులు, భద్రత, ఆరోగ్య రక్షణ, లింగ ఆధారిత హింస, వాతావరణ విధానం కోసం జరుగుతున్న ప్రపంచ యుద్ధంపై దృష్టి పెట్టింది. యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయెన్ 2023లో అగ్రస్థానంలో ఉన్నారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు ప్రెసిడెంట్ క్రిస్టీన్ లగార్డ్ రెండో స్థానంలో ఉన్నారు. అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ మూడో స్థానంలో ఉండగా, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ తర్వాతి స్థానంలో ఉన్నారు. ఈ జాబితాలో టేలర్ స్విఫ్ట్ 5వ స్థానంలో నిలిచింది. భారత్‌లో తొలి, పూర్తిస్థాయి ఆర్థిక మంత్రి అయిన నిర్మలా సీతారామన్, రాజకీయాల్లోకి రాకముందు బ్రిటన్ అగ్రికల్చర్ ఇంజినీర్స్ అసోసియేషన్, బిబిసి వరల్డ్ సర్వీస్‌లలో కీలక పదవులు నిర్వర్తించారు. ప్రస్తుతం ఆర్థిక శాఖతో పాటు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిగా కూడా వ్యవహరిస్తున్నారు. జాతీయ మహిళా కమిషన్‌లో సభ్యురాలిగా ఉన్నారు.



## బిఎన్‌పిఎల్ స్టార్టప్ జెస్ట్‌మనీ క్లోజ్..

**ముంబై, డిసెంబరు 6:** గోల్డ్‌మన్ శాక్స్ మద్దతు గల ప్రముఖ ఫిన్‌టెక్ అంకుర సంస్థ జెస్ట్‌మనీ తమ కార్యకలాపాలను నిలిపివేసింది. వ్యాపారం పునరుద్ధరించడానికి చేసిన యత్నాలు ఫలించకపోవడంతో కంపెనీని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో తమ వద్ద పనిచేస్తున్న 150 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు వెల్లడించింది. మూసివేతకు సంబంధించిన ప్రక్రియలను పూర్తిచేసే వరకు కొంత మంది కంపెనీతోనే ఉండనున్నట్లు తెలిపింది. జెస్ట్‌మనీ ప్రధానంగా 'ఇప్పుడు కొనండి తర్వాత చెల్లించండి' ఆధారిత సంస్థ. తొలగించిన ఉద్యోగులకు డిసెంబర్ నెల వేతనం ఇస్తామని జెస్ట్‌మనీ హామీ ఇచ్చినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తి ఒకరుతెలిపారు. అలాగే కొత్త ఉద్యోగం వెతుక్కోవడంలోనూ వారికి సహాయం చేస్తామని చెప్పినట్లు




పేర్కొన్నారు. జెస్ట్‌మనీ కొనుగోలు ప్రతిపాదనను విరమించుకుంటున్నట్లు ఫోన్‌పే ప్రకటించిన విషయం విదితమే. ఈపరిణామం తర్వాత కంపెనీ ముగ్గురు సహ వ్యవస్థాపకులు రాజీనామా చేశారు. దీంతో సంస్థ కొత్త నాయకత్వ బృందాన్ని నియమించింది. అయినా మూలధన అవసరాల నిమిత్తం నిధులను సమీకరించడం కష్టంగా మారింది. దీంతో కంపెనీ మూసివేత అనివార్యమైనట్లు స్పష్టమవుతోంది.

**వాషింగ్టన్, డిసెంబరు 6:** ప్రపంచ దిగ్గజ సంస్థ ఆపిల్ తన ఐఫోన్ ఉత్పత్తుల తయారీ కేంద్రాన్ని చైనా నుంచి ఇండియాకు మార్చిన విషయం విదితమే. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో ఇండియా వేగంగా అభివృద్ధి చెందుతోంది. దాంతో చైనా తర్వాత ఇతర దేశాల్లో పెట్టుబడి పెట్టాలనుకుంటున్న గ్లోబల్ కంపెనీలకు భారత్ ఆకర్షణీయంగా కనిపిస్తోంది.

## ఐఫోన్ల తయారీకి ఫాక్స్‌కాన్ గుడ్‌బై


అందువల్లే ఆపిల్ సంస్థ దేశంలోని చెన్నైలో తైవాన్ కంపెనీ ఫాక్స్‌కాన్ ద్వారా ఐఫోన్‌లు తయారుచేస్తోంది. కానీ ప్రస్తుతం అది నిలిచిపోయింది. తైవాన్ టెక్ కంపెనీ ఫాక్స్‌కాన్ ఆపిలన ఐఫోన్లను మన దేశంలోని చెన్నైలో తయారుచేస్తోంది. అయితే తమిళనాడులో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కంపెనీ తాత్కాలికంగా ఉత్పత్తిని నిలిపివేస్తున్నట్లు ఇటీవల ప్రకటించింది. అక్కడి పరిస్థితులు




ఇంకా కొలిక్కి రాకపోవడంతో ఐఫోన్‌ల నిలిపివేత ఇంకా కొనసాగుతోంది. వాతావరణ పరిస్థితులు అనుకూలించాక ఉత్పత్తి తిరిగి ప్రారంభిస్తామని సంస్థ వర్గాలు తెలిపాయి. తమిళనాడు వ్యాప్తంగా మిచౌంగ్ తుపాను వల్ల కురుస్తోన్న కుండపోత వర్షాలతో చెన్నైలోని ఫాక్స్‌కాన్ ప్లాంట్ వరదల్లో మునిగిపోయింది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఫాక్స్‌కాన్, పెగాట్రాన్ చెన్నై సమీపంలోని తమ ఫ్యాక్టరీల్లో ఐఫోన్ ఉత్పత్తిని నిలిపివేశాయి. నగరంలోని అనేక ప్రాంతాల్లో మోకాళ్ల లోతు నీళ్ల చేరుకోవడంతో రవాణాకు తీవ్ర అడ్డంకులు ఏర్పడుతున్నాయి. చైనా నుంచి ఐఫోన్ తయారీని మార్చాలనే క్రమంలో ఆపిల్ తన ఉత్పత్తిని 2020లో ఇండియాకు షిఫ్ట్ చేసింది. ఇప్పుడు భారతదేశం ఐఫోన్ ఉత్పత్తిలో సుమారు 7శాతం వాటాను కలిగి ఉంది. అయితే 2025 నాటికి కంపెనీ తన ఉత్పత్తిని 25శాతానికి పెంచాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ లక్ష్యాన్ని అందుకునే దిశగా కంపెనీ తన ప్రయత్నాలను కొనసాగిస్తోంది. ప్రస్తుతం కంపెనీలో దాదాపు 35వేల ఉద్యోగులు పని చేస్తున్నారు. గడచిన రెండో త్రైమాసికంలో 25 లక్షల యూనిట్లను తయారుచేసినట్లు తెలిసింది.

## సిమ్‌కార్డుల జారీకి కొత్త రూల్స్

**ముంబై, డిసెంబరు 6:** సిమ్ కార్డుల జారీకి సంబంధించి కొత్త రూల్ అమల్లోకి రానుంది. ఇప్పటి వరకు అనుసరిస్తున్న పేపర్ ఆధారిత కెవైసి వెరిఫికేషన్ విధానాన్ని టెలికం విభాగం నిలిపివేసింది. దీని స్థానే జనవరి 1 నుంచి డిజిటల్ వెరిఫికేషన్‌ను తీసుకొస్తోంది. దీనిపట్ల ఎయిర్‌టెల్, జియో, వొడాఫోన్ ఐడియా కంపెనీలు సంతోషం వ్యక్తంచేస్తున్నాయి. దీని వల్ల సిమ్‌కార్డుల మోసాలను కూడా అరికట్టొచ్చని కేంద్రం భావిస్తోంది. ప్రస్తుతం సిమ్ కార్డుల జారీకి ఫారం నింపాల్సి ఉంటుంది. దీనికి గుర్తింపు పత్రాలు, ఫొటోలు జతచేయాలి. కొన్ని కంపెనీలు మాత్రం ఇప్పటికే డిజిటల్ విధానాన్ని అవలంబిస్తున్నాయి. ఇకపై పూర్తి స్థాయిలో డిజిటల్‌గా మార్చనున్నారు. ఎప్పటికప్పుడు మారుతున్నకెవైసి నిబంధనల్లో భాగంగా ఈ మార్పులు చేపట్టినట్లు టెలికం విభాగం ఈ నోటిఫికేషన్‌లో తెలిపింది. 2012 నుంచి అనుసరిస్తున్న పేపర్ విధానానికి స్వస్తి పలుకుతున్నట్లు అందులో పేర్కొంది. డాట్ తీసుకున్న తాజా నిర్ణయం వల్ల టెలికం కంపెనీలకు మేలు జరగనుంది.



పేపర్ లెస్ విధానం వల్ల కస్టమర్‌ను చేర్చుకునేందుకు ఆయా కంపెనీలకు అయ్యే ఖర్చు తగ్గుతుందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ఇకపై ఆయా కంపెనీలు ఇకపై పూర్తిమొబైల్ ద్వారానే ఈ ప్రక్రియను పూరినత చేయనున్నారు. అలాగే సిమ్ కార్డు మోసాలు కూడా అరికట్టొచ్చని కేంద్రం భావిస్తోంది. సిమ్ కార్డుల ద్వారా జరిగే మోసాలను అరికట్టేందుకు కేంద్రం ఇటీవల తీసుకున్న కొన్ని చర్యల్లో భాగంగా కొత్తగా ఈ డిజిటల్ విధానాన్ని తీసుకొచ్చింది.

## టాప్‌గేర్‌లో ఆటోమొబైల్ సేల్స్


**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** దేశీయ వాహన పరిశ్రమలో ఉద్గార నిబంధనలు బిఎస్4 నుంచి బిఎస్6కి మారిన నేపథ్యంలో నవంబర్‌లో చారిత్రాత్మక రిటైల్ అమ్మకాలు జరిగాయని పరిశ్రమల సంఘం ఫాడా తెలిపింది. బుధవారం ఆటోమొబైల్స్ డీలర్స్ అసోసియేషన్స్ ఫెడరేషన్ (ఫాడా) విడుదల చేసిన నివేదిక ప్రకారం, గత నెలలో మొత్తం 28.54 లక్షల వాహనాలు అమ్ముడయ్యాయి. గతేడాది కంటే అమ్మకాలు 18శాతం పెరిగాయి. 2020 మార్చిలో నమోదైన 25.69 లక్షల అమ్మకాల తర్వాత ఇదే అత్యధికం కావడం విశేషం. 'సమీక్షించిన నెలలో విక్రయాలు అత్యధికంగా ప్యాసింజర్ వాహనాల విభాగంలో కనిపించింది. దీపావళి పండుగ సమయంతో పాటు సరఫరా మెరుగ్గా ఉండడం, కొత్త మోడళ్లు మార్కెట్లో అందుబాటులోకి రావడం వల్లే అమ్మకాలు రికార్డుస్థాయిలో నమోదైనట్లు ఫాడా అధ్యక్షుడు మనీష్ రాజ్ సింఘానియా పేర్కొన్నారు. ఫాడా డేటా ప్రకారం, నవంబర్‌లో మొత్తం 22.47 లక్షల ద్విచక్ర వాహనాలు, 3.6 లక్షల ప్యాసింజర్ కార్ల అమ్మకాలు నమోదయ్యాయి. దీపావళి పండుగ, గ్రామీణ మార్కెట్ సెంటిమెంట్, పెరుగుతున్న



వ్యవసాయ ఆదాయం కారణంగా ద్విచక్ర వాహనాలు రికార్డు స్థాయిలో అమ్ముడయ్యాయి.

## నిఫ్టీ కొత్త రికార్డు


**ముంబై, డిసెంబరు 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కొత్త రికార్డును అందుకున్నాయి. బెంచ్‌మార్క్ సూచి నిఫ్టీ ఏకంగా 21వేల పాయింట్ల మార్క్‌కు చేరుకుని జీవితకాల గరిష్టాన్ని నమోదుచేసింది. స్టాక్ మార్కెట్లు ముగిసే సమయానికి బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 358 పాయింట్లు లాభపడి.. నిఫ్టీ 83 పాయింట్లు పుంజుకుని, ఇదేక్రమంలో నిఫ్టీబ్యాంకు సూచి మాత్రం 178 పాయింట్ల నష్టాన్ని నమోదు చేసింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 110 పాయింట్ల లాభాన్ని నమోదు చేసింది. ప్రధానంగా ఐటి, పవర్ రంగాలకు చెందిన షేర్లు భారీగా లాభాలను నమోదు చేశాయి. ఎన్‌ఎస్‌ఇలో విప్రో, ఎల్‌టిఐఎం, ఐటిసి, ఎల్‌టి, టిసిఎస్, టాటా మోటార్స్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, యుపిఎల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బ్రిటానియా, బజాజ్‌ఫైనాన్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, ఏసియన్ పెయింట్స్,



అదానీ పోర్ట్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హిండాల్కో, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా స్టీల్, ఒఎన్‌జిసితో పాటు మరిన్ని కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఐషర్ మోటార్స్, సిప్లా, ఎన్‌టిపిసి, అల్ట్రాటెక్ సిమెంట్స్, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, హీరోమోటోకార్ప్, బజాజ్ ఆటో, మారుతి సుజుకి, కోల్ ఇండియా, ఎయిర్‌టెల్, ఎస్‌బిఐ లైఫ్, డాక్టర్ రెడ్డీస్, గ్రాసిమ్ ఇండియా, అపోలో హాస్పిటల్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్‌ఇండ్ బ్యాంకు, ఎస్‌బిఐ, టైటాన్, దివీస్ ల్యాబ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## రియల్ ఎస్టేట్‌పై కేంద్రం నజర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** కేంద్రంలోని బిజెపి సర్కారు ముందు నుంచి నల్లధనం కట్టడిపై కఠినవైఖరి అనుసరిస్తూ వస్తోంది. పన్ను ఎగవేతలకు అడ్డుకట్ట వేసేందుకు వివిధ రకాలుగా ప్రయత్నిస్తోంది. అయితే ఈ తరహా కార్యకలాపాలకు స్వర్గధామంగా వెలుగొందుతున్న రియల్ ఎస్టేట్ రంగంపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమవుతోంది. రియల్ ఎస్టేట్ రంగంలో లెక్కల్లో చూపని నల్లధనం ప్రవాహాన్ని అడ్డుకునేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి ప్రకటించారు. ఇందుకోసం వివిధ కీలక చట్టాలకు ఇప్పటికే సవరణలు చేసినట్లు పార్లమెంట్‌లో లేవనెత్తిన ప్రశ్నలకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. అవసరాలకు అనుగుణంగా మరింత దూకుడు పెంచేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ తరహా లావాదేవీల్లో నగదు చెల్లింపులను నివారించడానికి బ్యాంకింగ్ ఛానల్స్ ద్వారా



పేమెంట్స్ చేసేందుకు నిబంధనల్లో మార్పులు చేసినట్లు వెల్లడించారు. 20వేల కంటే ఎక్కువ విలువైన రసీదులను నిషేధించే విధంగా సెక్షన్ 269 ఎస్‌ఎస్‌ను సవరించినట్లు స్పష్టం చేశారు. పారదర్శకతను పెంచేందుకు సెక్షన్ 269టి కింద ఇదే తరహా పరిమితి విధించినట్లు తెలిపారు., పాన్ సమర్పణ, అధిక విలువ కలిగిన లావాదేవీల నివేదన తప్పనిసరి చేసినట్లు వివరించారు. బినామీ లావాదేవీలను నిషేధించడం కోసం 1989లో తీసుకొచ్చిన చట్టానికి 2016లో సవరణలు జరిపినట్లు మంత్రి గుర్తు చేశారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఈ విధమైన ట్రాన్సాక్షన్స్ ఎక్కువగా జరిగే అవకాశం ఉండడంతో ఆదాయపు పన్ను చట్టం 1961 నిబంధన ప్రకారం తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సోదాలు, సర్వేలు నిర్వహించడంతో పాటు ఆదాయ అంచనాలు, పన్ను మరియు జరిమానా విధింపులు, అవసరమైతే విచారణ ప్రారంభించడం వంటి పద్ధతులను అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.